
ఓం

శ్రీగాణేశాయనమహః శ్రీ గజానన మాహోరాజ్‌కిజై

గణ గణ గణాత బోతే

# శ్రీ గజానన విజయ గ్రంథము తేలుగు అనువాదము



విసిరివేసిన విస్తరలలోని మెతుకులు ఏరి తింటున్న దృశ్యం

# 1. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! శ్రీగణేశా, నీవు కరుణకు, వీరత్వానికి ప్రసిద్ధుడివి. ఓ గౌరీపుత్రా మహామేధావులు, ప్రసిద్ధులు అందరూ కూడా ప్రతి పని ప్రారంభించేముందు నిన్ను స్మరిస్తారు. అన్ని విఘ్నాలు కూడా, నీ బలీయమైన ఆశీశ్శులతో అగ్ని ముందు దూదిలా దూరమయి పోతాయి. అటువంటి ఆశీశ్శులే నాకు ఇచ్చి నేను అతి కమనీయమైన, శ్రేష్ఠమయిన కవితను చెప్ప గలిగేట్టు చెయ్యమని మీపాదాలకు విమ్రతతో మొక్కుతున్నాను. ఏవిధమయిన కవిత్వం చెప్పేగుణాలు లేని, తెలివిలేని, బుద్ధి హీనుడను, అయినా మీఆశీర్వాదాలు ఉంటే కవిత రాసేపని తప్పక అవుతుంది. బ్రహ్మ నుండి ఉద్భవించిన మరియు "కవులకు" ప్రేరణ కలిగించే ఆదిమాయా సరస్వతి శారద కు ఇప్పుడు నానమస్సులు. నాఆత్మగౌరవాన్ని నిలబెట్టమని ఇప్పుడు "జగదంబ" కు నానమస్సులు. "ఈమె" ఆశీర్వచనాలు ఎంతగొప్పవంటే వాటితో ఒక అవిటివాడుకూడా మేరుపర్వతం ఎక్కగలుగుతాడు మరియు ఒక అల్పబుద్ధివాడు కూడా మంచివక్త అవుతాడు. ఆ నమ్మకంతోనే ఈ శ్రీగజానన్ గ్రంథ వ్రాయడంలో దాస్‌గణుకు సహకరించమని ప్రార్థిస్తున్నాను. పంఢరిపురం "పురాణపురుషుడయిన పాండురంగను తన కరుణావీక్షణాలు నాయందు ఉంచమని వేడుకుంటున్నాను.

ప్రతి చిన్నబిందువు నుండి బ్రహ్మాండం వరకు ప్రతి దానిలో నిండిఉంటూ, ఈ విశ్వానికి నీవే ఆధారం. ప్రతి వస్తువు నీవల్లే ఉద్భవిస్తుంది, వాటి కదలికలు నీవే నిర్దేశిస్తావు. ఈప్రపంచము నీవే, ఇందులోని జీవ,నిర్జీవులు నీవే, తుది శక్తివీనీవే. సగుణ, నిర్గుణ, నాతండ్రి మరియు తల్లి నీవే. ఓ పురుషోత్తమా నీవెంత గొప్పవాడిఓ వర్ణించడానికి నేను చాలాసూక్ష్మజీవిని. శ్రీరాముని అశీర్వాదాలతో కోతుల బలం పెరిగింది. గోకులం గొల్లపిల్లల విషయంలో అదేజరిగింది. మీ సహాయం పొందడానికి ధనం అవసరంలేదు, కానీ పూర్తిగా మీకే అర్పితమయిపోవాలి, అని ఋషులు కూడా చేప్పారు. నేను ఈకారణం వల్లనే మీద్వారం ముందుకు వచ్చాను. నన్ను నిరాశ పరచవద్దు అని ప్రార్థిస్తున్నాను. ఓ పంఢరిపురి పాండురంగా మీరు నాలో పీఠం వేసుకొని ఈప్రఖ్యాత యోగి జీవితచరిత్ర వ్రాసేందుకు నాకు సహకరించండి. ఓభవానీవరా, నీలకంఠా, గంగాధరా, ఓంకారరూపా, త్రయంబకేశ్వరా నన్ను ఆశీర్వదించు. స్పర్శవేదమణి ఇనుముని బంగారంగా మారుస్తుంది, అదేవిధంగా నీకృప స్పర్శవేదమణ లాంటిది నేను ఇనుముని. దయతో సహకరించి నన్ను నిరాశపరచకు. నీకు అసంభవమయినది ఏదిలేదు, అందుకే ఇప్పుడు ఇంక ప్రతీది నీచేతులోఉంది. దయచేసి త్వరగా వచ్చి మీఈసంతానం చేత ఈపుస్తకాన్ని రూపు దిద్దేందుకు సహకరించండి.

అన్ని శుభంగాజరిగేటట్టు ఆశీర్వదించమని కొల్హాపూర్‌లోఉండే మా కులదేవతను వేడుకుంటూ ప్రార్థిస్తున్నాను. తుల్జాపూర్ వాసి అయిన ఓ దుర్గామాతా, భవానీ మీ ఆశీర్వచనాలు నాశిరస్సుపై ఉంచమని వేడుకుంటున్నాను. శ్రీగజానన్ గొప్పతనాన్ని వర్ణించి పాడేందుకు స్ఫూర్తి కలిగించమని శ్రీదత్తాత్రేయుడుని వేడుకుంటూ మొక్కుకుంటున్నాను. మునీశ్వరులయిన శ్రీశాండిల్య, శ్రీవశిష్ఠ, శ్రీగౌతమ, శ్రీపరాసర మరియు

శ్రీశంకరాచార్యులకు నా వందనములు. నాచెయ్యి పట్టుకుని, నాచే ఈగ్రంథం పూర్తిచేయించవలసిందిగా అందరు మునులను, ఋషులను ప్రార్థిస్తున్నాను. ఈజీవన వాహినిలో శ్రీగహిని, శ్రీనివృత్తి, శ్రీధ్యాణేశ్వర్, శ్రీతుకారాం ఓడ లాంటివారు వీరికి నా నమస్కారములు. ఓ షిరిడి సాయిబాబా మరియు వామనశాస్త్రి (దాస్‌గణు కి గురువు) కరుణించి నన్ను పిరికి తనంనుండి ముక్తున్నిచెయ్యండి. మీఅందరి కృపాదృష్టివలనే నేను ఈగ్రంథం పూర్తిచేయగలను. కావున నన్ను కరుణించండి. పిల్లమీద ఉన్న ఏవిధమయిన సహజ ప్రేమవల్ల తల్లి మాట్లాడడం నేర్పిస్తుందో అదేవిధమయిన సంబంధం మీది నాది. కలం అక్షరాలు వ్రాస్తుంది, కాని అది కలం గొప్పతనంకాదు, వ్రాసేందుకు కలం ఓక ఉపకరణం మాత్రమే. అదేవిధంగా దాస్‌గణు ఒక కలం, మునులందరినీ ఈకలం చేపట్టి ఈజీవతచరిత్రను అతిశ్రవణానంద కరంగా వ్రాయించమని ప్రార్థిస్తునన్నాను.

శ్రోతలారా మీమంచి కోసమే ఈమహాయోగియెక్క జీవతచరిత్ర చిత్తశుద్ధితో వినేందుకు తయారుకమ్ము. ఈ భూప్రపంచంమీద ఇటువంటి యోగులే భగవత్   స్వరూపులు, కరుణాసముద్రులు, మోక్షంఇవ్వగలిగేవారు. ఈ యోగులు మంచి, పవిత్రత నిజాయితీ నిండి ఉన్నవారు. వీరు అత్యంత వివేకవంతులు, మనల్ని నిజాయితి అనేబాట మీదకు నడిపిస్తారు. ఇటువంటి యోగులకు పాదాక్రాంతులయినవారికి భగవంతుడు కుడా ఋణపడి ఉంటాడు. ఇక చిత్తశుద్ధితో శ్రీగజనన్ మహారాజ్ జీవితచరిత్ర వనండి.

అనేక యోగులకు జన్మస్థలము అయ్యే అదృష్టం భారతదేశానికే దక్కింది తప్ప మరి ఏ ఇతర దేశాలకి దొరకలేదు. అందువలనే ఇంతవరకు సుఖసంతోషాలకి కొరవలేదు. యుగయుగాలనుండి ఈ భారతావనికి వరసగా ఈయోగీశ్వరుల పాదస్పర్శ లభ్యం అవతూ ఉంది. శ్రీనారద, ధృవ, కాయద్ కుమార్, ఉద్ధావ, సుధామ, శుభద్రావర్, అంజనికుమార్, ధర్మరాజ్, జగత్ గురు శంకరాచార్యులు వీరందరూ కాడా ఈ భారతావనిలో జన్మించారు. మనసంస్కృతిని కాపాడిన మాధవ, వల్లభ, రామానుజులు కూడా ఇక్కడే పుట్టారు. నరశింహ మేహతా, తులసీదాసు, కబీర్, కమల్, శూరదాస్ మరియు గౌరంగ ప్రభుల ప్రతిభ వర్ణింప నావల్ల కానిది. మీరాభాయి యొక్క ప్రగాఢభక్తి వల్ల అమెకోసం మహావిష్ణువు విషం మ్రింగాడు. నవనాథ్ అనే పవిత్రగ్రంథంలో శ్రీగోరఖనాథ్, మశ్చింద్ర మరియు జలంధర్ అనే మహాయోగుల గురించి వివరించబడింది.శ్రీనామదేవ్, నరహరి, జనాభాయిా ఖానవ్, సకుభాయి, చోఖా, సవత, కుమార్‌దాస్ మరయు దామాజి పంత్ లు భక్తితోనే మహావిష్ణువును పోందారు. దామాజి పంత్ కొరకు భగవంతుడు మహర్ అయ్యాడు. ముకుందరజ్, జనార్ధన్, భోధాల, నిపత్ మరియు నిరంజన్ ల జీవితచరత్రలు మహిపతి ఇంతకు ముందుగానే వివరించారు కనుక ఇక్కడ నేను తిరిగి ప్రస్థావంచటంలేదు. భక్తివిజయ మరియు భక్తిమాల అనే పవిత్ర గ్రంథాలు చదవమని మాత్రమే దాస్‌గణు మీకు సలహా ఇస్తున్నాడు. మరో ముగ్గురు యోగుల గూర్చి, నేను ఆతరువాత వివరంగా పాటలు వ్రాసాను, ప్రజలను బాగాప్రభావితం చేసిన శ్రీగజానన్ మహారజ్ కూడా వారికి సమానమయినవారే. ఈ మహాయోగి జీవితచరిత్ర వ్రాయడానికి అవకాసం నాకు పుణ్యంకొద్ది లభించింది. మొదటిసారి అసలు ఈయనను

అకోట్‌లో చూసింది నేనే కాని ఇంతకు ముందు వివరించిన కారణాలవల్ల చివరిగా ఈయన జీవితచరిత్ర నాచేత వ్రాయబడింది. ముందు హారం తయారుచేసి చిట్టచివర మేరుమణి (గుచ్ఛం) మధ్యలో కడతాం అదేవిధంగా మహారజ్ జీవితచరత్ర మధ్యలో గుచ్ఛంలాంటిది.

గొప్పవ్యాపారకేంద్రం అయిన ఈ షేగాం బేరర్ లో ఖాంగాం తాలూకాలో ఒక చిన్నగ్రామం. చిన్నగ్రామం అయినప్పటికి ఈ మహాయోగి కారణంగా ఖ్యాతిపొంది ప్రపంచప్రఖ్యాత స్థానం అయింది. ఈ షేగాం అనే సరస్సులో శ్రీగజానన్ మహారాజ్ పద్మం రూపంలో ఉద్భవించి తన సుగంధాన్ని పూర్తిబ్రహ్మాండానికి వ్యాపింప చేసారు. షేగాం అనే ఘనిలో శ్రీగజానన్ మహారాజ్ ఒక వజ్రం. నా మితమయిన తెలివితో ఈయన అద్భుతాలను వర్నించాలని కోరుకుంటున్నాను. దయచేసి వినండి మరియు ఈయనకు పూర్తిగా ప్రాదాక్రాంతులయిన వారు మోక్షం పొందుతారనే విషయం మరువకండి. శ్రీగజాననే చరిత్ర మేఘాలయితే మీరు నెమళ్ళు. వాన రుపంలోఉండే శ్రీగజానన్ కథలు మిమ్మల్ని పరవశంతో నాట్యం చేయిస్తాయి. శ్రీగజానన్ మహారాజ్‌ను పొందడం షేగాం ప్రజల అదృష్ఠం. భగవంతుని కంటె ఎక్కువఅయిన ఈ యోగుల ఆశీర్వచనాలు మంచిపనులు చెయ్యబట్టి ప్రాప్తిస్థాయి.

పంఢరపూర్ లో రామచంద్రపాటిల్ నన్ను కలసి, శ్రీగజానన్ మహారాజ్ జీవితచరత్ర వ్రాయమని కోరినరోజు కార్తీక ఏకాదశి. చాలారోజులుగా నాకు శ్రీగజానన్ స్తుతి చెయ్యాలని కోరిక ఉన్నప్పటికీ అవకాశం దొరకలేదు. నాకోరిక శ్రీమహారాజ్ కు అర్ధంఅయింది అందువల్ల శ్రీరామచంద్రపాటిల్ ను నాకోరిక పూర్తి అయ్యేందుకు కారణభూతుడ్ని చేసారు. యోగులలో మాణిక్యంలాంటి శ్రీగజానన్ మహారాజ్ వంటి యోగుల కదలికలు ఎవరు తెలుసుకోలేరు. బ్రహ్మఎట్లా ఉద్భవించింది ఎలాఅయితే ఎవరికి తెలియదో, అదేవిధంగా చారిత్రకంగా ఈయన జాతి పుట్టుపూర్వోత్తరాలు తెలియవు. ఏఘనినుండి వచ్చింది అని ఆలోచించకుండా వజ్రాన్ని మెచ్చుకుంటామో, అదేవధంగా ఈయన తేజస్సును స్థుతించాలి.

18వ శతాబ్ధంలో మాఘ బహుళ సప్తమి రోజున శ్రీగజానన్ మహారాజ్ షేగాం లో ప్రగటించారు. శ్రీరామదాస్‌స్వామి స్థలమయిన సజ్జన్‌ఘడ్ నుండి వచ్చారని కొందరు అంటారు. ఈ విషయం నమ్మడానికి సరిఅయిన దాఖలా లేకపోయినా కొంతవరకు అర్ధంఉంది. భ్రష్టాచారం, దరిద్రం బాగా వ్యాపించి ఉండడంవల్ల శ్రీరామదాస్‌స్వామి, శ్రీగజానన్ మహారాజ్ రూపంలో పునర్జన్మ తీసుకుని ఉండవచ్చు. యోగులు ఎవరి లోనయినా ప్రవేశించగలరు. ఇంతకు ముందుకూడా అనేకమంది యోగులు ఈవిధంగా చేసారు. సాధారణ మనుష్య జన్మలా కాకుండా, గోరఖ్ చెత్తకుండీనుండి, కనీఫా ఏనుగు చెవినుండి మరియు చాంగ్‌డియొ నారాయణదోహ నుండి ఉద్భవించారు. యోగులలో రాజయిన శ్రీగజానన్ మహారాజ్ విషయంకూడా అలానే అయి ఉండవచ్చు. ఇకముందు ఈయన చేష్ఠలనుబట్టి శ్రీమహారాజుకు యోగ గూర్చిన క్షుణ్ణ అవగాహన ఉన్నట్టు తెలుస్తుంది. యోగకు మరి దేనితోను పోల్చలేని అనూహ్యమయిన ప్రత్యేకతఉంది. పాపులను ఉద్ధరించడానికి శ్రీగజానన్ మాఘ బహుళ సప్తమినాడు ప్రగటించారు. షేగాంలో దేవీదాస్ పాటుర్కర్ అనే బ్రాహ్మణుడు తన కుమారుని ఋతుశాంతి విధి కారణంగా తన

స్నేహితులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసాడు. ఎంగిలిఆకులు మిగిలి పోయిన తినుబండారాలతో సహాఇంటి బయట పారవేసారు. ఆచోట శ్రీగజానన్ మహారాజ్ కూర్చుని ఉండగా చూడడం తటస్థించింది. అతని శరీరంపై జీర్ణావస్థలో ఉన్నచొక్కా, నీరుత్రాగడానికి ఒక కమండలం మరియు పొగత్రాగడానికి ఒక మట్టితో తయారుచేసిన గొట్టం తప్ప మరిఇంక ఏమీలేవు. ఉదయించే సూర్యుని తేజస్సు కల శరీరం, నాశికాగ్రంపై కేంద్రీకృతమయిన కళ్ళు అతని యోగికశక్తిని తెలియ పరుస్తున్నాయి. ఆవిధంగా పారవేసిన ఎంగిలి ఆకులనుండి మిగిలిన మెతుకులను రోడ్డు ప్రక్కన కూర్చుని అతను తీసుకుంటున్నాడు. సాధారణమానవునికి, ఈఅన్నమే బ్రహ్మ అని సూచించటమే అతని ఈచర్యకి కారణం. సూక్తులు, ఉపనిషత్తులు కూడా ఈవిషయమే చెపుతాయి. బనకటలాల్ అగర్వాల్ మరియు దామోదర్ పంత్ అతని ఈవిధమయిన ప్రవర్తనకి ఆశ్చర్యపోతారు. నిజంగా ఆకలి వేసిఉంటే ఇతను పాటుర్కర్ లాంటిమంచి బ్రాహ్మణున్ని అర్థించి ఉంటే వెంటనే భోజనం పెట్టి ఉండేవాడుకదా అని వీరిద్దరు అనుకున్నారు.


బనకట్ తన స్నేహితునితో అతని ఇకముందు కదలికలు చూద్దాము అని అన్నాడు. నిజమయిన యోగులు ఒక్కోసారి పిచ్చివారిగా ప్రవర్తిస్తారని వ్యాసుడు భాగవతంలో అన్నాడు. ఇతని విషయం కుడా అలాంటిదే కావచ్చు. అనేకమంది ఆదారినుండి వెళ్ళారు కానీ వీరద్దరే ఈవ్యక్తిని పరిశీలించేందుకు ఆకర్షితులయ్యారు. తెలివయిన మరియు ప్రజ్ఞావంతులు మాత్రమే గుళకరాళ్ళలోని వజ్రాన్ని వెతకగలరు. ఆరోడ్డుమీదపడిన అన్నం ఎందుకు తింటున్నావు అని అడుగుతూ నేను మంచి భోజనం పెడతాను అని అతనితో బనకటలాల్ అంటాడు. దానికి సమాధానంగా శ్రీగజానన్ కేవలం వారివైపుచూస్తాడు. అతని ఆ విశాలమయిన వక్షస్థలం, కండలు తిరిగిన భుజాలు, నాసికాగ్రంపై కేంద్రీకృతమయిన కళ్ళు మరియు తేజోమయమయిన ముఖము వీరిరువురికి పరమ ఆనందం కలిగించాయి. అతి వినయంతో వీరు అతనికి నమస్కరించి, ఒక విస్తరలో భోజనం వెంటనే తేవలసిందిగా దేవీదాసు పంత్‌ను కోరారు. శ్రీదేవీదాసు తెచ్చి శ్రీమహారాజ్ ముందుఉంచాడు. అతను ఏవిధమయిన ఇష్టాఇష్టాలు లేక అన్నం, మిఠాయిలు కలిపివేసి తన ఆకలి తీర్చుకున్నాడు. ఒక మహారాజుకు చిన్నగ్రామం బహుమతిగా ఇచ్చినట్టుగానే ఈ భోజనంకూడా శ్రీమహారాజ్ కు అనిపిస్తుంది. బ్రహ్మరసంతో ఇంతకుముందే సంతృప్తి చెందిన శ్రీగజానన్ కు ఈ భోజనం ఒక మహారాజు కు చిన్న గ్రామం కానుకగా ఇచ్చినట్టు అనిపించింది. అతను పిచ్చివాడేమో అని పిలిచినందుకు బనకటలాల్ బాధపడ్డాడు. ఆ సమయంలో పక్షులు కూడా తమస్థావరాలను వదిలి బయటకు రావటానికి సాహసించలేని తీవ్రమయిన మధ్యాహ్నము. అటువంటి తీవ్రమయిన ఎండలో స్వయంగా బ్రహ్మవలే ఏవిధమయిన భయం లేకుండా పరమానందంగా శ్రీగజానన్ కుర్చున్నారు.

శ్రీమహారాజు భోజనం అయితేచేసారు కాని అతని కమండలంలో నీరు లేని విషయం దామోదర్‌పంత్ గమనించాడు. మహారాజ్ మీరు ఒప్పుకుంటె నేను మంచినీళ్ళు తీసుకువస్తాను అని బనకటలాల్ అన్నాడు. నీకు తేవాలని ఉంటే వెళ్ళి తీసుకురా అని మహారాజు నవ్వి అన్నారు. బ్రహ్మ ప్రతిచోటా ఉన్నాడు మరియు బ్రహ్మ నీకు నాకు మధ్య ఏవిధమయిన బేధభావం చూపడు. కాని మనం ఈప్రాపంచిక పద్ధతులు అనుసరంచాలి. అందుకే భోజనం అయినతరువాత నీళ్ళు కూడా శరీరానికి అవసరం. ఈ విధమయిన సమాధానానికి బనకటలాల్

సంతోషించి శ్రీమహారాజు కొరకు త్రాగేనీరు తెచ్చేందుకు వెల్లాడు. ఇంతలో రోడ్డుప్రక్కన పశువుల కొరకు నింపిఉంచిన నీళ్ళకుండి దగ్గరకు శ్రీమహారాజు వెళ్ళి ఆ నీళ్ళతో దాహం తీర్చుకున్నారు. బనకటలాల్ చల్లటి నీళ్ళు ఉన్న కుండతో తిరిగివచ్చి శ్రీమహారాజును ఆ కుండినుండి మురికినీళ్ళు త్రాగవద్దని వేడుకున్నాడు. శుభ్రం-అశుభ్రం, మంచి-చెడు అనే బేధ భావం లేకుండా ప్రపంచంలోని ప్రతివస్తువులోనూ బ్రహ్మ వ్యాపించి ఉన్నాడు అని శ్రీమహారాజు అన్నారు. బ్రహ్మ మంచినీళ్ళలోనూ మురికినీళ్ళలోనూ మరియు వాటిని త్రాగే ప్రాణిలో కూడా బ్రహ్మ వ్యాపించిం ఉన్నాడు. ఈ విధమయిన విశ్వవ్యాపి అయిన భగవంతుని ప్రకృతిని, మరియు ఈప్రపంచం ఎలాఉద్భవించింది అనే విషయం ప్రయత్నించి మీరు అర్ధంచేసుకోవాలి. దానికిబదులు మీరు ప్రాపంచిక అనుబంధాలలో నిమగ్నమవుతున్నారు. శ్రీమహారాజు నుండి ఈవిధంగావిన్న బనకటలాల్ మరియు దామోదరపంత్ ఇద్దరు కుడా వంగి శ్రీమహారాజుకు నమస్కరిద్దామనుకుంటె, వారి ఈ కోరిక తెలుసుకున్న శ్రీమహారాజు గాలివేగంతో పారిపోయారు.
ఈ"గజానన్ విజయ గ్రంథం" అందరికీ సంతోషాన్ని తెచ్చుగాక!

"శుభం భవతు"

1. అధ్యాయము సంపూర్ణము.



బనకటలాల్ ఇంటిలోని దృశ్యం

## 2. అధ్యాయము

శ్రీగణేశాయనమః చంద్రభాగ నదీతీరమున నివసించే భగవంతులకు భగవంతుడవు, పేదలపెన్నిధివి, రుక్మిణివరా నన్ను దయతోచూడు. ఓ భగవంతుడా నీకృప లేనిదే ప్రతీది వ్యర్థం. జీవంలేని శరీరాన్ని ఎవరూ లక్ష్యపెట్టరు. చెరువులో నీళ్ళు ఉంటేనే దానికి అందం. పళ్ళలో ఉండే రసం వల్లనే వాటి తొక్కలకు కూడా ప్రాధన్యత వస్తుంది. మీఆశీస్సులు కూడా అటువంటి పండ్లరసం వంటివే. నామొర దయచేసి ఆలకించి, నాపాపాలను, విపత్తులను, దారిద్రమును దూరంచెయ్యండి.

ఇంతకుముందు అధ్యాయములో శ్రీగజానన్ బనకటలాల్‌ను ఒక్కసారిగా వదలి వెళ్ళిపోవడం మనం చూసాము. అప్పటినుండి శ్రీగజానన్‌ను మరల చూసేందుకు బనకటలాల్ అతిఆకాంక్ష పడుతున్నాడు. తల్లికోసం దూడలాగ అతను ప్రపంచక విషయాలయిన తిండి నీరు కూడా మర్చిపోయి శ్రీగజానన్ గూర్చే నిరంతరం ఆలోచిస్తు ఉన్నాడు. ఈతను తన మానసికస్థితిని ఎవరితోనూ, తన తండ్రితోకూడా పంచుకోలేక పోయాడు. అతను షేగాం అంతా వెతికినా శ్రీగజానన్ ను కనుక్కోలేకపోయాడు. కానీ అతని తండ్రి తన యవ్వనకుమారుని ముఖంమీద కనిపిస్తున్న ఆతృత, నిస్పృహ గమనిస్థాడు. అతని ఈవిషయానికి కారణం అడుగుతాడు. ఎందుకంటే భగవంతుని ఆశీర్వచనాలతో జీవితంలో సుఖంగా ఉండేందుకు కావలసిన అన్నివస్తువులు వారికి సమృద్ధిగా ఉన్నాయి. దానికి బనకటలాల్ సమాధానం చెప్పలేదు మరియు శ్రీగజానన్ గురించి వెతుకుతూనేఉన్నాడు. ఎట్టకేలకు తన ఇరుగు పొరుగు న ఉండే శ్రీరామాజిపంత్ దేష్‌ముఖ్ అనే భక్తిగల వృద్ధుడికి శ్రీగజానన్ గూర్చి, అతనిని వెతకడం గూర్చి అన్నివిషయాలూ బనకటలాల్ చెపుతాడు. అవన్నీ బనకటలాల్ నుండి విన్న రామాజీపంత్ అతను ఒక గొప్పయోగి అని, అటువంటియోగులను కలుసుకోవడం పూర్వజన్మలోని పుణ్యకార్యాల వల్లనే సంభవం అవుతుంది అని అంటాడు. అందువల్ల బనకటలాల్‌ను వెతకడం కొనసాగించమని ప్రోత్సహిస్తూ తనను కూడా ఆయోగి కనిపిస్తే దర్శనానికి తీసుకొని వెళ్ళమని అతను అన్నాడు.

గోవింద్‌బువా తాకళికర్ అనే ప్రసిద్ధ కీర్తనకారుడు కొద్దిరోజుల తరువాత షేగాం వస్తాడు. అతని కీర్తన శివాలయంలో ఏర్పాటు చేయబడింది, అది వినడానికి చాలామంది జనులు సమావేసం అయ్యారు. బనకటలాల్ కూడా వెళ్ళాడు. తన మిత్రుడయిన పీతాంబర్ ను ఆ గుడి లో కలుస్తాడు, మరియు శ్రీగజానన్ గూర్చి అన్ని విషయాలు వివరిస్తాడు. వాళ్ళు కీర్తన వినేందుకు కూర్చుంటారు. లో ! అక్కడే శ్రీగజానన్ కూడా ఏకాగ్రతతో గోవిందబువా ను వింటూ ఉన్నారు. ఒక లోభికి బంగారం కనిపంచినట్టుగా, నెమలికి మబ్బు కనిపించినట్టుగా వారు సంతోషపడ్డారు. బనకటలాల్ మరియు పీతాంబర్ లేచి శ్రీగజానన్ దగ్గరకు వెళ్ళి నమస్కరించి ఏమయినా తినేందుకు కావాలా అని అడుగుతారు. శ్రీగజానన్ వారివైపు చూసి వెళ్ళి ఏ మాల ఇంటినుండి అయినా కొద్ది రొట్టె తెమ్మని అన్నారు. బనకటలాల్ వెంటనే రొట్టె కూరగాయలు తెచ్చి శ్రీగజానన్‌కు ఇస్తాడు. అదితిని పీతాంబర్‌ను నదిలోనుండి తన కమండలంలో నీళ్ళు తెమ్మని అతను అంటారు.

నదిపూర్తిగా ఎండిపోయింది, అందువల్ల ఎవరి ఇంటినుండి అయినా నీళ్ళు తెస్తానని పీతాంబర్ అంటాడు. శ్రీగజానన్ ఆ నదినుండే నీళ్ళు తెమ్మని, అంతేకాక తనకమండలంలో నీళ్ళు చేతితోనింపకుండా, కమడంలాన్నే నీళ్ళలో ముంచి తెమ్మని వక్కాణిస్తారు. పీతాంబర్ నదికి వెళ్ళి చూస్తే, కమండలం తిన్నగా నీళ్ళలో నింపేందుకు సరిపడా నీళ్ళు కనిపించలేదు ఏమిచెయ్యాలి ? అతను సంగ్దిద్ధంలో పడ్డాడు. చివరికి సాహసించి కమండలాన్ని నీళ్ళలో ముంచుతాడు. ఒక మహాద్భుతం జరిగింది. కమండలం తిన్నగా పూర్తిగా నీళ్ళలోకి పోయింది మరియు మురికినీరు స్వచ్ఛమయిన నీరుగామారి కమండలం నిండింది. అతను మరొకసారి ప్రయత్నించాడు. ఆశ్చర్యకరంగా ఎక్కడ నీళ్ళలో కమండలం తగిలించినా స్వచ్ఛమయిన నీరు ఎగసి కమండలం నిండుతోంది. ఇది అంతా శ్రీగజానన్ యోగిక శక్తివల్లనే అని అతనికి అప్పుడు అర్ధంఅయింది. పీతాంబర్ నీళ్ళు తెచ్చి శ్రీగజానన్‌కు ఇస్తాడు. అతను నీరుత్రాగి ఇలా అన్నారు – "ఆమాలి దగ్గర నుండి తెచ్చిన రొట్టెతో నన్ను సంతృప్తి చేసేందుకు ప్రయత్నించకు, నాకు నీనుండి వక్కకావాలి." బనకటలాల్ అతనికి వక్క ఇచ్చి దానితోపాటు ఒక రాగి నాణెం దక్షిణగా ఇస్తాడు. తను వ్యాపారిని ఏమీ కాను (ఈ ధనం స్వీకరించడానికి) అని శ్రీగజానన్ అంటారు. భక్తి కావాలని అడుగుతారు. తరువాత చిత్తసుద్ధితో కీర్తన వినమని బనకట్‌ను, పీతాంబర్‌ను శ్రీగజానన్ అడిగారు.

భాగవతంలోని ఒక కీర్తనతో గోవిందబువా తన కీర్తన ప్రారంభించాడు. గోవిందబువా ఆ కీర్తనలోని మొదటి పంక్తి ఆలాపించగానే శ్రీగజానన్ తరువాత భాగాన్ని గట్టిగా ఆలాపిస్తారు. ఈవిధంగా ఆలాపించిన వ్యక్తి మహాగొప్ప పండితుడు అయి ఉండాలి అని గోవిందబువా ఆశ్చర్యపోయి అంటాడు. ఈవిధంగా అంటూ శ్రీగజానన్‌ను మందిరంలోకి రావలసిందిగా విన్నవిస్తాడు. మిగిలిన వ్యక్తులుకూడా అదేవిధంగా విన్నతించినప్పటికీ వారిని శ్రీగజానన్ మహారాజు లక్ష్యపెట్టలేదు. తరువాత గోవిందబువా స్వయంగా మహారాజుతో "మీరు సాక్షాత్తు శివుని అవతారం" దయచేసి లోపలికి రండి అంటాడు. దానికి "నువ్వుచెప్పినదానిమీద ధృఢంగాఉండు. ఇప్పుడే నువ్వు భగవంతుడు ప్రతిచోటాఉన్నాడు అని అంటూ ఇప్పుడు నన్ను మందిరంలోకి రమ్మని ఎందుకు బలవంతంచేస్తున్నావు ? నువ్వు భోధించే విషయం నువ్వే పాటించాలి. అంతేకాక విద్యార్ధి మాటలతో ఆడడం అనేది వదలాలి. నువ్వు భోధించిన భాగవతంలోని శ్లోకానికి విరుద్ధంగా ప్రవర్తించడం ఉచితంకాదు. నువ్వు ఒత్తి జీవన భత్యంకోసం భోధన చెయ్యటం అనేది నాకోరిక కాదు. ఇకవెళ్ళి నీ కీర్తన కొనసాగించు" అని శ్రీమహారాజు ఈవిధంగా అంటారు. బువా వెనక్కివచ్చి షేగాంకి ఒక ఆణిముత్యం వచ్చింది జాగ్రత్తగా కాపాడండి. ఈ మానవ రూపంలో వచ్చిన పాండురంగ వలన షేగాం పంఢరపూర్ అవుతుంది. అతనికి అణకువగా ఉండి సేవచేస్తూ మీతోఉండేలా చూసుకోండి, దీనివల్ల మీకు సంతోషం దొరుకుతుంది అని ప్రజలకి ప్రకటన చేసాడు.

అత్యంత పొంగివస్తున్న ఆనందంతో బనకటలాల్ ఇంటికి వచ్చి శ్రీగజానన్ గూర్చిన విషయం తన తండ్రి అయిన భవానీరాంకు చెప్పి మరియు శ్రీగజానన్‌ను తమ ఇంటికి తెచ్చేందుకు అనుమతి తీసుకున్నాడు. 4 రోజులుపాటు వెతికిన తరువాత మాణిక్ చౌక్ లో మహారాజును బనకటలాల్ చూస్తాడు. ఆసమయం సూర్యాస్థమాన సమయం కానీ, బనకటలాల్‌కి అది శ్రీగజానన్ రుపంలో సుర్యోదయం

అయింది. ఇంటికి చేరుతున్న ఆవులు శ్రీకృష్ణుడు అనుకుని శ్రీగజానన్ చుట్టూచేరాయి. దుకాణుదారులు సాయంత్రం దీపంపెట్టే సమయంలో శ్రీమహారాజును బనకటలాల్ తమ ఇంటికి తెస్తాడు.

యోగిని చూచినంత మాత్రంలోనే అతి ఆనందంతో భవానీరాం అతనికి మొక్కి కూర్చునేందుకు ఒక చెక్కపీట ఇచ్చి ఇలా అన్నాడు: "శివుని అవతారం అయిన మీరు ఈవిధంగా సాయంత్రం మాయింటికి విచ్చేసారు, నేను భోజనం పెడదామనుకుంటున్నాను, దయచేసి అంగీకరించండి. ఈవిధంగా సాయంత్రం సమయంలో మిమ్మల్ని ఇంటి దగ్గర పొందడానికి నేను చాలా అదృష్టవంతుడను. సాయంత్రం సమయంలో శివుని ఆరాధించే అవకాసం దొరకడము చాలా అదృష్టమని స్థందపురాణంలో కూడాచెప్ప బడింది". ఈవిధంగా అంటూ శ్రీమహరాజును భిల్వ పత్రంతో పూజిస్తాడు. బనకటలాల్ తండ్రి శ్రీమహరాజును భోజనానికి అయితే ఆహ్వానించాడు కానీ భోజనం ఇంకా తయారుకాలేదు. ఒకవేళ భోజనంతయారు అయ్యేవరకు ఈయోగి ఆగకపోతే చాలానిరాశ అవుతుంది. ఎందుకంటె భగవాన్ శివుడు ఈవిధంగా భోజనం తీసుకోకుండా తన ఇల్లు వదలి వెళ్ళిపోవడం. అందుచేత ఏమి చేయాలనే సంగ్దిగ్ధంలో పడ్డాడు. ఆలోచించి శ్రీమహరజుకు ఉదయం తయారుచేసిన పూరీలు పెడదామని నిర్ణయించాడు, కారణం వేగించిన వస్తువులు పాచి పట్టినవిగా భావించరని. దీనికంటె ముఖ్యంగా తను నిష్కల్మమయిన మనస్సుతో ఈవిధంగా భోజనం కోసం మహరాజును ఆహ్వానించాను అని అతనికి తెలుసు. అందుకని పూరీలు, బాదములు, ఎండు ద్రాక్షలు, అరటిపండ్లు మరియు నారింజలు ఒక పళ్ళెంలోతెచ్చి శ్రీమహారాజు ముందు పెడతాడు. నుదుటికి విభూధి పెట్టి మెడలో ఒకపూలహారం కూడావేసాడు.

శ్రీగజానన్ వడ్డించిన ప్రతి వంటకం తింటూ, కనీసం ముగ్గురు తినగలిగే అహారంతిని ఆరాత్రికి బనకటలాల్ ఇంటిలోనే బసచేసారు. మరుసటి రోజు ఉదయం వంద బిందెలనీళ్ళతో బనకటలాల్ శ్రీగజాననన్‌కు మంగళ స్నానం చేయించాడు. పురుషులు,స్త్రీలు ఆయనకు సుగంధ తైలమర్ధనం చేసి, సబ్బుతోతోమి, కడిగి స్నానం చేయించారు.స్నానం తరువాత మంచిఖరీదయిన కాషాయవస్త్రం ధరించేందుకు ఇచ్చి ఒకఎత్తయిన అలంకరించిన ఆసనంమీద కార్చుండబెట్టారు. తులసీదళాలు ఉన్న పూలహారాలు ఆయన మెడలో వేసి గంధం నుదుటి మీదపెట్టి, పండ్లు, మిఠాయిలు తినడంకోసం ఇచ్చారు. ఆవిధంగా బనకటలాల్ ఇల్లు భక్తులకు ద్వారకలా అయింది.

ఆరోజు సోమవారం మహాశివునికి ప్రియమయిన రోజు. ఒకేఒక వ్యక్తితప్ప, మిగిలినవారు శ్రీగజాననన్‌ను ఆరాధించి కోరిక నెరవేర్చుకున్నారు. ఆవ్యక్తి బనకటలాల్ కుటుంబీకుడయిన ఇఛ్ఛారాం. అతను శివభక్తుడు మరియు ఆరోజు శివుని ప్రియమైన సోమవారం కావడంవల్ల శ్రీగజానన్ శివస్వరూపం కాబట్టి సాయంత్రం పూజించాలని కోరుకున్నాడు. సాయంత్రం, ఇఛ్ఛారాం స్నానంచేసి ప్రగాఢభక్తితో శ్రీగజాననన్‌ను పూజించాడు. తను ఉదయంనుండి ఉపవాసం ఉండిఉండడం, మరియు తనుఇవ్వబోయే ఆహారం శ్రీగజానన్ స్వీకరించి తిన్న తరువాత తను ఆహారం తీసుకుంటానని శ్రీమహారాజుతోఅంటూ కనీసం నలుగురు వ్యక్తులు తినగలిగే అన్నం, కూరలు, పూరీలూ, అనేకరకాలయిన మిఠాయిలు, నెయ్యి,

పండ్లు ఇంకాఅనేక పదార్థాలు ఒక విస్తరలోపెట్టి శ్రీగజానన్ ముందుఉంచుతాడు. ఆవిస్తరచూసిన శ్రీమహారాజు తనలోతాను ఈవిధంగా అనుకున్నారు. ఓకక్కుర్తి గణప్యా, ఎప్పుడూ తిండితిండి అనేదికదా ఇక ఆలోచించకుండా ఈవిస్తరలో పదార్థాలుతిని నీ కక్కుర్తితనం ఎంతోవీళ్ళని చూడనీ. ఇలాఅనుకుంటూ ఆపదార్థాలు తినడం ప్రారంభించి ఒక్క ఉప్పుతునక కూడా ఆవిస్తరలో మిగల్చలేదు. ఈవిధంగా బలవంతంగా తినడంవల్ల ఫలితం ఏమవుతుందో చూపించడానికి, శ్రీగజానన్ తనుతిన్న పదార్థాలన్నీ వాంతి చేస్తారు. శ్రీరామదాసుస్వామి కూడాఒకసారి ఇదేవిధంగా చేసారు. ఒకసారి క్షీరాన్నం తినాలని బాగాకోరిక కలిగి, అడిగి కడుపునిండా తింటారు. అతిగా తినడంవల్ల ఫలితంగా వాంతిఅవుతుంది. అటువంటి కోరికను జయించడంకోసం ఆవాంతిచేసిన పదార్థాలను శ్రీరామదాసు తిరిగి తినడంప్రారంభించారు. ఇదేవిధంగా శ్రీగజానన్ ఎటువంటి పదార్థాలు, ఎంతఅయినా జీర్ణించుకోగల శక్తి సామర్ధ్యం ఉన్నవారు అయినా, ఈవిధంగా బలవంతంచేసి తినిపించేవారికి పాఠం చెప్పేందుకు ఇలాచేసారు. ఆతరువాత భక్తులు ఆస్థలం పూర్తిగా శుభ్రంగాకడిగి, శ్రీగజానన్‌కు కూడా స్నానంచేయించి, ఒక ఎత్తయిన ఆసనంమీద కూర్చుండపెడతారు. చాలామందివచ్చి శ్రీగజానన్‌కు నమస్కరించారు. వాళ్ళు భక్తిగీతాలు కూడా పాడడం ప్రారంభించారు. శ్రీగజానన్ అవివింటూ, చాలా ఆనందపడుతూ, ఆతన్మయత్వంలో వాళ్ళభజనస్వరంలో గణ గణ గణాతబోతే అని పాడడం ప్రారంభించారు. ఈవిధమయిన ఈయన గణ గణ గణాతబోతే అనేపాట వలన భక్తులు ఈయనను గజానన్ అనిపిలవడం ప్రారంభించారు. స్వయానా బ్రహ్మ అవడంచేత ఆయనకు ఏవిధమయిన పేరు అవసరంలేదు. సాధారణంగా యోగులు తమయోగావస్థలో ధ్యానంలో ఉంటారు. అందులో వారికి దొరికే రసానందం దేనితోపోల్చలేనిది. భక్తులు ఆషాఢ మాసంలో పంఢరపూర్, సింహలగ్నంలో నాసిక్, కుంభమేళకు హరిద్వార్ వెళుతున్నట్లు శ్రీగజానన మహారాజు కోసం షేగాం వెళ్ళడం ప్రారంభించారు.

స్వయంగా విఠల నారాయణుడయిన స్వామిసమర్థ గజానన్ దృఢనిశ్చయంతో షేగాంలో ఉన్నారు. ఈయన మాటలు గోదావరి ఒడ్డు అయితే దానినుంచి వచ్చేఆనందం హరిద్వార్ లాంటిది. శ్రీగజానన్ మందిరంగా మారిన బనకటలాల్ ఇంటికి దర్శనంకోసం వెళ్ళేందుకు షేగాం అంతా భక్తులతో నిండిఉంది. ఈవిధంగా బనకటలాల్ ఇంటికి అనేకమంది శ్రీగజానన్ దర్శనార్థం వస్తూఉన్నారు. బ్రహ్మజ్ఞానంపొందినవానికి కులంలేదు. సూర్యకిరణాలు అందరికీ ఒకేవిధంగా లభ్యంఅవుతాయి. కొత్తగుంపులు రోజూ షేగాం వస్తూఉండగా, రోజూ వందలాది భక్తులకు ప్రసాదం వడ్డించబడేది. నిజంగా నాలాంటి ఒకచిన్న కీటకానికి ఈవిషయం వర్ణించ సఖ్యంకానిది. ప్రతీదీ శ్రీగజానన్ వల్లనే చెప్పబడింది / వర్ణించబడింది. నేను కేవలం దీనికి ఒక సాధనంగా వాడబడ్డాను. ఈయన జీవితచరిత్ర చాలావిశాలమయినది. నేను చెప్పడంలో చాలావెనకబడతాను. అయినాసరే ఈయన దినచర్యగురించి ఇక వర్ణిస్తాను.

ఒక్కొక్కసారి చక్కగా స్నానంచేసేవారు. మరోసారి మురికినీళ్ళు త్రాగేవారు. గాలివేగంలా ఈయన దినచర్య చాలాచంచల మయినది. పొగ త్రాగడానికి ఇష్టపడేవారు కానీ దానికి బానిస కాలేదు. ఇంక శ్రద్ధతో తరువాత అధ్యాయం వినండి.

ఈగ్రంథం భక్తులకు ఒక అనుచిత మార్గదర్శిని కావాలని దాస్‌గణు కోరుకుంటున్నాడు.

**"శుభం భవతు"**

**2. అధ్యాయము సంపూర్ణము.**



జానారావు దేశ్‌ముఖ్ కోలుకున్న దృశ్యం

# 3. అధ్యాయము

**శ్రీగణేశాయనమః ! ఓ సచ్చిదానందా శ్రీహరి నాయందు దయఉంచు, ఎందకంటే** నువ్వు ఎప్పుడూ అల్పజీవులపైన క్రోధం చూపలేదు. నీవు దయాసాగరుడవు దుఖితులకు తల్లివంటివాడివి మరియు భక్తులకు కల్పతరువువంటి వాడవు. ఓరామా నీయొక్క ఈవిధమయిన ప్రతిభ మహామునులచేత చెప్పబడింది. అందుచే పురుషోత్తమా, విలంబం చేయకుండా ఈ దాస్‌గణును కూడా ఆశీర్వదించండి.

బనకటలాల్ ఇంటిలో శ్రీగజానన్ మహారాజు బసచేసారు. దూరప్రదేశాలనుండి కూడా ప్రజలు ఆయన దర్శనంకోసం రావడం ప్రారంభంఅయింది. తేనె ఉన్నచోటుకు ఈగలు వాటిఅంతట అవేవస్తాయి. దానికి ఆహ్వానం అవసరంలేదు. ఇక ఒకరోజు ఏమయిందోవినండి. సూర్యోదయసమయం, తూర్పుదిశ ఎర్రగాఉంది, పక్షులు ఉదయరాగాలు తీస్తూఉండగా, చల్లటిగాలి వీస్తూఉండగా, వృద్ధులు తమ శయన కక్షలోఉండి భగవంతుని నామస్మరణ చేస్తూఉన్న సమయంలో శ్రీమహారాజుకూడా మంచి ఆహ్లాదకరమయిన మనస్సుతో కూర్చునిఉన్నారు. సూర్యుడు కొద్దిగా తలఎత్తేటప్పటికి చీకటి పారిపోయింది. పతివ్రత స్త్రీలు ఆవుపేడకలిపిన నీళ్ళు ఇంటిముందర వాకిళ్ళలో చల్లుతున్నారు మరియు ఆవుదూడలు తల్లిపాలకోసం పరిగెడుతున్నాయి. ఇటువంటి ఆహ్లాదకరమయిన వాతావరణంలో ఒక బైరాగి శ్రీగజానన్ మహారాజు దర్శనానికి వచ్చాడు. చినిగిపోయిన వస్త్రాలలో అతను ఒకభిక్షగాడిలా కనిపిస్తున్నాడు. శ్రీమహారాజు చుట్టూకూర్చున్న ధనవంతుల నుండి ఈభిక్షగాడిలా కనిపిస్తున్న వ్యక్తి ఎలా ఆహ్వానం పొందగలడు ? అతనిదగ్గర ఒక జీర్ణావస్తలోఉన్న ఒకచిన్న వస్త్రం, తలకి ఒకరుమాలు మరియుభుజానికి ఒకసంచి వేలాడుతూఉంది. అస్తవ్యస్తమయిన జుత్తు వీపువైపువాలి ఉంది. అతనుశ్రీగజానన్‌ముందు ఒకమూల నిశ్శబ్ధంగాకూర్చున్నాడు. శ్రీగజానన్ మహారాజు దర్శనానికి వస్తున్న అనేకమందిలో ఈబీదవాడిని ఎవరూ లక్ష్యపెట్టలేదు. అలాకూర్చునే శ్రీగజానన్ దగ్గరకివెళ్ళి ఎలా పాదస్పర్శ చేయాలని ఆలోచిస్తున్నాడు.

ఇతను శ్రీగజానన్ గొప్పతనంగురించి కాశీలోవిని గంజాయి శ్రీమహారాజుకు బహుమానంగా ఇద్దామని మొక్కుకుని వచ్చాడు. అతనిమొక్కు తీర్చుకునేందుకు మొదట ఆయనదగ్గరకు వెళ్ళడానికి అవకాశం దొరకటంలేదు, ఒకవేళ దొరికినా గంజాయి పేరువింటూనే అక్కడిప్రజలచేత తన్నులుతినవలసి వస్తుందేమో ? అసలు శ్రీగజానన్ దగ్గరకు రావడానికి ఉద్దేశం తను శ్రీమహారాజుకు మొక్కుకున్న గంజాయి ఇవ్వడమే. గంజాయి ఎందుకు అనుకున్నాడంటే తనకు స్వయంగా గంజాయిఅంటే ఇష్టం, అందువల్ల అదేగొప్ప బహుమానం అనుకున్నాడు. ఈవిధంగా అతను మనస్సులోఅనుకుంటున్న విషయం శ్రీగజానన్ అర్ధంచేసుకుని, అక్కడచేరిన భక్తులతో ఈబైరాగిని తనదగ్గరకు తెమ్మని శ్రీమహారాజు అన్నారు. యోగులు భూత, భవిష్య మరియు వర్తమానాలు తెలిసినవారు, కనుక తను ఈ షేగాం రావడానికి కారణంకూడా శ్రీగజానన్‌కు తెలిసిఉండాలి అనిఅనుకున్నాడు. ఆబైరాగిని తనదగ్గరకు తేగానే మూడునెలల నుండి నీసంచిలోఉంచిన మూటబయటకు తియ్యి అని

శ్రీమహారాజు అనడంతో ఆబైరాగి ఆనందంలోమునిగి దొర్లడంప్రారంభించాడు. సిగ్గులేకుండా నాకు గంజాయి ఇద్దామనుకుని వచ్చి ఇప్పుడు సంచిలోంచి తీయడానికి సిగ్గుపడతావేమి అని శ్రీమహారాజు అన్నారు. నేనుతీసి ఇస్తున్న ఈగంజాయి నాజ్ఞాపకార్థం శాశ్వతంగా శ్రీమహారాజు అంగీకరించాలని నివేదిస్తున్నాను అని చురుకైనబుద్ధిగల ఆబైరాగి అన్నాడు. మీకు గంజాయి అవసరంలేదు అనినాకుతెలుసు కానీ నా నమ్రమయిన ఈకానుకను కృపయా స్వీకరించడి. భక్తులయొక్క కోరికలన్నీ భగవంతుడు పూర్తిచేస్తాడు, ఉదాహరణకు శివుని తనగర్భంనుండి పిల్లవానిగా జన్మించమని అంజని ప్రార్థించగా శివుడు అంగీకరించి మహారుద్ర హనుమాన్‌గా పుట్టాడు. ఈవిధంగా కోతిరూపంలో భగవాన్ శివుడు పుట్టడం తనభక్తుని కోరిక నెరవేర్చడంకోసమే. శ్రీగజానన్ కొద్దిగాసంకోచించారు, కానీ తరువాత అంగీకరించారు. అప్పుడు ఆబైరాగి గంజాయి తీసి, చేతిలోనలిపి, పొగగొట్టంలో నింపి శ్రీమహారాజుకు త్రాగేందుకు ఇచ్చాడు. ఈవిధంగా శ్రీగజానన్ గంజాయి త్రాగడం మొదలుపెట్టారు, కానీ దీనికి బానిస ఎన్నటికికాలేదు. తామరఆకు వలె ఈయన మక్కువకు, అనురాగాలకు అతీతులు. ఆబైరాగి కొద్దిరోజులు అక్కడ ఉండి రామేశ్వరానికి వెళ్ళిపోయాడు.

శ్రీమహారాజు ఒక్కోసారి చక్కటి మధురవాణితో వేదపఠనం చసేవారు. ఒక్కోసారి నిశ్శబ్దం పాటించేవారు. వేదపఠనం చేస్తున్నప్పుడు ఈయన బ్రాహ్మణుడు అని అనిపించేది. ఒక్కోసారి తనుతయారు చేసిన గీతాలను వేరువేరు రాగాలలో పాడేవారు, లేదా గణ గణ గణాతబోతె అనే తన మంత్ర పఠనం చేసేవారు. మిగిలినవేళ నిశ్శబ్దం పాటించేవారు, లేదా నిద్రపోయేవారు. ఒక్కోసారి పిచ్చివానిగా ప్రవర్తించేవారు లేదా అడవిలో తిరిగేవారు, లేదా ఊహించని రీతిగా ఎవరి ఇంటిలోకయినావెళ్ళేవారు.

జానారావ్ దేష్‌ముఖ్ అనే ప్రఖ్యాతమయిన వ్యక్తి షేగాంలో ఉండేవాడు. ఆయన మరణశయ్యపైన ఉన్నాడు. వైద్యులు అందరూకూడా ఈయన బతకడంమీద ఆశలు వదులుకోమని అతనిబంధువులకు చెప్పారు. వారికి ఇదివిచారకరమయినవార్త. వారు భగవంతుడిని ప్రార్థించారు, మొక్కుకున్నారు కాని ఉపయోగం లేకపోయింది. యోగులు చమత్కారం చెయ్యగలరు అనేనమ్మకంతో చివరి ఉపాయంగా వారు శ్రీగజానన్ దరికి చేరదామని అనుకున్నారు. సచ్చిదానందుడిని శ్రీజ్ఞానేశ్వర్ పునర్జీవిని చేసారు. అదేవిధంగా జానరావ్‌ను శ్రీగజానన్ చెయ్యగలరని వారినమ్మకం. అందువల్ల, శ్రీగజానన్ నివసించే బనకటలాల్ ఇంటికి జానరావ్ బంధువు ఒకరు వెళ్ళి, జానరావ్ వృత్తాంతం బనకటలాల్‌కు వర్ణించి, శ్రీగజానన్ పాదతీర్థం జానరావుకు ఇచ్చేందుకు ఇవ్వ వలసిందిగా వేడుకుంటారు. తన తండ్రిఅయిన భవానీరాం అనుమతితో ఒక గ్లాసునీళ్ళు శ్రీమహారాజు కాలికి తగిలించి, ఇది తీర్థంగా జానరావుకు ఇస్తున్నామని దానికి శ్రీగజానన్ సమ్మతించగా బనకటలాల్ ఆతీర్థం జానరావు కొరకుఇస్తాడు. అది త్రాగుతూనే జానరావుకు తెలివివస్తుంది. ఆతరువాత క్రమేణా జబ్బునుండి కోలుకున్నాడు. ఔషదాలన్నీ ఆపివేసి జానరావుకు శ్రీమహారాజు పాదతీర్థం రోజూఔషదంగా ఇచ్చారు. జానరావు ఒక వారంరోజులకు పూర్తిగా కోలుకున్నాకా, భవానిరాం ఇంటికి వెళ్ళి శ్రీగజానన్ మహారాజు దర్శనం చేసుకున్నాడు. శ్రీమహారాజు పాదతీర్థం అమృతంలా పనిచేసింది ఎందుకంటే ఈకలియుగంలో, ఈ యోగులే భగవంతులు. ఈవిధంగా జరగడంతో, శ్రీగజానన్ షేగాంలోఉన్నంతవరకు ఎవరూ చనిపోరాదని ఎవరయినా అనవచ్చు.

కానీ ఈతర్కంసరికాదు. యోగులు ప్రకృతిని వ్యతిరేకించరు, మరియు మృత్యువును ఆపరు. అసహజము లేదా ఆకస్మిక మృత్యువును వీరు తప్పించగలరు. శ్రీజ్ఞానేశ్వర్, శ్రీసచ్చిదానందుని మృత్యువును నవాషాలో నిరోధించారు. తరువాత శ్రీసచ్చిదానందుడు అళందిలో మరణించవలసివచ్చింది. యోగులకు ఈవిధమయిన ఆకస్మిక మరియు అసహజ మృత్యువును పసికట్టడం కష్టంకాదు.

మృత్యువులు మూడువిధాలుగా ఉన్నాయి:

1. ఆధ్యాత్మిక కారణంవల్ల – సహజ లేదా ప్రారబ్ధంవల్ల
2. ఆదిభౌతిక కారణంవల్ల – జీవన సరళి వలన
3. ఆదిదైవిక కారణంవల్ల – ఆకస్మిక లేదా అసహజ కారణంవల్ల

ఈమూడింటిలో మొదటిది చాలా శక్తివంతమైనది మరియు ఎవరూ ఆపసక్యంకానిది. రెండవది ఆదిభౌతిక మృత్యువు చెడు అలవాట్లు, క్రమశిక్షణలేని జీవన సరళి వల్ల శరీరంలో అనేకరోగాలు వల్ల వచ్చేది. మంచివైద్యుని సహాయంతో దీనిని ఆపవచ్చు. మూడవది ఆదిదైవిక మృత్యువు. యోగుల ప్రార్ధన మరియు ఆశీర్వచనాలవల్ల ఆపవచ్చు. ఇందులో మరల రెండువిధాలుగా చెయ్యవచ్చు.

1. భౌతిక – జీవనసరళి
2. దైవిక – భగవంతుని అప్రియతవలన

ఆధ్యాత్మిక మృత్యువును ఎవరూ నిరోధించలేరు. అర్జునుడు కుమారుడుఅయిన అభిమన్యుడు స్వయానా శ్రీకృష్ణుని ఎదుట చనిపోయాడు. జానారావు మృత్యువు అసహజమయినది కనుక శ్రీగజానన్ మహారాజు నిరోధించారు. భగవంతుని మీద ధృడవిశ్వాసంతో ఆయనకు మొక్కుకుంటేకొన్ని మృత్యువులను తప్పించవచ్చు. ఈవిశ్వాస బలమే అసహజ మృత్యువును ఆపుతుంది. ఇదేమృత్యువు, జీవితంలో ఆరు అవలక్షణాలను జయించిన యోగుల పాదతీర్ధం వలన కూడా ఆపవచ్చు. నిజమయిన యోగికి పూర్తిగా అర్పించుకోవాలేతప్ప, అందరూ కపటి సన్యాసులనుండి దూరంగా ఉండాలి. పూర్తిగా కోలుకున్నాక, శ్రీమహారాజు నివసించే మఠందగ్గర వందలాది భక్తులకు జానరావు అన్నసంతర్పణ చేసాడు.

దేష్‌ముఖ్‌ను కాపాడిన దృష్టాంతంతో శ్రీగజానన్ మహారాజుకు ఇబ్బందులు కలిగించాయి. వీటిని తొలగించుకోవడంకోసం శ్రీమహారాజు ప్రజలతో అసహజంగా, కఠినంగా అవవలసి వచ్చేది. శ్రీమహారాజు యొక్క ఈవిధమయిన ప్రవర్తనను ఆయన నిజమయిన భక్తులు భరించగలిగేవారు. నరసింహ భగవంతుని రూపానికి ప్రజలు భయభ్రాంతులు అయినా, ప్రహలాదుడు ఈయన బాహ్యరూపం వల్ల భయపడలేదు. ఆడపులి అంటే ప్రజలు భయపడతారు కానీ పులిపిల్లలు ఆ ఆడపులితో ఆడుతూఉంటాయి. ఇదేవిధంగా శ్రీమహారాజు కఠినత్వానికి ఆయన నిజమయిన భక్తులు భయపడలేదు. ఇప్పుడు ఇంకొక కథ వినండి:.........

వాననీళ్ళు పడడంతోనే నేలకు సువాసన వస్తుంది. అదేవిధంగా గంధం చెక్కతో తాకగానే ఒక సాధారణ చెక్కకు కూడా సుగంధం వస్తుంది. ఇదిసహజం. కానీ అంతలోనే ఆసాధారణమయిన చెక్క తనేగంధపు చెక్కను అనుకోవడం వెర్రితనం. చెరకు మొక్కలతోపాటు చెత్తమొక్కలుకూడా పెరుగుతాయి. యోగులు, పిశాచకులు కూడా ఈభూమండలం మీద జన్మించారు. ఘనులలో వజ్రాలతోపాటు మామూలు గుళకరళ్ళుకూదా దొరుకుతాయి. ఇవిరెండూ ఒకేచోటదొరికినా వాటివాటి విలువవేరు. మామూలు గుళకరాయికి, వజ్రానికి ఉన్న వెలుగు ఎలావస్తుంది ? అందువల్ల ఈవజ్రాలను పట్టితీసి, గుళకరాళ్ళను కాళ్ళక్రింద పడేస్తారు. షేగాంలో శ్రీగజానన్ మహారాజు దగ్గర విఠోబాఘాటోల్ అనే ఒకకపటి సన్యాసి పైనచెప్పిన గుళకరాయి వంటివాడు. అవినీతి, దొంగప్రవృత్తులు కలవాడయినా గొప్పభక్తునిగా నటిస్తుఉండేవాడు. శ్రీగజానన్ భోజనానికి, పొగత్రాగడానికి మరియు ఇతర అవసరాలకు నాపైనే ఆధారపడతారు, నేను ఆయనకు కుడిభుజంవంటివాడిని అనిచెప్పుకునేవాడు. శివుడికి నంది ఎటువంటిదో నేను శ్రీగజానన్‌కు అటువంటివాడను అని చెప్పుకుంటూ, అనేకమయిన వసతులు పొందేవాడు. విఠోబా ఏమిచేస్తున్నాడనే విషయం తనదైవజ్ఞానం వలన తెలుసుకున్న శ్రీగజానన్ ఈవిధంగా బుద్ధి చెప్పారు.

శ్రీమహారాజు ధర్శనానికి కొంతమంది షేగాంరావడం జరిగింది. శ్రీగజానన్ అసమయంలో నిద్రపోతూఉన్నారు. ఆయనను ఆనిద్రనుండి లేపడానికి ఎవరూ సాహసించరు. ఈవచ్చిన వ్యక్తులకు త్వరగా వెళ్ళిపోవాలని ఉంది,కానీ శ్రీమహారాజు దర్శనంకూడా చేసుకోవాలనీఉంది. వీరు విఠోబాను కలసి, విఠోబా  మాకు త్వరగాతిరిగి వెళ్ళి పోవాలనిఉంది, కానీ దానికి ముందు శ్రీమహారాజు దర్శనం మాకుకావాలి. ఆయన శిష్యులందరిలో నువ్వే శ్రీమహారాజుకు అతి ప్రియమయిన, చేరువైన, తెలివైన వాడవు కావున శ్రీమహారాజును నిద్రలేపు, మేముదర్శనంచేసుకుంటాము అని అన్నారు. ఈ విధమయిన వీరి నివేదనకి, విఠోబా పొంగిపోయి వెంటనేవెళ్ళి శ్రీమహారాజును నిద్రలేపుతాడు. వచ్చిన వాళ్ళకి దర్శనం అయితేఅయింది కానీ విఠోబాకి ముప్పు తెచ్చింది. ఒక కర్రతో శ్రీగజానన్ విఠోబాను తీవ్రంగా కొట్టి, ఓరి మూర్ఖుడా, నువ్వు ఇక్కడ వ్యాపారం మొదలు పెట్టావు, దీనిని సహిస్తూ ఉంటే భగవంతుని ముందు నేను తప్పుచేసిన వాడిని అవుతాను. కనుక నిన్ను నేను శిక్షించవలసిందే. మధిరను పానకంగా పరిగణించరాదు, విషాన్ని తాకకూడదు మరియు దొంగలను స్నేహితులుగా చేయరాదు అని శ్రీమహారాజు అంటూ, ఆ కర్రతో మరల ఆయన విఠోబాను వెళ్ళగొట్టారు.


ఆవిధంగా పారిపోయిన విఠోబా ఎప్పటికి తిరిగి రాలేదు. నిజమయిన యోగులు ఈవిధంగా ప్రవర్తిస్తారు. కపట సన్యాసులు, కొంతమంది స్వార్ధపరుల సహాయంతో అమాయక ప్రజలను తప్పుదారి పట్టిస్తారు. ఇది సంఘవిద్రోహక చర్య. సమాజం నుండి ఇటువంటి వారిని వెలివేసేందుకు నిజమయిన యోగులు ఎప్పుడూ ప్రయత్నిస్తూఉంటారు. పతివ్రత అయిన ఇల్లాలు, ఒక భోగం మనిషి ఇరుగు పొరుగుగా ఉంటే ఇష్టపడదు. బంగారంనగలు అల్యూమినియం నగలతో ఉండడానికి ఇష్టపడవు. చెడుబుద్ధి కలవారిని యోగులు స్వీకరించినా వారికి ప్రాధాన్యత ఇవ్వరు. వీరి పూర్వజన్మ వృత్తాంతం యోగులకు తెలుసు కాబట్టి ఏవిధంగా అయితే మల్లె మొక్కలు, ముళ్ళమొక్కలు ఒకేనేలమీద పెరిగినా వాటికి ఉండే ప్రాధాన్యతలో తేడాఉందో అదేవిధంగా యోగులు అందరినీ కాపాడుతున్నా ప్రతివారికి ఇచ్చే విలువ వేరేగానే ఉంటుంది.

విఠోబా చాలాదురదృష్టవంతుడు. యోగీశ్వరుని పాదాల స్పర్శ తగిలినా, దురదృష్ట వశాత్తు పోగొట్టుకున్నాడు. అతను యోగి గొప్పతనం అర్ధంచేసుకోలేకపోయాడు. అదికనుక అతను తెలిసికొనిఉంటే దైవిక భోగం పొందిఉండేవాడు. అతను కల్పవృక్షం క్రిందకూర్చుని ఒక గుళకరాయిని కోరుకున్నాడు లేదా కామధేనువునుండి ఒక కొబ్బరి కాయకోరుకున్నాడు. యోగుల సహచర్యంలో ఎవ్వరూ ఇలాచెయ్యరాదు.

భక్తులందరినీ ఈ గజానన్ విజయగ్రంథం రక్షించుగాక.

**"శుభం భవతు"**

3. **అధ్యాయము సంపూర్ణము.**



అగ్గిపుల్ల అంటుకున్న దృశ్యం

# 4. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓసర్వశక్తివంతా, అతిశక్తివంతమైన భగవంతుడా, నీలకంఠా, గంగాధరా, మహాకాళ, త్రయంబకేశ్వరా, శ్రీఓంకారా మీరు సాక్షాత్కారం ఇవ్వండి. మీరు, విష్ణువు జలము. జలచరము వంటివారు. ఎవరి ఇష్టప్రకారం వారు మిమ్మలను ఆరూపంలో పూజిస్తూఉంటారు. త్రికరణశుద్ధితో మిమ్మల్ని ప్రేమించినవారికి పిల్లలకు తల్లిప్రేమదొరికినట్టు మీఆప్యాయత పొందుతారు. నేను కల్మషంలేని, తప్పులేని, మీప్రేమను యాచిస్తున్న పిల్లవాడిని. నీవు అతిశక్తి వంతుడివి, కల్పతరువువి. నాకోరికలను దయతోనెరవేర్చు.

స్వామిగజానన్, బనకటలాల్ ఇంటిలో ఉంటున్నారు. వైశాఖ శుద్ధ తదియ నాడు కుండడు నీళ్ళతో పితృదేవతలకు తర్పణం అర్పిస్తారు. దీనిని అక్షయతిదియ అని విదర్భ ప్రదేశంలో పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటారు. తనప్రాకృతికమయిన శక్తులను చూపించేందుకు ఆరోజు శ్రీమహారాజు కొంతమంది పిల్లవాళ్ళతో కూర్చుని ఉన్నారు. ఆ పిల్లలతో తన పొగత్రాగడానికి పొగాకు గొట్టంలోనింపి అంటించమని ఆయన చెప్పారు. పిల్లలు పొగగొట్టం తయారు చేసి నిప్పు కోసం వెతకడంమొదలు పెట్టారు. కానీవారికి అదిదొరకలేదు. జానకిరాం అనే కంసాలి దగ్గరకు వెళ్ళవలసిందిగా బనకటలాల్ ఆపిల్లలకు సలహా ఇస్తాడు, ఎందుకంటే ఈకంసాలులు ఉదయాన్నే వేరేపని ప్రారంభించే ముందు నిప్పు అంటించుకున్న తరువాత మిగిలిన కార్యక్రమాలుచేస్తారు. ఆపిల్లలు వెళ్ళి జానకిరాంను చిన్ననిప్పు కణిక శ్రీమహారాజు చిలిం కోసం ఇవ్వవలసిందిగా అడుగుతారు. జనాకిరాం కోపంతెచ్చుకొని, నేను ఎవరికీ అక్షయతిదియ రోజున నిప్పు ఇవ్వడానికి ఇష్టపడను అని నిరాకరిస్తాడు. ఈనిప్పు దేవాది దేవుడయిన శ్రీగజానన్‌కు కావాలి. కనుక ఆవిధమయిన మూఢనమ్మకాలు వదలమని ఆపిల్లలు అంటారు. అయినా వారి నివేదన తిరస్కరిస్తూ, శ్రీగజాననన్‌ను నేను యోగిగా స్వీకరించను, అతనికి ఒక జాతిలేదు, ఎవరిచేతి తిండి అయినా తింటారు, పొగాకు / గంజాయి త్రాగుతారు, నగ్నంగా ఉంటారు, మురికినీళ్ళు త్రాగుతారు మరియు పిచ్చివాడిగా ప్రవర్తిస్తారు. ఆయన వెనకపడడానికి బనకటలాల్ మూర్ఖుడు. ఆయన చిలిం కోసంనేను నిప్పు ఇవ్వను. నిజంగా యోగి అయితే, తనే స్వయంగా తన సహజ శక్తితో యోగి జలంధర్ లాగా నిప్పు పుట్టించాలి, కాబట్టి వెళ్ళిపొండి అని జానకిరాం అపిల్లలతో అంటాడు.

నిరాశ చెందిన పిల్లలు బనకటలాల్ ఇంటికి వచ్చి శ్రీమహారాజుకు అన్నివిషయాలు చెపుతారు. శ్రీగజానన్ మహారాజు దానికి మందహాసంచేసి, ఒక అగ్గిపుల్లను అంటించకుండా తన పొగగొట్టం దగ్గర పట్టుకు ఉండమని బనకటలాల్‌ను అంటారు. బనాకటలాల్ అదేవిధంగా చేస్తాడు, ఆశ్చర్యకరంగా ఆ అగ్గిపుల్ల దానిఅంతట అదే ఆ పొగగొట్టంమీద అంటుకుంటుంది. శ్రీగజానన్ మహారాజు ప్రాకృతికశక్తి అటువంటిది. ఇక దీనివలన జానకిరాంకు ఏమయిందో వినండి:

ఉగాది రోజున వేపచిగుళ్ళకు ఒక ప్రత్యేకత ఉన్నట్టు, అక్షయతిదియ రోజున చింతకాయ కూరకు కూడా ఒక ప్రత్యేకత ఉంది. జానకిరాం ఆరోజున చాలామంది స్నేహితులకు మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించాడు. ఆ భోజనంలో ముఖ్యవంటకం ఈ చింతకాయ కూర. ఈకూర వచ్చినవారికి వడ్డించినప్పుడు చూస్తే దానినిండా చిన్నపురుగులు ఉన్నట్టు కనిపించింది. దీనితో వచ్చినవారికి తలతిరిగినట్టు అయి, భోజనం చెయ్యకుండానే వచ్చిన అతిథులు వెళ్ళిపోయారు. దీనివల్ల ఈ కంసాలికి చాలానిరాశ కలిగి, తను నిప్పు శ్రీమహారాజుకు ఇవ్వక చేసినతప్పు వల్లనే ఇలా జరిగింది అని వెంటనే తట్టింది. వంటకాలన్నీ వృధాఅయ్యాయి. శ్రీగజానన్ స్వచ్ఛమయిన నీటివంటివారు మరియు రాజాధిరాజు, అటువంటి వారినినేను ఒక ముష్టివానిగా చూసాను. భూత, భవిష్య వర్తమానాలు తెలిసిన ఆయనను నేను ఒక పిచ్చివానిగా భావించాను. ఒక కల్పవృక్షాన్ని నేను ముళ్ళపొద అనుకున్నాను. అయన చింతామణి నేను అయనని ఒక దరిద్రుడు అనుకున్నాను. ఆయన దైవిక శక్తిని తెలుసుకోలేక పోయాను. నా దురదృష్టంవల్ల ఒక గొప్పయోగి ఆశీర్వాదాలు పొందే అవకాశం పోగొట్టుకున్నాను. నేను ఈ భూమిమీద, అనవసరమయిన 2 కాళ్ళ జంతువుని, బరువుని మాత్రమే. ఇలా తనని తాను చాలా నిందించుకుంటాడు. శ్రీమహారాజు దగ్గరకి వెళ్ళ లొంగిపోవడానికి చివరకి నిశ్చయించు కుంటాడు. కొద్దిగా చింతకాయ కూర తనతో తీసుకొని, బనకటలాల్ ఇంటికి వెళ్ళి తన దురదృష్టాన్ని వర్నిస్తాడు. ఈ పురుగులతో నిండిఉన్న కూర చూడమని బనకటలాల్‌తో అంటాడు. అతిథులు అందరూ భోజనం చెయ్యకుండా వెళ్ళిపోవడంతో నేను పూర్తిగా అప్రతిష్ఠ పాలు అయ్యాను, ఇది అంతా నాస్వయంకృతంవల్లనే. ఈరోజు ఉదయం నేను శ్రీమహారాజుకు నిప్పు ఇవ్వడానికి నిరాకరించాను దానిఫలితం ఇది.

మీరు వాడిన చింతకాయల లోనే పురుగులు ఉన్నాయేమో అని బనకటలాల్ అతనితో అన్నాడు. చింతకాయలు కొత్తవి, పురుగులు లేనివి అని జానకిరాం బదులు చెప్పాడు. నేను ఇప్పుడు కోరుకునేది ఏమంటే శ్రీగజానన్‌కు సాష్టాంగపడి, నాతప్పు క్షమించమని వేడుకోవడం. శ్రీగజానన్ దగ్గరకు జానకిరాం వెళ్ళి, సాష్టాంగపడి, ఓ మహారాజ్ నాతప్పులకు నన్ను క్షమించమని వేడుకున్నాడు. మీరు షేగాంలో శివుని వంటివారు కాని నేను మిమ్మల్ని తెలుసుకో లేక పోయాను. నా సందేహాలన్నీ దూరమయ్యాయి. ఇప్పుడు మీరు నాకు విధించిన శిక్ష నేను సరిఅయిన మార్గానికి వచ్చేందుకు సరిపడుతుంది. నాలాంటి అనాథను ఆదుకోగలిగింది మీరే, కావున దయచేసి క్షమించండి అని జానకిరాం ఆయనతో అంటాడు. నువ్వు అబద్ధం చెపుతున్నావు, నీకూర స్వచ్ఛంగా ఉంది, దానిలో ఏవిధమయిన పురుగులు లేవు అని శ్రీమహారాజు సమాధానం చెప్పారు. అంతే నిజంగానే ఆకూర స్వచ్ఛంగా, పురుగులు లేకుండా ఉంది. పురుగులన్నీ ఒక్కక్షణంలో మాయం అయిపోయాయి. అక్కడ ఉన్నవాళ్ళు ఆ అద్భుతం చూసి, శ్రీమహారాజుకు వంగి నమస్కారంచేసారు.

చందు ముకిన్ అనే శ్రీమహారాజు భక్తుని కథ ఇప్పుడు వినండి:........
వేసవికాలం, జ్యేష్ఠమాసంలో శ్రీమహారాజు చుట్టూ ఆయన భక్తులు కూర్చునిఉన్నారు. ఆయనకు వీళ్ళు పండ్లు, చక్కెరఉండలు, పూలదండలు ఇచ్చి, గంధం ఆయన శరీరానికి రాస్తూ, కొంతమంది విసిని కర్రతో విసురుతూ చల్లదనంఇస్తున్నారు. ఆసమయంలో శ్రీమహారాజు తనకు

మామిడి పండ్లు వద్దు, కానీ చందూ ఇంట్లో మట్టికుండలో ఉంచిన రెండు కజ్జికాయలు కావాలి అంటారు. చందూ చేతులు కట్టుకొని తన ఇంటివద్ద కజ్జికాయలు ఏమీలేవని, కానీ అవసరమయితే తాజాగా తయారుచేయిస్తాను అంటాడు. నాకు తాజావికాదు నీఇంటిలో మట్టికుండలో ఉంచిన ఆ నిలవ కజ్జికాయలే కావాలి అని శ్రీమహారాజు దానికి బదులు చెప్పారు. చందూ ఇంటికి వెళ్ళి శ్రీమహారాజు అన్నవిషయం భార్యకు చెపుతాడు. ఒక నెలక్రితం అక్షయతిదియ నాడు కజ్జికాయలు తయారు చేసాము, మరియు అన్నీ ఆరోజే పూర్తి అయిపోయాయి, ఒకవేళ ఏమయినా మిగిలి ఉంటే ఈసరికి గట్టిపడి పాడయిపోయి ఉంటాయి అని అతని భార్య అంది. శ్రీమహారాజు కోసం తాజా కజ్జికాయలు చేసేందుకు తన సుముఖత తెలుపుతుంది. శ్రీమహారాజుకు ఆనిలవ ఉన్నవే కావాలిట కాని తాజావివద్దుట, సరిగ్గా గుర్తు చేసుకో, ఎందుకంటే శ్రీమహారాజు అబద్ధం చెప్పలేరు అని చందూ ఆంటాడు. కొద్దిసేపు ఆలోచించిన తరువాత శ్రీమహారాజు చెప్పినదినజమేనని ఆమెకు మెరుపులాగ జ్ఞాపకంవచ్చింది. మట్టికుండలో నిజంగానే 2 కజ్జికాయలు దాచిఉంచిన విషయం ఆమెకు గుర్తువచ్చింది. అవి తీసి ఆమె చందూకు ఇచ్చింది. ఆశ్చర్యం ఏమిటంటే అవి గట్టిపడలేదు, పాడవనూలేదు. అదిచూసి ఇద్దరూ సంతోషపడ్డారు. వెనక్కివెళ్ళి శ్రీమహారాజుకు ఆ కజ్జికాయలు చందూ సమర్పించాడు. శ్రీమహారాజు యొక్క దివ్యశక్తికి అందరూ ఆశ్చర్య పోయారు. శ్రీరాముడు శబరి ఇచ్చిన పండ్లు సంతోషంగా స్వీకరించిన విధంగా శ్రీగజానన్ ఆ కజ్జికాయలు తిన్నారు.

మాధవ్ అనే బ్రాహ్మణుడు షేగాం దగ్గర "చించోలి" లో ఉండేవాడు. అతను 60 ఏళ్ళు పైనఉండి బలహీనంగా ఉన్నాడు. అన్ని భోగ భాగ్యాలతో యుక్తవయస్సు అంతా గడిపాడు. ఎవరి అదృష్టాన్ని మార్చడం సఖ్యంకాదు. భార్య, పిల్లలు పోయి మాధవ్ ఈప్రపంచంలో ఒంటరిగా మిగిలాడు. జీవితం మీద విరక్తి కలిగి, అన్ని వస్తువులు అమ్మివేసి, ఈ భోగ భాగ్యాలలో పడి భగవంతుడిని ఎప్పుడూ తలుచుకోలేదు అని అతను చింతించాడు. తన ఈజీవిత విషాదావస్థ నుండి క్షమించి కాపాడమని పదేపదే భగవంతుడిని ప్రార్ధించాడు. పూర్తి పశ్చాత్తాపంతో ఇతను శ్రీగజానన్ దగ్గరకు వచ్చి ఆహారంమాని ఆయన ద్వారం దగ్గరే భగవన్నామస్మరణ చెసాడు. ఒకరోజు పూర్తిగా ఈవిధంగా చేసినతరువాత, నువ్వు చేస్తున్నపని సరికాదు. భగవంతుడిని ఇంతకు ముందు ఎందుకు జ్ఞాపకం చేసుకోలేదు ? మనిషి మరణించిన తరువాత వైద్యుని పిలిచినట్టు, లేదా యవ్వనం అంతా అయిపోయిన తరువాత ముసలి తనంలో పెళ్ళి చేసుకున్నట్టు ఉంది.

ప్రతిపని సరిఅయిన సమయంలో చెయ్యాలి, లేకపోతే దానికి ఫలితంఉండదు. ఇల్లు అంటుకున్నాక నుయ్యి తవ్వడం నిరుపయోగం. ఏ సంసారంకోసం జీవితం అంతా తాపత్రయం పడ్డావో వాళ్ళు నిన్ను ఒంటరిని చేసి పోయారు. శాశ్వతమయిన దానిని వదలి, అశాశ్వతమయిన విషయాలలో నీ సమయంపూర్తిగా వృధాచేసావు. దానికి బదులుగా ఇప్పుడు ఫలితాలను అనుభవించకుండా తప్పించుకోలేవు, కావున మొండితనం వదలి సమంజసంగా ఉండు అని శ్రీగజానన్ అన్నారు. మిగిలిన వాళ్ళు కూడా అతనికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు కానీ ఎవరిని లక్ష్య పెట్టక తన నిరాహారత, భగవన్నామస్మరణ కొనసాగించాడు. మధ్యరాత్రి బాగాచీకటిగానూ, ఎవరూ చుట్టుపక్కల లేని సమయంలో శ్రీమహారాజు మాధవు తో ఒక తమాషా చేసారు. భయానకమయిన యమునిరూపం దాల్చి, మృత్యుదేవతగా పెద్దగా నోరుతెరచుకొని మాధవ్ దగ్గరకు ఆయన తినేలా దూసుకు వస్తారు. మాధవ్ మాటలుడిగి, భయభ్రాంతుడయి, దడదడ లాడుతున్న హృదయంతో పరిగెత్తడం మొదలు పెట్టాడు. అతని ఆపరస్థితిచూసి శ్రీమహారాజు తన మామూలు రూపుధారణ దాల్చి, ఇదేనా నీకు ఉన్న ధైర్యం ? నువ్వు మృత్యువుకి ఆహారంవంటి వాడివి అనిగుర్తు ఉంచుకో, అది నిన్ను ఇలానే కబళించి తీరుతుంది. నువ్వు రాబోయే కాలంలో దీనినుండి తప్పించుకోలేవు, యమలోకంలో గడపబోయే విషయంగూర్చి నేను నీకు ఇప్పుడు చూపించాను అని గట్టిగా అంటారు.


యమలోకంనుండి దయచేసి నన్ను రక్షించండి, ఈజీవితంకూడా నాకువద్దు. నన్నువైకుంఠం పంపించమని నాచివరి నివేదన. ఒకసారి మీరు నాకు నరకం చూపించారు కనుక మరలా నన్ను అక్కడకు పంపకండి. నేను చేసిన పాపాలగురించి పూర్తిగా నేను పరిచితుడను, అయినా మీరు తలచుకుంటే నన్ను వాటినుండి విముక్తి చేయడం కష్టంకాదు. బహుశ కొద్ది పుణ్యకార్యాలవల్ల నాకు మీ పాదాల దగ్గర ఉండే అదృష్టం కలిగింది, మరియు యోగులతో సంగమం చేసిన వాళ్ళు యమలోకం వెళ్ళలేరు అని మాధవ్ అంటాడు.

భగవన్నామస్మరణ చేస్తూఉండు, నీకు మృత్యువు అతి దగ్గరలో ఉంది. ఇంకా బతకాలి అనిఉంటే చెప్పు నీజీవిత కాలం నేను పొడిగిస్తాను అని శ్రీమహారాజు అన్నారు. నేను ఏమాత్రం ఇంక జీవించ దలచుకోలేదు, ఇది అంతా మిధ్య కావున నన్ను ఏమాత్రం దీనిలో ఇక ఇరికించకండి అని మాధవ్ అంటాడు. తధాస్తు నీవు కోరినదే నీకు ఇస్తున్నాను. నీవు తిరిగి ఈ పృధ్విపై జన్మించవు అని శ్రీమహారాజు అంటారు. అటువంటి రహస్యమయిన సంభాషణ వారి ఇరువురి మధ్య అయింది. దీనిని వర్ణించడానికి నాదగ్గర మాటలు కరువవుతాయి. మాదవ్ తన దైనిక జీవిత విషయాలుకూడా మరచి పోయాడు. దీనికి కారణం అతను ఉపవాసాలు చేయడమే అని ప్రజలు అనుకున్నారు. శ్రీగజానన్ మహారాజు పాదాలవద్ద మాధవ్ మరణించి, చివరికి ఈ జీవన్మరణ చక్రవ్యూహంనుండి తప్పించుకున్నాడు.

శ్రీమహారాజుకు ఒకసారి వేదాలు వినాలని కోరిక కలిగి, ఇవి చదవగలిగే బ్రాహ్మణులను తెమ్మని తన భక్తులతో అంటారు. వేదాలు చదవగలిగేటు వంటి చదువుకున్న బ్రాహ్మణులు ఈకాలంలో దొరకడంలేదు అని భక్తులు అంటారు. అయినా సరే బ్రాహ్మణులు మరుసటి రోజు వస్తారు, మీరు అన్నీ తయారు చేయండి అని స్వామీజీ అంటారు. భక్తులు ఆనందపడి తయారు ప్రారంభించి 100 రూపాయలు విరాళం పోగుచేస్తారు. మరుసటిరోజు మధ్యాహ్నం సమయంలో ఒక గుంపు చదువుకున్న బ్రాహ్మణులు షేగాం వచ్చి శ్రీగజానన్ మహారాజు ఎదుట వేదం చదువుతారు. వారందరికి దక్షిణ ఇవ్వబడింది. తరువాత వారు వెళ్ళిపోయారు. యోగుల కోరికలన్నీ భగవంతుడు తీరుస్తాడు అని దీనినిబట్టి అర్థం అవుతుంది. బనకటలాల్, ఆ తరువాత అతని కుటుంబీకులు ప్రతి సంవత్సరం అదేరోజు ఈ వేద పఠనం కొనసాగిస్తున్నారు.

"శుభం భవతు"

4. అధ్యాయము సంపూర్ణము.



ఎండు బావిలో నీరు ఉబికి వచ్చిన దృశ్యం

## 5. అధ్యాయము

**శ్రీగణేశాయనమః ! ఓభగవంతుడా నీశతృవులకు నీవు అజేయుడవు.** ఓ అద్వైతా, సచ్చిదానందా, కారుణ్యాలయా ఈ దాస్‌గణుని అన్ని భయాలనుండి విముక్తుడిని చేయండి. నేను పతనమయినవాడిని, బీదవాడిని, పాపిని మరియు ఏవిధమయిన అధికారం లేనివాడిని. అందుచేత పూర్తిగా దిక్కులేని వాడను. కానీ మహానుభావులు తరచు పేదలకు సహాయంచేస్తారు. శివుడు తన శరీరానికి బూడిద రాసుకున్నాడు. మహానుభావునులను చిన్నవారి చిన్నతనం కించపరచదు. కనుక ఈ గణుదాసును ఈవిధమయిన అవగాహనతో మీపాదాల దగ్గర ఉండనీయండి. తల్లి తనపిల్లల కోరికలన్నీ పూర్తిచేస్తుంది. నేను మీకృప కోసం వేచిఉన్నాను. మీఇష్టప్రకారం చెయ్యండి, కానీ నాతోఉదారతతోఉండండి. నాఆశలు మీమీదే ఆధారపడి ఉన్నాయి.

శ్రీమహారాజు దర్శనానికి అనేక వందలమంది షేగాం రావడం ప్రారంభంఅయింది. ఆయనప్రతిభ దూరదూరాలకు వ్యాపించింది, కానీ శ్రీగజానన్ వీటినుంచి దూరంగా ఉండదలచారు. అందువల్ల ఎవరికి ఏవిధమయిన జ్ఞానంలేకుండా నెలలతరబడి అడవులలో తిరిగేవారు. అలాతిరుగుతూ ఒకసారి పింపళాగాంకి వెళ్ళారు. పింపళాగాం దగ్గర అడవిలో భగవాన్ శివుని ఆలయంఉంది. శ్రీగజానన్ అక్కడికి వెళ్ళి పద్మాసనముద్రలో కూర్చున్నారు. ఆ ఆలయందగ్గర ఒకచిన్న నీటి ప్రవాహం ఉంది. అక్కడికి కొంతమంది గొల్లపిల్లలు తమ పశువులను తీసుకువచ్చారు. ఆవులు ఆప్రవాహంలో నీళ్ళు త్రాగుతూఉండగా పిల్ల వాళ్ళు భగవాన్ శివుని దర్శనానికి ఆలయానికి వెళ్ళారు. అక్కడ కళ్ళు మూసుకుని కూర్చున్న శ్రీగజానన్‌ను వాళ్ళు చూసి ఆశ్చర్యపోయారు. వీళ్ళు ఆ ఆలయానికి వస్తూఉండేవారు కానీ ఎప్పుడూ ఎవరూ శ్రీగజానన్‌లా అక్కడ కూర్చుని ఉండగా చూడలేదు. ఆయన ముందు కొంతమంది కూర్చున్నారు, కానీ ఆ యోగి కళ్ళు తెరవలేదు, ఏమీమాట్లాడలేదు. ఆ విధంగా ఆయన కూర్చుని ఉండడానికి కారణం వారికి అవగాహనకలేదు. బహుశా ఆయన అలసి పోయి ఉంటారు అందికే కళ్ళు, నోరు తెరవలేక పోవచ్చు అనివాళ్ళు ఆలోచించారు.

కొంతమంది ఆయనకు ఆకలిగా ఉన్నదని ఆలోచించి కొంచెం రొట్టె ఆయన ముందుపెట్టి ఆయన్ని కదపడం మొదలు పెట్టారు. అయినా ఆయోగి దగ్గర నుండి ఏవిధమయిన ప్రత్యుత్తరంలేదు. ఇదంతా వాళ్ళకి ఆశ్చర్యంగా ఉంది. ఈయన కూర్చుని ఉన్నారు కనుక మరణించలేదు, ఈయన శరీరం కూడా వెచ్చగా ఉంది అని ఆ పిల్లలు అన్నారు. మరొక గత్యంతం వాళ్ళకి తోచింది ఏమిటంటే ఈయన దెయ్యం అయి ఉండవచ్చు అని. భగవాన్ శివుని దగ్గరకు దెయ్యం రాలేదు అని కొంతమంది వాదించారు. ఈయన స్వర్గంనుండి వచ్చిన భగవంతుడే అని తరువాత అనుకున్నారు. ఈ విచారంరాగానే, భగవంతుని దర్శనం కలగడం అదృష్టంగా తలచారు. అందువల్ల ఆయన్ని పూజించాలని నిశ్చయించి నీళ్ళు, పువ్వులు తెచ్చి ఆయన కాళ్ళుకడిగి తలపై పువ్వులు పెట్టి, మరియు కొంచెం రొట్టె, ఉల్లిపాయలు నైవేద్యంగా ఆయన

ముందు ఉంచారు. అక్కడ కూర్చుని కొంతసేపు భజన చేసారు. వీళ్ళు ఆలస్యంగా ఇంటికి వెళ్ళడంవల్ల పెద్దలకు బహుశ ఆదుర్ద కలిగించ వచ్చు, తమతల్లి తండ్రులు తమని వెతుకుతూ రావచ్చు అని భజన చేస్తున్న ఆనందంలో ఒక్కసారిగా వాళ్ళకి జ్ఞాపకం వచ్చింది. పైగా దూడలుకూడా తల్లి ఆవుకోసం ఎదురు చుస్తూఉంటాయి. అందువల్ల వెంటనే వాళ్ళు ఇంటికి తిరిగి వచ్చి, పెద్దలకు ఆయోగిగూర్చి అన్ని విషయాలు వర్ణిస్తారు.

మరుసటి రోజు ఆగ్రామ ప్రజలంతా ఆలయానికి వచ్చి, ముందురోజు పెట్టిన రొట్టె కూడా ముట్టకుండా అదేఆసనంలో కూర్చునిఉన్న యోగిని చూస్తారు. కొంతమంది ఆయన్ని యోగి అనుకున్నారు, భగవాన్ శివుడే వారికి దర్శనం ఇవ్వడంకోసం లింగం నుండి వచ్చారని మరికొంత మంది అనుకున్నారు. ఈయోగి మహాసమాధిలో ఉన్నారు, ఆయన స్వయానా సమాధి నుండి బయటకు వస్తే తప్ప ఆయనకు భంగం కలిగించరాదు అనేవిషయంపై వారంతా ఏకాభిప్రాయంతో ఉన్నారు. 12 ఏళ్ళ పాటు యోగి జలంధర్ బెంగాల్‌లో తపస్యలో ఉన్నవిషయం వాళ్ళు గుర్తుచేసుకున్నారు. అప్పుడు ఒక పల్లకితెచ్చి, దానిలో ఆయనను పెట్టి పెద్ద అట్టహాసమయిన ఊరేగింపుతో, దారిలో రంగులు, పువ్వులు ఆయన పైన చల్లుతూ పింపళగాం తీసుకు వస్తారు. పింపళాగాం చేరినతరువాత ఆయనను శాస్త్రోక్తంగా ఆంజనేయస్వామి వారిగుడిలో, ఒక ఎత్తయిన ఆసనంమీద పెడతారు. ఆరోజు కూడా పూర్తిగా గడిచింది అయినా ఆయోగి దీక్షనుండి బయటకు రాలేదు. మరుసటిరోజున, ఆయోగి దీక్షనుండి బయటకు వచ్చేవరకూ ఆయనముందు ఉపవాసంతో భజన చేస్తూ కూర్చునేందుకు ఆగ్రామస్థులు నిర్ణయించుకునేసరికి ఆశ్చర్యకరంగా ఆయోగి వెంటనే కళ్ళు తెరిచి సమాధినుండి బయటకు వచ్చారు. ఆనందితులయిన ఆగ్రామస్థులు, ఆయనకు గౌరవపూర్వకంగా నమస్కరించి ఆహారం మరియు మిఠాయిలు ఇస్తారు. శ్రీగజానన్ గూర్చిన వార్త చుట్టుప్రక్కల గ్రామాలకు అందింది. మరుసటి మంగళవారం కొంతమంది ఖరీదులు చేసేందుకు పింపళగాం నుండి షేగాం వెళ్ళినపుడు యధాలాపంగా పింపళాగాం లోకూడా మాకు భగవస్వరూపుడయిన ఒక యోగి ఉన్నాడు అని అక్కడి వారితో అంటారు. ఈవార్త షేగాంలో వ్యాపించి బనకటలాల్‌కు తెలుస్తుంది. వెంటనే భార్యను తీసుకుని పింపళాగాం వెళ్ళి చేతులు కట్టుకొని, ""వెంటనే వస్తాను అని మీరు ప్రయాణంచేసారు, కానీ మీరు షేగాంవదలి ఇప్పటికి ఒక పక్షం రోజులు అయింది. మీరులేకుండా షేగాం నిర్జీవం అయింది, మరియు అందరూ మిమ్మల్ని అక్కడ తిరిగి చుడాలని ఆతృతతో ఉన్నారు. నేను మీకోసం బండి తీసుకు వచ్చాను, పదండి వెనక్కి వెళదాము. పిల్లను తల్లినుంచి దూరంచేయడం మంచిది కాదు. మీరులేని కారణంగా క్రమంగా వచ్చే అనేకమంది భక్తులు భోజనం కూడా బహుశ చేసిఉండక పువచ్చు. అయినాసరే మీరు షేగాం రాకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటాను"", అని బనకటలాల్ అన్నాడు. అందుకని శ్రీగజానన్ షేగాం వెళ్ళేందుకు బండిలో కూర్చున్నారు. ఈదృశ్యానికి, శ్రీకృష్ణున్ని గోకులంకి తీసుకువెళ్ళేందుకు అక్రూరుడు వచ్చిన దృశ్యం పింపళాగాం వాసులు గుర్తు తెచ్చు కున్నారు. బనకటలాల్‌ను వాళ్ళు అక్రూరుడిగా భావించారు. శ్రీగజానన్ ఏమీచాలాదూరంగా వెళ్ళి పోవటంలేదు, షేగాంలోనే ఉంటారు, ఇష్టం అయినప్పుడల్లా, అక్కడికి వెళ్ళవచ్చు అని బనకటలాల్ అన్నాడు. పింపళాగాంలోని అనేకమంది బనకటలాల్‌కు కిరాయిదారులు కావడంవల్ల అతనిని నొప్పించ లేకపోయారు. బనకటలాల్ తోపాటు యోగి వెళ్ళి పోవడాన్ని వారు నిస్సహాయంగా చూసారు.

ఇతరుల సొత్తును బలవంతంగా ఇలా తీసుకుని పోవడం సరిఅయిన పద్ధతికాదు. నీఇంటి దగ్గర వ్యవహారం చూసే నేను రావడానికి భయపడ్డాను. శ్రీమహావిష్ణువు సతీమణి, ప్రజలకు తల్లి, అత్యంత శక్తిగల దేవత అయిన లక్ష్మి నీచేత బంధించబడి ఉంది. ఆజగదంబ కరుణావస్థ చూసి నేను భయపడి పారిపోయాను, అని దారిలో శ్రీమహారాజు హాస్యంగా బనకటలాల్ తో అన్నారు. ఇదివిని, గురునాథ్ ఆతల్లి నాతాళం వల్ల భయపడలేదు, కానీ మీరు ఉండడం వల్ల ఉంది. తల్లి పిల్ల కలిసేఉండాలి. మీపాదాలే నాకు అసలయిన ఐశ్వర్యం. మరి ఏఐశ్వర్యాన్నీనేను లక్ష్య పెట్టను. అందువల్లనే దానిని వెతుకుతూ నేను పింపళగాంవచ్చాను. నాఇల్లు ఇప్పుడు నాది కాదు. అది మీపరం అయింది. ఇల్లు కాపలాకాసేవాడు ఇంటి యజమానిని ఎలా ఆపగలడు ? మీరు ఏదికావాలంటే అది చెయ్యండి, ఎక్కడికి వెళ్ళాలంటే అక్కడికి వెళ్ళండి, ప్రపంచం అంతటినీ దీవించండి కానీ ఈషేగాం వాసులను మరువకండి. ఆవులు ఉదయం వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చినట్టుగా మీరు మాకొరకు చెయ్యాలి అని బనకటలాల్ నవ్వి అంటాడు. ఆవిధంగా శ్రీమహారాజును బనకటలాల్ షేగాం తీసుకు వస్తాడు. కొన్నిరోజుల తరువాత మరల శ్రీమహారాజు వెళ్ళిపోయారు.

శ్రీగజానన్ ఎవరికి తెలియకుండా ఒకరోజు ఉదయాన్నే "అడగాంకు" వెళ్ళడం తటస్థ పడుతుంది. ఈయన వేగంకూడా, శ్రీహనుమంతునిలా గాలి వేగం. అది వైశాఖమాసం, తీవ్రమయిన వేసవి, ప్రతిచోటా నీరు ఎండిపోయింది. అటువంటి మధ్యాహ్నం ఎండలో శ్రీమహారాజు అకోలి చేరారు. చాలా చెమటలతో, ఎండిపోయిన పెదవులతో నీళ్ళకోసం చుట్టూచూసారు. ఆసమయంలో భాస్కరు అనే పేరుగల ఒకరైతు తనపొలంలో పని చేసుకుంటున్నాడు. వేడిమి, చలి వల్లవచ్చే అన్ని బాధలు భరిస్తూ అందరికి ఆహారం ఇచ్చేరైతు సమాజానికి ముఖ్యమయిన వ్యక్తి. అకోలి చుట్టుప్రక్కల నెయ్యి ఎవరికి అయినా దొరకవచ్చు కానీ నీళ్ళు మాత్రం దొరకవు అన్నంత తీవ్రమయిన నీటికొరత ఉంది. తనకోసం అని ఒక మట్టికుండలో నీళ్ళు తెచ్చుకుని, భాస్కరు ఒక పొద క్రింద పెట్టి ఉంచాడు. శ్రీమహారాజు అతని దగ్గరకు వచ్చి నాకు దాహంగా ఉంది, కాదనకుండా నాకు కొంచం నీళ్ళుఇయ్యి, నీళ్ళులేకుండా ఎవరు బ్రతకలేరు కావున దాహంగా ఉన్నవాళ్ళకి నీళ్ళుఇవ్వడం మహాపుణ్యం. అందుకే ధనవంతులు రహాదారులపైన దాహంవేసినవారికి దాహంతీర్చడానికి చలివేంద్రాలు ప్రారంభిస్తారు అని శ్రీమహారాజు అంటారు. నీవంటి పనికిరాని, వివస్త్ర అయిన వ్యక్తికి నీళ్ళు ఇవ్వడం వలన ఎవరికయినా పుణ్యం ఎలాదొరుకుతుంది ? ఈపుణ్యం అనేది ఎవరయినా అనాధలకుకానీ, అపంగులకుకానీ, సమాజసేవ చేసేవారికికానీ అయితే బాగుంటుంది. పురాణాలు కూడా ఇలానే చెపుతున్నాయి. నీలాంటి మురికి వాళ్ళకి ఇవ్వడం పాపం. మానవత్వంపేరు మీద ఎవరయినా పామును పోషించడంకాని, దొంగకు ఆశ్రయం ఇవ్వడంకాని చేస్తారా ? ఇలా ప్రతిఇంటా అడిగితిని బాగాలావుఅయి, సమాజానికి బరువుఅయ్యావు. కుండతోనీళ్ళు నేను నాకోసం తెచ్చుకున్నాను నీకోసంకాదు. నేను నీకు నీళ్ళు ఇవ్వను. ఓ పోరంబోకువాడా వెంటనే ఇక్కడనుండి వెళ్ళిపో. నీలాంటి పనిదొంగల వలనే మనం ప్రపంచంలో పనికిరాకుండాపోయాం అని భాస్కరు అన్నాడు.

ఇలా భాస్కరు అన్నది విని శ్రీమహారాజు నవ్వుకుని వెళ్ళిపోయారు. కొద్దిదూరంలో ఒకనుయ్యి చూసి ఆయన అక్కడికి వెళ్ళారు. భాస్కరు ఆయన అక్కడకు వెళ్ళడంచూసి, ఆనూతి దగ్గరకు వెళ్ళకు అది ఎండిపోయింది. రెండు మైళ్ళ పరిధిలో ఎక్కడా ఒక్కనుయ్యి కూడాలేదు అని భాస్కరు గట్టిగా అరుస్తాడు. అది నిజమే కానీ అందులోకి నీళ్ళు తెచ్చేందుకు నేను ప్రయత్నిస్తాను. నీళ్ళకోసం నీవంటివారు కష్టపడుతూ ఉంటే, ఈసమాజానికి మేలు అయ్యేలా నేను ఏమయినా చెయ్యాలి. నా ఈకోరిక నిజమయినది అయితే భగవంతుడు నాకు సహాయంచేస్తాడు అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ, అనూతి దగ్గరకు వెళ్ళి శ్రీగజానన్ దానిలోకి తొంగిచూసారు. అది పూర్తిగా ఎండిపోయి ఉంది. నిర్వికారమయిన మనస్సుతో దగ్గరలో ఒక చెట్టు క్రింద రాయిపై కూర్చుని, కళ్ళు మూసుకొని కొంచెంసేపు ధ్యానంచేసి, భక్తిగా భగవంతుడిని ఉద్దేశిస్తూ " ఓభగవాన్ ! వామనా, వాసుదేవా, ప్రద్యుమ్నా, రాఘవా, విఠలా, నరహరి అకోలి ప్రజలు నీళ్ళకోసం చింతితులు. ఈగ్రామంలోని ఏ బావిలోను ఒక్కచుక్క నీరు మిగిలిలేదు. అన్నివిధములయిన మానవ ప్రయత్నాలు విఫలంఅయ్యాయి. కావున నీవే వారిని కాపాడేందుకు రావాలి. అసాధ్యమయిన కార్యాలు నీవు చెయ్యగలవు. పాండురంగా మండుతున్న అగ్నిగుండం నుండి పిల్లులను నీవు రక్షించావు, ప్రహ్లాదుని మాటనిలిపేందుకు నీవు స్తంభంనుండి వెలుపలికి వచ్చావు, వైశ్వనారా ! నీవు 12 గ్రామాలను గోకులంలో కబళించావు, ఓమురారీ నీచిటికిన వేలిమీద పర్వతాన్ని ఎత్తావు, దామాజిపంతుకు నువ్వు మహారు అయ్యావు, సవతామాలికి నీవు ఒక ద్వారపాలకుడిగా పనిచేసి అతని పక్షులను కాపాడావు. నామదేవ్ కోసం బంజరుభూమి ప్రదేశం అయిన మార్వాడలో నీళ్ళు సృష్టించారు. నీవు కోరుకుంటే ఏపని అయినా జరుగుతుంది అని శ్రీమహారాజు అన్నారు. ఆవిధంగా భగవంతుడిని తపస్యించిన తరువాత, ఒక శక్తి వంతమయిన ధారఉబికి వచ్చి నిమిషాలలో ఆబావి నీటితోనిండింది.

భగవంతుని యొక్క అతీతమయిన శక్తే అయనకు కోరినదల్లా చేసేందుకు తోడ్పడుతోంది. శ్రీగజానన్ బావిలో నీరు త్రాగి దాహంతీర్చుకున్నారు. భాస్కరు ఇది చూసాడు, తనకళ్ళను తనే నమ్మలేకపోయాడు. తనకి గత 12 సంవత్సరాలుగా ఆబావిలో నీళ్ళులేవని తెలుసు, కానీ ఇప్పుడు ఇది పూర్తిగా నిటితో నిండింది. ఇది ఎలాజరిగింది ? అంటే ఇతను ఒకపనికిరాని సాధారణ మానవుడు కాక, ఒక గొప్ప యోగి అవాలి. తన తప్పు తెలుసుకున్న భాస్కరు పొలంవదిలి, పరుగున వెళ్ళి ఆయోగి కాళ్ళమీద పడ్డాడు.

ఓ భగవత్స్వరూపా దయచేసి నన్నుక్షమించండి. నేను మీయొక్క ఒక అజ్ఞాన బాలకుడను, దయచేసి నన్ను కరుణించండి. మీనిజస్వరూపం తెలియక నేను అవమానించాను. ఇందుకు నేనుదుఖిస్తున్నాను. నన్ను దయచేసి మన్నించండి. పాలుపోసే స్త్రీలు ఒకోసారి కృష్ణభగవానున్ని అవమానించేవారు, కానీ దానిని ఆయన ఎప్పుడూ తీవ్రంగా తీసుకోలేదు. ఓభగవంతుడా నీయొక్క బహిర్గతరూపం నన్ను మోసంచేసింది. ఈ చమత్కారంతో నన్ను నా అవివేకం నుండి విముక్తుడను చేసి మీయొక్క సహజశక్తిని చూపించారు. ఈవిధంగా మీరునీరు సృష్టించడంతో మీయొక్క శక్తిని గ్రహించగలిగాను. ఇక నేను ఈమీపాదాలు ఎప్పటికివదలను, మీరుకూడా తల్లిలా మీ ఈపిల్లవాడిని వదలకండి. ఈప్రాకృతిక సుఖాలు అశాశ్వతమయినవని నేను తెలుసుకున్నాను, కావున నన్నువిడువకండి అని భాస్కరు అన్నాడు. ఈవిధంగా విలపించకు.

దూరప్రాంతంనుండి నీళ్ళు తెచ్చే నీకష్టం దూరంచేసేందుకు నేను నీళ్ళు సృష్టించాను. దీనికోసం నీవు ప్రపంచాన్ని త్యజించడం ఎందుకు ? ఈనీళ్ళు నీకోసం వచ్చాయి, ఉపయోగించి చక్కటి తోట పెంచు, అని శ్రీగజానన్ మహారాజు అన్నారు.


గురుదేవా, ఈవిధంగా నన్ను ఊరించకండి. నాయొక్క సంకల్పం ఒక బావిలాంటిది. ఒక్కచుక్క నీరు లేక అది పూర్తిగా ఎండిఉంది. మీ ఈచమత్కారం ఒక విస్ఫోటంలా ఆబావిలోని రాతిని పగలగొట్టింది, దానిలోనుండి విశ్వాసం అనే ఒకధార బయటపడింది. ఆ విశ్వాసం అనే నీళ్ళతో నేను ఇక మీమీద గాఢమయిన భక్తి అనే ఉద్యానవనం పెంచుతాను. మీయొక్క ఆశీర్వాదంతో ప్రతిచోటా మంచి ప్రవర్తన అనే పండ్ల వృక్షాలు, మంచి పనులు అనే పూల మొక్కలు ఆ ఉద్యానవనంలో నాటుతాను. ఈ క్షణికానందమయిన ప్రపంచిక ఆస్తులను విసర్జిస్తాను అని భాస్కరు అన్నాడు.

ఓశ్రోతలారా, యోగితోటి అతికొద్ది సాన్నిధ్యంతోనే భాస్కరు ప్రవర్తనలో ఎటువంటి రూపాంతరం వచ్చిందో చూడండి. నిజమైన యోగియొక్క దర్శనం ఒక ప్రత్యేకమయినది అనేవిషయం వివరంగా తుకారాం తన పురాణంలో వ్రాసారు. అదిచదివి, ధ్యానం చేస్తూ, మీమేలుకొరకు దాన్ని అనుభూతి పొందండి. బావిలో నీళ్ళు సృష్టించిన విషయం ఒక దావానలంలా వ్యాపించి, ఈగలు తేనె కోసం వెళ్ళిన మాదిరి, చీమలు చక్కెర వెనక పడినట్టు, ప్రజలు శ్రీగజానన్ మహారాజు దర్శనానికి వచ్చారు. వారు నూతి దగ్గరకు వెళ్ళి, నీళ్ళు త్రాగి దాహంతీర్చుకున్నారు. ఆ నీళ్ళు స్వఛ్ఛంగా, చల్లగా, అమృతంకంటేకూడా తియ్యగా ఉన్నాయి. శ్రీగజానన్ మహారాజును వారు పదేపదే పొగిడారు. శ్రీమహారాజు అడగాం వెళ్ళకుండా భాస్కరుతో షేగాం తిరిగి వచ్చారు.

దాస్‌గణు తయారు చేస్తున్న ఈ అద్భుత గజానన్ విజయ నిజమయిన యోగియొక్క ప్రతిభను భక్తులకు అర్ధమయ్యే మార్గదర్శని అగుగాక.

"శుభం భవతు"

5. అధ్యాయము సంపూర్ణము.



తేనెటీగలు మనుషులను పారదోలిన దృశ్యం

# 6. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓ అత్యంత శుభప్రదమయినవాడా, మీఆశీర్వచనాలు అన్ని అశుభాలను దూరం చేస్తాయని యోగుల అనుభవం. అదే నమ్ముకుని, ఓభగవంతుడా నేను చాలా ఆశతో మీద్వారం దగ్గరకు వచ్చాను. నన్ను ఒకవేళ నిరాశ పరిస్తే అదిమీకూ, యోగులకు కూడా అవమానకరం కనుక మాధవా మీయెక్క ఈ అమాయక పిల్లవాడి మీద కోపగించక గౌరవాన్ని కాపాడండి. పిల్లల అవకతవక పనులు వారి తల్లికి చెడ్డపేరు తెస్తాయి అనేది, కృపయా గుర్తు ఉంచుకోండి.

ఒకసారి బనకటలాల్ తన పొలంలో జొన్నపొత్తులు తినిడానికి శ్రీమహారాజును తీసుకు వెళతాడు. ఈజొన్న పొత్తుల విందుకు ఇతరులు అనేకమంది కూడా అక్కడికి చేరారు. వారికి కూర్చునేందుకు ఒక నుయ్యిదగ్గర ఏర్పాటు చెయ్యబడింది. ఆ నూతిలో కావలసినన్ని నీళ్ళు ఉన్నాయి. జొన్నపొత్తులు కాల్చడానికి 8/10 చోట్ల మంట పెట్టారు. దానివల్ల చాలా పొగ ఆకాశంలోకి లేచింది. ఈపొగవల్ల ఒక చింతచెట్టుకు ఉన్న పెద్ద తేనెపట్టు నుండి ఈగలు అక్కడ మనుషుల మీదికి వచ్చాయి. జొన్నపొత్తులు వదలి వారు పరిగెత్తడం మొదలు పెట్టారు. కొంతమంది అయితే తలకు కంబళ్ళు కప్పుకుని మరీపరిగెత్తారు. ఈప్రపంచంలో మనప్రాణంకంటే విలువయినది ఏదీలేదు. ఈ ప్రజల విషయంకూడా అంతే. ఈ గందరగోళంలో శ్రీగజానన్ మహారాజు మాత్రం కలవర పడకుండా కూర్చుని ఉండి ఆతేనెటీగల గూర్చి ఆలోచిస్తున్నారు.

ఈ తేనెటీగలూనేనే, ఈ తేనెపట్టూనేనే. జొన్నపొత్తులు తినడానికి వచ్చింది నేనే మరియు జొన్నపొత్తునుకూడా నేనే అని ఆయన అనుకుంటున్నారు. తన్మయత్వంలో ఆయన అలాఅనుకుంటూ ఉండగా అనేక మయిన తేనెటీగలు ఆయన శరీరం మీద వాలి, ఒక ఈగల కంబళి పరిచినట్టుగా అగుపించింది. ఈగలు ఆయనను కుట్టి వాటిసూదివంటి ముళ్ళను ఆయన శరీరంలోకి గుచ్చుతున్నాయి. కానీ శ్రీమహారాజు దానిని ఏమీ లక్ష్య పెట్టలేదు. ఈప్రకరణ కొంతసేపు నడిచి నిస్సహాయులయిన భక్తులను కృంగదీసింది. శ్రీమహారాజును పొలానికి తీసుకు వచ్చినందుకు బనకటలాల్ చాలా దుఖించి, శ్రీగజానన్‌కు ఈ తేనెటీగలకాట్లకు నేనే కారణం అని అనుకున్నాడు. బనకటలాల్ అలా అనుకుంటూ శ్రీమహారాజును కాపాడేందుకు వెళదామనుకుంటూ ఉండగా, శ్రీగజానన్ తన దివ్యశక్తితో ఈవిషయం తెలుసుకొని, ఓ ప్రాణులారా మీపట్టుమీదకు వెనక్కు వెళ్ళండి, మరియు ఇక్కడ చేరిన వాళ్ళలో ఒకేఒక నిజమయిన భక్తుడయిన నాప్రియమయిన బనకటలాల్ ను కష్టించకండి అని ఆయన ఆ ఈగలతో అంటారు. నిజంగానే ఆ ఈగలు తేనెపట్టు మీదకు వెళ్ళి పోయాయి. శ్రీమహారాజు నవ్వి ఈ ఈగలతో నువ్వు నాకు మంచి విందు ఇచ్చావు. ఆవిషపుటీగలు నన్ను ఎదుర్కున్నాయి, మిగిలిన లడ్డూ భక్తులూ అందరు పరిగెత్తి పోయారు. ఇది కొద్దిగా ఆలోచించు. అకాల పరిస్థితులలో భగవంతుడు తప్ప మరి ఎవరూ నీకు సహాయ పడరని

గుర్తుంచుకో. ఈ స్వార్ధపరులు విందుకోసం చేరారు కానీ ఆ ఈగలు దాడి చేసేసరికి అందరూ పరిగెత్తి పారి పోయారు అని బనకటలాల్‌తో అన్నారు.

ఓమహారాజ్ ! నేను మిమ్మలను ఇక్కడకు తెచ్చినందుకు చాలా చింతిస్తున్నాను. ఈతేనెటీగల కాట్లు మీకు కలగడానికి నేనే బాధ్యుడను. నేను గొప్పపాపిని. నేను ఏమిచేస్తే మీకుఈ ఈగల కాట్లనుండి ఉపశమనం కలుగుతుందో దయచేసి చెప్పండి. కంసాలిని తన శ్రవణంతో ముళ్ళు తీసేందుకు నేను పిలవనా ? అని బనకటలాల్ అన్నాడు. బనకట్ కుట్టడం అనేది ఈ ఈగల ప్రకృతి అవి అదేవిధంగా చేసాయి, ఏమీవింత విషయం జరగలేదు. ఈ ఈగల కుట్ల అసరు నాకు ఏమీ ఉండదు అనినీకు ఆస్వాసన ఇస్తున్నాను, ఎందుకంటే వాటిలోని సచ్చిదానందుడను నేను ఎరుగుదును. ఆయన వాటిలో ఉన్నారు, నేను ఆయన అవతారాన్ని. నీళ్ళవలన నీళ్ళకు ఎలా హాని కలుగుతుంది ? అని శ్రీమహారాజు సమాధానం చెపుతారు. ఈ దివ్యజ్ఞానం విన్న బనకటలాల్ నిశ్శబ్దంగా ఉండి, ఈ ఈగల ముళ్ళు శ్రీమహారాజు శరీరంనుండి వెలికి తీసేందుకు ఒక కంసాలిని తీసుకు వచ్చాడు. ఒక జత శ్రవణాలతో వచ్చిన కంసాలి ఆయన శరీరంమీద ముళ్ళను వెతకడం మొదలు పెట్టాడు. శ్రీమహారాజు నవ్వి, ఆముళ్ళు కళ్ళకు కనిపించవు మరియు ఈశ్రవణాలు వాటిని బయటకు తీసేందుకు పనికిరావు అని అన్నారు. అది నిరూపించడానికి, ఆయన శ్వాశ తీసుకుని అలాపట్టి ఉంచారు. వెంటనే ఆముళ్ళు అన్నీ ఆయన శరీరం బయటకు వచ్చాయి. ఈ చమత్కారం చూసిన ప్రజలు, శ్రీమహారాజు గొప్పతనాన్ని తెలుసుకొని సంతోషించారు. తరువాత అందరూ జొన్నపొత్తుల విందు ఆరగించి సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చారు.

కొటాషాఅలీ యొక్క శిష్యుడయిన, తన తోటి యోగి అయిన నరశింహాజీని కలిసేందుకు, ఒకసారి శ్రీమహారాజు అకోట్ వెళ్ళారు. భక్తితో శ్రీవిఠ్ఠల భగవానునికి ప్రియుడయిన ఇతను జాతిప్రకారం మరాఠుడు. ఈయన విపులమయిన జీవితం గురించి "భక్తిలీలమృతి" అనే పుస్తకంలో చెప్పబడింది కావున ఇక్కడ పునః వర్నించడంలేదు. షేగాంకు ఈశాణ్యంగా 36 మైళ్ళ దూరంలో ఈ అకోట్ ఉంది, అక్కడికి శ్రీమహారాజు వాయువేగంతో వెళ్ళారు. శ్రీనరసింహజి అకోట్ దగ్గరి ఆచిక్కటి అడవిలో ముక్తికోసం బసచేసారు. ఏవిధమయిన మానవసంచారం లేక, పెద్ద వృక్షాలు, తీగపొదలు, గడ్డి మరియు అనేక మయిన పాములతో ఈ అడవి దిట్టంగా ఉంది. ఇటువంటి అడవిలో శ్రీనంశింహజి ఒంటరిగా నివసిస్తున్నారు. శ్రీగజానన్ ఆయన్ని కలిసేందుకు వెళ్ళారు. నీళ్ళు నీళ్ళలో కలిసినట్టు, ఒకేజాతి వస్తువులు ఒకదానితో ఒకటి కలుస్తాయి. ఒకజాతివికానివి ఎప్పటికీ ఒకదానితో ఒకటి కలవవు. శ్రీగజానన్‌ను చూసిన శ్రీనరసింహజీ ఆనందం వర్ణించలేనిది. ఒకరు హరి అయితే ఇంకొకరు హర, ఒకరు రాముడు అయితే ఇంకొకరు వాసుదేవ్ – దేవకి కుమారుడు, ఒకరు ముని వశిష్ఠుడయితే ఇంకొకరు గోదావరి, ఒకరు కొహినూర్ అయితే ఇంకొకరు కౌస్థుభం, ఒకరు వైనతేవ్ అయితే ఇంకొకరు అంజని పుత్రుడు. వీరు ఇద్దరూ ఒకరిని ఒకరు కలుసుకొని చాలా ఆనందించారు. దగ్గరగా కూర్చుని ఒకరి అనుభవాలను ఇంకొకరికి చెప్పుకున్నారు. నంరసింహ్ నువ్వు సంసారిక జీవితం చేసి మంచిపనిచేససావు. నేను దానిని త్యజించి అసలయిన సత్యంఅయిన బ్రహ్మను తెలుసుకునేందుకు యోగ మార్గాన్ని పాటించాను. ఈ

యోగమార్గంలో, సాధారణ మానవునికి అవగాహన కాని విషయాలు జరుగుతూ ఉంటాయి, వాటిని కప్పి ఉంచేందుకు అనేక మార్లు నేను పిచ్చివాడిగా ప్రవర్తిస్తాను. పరమాత్మను తెలుసుకునేందుకు కర్మ, భక్తి మరియు యోగ అనే మూడు మార్గాలు ఉన్నాయి. ఈమూడు మార్గాలూ వేరువేరుగా కనిపించినా నిజానికి ఇవి చేరేది ఒకే లక్ష్యానికి. యోగి తన మార్గంగూర్చి గొప్పపడితే పరమాత్మనుండి దూరంగా ఉండిపోతాడు. తామరాకులా, తన యోగక్రియ ఫలితం నుండి దూరంగా ఉండాలి. అప్పుడే అతను పరమాత్మను తెలుసుకోగలడు. సంసారిక జీవనంలో కూడా అంతే. కుటుంబంతో నీకు సంబంధం ఉండకూడదు. గుళకరాళ్ళు నీళ్ళలో ఉన్నా నీళ్ళను తనలోనికి రానివ్వవు. సంసారిక జీవితంలో నీ ప్రవర్తన కూడా అలానే ఏవిధమయిన కోరికలులేక పూర్తిగా బ్రహ్మాండునిమీద మనసు కేంద్రీకరించి ఉండాలి. ఇలా ఉంటే అసాధ్యమయినది ఇంక ఏమీ ఉండదు. నువ్వు, నేను, భగవంతుడూ ఒకరిమే, మిగిలిన ప్రజలు కూడా ఆయననుండి వేరు కాదు అని శ్రీగజానన్ అన్నారు.

నన్ను కలిసినందుకు నేను కృతజ్ఞుడను. మద్యాహ్నం నీడలా ఈ ప్రపంచం అశాశ్వతమయినది. నేను మీసలహా పాటిస్తాను, కానీ మీరు ఇలా నాదగ్గరకు వస్తూ ఉండండి. ఈ ప్రపంచంలో ప్రతివిషయం ముందునుండి నిశ్చయించబడి ఉంటుంది, భగవంతుని కోరిక ప్రకారం మనం మన పనులు నిర్వర్తించాలి. నేను మీ తమ్ముడి వంటి వాడను, కావున నన్ను తరచు కలిసేందుకు మీరు రావాలి అనేది నా ఒకేఒక కోరిక. భరతుడు శ్రీరాముని కొరకు నందిగ్రామంలో ఎదురు చూస్తున్నట్టు నేను ఈ అకోట్ లో మీకోసం వేచి ఉంటాను. మీ యొక్క యోగశక్తితో మీకు ఇక్కడకు రావడం సులభం. యోగి ఏమీ ఎక్కడా ముట్ట కుండానే కొద్ది నిమిషాలలో బ్రహ్మాండం చుట్టు తిరిగి రాగలడు అని శ్రీనరసింహజి అన్నాడు. ఒకరిమీద ఒకరికి ఉన్న అతి సన్నిహిత ప్రేమతో, వారు రాత్రంతా మాట్లాడుకుంటూ ఉన్నారు. నిజమయిన యోగులు ఈవిధంగా ప్రవర్తిస్తారు, కానీ కపటి యోగులు ఒకరితో ఒకరు పొట్లాడు కుంటారు. ఈ కపటి యోగులు సముద్రంలో విరిగిన ఓడలాంటి వారు, వీళ్ళను గురువుగా అంగీకరించరాదు. వీళ్ళకి చాలా ప్రాముఖ్యత లభిస్తుంది కానీ మనం వీళ్ళని జాగ్రత్తగా వెళ్ళతీయాలి. ఒక్క ఆత్మజ్ఞానం వల్లనే తప్ప, మఠంలో నివాసం చేయడంవల్ల కానీ, పద్యాలు రాయడం నేర్చుకున్నందు వల్ల కానీ ఎవరూ యోగులు కారు. బంగారం పూత పూసిన వస్తువులను మనం బంగారంగా అంగీకరిస్తామా ? ఈ ఇద్దరూ పవిత్రమయిన నిజమయిన యోగులు. శ్రీగజానన మహారాజు శ్రీనంసింహజీని కలిసేందుకు వచ్చారని ప్రజలకు తెలిసి, వాళ్ళు అది గోదావరి, భగీరథి సంగమంగా భావించి మరియు అక్కడికి వెళితే ఆ సంగమంలో మునిగిన తృప్తి కలుగుతుంది అని భావించారు. అందుకని కొబ్బరి కాయలతో ఆ అడవి వైపు వెళ్ళడం మొదలు పెట్టారు. శ్రీనరశింహజి అనుమతితో శ్రీగజానన్ అప్పటికే వెళ్ళిపోయారు. దానితో ప్రజలంతా నిరాశపొందారు.

సాధారణ మయిన తన పరిక్రమణలో ఒకసారి శ్రీగజానన్ తన శిష్యులతో షివార్ అనే గ్రామం చేరారు. ఈ చోటు దర్యాపూరు దగ్గర ఉన్న చంద్రభాగ నదీతీరం దగ్గర ఉంది. అక్కడ శ్రీవ్రజభూషన్ అనే పండితుడు నివసిస్తూ ఉన్నాడు. ఇతను 4 భాషలు ఎరిగి, విదర్భ అంతా ప్రఖ్యాతి పొందిన గొప్ప సూర్యభగవానుని భక్తుడు. ఉదయం త్వరగా లేచి, చంద్రభాగ నదిలో స్నానంచేసి సూర్యునికి ప్రార్ధన చేయటం ఇతని దినచర్య. ఈ షివార్ గ్రామానికి వ్రజభూషన్ ప్రార్ధనల ఫలం ఇచ్చేందుకన్నట్టు శ్రీగజానన్ వచ్చారు. తను యధాప్రకారం చంద్రభాగకు

స్నానాకి వచ్చి, ఆనదీ తీరం దగ్గర శ్రీగజానన్ మహారాజును కూర్చుని ఉండడం చస్తాడు. అది ఉదయం వేళ, ఆకాశం వెలుతురుతో నిండి, చుట్టు ప్రక్కలంతా కోళ్ళు కూతలు కూస్తూ ఉండగా, చాతక్ మరియు భరద్వాజ పక్షులు ఉదయిస్తున్న సూర్యునికి ప్రమాణం చేస్తున్నట్టు ఎగురుతున్నాయి. పండితులరాకతో పామరులు స్థలంవిడిచి వెళ్ళినట్టు, సూర్యుడు తూర్పున తలఎత్తేప్పటికి చీకటి త్వరగా అదృశ్యం అయ్యింది. శ్రీగజానన్ అటువంటి అహ్లాదకరమయిన ఉదయాన్న పూర్తి బ్రహ్మానందంలో కూర్చుని ఉన్నారు. ఆయన చుట్టూ ఆయన శిష్యులు సూర్యకిరణాల వలె ఉన్నారు. సూర్యునికి పూజలు అర్పిస్తూ, తేజోవంతమయిన శరీరం, ఆజానుభాహువు, నాశికాగ్రంపై కేంద్రీకరించిన కండ్లు కల శ్రీగజానన్ మహారాజును వ్రజభూషన్ చూసాడు. అత్యంత ఆనందంతో అతను శ్రీగజానన్ మహారాజు దగ్గరకు పరుగున వెళ్ళి, నీళ్ళు ఆయన పాదాలకు పోసి, పూజలు అర్పించి, ఆయనకు ప్రదక్షిణచేసి, పవిత్రమయిన సూర్యనామాలు ఉచ్ఛరిస్తూ 12 సార్లు ఆయన ముందు వంగి నమస్కరిస్తాడు. తరువాత వినయంతో హారతి ఇచ్చి, శ్రీగజానన్ పొగుడుతూ శ్లోకాలు పాడాడు. మీయొక్క ఈ పవిత్ర మయిన పాదాల దర్శనంతో నాకు ఈరోజు నాతపశ్యా ఫలం దొరికింది. ఇంతవరకూ నేను ఆకాశంలో ఉన్న సూర్యునకు పూజలు చేస్తూవచ్చాను, ఈరోజు ఆయనను శ్రీగజానన్ మహారాజు రూపంలో చుసాను. ఓగజాననా పరిపూర్న మయిన జ్ఞానంగల బ్రహ్మావు మరియు ఈబ్రహ్మాండానికి ఆధారం నీవే. యుగ యుగాలలో మీరు అనేక జన్మలు ఎత్తారు. మీయొక్క దర్శనంతో పాపాలన్నీ పరిహరించ బడతాయి. దయతో నన్ను ఆశీర్వదించండి అని వ్రజభూషన్ అన్నాడు. ఇలా అంటూ వ్రజభూషన్ తన పూజలు పూర్తి చేసాడు. తల్లి తన పిల్లల్ని ఆలింగన చేసినట్టు, శ్రీగజానన్ అతనిని ఆలింగనచేసి, ఆతరువాత తన చేతులు వ్రజభూషన్ తలపై ఉంచి " నువ్వు ప్రజలచేత పూజించబడతావు, ప్రేమించబడతావు. నీయొక్క కర్మ మార్గం వదలకు. ఈ దినచర్య అర్ధరహితం అనుకోవద్దు కానీ దానిలో నిమగ్నం కూడాకావద్దు. దీనివలన నీవు కృష్ణ భగవానున్ని దర్శిస్తావు మరియు నిన్ను నీ కర్మ ఫలంనుండి దూరంగా ఉంచుతారు. నామాటలు గుర్తు ఉంచుకుని ఇంటికి వెళ్ళు. నీ ధ్యానంలో, నేను ఎప్పుడూ నిన్ను కలుస్తూ ఉంటాను" అని శ్రీమహారాజు అంటూ వ్రజభూషన్‌కు కొబ్బరి కాయ ప్రసాదంగా ఇచ్చి, షేగాం తిరిగి వెళ్ళారు.


ఈ షేగాం మొదటిలో షివార్‌గాం అనబడి చివరికి షేగాం అయింది. ఈ గ్రామంలో 17 మంది పాటిల్ కుటుంబాలు ఉండేవి. శ్రీమహారాజు షేగాం తిరిగి వచ్చారు కానీ ఎక్కువ రోజులు అక్కడ ఉండలేదు. ఒకచోటు తరువాత ఒకచోటుకు అలా తిరుగుతూ ఉన్నారు. అకోట్, అకోలా, మల్కాపూర్ ఇంకా అనేక ప్రదేశాలు ఆయన దర్శించారు. జ్యేష్ఠ, ఆషాఢ మాసాలు పూర్తి అయి శ్రావణం వచ్చింది. హనుమద్భగవానుని వార్షిక ఉత్సవాలు గుడిలో ప్రారంభం అయ్యాయి. షేగాంలో ఇది ఒక పెద్ద గుడి, మరియు పాటిల్ కుటుంబీకులు హనుమంతుని భక్తులు. పాటిల్ శక్తివంతమయిన అధికారి కావడంతో సాధారణంగా ప్రజలంతా వారు ఏపని చేసినా సహకరించేవారు. అభిషేకాలు, పవిత్ర గ్రంథ పఠనం, కీర్తనలు, భోజనసమారంభాలు లాంటి కార్యక్రమాలతో ఈ ఉత్సవాలు ఒక నెలరోజులు జరిగేవి. సహృదయుడయిన ఖాండుపాటిల్ ఈ ఉత్సవాలకు ప్రతినిధి. అధికారం అనేది పులిచర్మం లాంటిది. అది ఎవరు ధరించినా ప్రజలు దానికి భయపడతారు. రాజు ఒంటరిగా చెయ్యలేని పని, ప్రజలంతా కలసి చెయ్యగలరు అని మరాఠిలో ఒక సామెత ఉంది. ఇది సరిగ్గా ఇక్కడ

వర్తిస్తుంది. శ్రీగజానన్ మహారాజు శ్రావణ మాసంలో ఈ ఉత్సవాలకు హాజరు అయ్యేందుకు ఆ గుడికి వచ్చిః............."ఇకనుండి నేను ఈ గుడిలోనే బసచేస్తాను, నీవు అన్యదా భావించకు. సంసారిక జీవనం గడిపేవారితో మునులు, యోగులు శాశ్వతంగా నివాసం చెయ్యకూడదు. నేనొక యోగిని కావున మందిరంలోనే ఉండాలి, కానీ ఎప్పుడు నువ్వు నన్ను కావాలనుకుంటే అప్పుడు నేను నీఇంటికి వస్తాను. ఒక గుప్తమయిన విషయం చెపుతున్నాను, శ్రీశంకారాచార్యుడు ఒకచోటునుండి ఒకచోటుకి తిరుగుతూ ఉండేవారు, మచ్ఛీంద్రుడు, జలంధరుడు అనే మునీశ్వరులు సంసారిక జీవనం గడిపే వాళ్ళ ఇళ్ళలో ఉండడం మాని అడవులలో, చెట్లక్రింద ఉండేవారు. హిందువులను రక్షించి ముస్లింలను శిక్షించిన శివాజీ రామదానుస్వామిని అభిమానించే వాడు కానీ "స్వామీజీ సజ్జన్‌ఘడ" లో ఉండేందుకు ఇష్టపడ్డారు. దీని గురించి చింతించకు. ఇది నీమంచి కొరకే" అని బనకటలాల్ తో శ్రీగజానన్ అన్నారు. బనకటలాల్ నిశ్శహాయంగా శ్రీమహారాజు మాటకు అంగీకరించాడు. శ్రీమహారాజు గుడికి వచ్చారు, అందరూ చాలా సంతోషించారు. భాస్కరు పాటిల్ ఈయన అవసరాల కోసం అక్కడ ఉండేవాడు.

దాసగణు వ్రాసిన ఈ గజానన్ విజయ యోగుల పాదాలను చేరకోరేవారికి మార్గదర్శి అగుగాక.

"శుభం భవతు"

6. అధ్యాయము సంపూర్ణము.



చెరుకు కర్రలతో కొడుతున్న దృశ్యం

# 7. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! మీకుజై. రామా, మేఘశ్యామా, సీతాపతే, దశరథే, నీవు యోగులకు శరణాగతుడవు. మీఆశీస్సులు వలన వానరులు బలంపొంది, లంకలో రావణుడిని ఓడించారు. నీ ఆశీస్సులతో ఎల్లప్పుడూ విజయము కలిగి, కోరికలు పరిపూర్ణం అవుతాయి. రాజుకు ప్రియమయిన మంత్రి ఎంత చేతకాని వాడయినా మిగిలిన మంత్రులకు ప్రియుడవుతాడు. ఈవిధమయిన అనుగ్రహానికి నేను అర్హుడనా ? ఈవిధమయిన ప్రశ్నతో ఓపాండురంగా, నాకు భక్తి, తెలివితేటలూ కొరవగా ఉండి నాపరిస్థితి దయనీయంగా ఉన్నట్టు నేను తెలుసుకున్నాను. నామనస్సు ఎప్పుడూ అస్థిరంగా, అనుమానాలతో, కోరికలతో ఉంటుంది. ఇటువంటి వాటితో నేను మీఅనుగ్రహం ఎలా పొందగలను ? తర్కంప్రకారం ఇది నిజమే, కాని మీకు పాపులమీద నిజమయిన కోరిక ఉంది అని పురాణాలు చెపుతున్నాయి. మీరు ఉత్తములను ముక్తులను చెయ్యడంలోవింతలేదు, పాపులకు ముక్తి ఇవ్వడంలో మీ నిజమయిన గొప్పతనం ఉంది. ఈ ప్రపంచంలో మీకంటే గొప్పవారు ఎవరూ లేరు, కావున నాపాపాలను క్షమించి, నన్ను దీవించమని నేను మిమ్మల్నే వేడుకుంటున్నాను. ఓనారాయణా మీపాదాల దగ్గర చేరిన ఈదాసగణును స్వీకరించి మీయొక్క గొప్పతనం నిలబెట్టుకోండి.

ఖండేరావ్పాటిల్ నాయకత్వం క్రింద, హనుమాన్ మందిరంలోని ఈ ఉత్సవాలలో గ్రామస్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈపాటిల్ కుటుంబాలకి వారి పూర్వజుల ఆస్థిపాస్థులు ఉన్నాయి. యోగుల పైన, మునీశ్వరుల పైన వీరికి భక్తి ఆనవాయితీ. ఇప్పుడు గ్రామాధికారి కావడంతో ఇంకా ఉత్సాహంతో పూజించడం జరుగుతోంది. మహద్‌జిపాటిల్‌కు కడత్‌జి మరియు కుకాజి అనే ఇద్దరు కుమారులు. చిన్నవాడయిన కుకాజి పంఢరిపూరు పాండురంగ యొక్క గొప్ప భక్తుడు. ఈకుటుంబానికి నాగ్జరివాసి అయిన శ్రీగోమాజి మహారాజు ఆశీర్వాదాలు ఉన్నాయి. కడత్‌జిపాటిల్ కు ఆరుగురు కుమారులుండగా, కుకాజికి పిల్లలులేరు. కడత్‌జి మరణానంతరం ఆరుగురు పిల్లల్ని, కుకాజి తన స్వంత పిల్లల వలె పెద్దవాళ్ళను చేసాడు. అంతేకాక పూర్తి కుటుంబానికి మంచి అభివృద్ధి తెచ్చాడు. కుకాజి తరువాత ఖండుపాటిల్ కుటుంబానికి పెద్ద వాడయ్యాడు. గ్రామస్థులకు ఇతనంటే భయం మరియు తన అధికారాన్ని నిర్భయంగా ఉపయోగించేవాడు. ఇతనికి గణపతి, నారాయణ, మారుతి, హరి మరియు కృష్ణాజి అనే 5 గురు సోదరులు. ఇతనికి దొరికిన గ్రామాధికారి హోదాతోసహా ఇతనికి చాలా ఆస్థి కూడాఉంది. ఈ అన్నదమ్ములకు నిత్యవ్యాయామం మీద ఉత్సుకత ఉంది. వీరు కత్తి మరియు కర్ర సాములు చేసేవారు. హరిపాటిల్ మల్లయుద్ధం ఇష్టపడేవాడు. నామకః ఈఉత్సవాలు హనుమంతుని కొరకు, కాని ప్రజలందరి కుతూహలం పాటిల్‌ను సంతోషపెట్టడం కోసం. ఈపాటిల్ స్వభావం చాలా దురుసుగాను, అసమంజసంగాను ఉండి షేగాంలో తరుచుగా తగువులకు, వివాదాలకు దారితీసేది. అతను అందరినీ నిందించేవాడు. కనీసం యోగులను కూడా విడిచిపెట్టేవాడు కాదు. తన తమ్ములతో ఈ హనుమాన్ మందిరానికి వెళ్ళి శ్రీమహారాజును అనరాని మాటలతో అవహేళన చెయ్యడం మొదలు పెట్టాడు. ఇందులో ఒకళ్ళయితే మహారాజును బయటకువచ్చి

మల్లయుద్ధం చేసి ప్రజలకు తన గొప్పతనం నిరూపించవలసిందిగా ప్రేరేపిస్తాడు. ఈ అన్నదమ్ములు శ్రీమహారాజును తన గొప్పదనం నిరూపించమని లేని పక్షంలో తమచేతి దెబ్బలు తినేందుకు సిద్ధం కమ్మని అంటారు. శ్రీమహారాజు దీనికి కోపగించుకోకుండా నవ్వుతారు. బలం, డబ్బు, అధికారం ఉన్న ఈ ఆకతాయి పాటిల్ సోదరుల నుండి మనం దూరంగా "అకోలి" వెళిపోదాం అని భాస్కరు శ్రీమహారాజుతో అన్నాడు. "భాస్కర్ కొద్దిగా ఆగు. ఈపాటిల్ సోదరులంతా నాయొక్క గొప్ప భక్తులు. వీరికి సరళత్వం తక్కువ కానీ నువ్వు జాగ్రత్తగా చూస్తే నాయందు వాళ్ళకు ఉన్న అభిమానం నీకు తెలుస్తుంది. వీళ్ళు యోగుల ఆశీర్వాదాలు ఇంతకు ముందే పొందారు, నాపిల్లలలాంటివారు. అధికారానికి సాధారణంగా ఈదురుసుతనం తోడుగా ఉంటుంది. పులి ఆవులా ఎలా ప్రవర్తించగలదు ? నిప్పు ఎప్పుడయినా చల్లగా ఉంటుందా ? పదునులేని కత్తి నిరుపయోగం. వర్షాకాలంలోని బురద నీరు శీతాకాలం రాగానే స్వచ్ఛమయినట్టు, వీళ్ళ ఆకతాయితనం కూడా కొంత సమయంతరువాత కనిపించదు" అని శ్రీమహారాజు సమాధానం చెపుతారు.

**హరిపాటిల్ ఒకరోజు గుడికి వచ్చి, శ్రీమహారాజును తనతో మల్లయుద్ధం చెయ్యమని, అంతేకాక తను ఆయన్ని ఓడిస్తానని అంటాడు. గణ గణ గణాత** బోతె అనుకుంటూ శాంతంగా కూర్చోకండి. అందరూ మిమ్మల్ని బాగా పొగుడుతున్నారు, మీ గొప్పదనం ఈరోజు నేను పరీక్షించాలనుకున్నాను. నన్ను మల్లయుద్ధంలో మీరు ఓడిస్తే మీకు 'ఒక బహుమానం ఇస్తాను అని అన్నాడు. శ్రీమహారాజు అతని ఆహ్వానం అంగీకరించి క్రిందకూర్చుని, నిజంగా బలవంతుడవయితే నన్ను లేవదీయమని అన్నారు. హరిపాటిల్ తన బలమంతా ఉపయోగించి ప్రయత్నించినా ఒక్క అంగుళంకూడా శ్రీమహారాజును కదప లేకపోయాడు. మల్లయుద్ధంలోని యుక్తులన్నీ మరియు పూర్తి శక్తిని ఉపయోగించినా అతని శరీరం చెమటలు పట్టడం మొదలయిందేతప్ప, శ్రీమహారాజును అసలు కదపలేక పోయాడు. అప్పుడు అతనికి అర్ధంఅయింది శ్రీమహారాజు సన్నగా, బక్కగా ఉన్నా ఆయనశక్తి ఒక పర్వతంలాంటిది. అందుకనే ఆయన ఒక ఏనుగులా మిగిలిన వారి వెక్కిరింతలు లెక్కచెయ్యలేదు. హరిపాటిల్ తననితాను ఏనుగు ముందు నక్కలాగా, లేక పులి ముందు మొరిగే కుక్కలాగా భావించు కున్నాడు. అంతవరుకు ఎవ్వరి ముందు తలవంచని అతను శ్రీమహారాజుకు లొంగిపోయేందుకు నిశ్చయించుకుని శ్రీమహారాజు ముందు వంగి నమస్కరిస్తాడు. శ్రీమహారాజు అతని అవస్థ చూసి "నన్ను ఇప్పుడు ఓడించు లేదా నువ్వు వాదాచేసిన బహుమానం నాకు ఇవ్వు. మల్లయుద్ధం క్రీడలన్నిటిలో ఉత్తమమయింది. శ్రీకృష్ణుడు, బలరాముడు చిన్నతనంలో మల్లయుద్ధం చేసేవారు. గొప్ప మల్లయోద్ధులు మరియు కంసుని అంగరక్షకులు అయిన మస్తక్ మరియు చాణూర్ లు వీరిచే చంపబడ్డారు. మంచి ఆరోగ్యమే అశేషమయిన సంపద, రెండవది భూములు, మూడవది ధనం. యమునా నదితీరం వద్ద ఉంటూ, గోకులంలో ఉన్న పిల్లలందరినీ బలవంతులను చేసారు కృష్ణుడు. నువ్వు ఇదేవిధంగా ఈ షేగాం పిల్లల్ని బలవంతులను చేయాలని నాకోరిక" అని శ్రీమహారాజు అన్నారు. ఇది ఒక్కటే నాకు కావలసిన బహుమానం అని శ్రీమహారాజు అన్నారు.

అది మీయొక్క ఆశీర్వాదాలవల్ల మాత్రమే సంభవము అని హరి సూటిగా సమాధానం ఇచ్చాడు. అప్పటినుండి శ్రీమహారాజుతో మంచిగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. ఇది చూసిన, అతని మిగిలిన అన్నదమ్ములు హరి యొక్క ఈపిరికి ప్రవర్తనను ప్రశ్నించడం మొదలు పెట్టారు. మనం గ్రామానికి శ్రేష్ఠ అధికారి అయిన పాటిల్ కొడుకులం, ఈవిధంగా ఆ నగ్న యోగి ముందు తలవంచరాదు. ఈ పిచ్చివాడు అనవసరమయిన ప్రాధాన్యత పొందుతున్నాడు, మనం ప్రజలమంచి కొరకు వెంటనే చర్యలు తీసుకోవాలి, మరియు మన కర్తవ్యం దుర్లక్ష్యంచేస్తే ప్రజులు చెడిపోతారు. సమయానికి వీళ్ళని హెచ్చరించడం మనకర్తవ్యం. కపట యోగులు, వేషంవేసుకొని, అమాయక ప్రజలను మోసంచేస్తారు. బంగారం సహజత్వం నిరూపించుకుందుకు ఆమ్ల పరీక్ష తట్టుకోవాలి. సంత్ తుకారాం మనసును అదుపులో ఉంచిన విషయం చక్కెర కండి ప్రకరణ వల్ల చూపించారు, దున్నపోతు చేత మాట్లాడించిన తరువాతనే జ్ఞానేశ్వరును యోగిగా అంగీకరించారు. ఎలా అయితే ఎవరినీ సరిఅయిన పరీక్ష లేకుండా గౌరవంచకూడదో, శ్రీగజానన్ మహారాజుకు కూడా పరీక్షకు పెట్టాలి అని వాళ్ళు అన్నారు. అలా అని వాళ్ళు ఒక చెక్కరకండ్ల మోపుతో గుడికి వచ్చారు. హరిపాటిల్ నెమ్మదిగా ఉన్నాడు, కానీ మిగిలిన అతని సోదరులు ఓమూర్ఖుడా ఈచక్కెరకండ్లతో మేము మిమ్మల్ని కొడతాము, ఈదెబ్బలవల్ల మీశరీరంమీద గుర్తులు రాకుంటే, అప్పుడే మేము మిమ్మల్ని యోగిగా అంగీకరిస్తాము అని శ్రీమహారాజుతో అంటారు. శ్రీమహారాజు నవ్వి, వాళ్ళమాటలను చిలిపి చేష్టలుగా వదిలి వేసారు. చక్కెర కండ్ల దెబ్బలకు అతను భయపడుతున్నట్టు ఉంది అని మారుతి అన్నాడు. అతని మౌనం ఈదెబ్బలకు ఒప్పుకున్నట్టే అని గణలతి అన్నాడు. అలా అంటూ ఆసోదరులంతా శ్రీమహారాజు వైపు ఉరికి చక్కెర కండ్లతో కొట్టడం ప్రారంభించారు. ఒక్క భాస్కరు తప్ప మిగిలినవారంతా పారిపోవడం మొదలు పెట్టారు. శ్రీమహారాజును కొట్టడం ఆపమని బాస్కరు వాళ్ళను వేడుకున్నాడు. దయచేసి ఆయనను కొట్టకండి. పాటిల్ కుటుంబంలో పుట్టిన మీరు మిగిలిన వాళ్ళతో దయగా ఉండాలి. మీరు ఒక వేళ ఆయన్ని గొప్ప యోగిగా తలంచకపోతే, ఒక అమాయక మయిన పేద మనిషిగా భావించి వదిలివెయ్యండి. ధైర్యమయిన వేటగాళ్లు పులులను ఎదుర్కొంటారు తప్ప కీటకాలను ఎప్పటికి గురిపెట్టరు. హనుమంతుడు రావణుడి లంక మీద దాడిచేసి నిప్పు అంటించాడు తప్ప బీదవాళ్ళ గుడిశెలకుకాదు అని అన్నాడు.

ఈగ్రామ ప్రజలు ఈయనను ఒకగొప్ప యోగిగా పరిగణిస్తున్నారు, కావున మేము ఆయన గొప్పతనం పరీక్షిస్తున్నాం. కనుక నువ్వుదూరంగా ఉండు అని ఆపిల్లలు అన్నారు. అలా అంటూ రైతు ధాన్యం వేరు చేయడానికి ధాన్యంకండ్లను కొట్టినట్టు, చెరకు కండ్లతో ఆపిల్లలు శ్రీమహారాజును కొట్టడం మొదలు పెట్టారు. శ్రీమహారాజు సమాధానం చెప్పకుండా నవ్వుతూ ఉన్నారు. ఒక్క దెబ్బగుర్తు కూడా ఆయన శరీరంమీద ఈ దెబ్బలవల్ల రాలేదు. ఈనిజాన్ని చూసి ఆపిల్లలు భయపడి, ఆయనను నిజమయిన యోగివి అంటూ, శ్రీమహారాజు ముందు వంగి నమస్కరిస్తారు. మీచేతులు ఈవిధంగా నన్ను కొట్టడంవల్ల నెప్పిపెడుతూ ఉంటాయి, కనుక మిమ్మల్ని సేదతీర్చేందుకు మీకు ఈచెరకు రసం ఇస్తాను అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ ఆయన ఒకొక్క చెరకు కర్ర తీసుకొని చేతులతోనే తిప్పి వాటినుండి రసం తీసి త్రాగేందుకు వాళ్ళకు ఇచ్చారు. ఆవిధంగా ఏవిధమయిన యంత్రం అవసరం లేకుండా చెరకు రసం పిండారు. ఆపిల్లలు చాలా సంతోషించారు. శ్రీమహారాజులో ఉన్న యోగ శక్తివల్ల ఇది సాధ్యమయింది అని ప్రజలు అన్నారు. ఈ చమత్కారంతో దేశం బలపడాలంటే యోగ

నేర్చుకోవడం తప్పనిసరి అని శ్రీమహారాజు తెలియపరిచారు. ఆపిల్లలు శ్రీమహారాజుకు నమస్కరించి వెళ్ళిపోయారు. ఖాండుపాటిల్‌కు వారు ఈకథనం అంతాచెపుతూ శ్రీగజానన్ నిజంగా షేగాంలో ఒక భగవానుడు అన్నారు. ఇతను కూడా ఆశ్చర్యపోయి, శ్రీమహారాజు దగ్గరకు వెళ్ళడం ప్రారంభించాడు, కానీ అతని మొరుటుగా శ్రీమహారాజుతో మాట్లాడడం మారలేదు. ఇతను శ్రీమహారాజును "గణయా" లేదా "గజయా" అని పిలుస్తూ ఉండేవాడు. ఈవిధంగా ఒకరిని ఏకవచనంతో పిలవడం అనేది రెండు పరిస్థితులలో అవుతుంది. ఒకటి తల్లి పిల్లల మధ్యఉండే ఆత్మీయతవల్ల, రెండవది ఎవరయినా తమ నౌకర్లతో కాని, పేదవాళ్ళతో కాని మాట్లాడి నప్పుడు. పాటిల్ ఈవిధంగా ఏకవచన సంభోధనకు అలవాటు పడ్డవాడు ఎందుకంటే ఊరి ప్రజలందరూ తనకు కావలసినవారు. ఆకారణంవల్లనే ఖాండుపాటిల్ శ్రీమహారాజును గణయా లేదా గజయా అనిపిలిచాడు. కానీ ఆయన హృదయంలో శ్రీమహారాజు ఎడల గొప్ప గౌరవం, ప్రేమ ఉన్నాయి. ఇది కొబ్బరికాయలా బయట గట్టి టెంక, లోపల తియ్యటి రుచికరమయిన మీగడలా ఉంది.

ఒకసారి కుకాజి, ఖాండుపాటిల్‌ను పిలిచి నువ్వు ఎప్పుడూ కూడా శ్రీగజానన్ గొప్పయోగి అని అంటావు, మరి ఆయన ముందు మూగవాడివి ఎందుకు అవుతావు ? నీకు పిల్లలులేరు, నేనేమో ముసిలివాడిని అవుతున్నాను, నాకు నా మనమలను తప్పక చూడాలని ఉంది, నువ్వు వెళ్ళి నీకు సంతానం కలగాలని ఆయనను అశీర్వదించమను. అతను నిజంగా యోగి అయితే మనకోరిక నెరవేరుస్తారు అని అంటారు. ఆ తరువాత ఖాండుపాటిల్ మారుతి మందిరానికి వెళ్ళి ఓగణయా, మాచిన్ననాన్న ముసలి వారు అవుతున్నారు, అందుకే నా సంతానం చూడాలని కోరుకుంటున్నారు. ప్రజలు మిమ్మల్ని గొప్ప యోగి, తన భక్తుల కోరికలు పూర్తి చేయగలవారు అని అంటారు, నాకు సంతానం కలిగించి దానిని నిరూపించండి అని శ్రీమహారాజుతో అన్నాడు. నువ్వు నన్ను దేని గురించిఅయినా అర్ధించావు, చాలామంచిది. నీకు అధికారం, ధనం ఉన్నాయి, నువ్వు నీస్వయంకృషి మీద నమ్మకం కలిగి ఉంటావు. అలాంటప్పుడు ఈ ఉపకారం కోసం నన్ను ఎందుకు అడుగుతున్నావు ? అధికారం, ధనం ఏమయినా నీకు ఇవ్వగలవని నువ్వు నమ్ముతావు, అలాంటప్పుడు నీ స్వప్రయత్నంమీద సంతానం ఎందుకు పొందలేవు ? నీకు అనేకములయిన భూములు, ధనం, దుకాణాలు, మిల్లులు ఉన్నాయి, నిన్ను ఎవరూ నిరాదరణ చెయ్యరు, అలాంటప్పుడు నీకు సంతానం ఇమ్మని బ్రహ్మను నువ్వు ఎందుకు ఆదేశించలేదు ? అని శ్రీమహారాజు అన్నారు. ఇది మానవ ప్రయత్నానికి అతీతమయిన విషయం. పంటలు పెరగడానికి నీరు కావాలి, కాని వర్షాలు తేవడం మనుష్యుల చేతులలోలేదు. అందుకే కరువుకాలంలో భూములు ఎండిపోతాయి. కానీ ఒకసారి వానలు వస్తే మానవప్రయత్నాలు సఫలమవుతాయి. నావిషయంకూడా అలానే అని ఖాండుపాటిల్ అన్నాడు.

దీనికి మహారాజు నవ్వి నువ్వు ఇప్పుడు సంతానంకోసం అర్ధించావు. ఇది అర్ధింపు కనుక, నీకు కొడుకు పుడతాడని నేను దీవిస్తున్నాను, వాడికి నువ్వు 'భికయ' అని పేరు పెట్టాలి. నీకు సంతానం ఇవ్వడం అనేది పూర్తిగా నాచేతులలో లేదు కాని ఆ మహాత్ముడిని నీకోరిక నెరవేర్చమని నేను అర్ధిస్తాను. నీకు కొడుకు కలుగుతాడు, దానికి బదులుగా, నీకృతజ్ఞతకు ఒకచిన్నకానుకగా, బ్రాహ్మణలకు

మామిడిపండ్ల రసం తినిపించమని నేను నిన్ను అడుగుతున్నాను అని అన్నారు. దానికి ఖాండు అంగీకరించాడు. ఇంటికి వెళ్ళి ఈసంభాషణను తన చిన్ననాన్నకి చెప్పాడు, కుకాజీ చాలాసంతోషించాడు. కొన్నిరోజుల తరువాత స్వామీజీ దీవెనలు నిజమని నిరూపించ బడ్డాయి, మరియు ఖాండుపాటిల్‌కు ఒక కొడుకు కలిగాడు. అతను చాలాసంతోషించాడు. కుకాజి సంతోషానికయితే అవధిలేదు. ఖాండుపాటిల్, బీదవాళ్ళకి ధాన్యం, మరియు గోధుమలు పిల్లలకు మిఠాయిలు షేగాంలొ ఇచ్చారు. ఆపిల్ల వాడికి అన్న విధంగా "భికు" అని పేరు పెట్టారు. చంద్రుడిలా వాడు పెరుగుతున్నాడు. తన వాగ్దానం ప్రకారం ఖాండుపాటిల్, బ్రాహ్మణులకు మామిడి పండ్లరసం తినిపించాడు, ఈ ఆనవాయితీని అతని కుటుంబం ఇంకా చేస్తూనేఉంది. శ్రీగజానన్ మహారాజు కృపవల్ల ఆపిల్లవాడు ఖాండుపాటిల్ ఇంట్లో పెరగడం మొదలు పెట్టాడు. పాటిల్ కుటుంబీకుల సంతోషానికి దేష్‌ముఖ్ కుటుంబీకులు దుఃఖితులయ్యారు, ఎందుకంటే షేగాం చాలా పూర్వ నుండి ఈవిధంగా విభజన చెందిన గ్రామం. షేగాంలో రెండు పరస్పర విరోధ పార్టీలు ఉన్నాయి. ఒకటి పాటిల్ రెండవది దేష్‌ముఖ్. వీళ్ళు ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వి, ఒకరినొకరు నాశనంచేసుకుందుకు అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంటారు. ఇద్దరు పండితులు, ఇద్దరు మంత్రులు, ఇద్దరు యోద్ధులు, ఇద్దరు మరమ్మత్తు చేసేవారు మరియు రెండుకుక్కలు ఎప్పుడు ఒకరికొకరు ఎదురు పడ్డా దెబ్బలాడు కుంటారు. ఈపాటిల్ దేష్‌ముఖ్ విషయంకూడా అలాంటిదే. కుకాజి తన మనుమడిని చూసిన తరువాత భీమానది తీరాన్న పంఢరిపూరులో మరణించారు. తన రక్షకుడిని పోగొట్టు కున్నందుకు ఖాండుపాటిల్ దుఖితుడయ్యాడు. ఈవిధమయిన ఖాండుపాటిల్ మానసిక అవస్థ చూసి, అతనిని ఇబ్బంది పెట్టడానికి దేష్‌ముఖ్ ఏవిధంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడో మరుసటి అధ్యాయంలో వర్ణించబడింది.

దయచేసి చిత్తశుద్ధితో దాసగణు రచించిన ఈ గజానన్ విజయను వినండి. మీకు శుభములు కలుగుగాక.

**"శుభం భవతు"**

**7. అధ్యాయము సంపూర్ణము.**



నైనం దహాతి పావకహః

## 8. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓ దేవకీ వసుదేవుల కుమారుడా, ఓగోపికలకు, గోపాలులకు ప్రియమైనవాడా, ఓ రాక్షసులను సంహరించినవాడా, శ్రీహరీ నన్ను ఆశీర్వదించు. మీ ఆదరణ పొందడానికి భక్తి, తపస్య అవసరం. కానీ ఇందులో దేనినీ నేను పొందలేక పోతున్నాను. మీగాధలన్నీ నాకుతెలియని పురాతన భాషలో ఉన్నాయి. నేను మందబుద్ధి వాడిని అవటంచేత ఆభాష చదవడం నేర్చుకోలేను. కప్పకు తామరపువ్వు లోని తేనె ఎలాదొరుకు తుంది ? ప్రజలకు అన్నదానం చేసి మీఆదరణ పొందుదామంటే, నాకు మీరొసంగిన ఈ బీదరికం వల్ల అదికూడా నాకు కుదరదు. క్షీణించిన శరీరావస్త మరియు దృష్టి వల్ల మీపుణ్యక్షేత్రాలు దర్శించి మీఆశీర్వాదం పొందడంకూడా కుదరదు. ఈవిధంగా అన్ని విధాలా నేను నిస్సహాయుడను. బీదవాళ్ళ ఆశలు ఎప్పటికి పూర్తికావు అనిపిస్తోంది. చూడ్డానికి ఇదినిజమే కాని మీరు కోరుకుంటే మీఆశీశ్శులు నాకు మోక్షంపొందేలా చేస్తాయి. మీ ఆశీర్వాదాలు పొందడానికి ధనం అవసరంలేదు. మేఘం వర్షించినప్పుడు నదులు, సరస్సులు నీళ్ళతో నిండుతాయి, అటువంటి మీఆశీర్వాదంకోసం నేను ఆకలిగా ఉన్నాను. దయచేసి నాకు కించింతయినా ఇచ్చి నన్ను సంతోష పెట్టండి. ఒక్కచుక్క అమృతం పూర్తి జబ్బును మాయం చేస్తుంది. ఇదంతా ఇలా ఉండనివ్వండి.

క్రిందటి అధ్యాయంలో పాటిల్, దేష్ముఖ్లు విడిపోయి ఉండడం చూసాం. ఎప్పుడు అటువంటి విభజన ఉన్నా, పూర్తి సంతోషాన్నిఅది నాశనం చేస్తుంది. శరీరానికి క్షయరోగం, సమాజానికి ఈవిభజన మృత్యువుకు దారితీస్తాయి. అన్నిప్రయత్నాలు వ్యర్థం అవుతాయి.

గ్రామానికి ముఖ్యఅధికారి అయిన ఖాండుపాటిల్తో ఒక మహార్, తనకు, పాటిల్ ఇచ్చిన పనిగూర్చి, సరస్సు ఒడ్డున వాదంచేసాడు. ఈ మార్యామహార్కు, దేష్ముఖ్ల అండఉంది. పాటిల్ అతనికి ఒక పనిచెప్పాడు, దానికి అతను, ఆపని చెయ్యనని చాలాదురుసు భాషలో నిరాకరిస్తాడు. గ్రామ పెద్దతో సరిగా ప్రవర్తించమని పాటిల్ అతనిని హెచ్చరిస్తాడు. మార్యా దానిని ఆదరించకుండా పాటిల్ ను అనాదరణ చెయ్యడం మొదలు పెట్టాడు. ఈ వాగ్వివాదానికి కారణం అతి సామాన్యమయినది. పాటిల్ అకోలా పొలీసు స్టేషనుకు ఒక ప్రాధాన్యతగల తంతి పంపవలసి, మార్యాను తీసుకు వెళ్ళమంటాడు. మార్యాదానికి గట్టిగా నిరాకరిస్తూ, తను దేష్ముఖ్కు మాత్రమే జవాబుదారుడనని అంటాడు. పాటిల్ ఉద్రిక్తుడయ్యేట్టు, అతను పాటిల్ పైన అసభ్యకరమైన సూచనలు చేస్తాడు. ఆకోపంలో పాటిల్ మార్యా చేతిమీద కర్రతో ఒక బలమయిన దెబ్బ కొట్టాడు. పాటిల్ లాంటి బలమయిన వ్యక్తి యొక్క గట్టిదెబ్బకి మార్యా చెయ్యవిరిగి, నిస్పృహుడిని చేసింది. మార్యా బంధువులు అతనని దేష్ముఖ్ దగ్గరికి తీసుకు వెళ్ళారు, ఈ అవకాశాన్ని అందుకుని ఇతను ఖాండుపాటిల్ను ఇరికించి, బాధించాడు. మార్యను, దేష్ముఖ్ పొలీసు స్టేషను తీసుకు వెళ్ళి అక్కడ అధికారికి ఈవిషయం నివేదిస్తాడు. సమాజంలో ఎప్పుడు ఈవిభజన ఉందో, చాలాచిన్నచిన్న విషయాలుకూడా, ఒకరనొకరు అతిగా తూలనాడేందుకు, కించపరచడానికి చూస్తారు. ఆ ఆఫీసరు పిర్యాదు స్వీకరించి, పుస్తకంలో వ్రాసి,

ఖాండుపాటిల్‌ను నిర్బంధిచేందుకు సూచనలు జారీచేసాడు. ఈ వార్త షేగాంలో దావానలంలా వ్యాపించింది. దీనికి సహజంగా పాటిల్ కూడాభయపడ్డాడు. అతను ఈ నిర్బంధింపబడడం అనే అవమానంనుండి రక్షించమని శక్తిసాలి అయిన భగవంతుని ప్రార్ధించాడు.

గౌరవనీయమయిన వ్యకికి అవమానం చావుకంటే కనిష్ఠ మయినది. ఇతని సోదరులు కూడా చింతితులయి అసహాయులుగా భావంచారు. అప్పుడు ఖాండుపాటిల్ కు అకస్మాత్తుగా తట్టింది, తను శ్రీమహారాజు దగ్గరకు వెళ్ళి ఆయనసహాయం కోరడం మంచిది అని. ఈయన తప్ప వేరెవరు ఈఉపద్రవం నుండి కాపాడలేరు అని. న్యాయపరమయిన మానవ ప్రయత్నాలకు అతని సోదరులు అకోలా వెళ్ళారు. రాత్రి తిన్నగా ఖాండుపాటిల్ శ్రీమహారాజు దగ్గరకు వెళ్ళాడు. శ్రీమహారాజుకు నమస్కరించి, మొత్తం వృత్తాంతం అంతా వర్ణించాడు. ప్రభుత్వ కార్యంనిరాకరించిన కారణంగా నేను మాహర్ ను కొట్టాను. దీనిని అవకాశంగా తీసుకొని, దేష్‌ముఖ్ నన్ను ఇబ్బంది పెట్టడానికి చూస్తున్నారు. వీళ్ళు నన్ను నింర్బంధించడానికి ఏర్పాటు చేస్తున్నారు, మీరుతప్ప మరివేరెవరు నన్ను రక్షించడానికి లేరు. రేపు నన్ను నిర్బంధిచడానికి పోలీసు రావచ్చు. దయచేసి దానికి ముందు నన్ను చంపండి. నేను పరువుగల వ్యక్తిని, కావున ఈవిధమయిన నిర్బంధం చావుకు సరిసమానం వంటిది. నేను చేసింది తప్పు అని ఒప్పుకుంటున్నాను, కానీ దీనిని వీళ్ళు ఉన్నదానికన్నా చాలా అతిగా చిత్రిస్తున్నారు. దయచేసి నన్ను ఈ నిరాదరణ నుండి కాపాడండి. అర్జునుడు, జయద్రధుడి విషయంలో తన ప్రతిష్ఠ కాపాడోకోడానికి స్వయంగా అగ్నికి ఆహుతి అయ్యేందుకు సిద్ధంఅవుతాడు. భగవంతుడు అతనిని రక్షించి, అతని గౌరవం కాపాడారు. భగవంతుడు ఒకచీర తరువాత ఒకచీర ఇస్తూ ద్రౌపది పరువు ప్రతిష్ఠలు కాపాడారు. ఇదేవిధంగా ఆత్మగౌరవం అనే ఆద్రౌపదిని ఈ దేష్‌ముఖ్ అనే కౌరవులు వివస్త్రను చేస్తున్నారు. ఇలా అంటూ పాటిల్ ఘోరున విలపిస్తాడు. అతని సోదరులంతా కూడా రాబోయే అవమానానికి చాలాచింతిస్తున్నారు. శ్రీమహారాజు ఖాండుపాటిల్ ను తన చేతులతో దగ్గరకు తీసుకుని ఓదార్చుతూ...............

" భాద్యతలుగల అధికారి ఈవిధమయిన పరిస్థితులు పదేపదే ఎదుదర్కోవలసి వస్తుంది కనుక పెద్దగా పట్టించుకోరాదు. ఇది స్వార్ధం వల్ల వచ్చిన ఫలితం. మరియు మంచి ఆలోచన లేకపోవడం. మీరిరువురు పాటిల్ దేష్‌ముఖ్‌లు ఒకేజాతికి చెందినవారు అయినా స్వార్ధంతో ఒకరినొకరు నాశనం చేసుకునే ప్రయత్నంచేస్తున్నారు. పూర్వంలో కౌరవుల, పాండవుల మధ్యవైరంకూడా స్వార్ధం ఫలితం వల్లనే. పాండవులు న్యాయరీత్యా సరిఅయినవారు కనుక వారికి భగవంతుని సహాయందొరికింది. నిజాయితీని నిలపడానికి చివరికి కౌరవులు చంపబడ్డారు. కనుక భయపడకు, నిన్ను నిర్బంధించడానికి దేష్‌ముఖ్ చేస్తున్న అన్ని ప్రయత్నాలు వ్యర్ధం అవుతాయి"అని శ్రీమహారాజు అన్నారు. అదేనిజం అయింది. పాటిల్ ను నిర్ధోషిగా ఘోషించారు. యోగుల మాటలు ఎప్పటికి తప్పుకావు. ఈసంఘటన తరువాత పాటిల్ సోదరులు శ్రీమహారాజు ప్రతి అధిక భక్తి గలవారయ్యారు. అమృతం త్రాగడం ఎవరికి ఇష్టంఉండదు ? ఖాండుపాటిల్ కొద్దిరోజుల తరువాత శ్రీమహారాజును అర్ధించి ఆప్యాయతతో తన ఇంటి దగ్గర ఉండేందుకు తీసుకు వెళ్ళాడు.

కొంతమంది తెలంగి బ్రాహ్మణులు, ఖాండుపాటిల్ ఇంటిదగ్గర శ్రీమహారాజు ఉండగా వచ్చారు. ఈబ్రాహ్మణులు చాలా ఆచార వ్యవహారాలతో, పాండిత్యంలో మరియు వేదాలమీద మంచి అధికారంకలవారు. కానీ వీరికి ధనంమీద లోభత్వం ఉంది. శ్రీమహారాజు దగ్గర నుండి వీళ్ళు కొంత ధనం పొందే ఆశతో వచ్చారు. వీళ్ళు వచ్చినప్పటికి శ్రీమహారాజు నిద్రపోతున్నారు. శ్రీమహారాజును లేపేందుకు ఈ బ్రాహ్మణులు, గట్టిగా వేదపఠనం చెయ్యడం మొదలు పెడతారు. వారి ఆపఠనంలో ఒకచోట కొద్దిగా తప్పు అవుతుంది, కాని దానిని వాళ్ళు సరిదిద్దలేదు. అందుకని శ్రీమహారాజు లేచి, మీరు వైదికులు ఎందుకు అయ్యారు ? వేదంయొక్క ప్రాముఖ్యతను మీరు అనవసరంగా దిగజార్చు తున్నారు. ఈవిద్య వ్యాపారం చేసేందుకు కాదు, మనుష్యులను ఉద్ధరించడానికి. మిమ్మల్ని వైదికులుగా సూచించే మీతలకున్న అలంకరణ కయినా కనీసం కొంత గౌరవం ఇవ్వండి. ఇప్పుడు నేను చదువుతాను మీరు మరల దానిని నేను ఎలాచదివేనో అలా అనండి. అమాయకులను మోసగించకండి, అని వాళ్ళతో అన్నారు. అలా అంటూ, ఈ బ్రాహ్మణులు తప్పుగా చదివిన వేద అధ్యాయాన్ని శ్రీమహారాజు పఠించారు. ఈయన ఉఛ్ఛారణ స్వఛ్ఛంగా, గట్టిగా ఉంది. మరియు ఈయన పఠనంలో ఒక్కతప్పు కూడాలేదు. వశిష్ఠుడు స్వయంగా ఈపవిత్ర వేదపఠనం చేస్తున్నట్టు అనిపించింది. బ్రాహ్మణులు దిగ్భ్రాంతిచెంది తలలు ఎత్తడానికి కూడా సిగ్గుపడ్డారు. సూర్యుని ముందు క్రొవొత్తిలా అనిపించింది. శ్రీమహారాజును, బ్రాహ్మణులు ముందు ఒక పిచ్చివానిగా భావించారు, ఇప్పుడు తెలిసింది ఆయన ఒక గొప్ప పండితుడని. శ్రీమహారాజు భగవంతుని అవతారమని, బ్రాహ్మణ కులస్తుడని, అన్నిటికి అతీతుడయిన ఒక గొప్పయోగి అని, తమయొక్క పూర్వజన్మ కృతులవల్ల ఇటువంటి భగవంతుడి లాటి యోగి దర్శన భాగ్యంకలిగిందని వారికి అనిపించింది. ఖాండుపాటిల్‌ను వీళ్ళకు ఒక్కొక్క రూపాయి ఇవ్వవలసిందిగా శ్రీమహారాజు కోరారు. బ్రాహ్మణులు దానిని స్వీకరించి సంతోషంగా వెళ్ళిపోయారు.

శ్రీమహారాజు నిజమయిన యోగుల వలె, షేగాం వాసులతో ఎక్కువ సంబంధం ఇష్టపడేవారు కాదు.

షేగాంకు ఉత్తరంగా ఒకతోట ఉంది. అక్కడ పుష్కళంగా కాయగూరలు పండించబడుతూ ఉండేవి. ఆతోటలో ఒక వేపచెట్టు యొక్క చల్లని నీడలో ఒక శివమందిరం ఉండేది. కృష్ణాజిపాటిల్ దాని యజమాని. శ్రీమహారాజు అక్కడకు వెళ్ళి ఆ శివమందిరం దగ్గర ఒక చెట్టుచుట్టూ ఉన్న బండమీద కూర్చుని – నేను కొద్దిరోజులు శివుని దగ్గర ఉండేందుకు నీఈతోటకి వచ్చాను. దేవాది దేవుడయిన శివభగవానుడు ఈతోటలో ఉండడానికి ఇష్టపడ్డారు కనుక నేను కూడా ఆయన దగ్గర ఉండేందుకు కోరుకున్నాను. కనుక నాకొక చిన్నపందిరి నిలబెట్టమని కృష్ణాజితో అన్నారు. వెంటనే కృష్ణాజి ఒక చక్కని పందిరి నిలబెట్టించాడు. శ్రీమహారాజు అక్కడ ఉండడంతో ఆతోట ఒక పుణ్యస్థలం అయింది. రాజు ఉన్నప్రదేశమే రాజధాని అయినట్టుగా అయింది. శ్రీమహారాజు అవసరాలు తీర్చడానికి భాస్కరు మరియు తుకారాం అక్కడే ఉన్నారు. కృష్ణాజి స్వయంగా, శ్రీమహారాజు భోజనం వగైరా విషయాలు చూస్తూ, శ్రీమహాతాజు భుజించిన తరువాతనే తను తినేవాడు. ఆతోటలో ఉంటూ ఉండగా, ముందునుండి శ్రీమహారాజు గూర్చి విన్న 15/20 మంది ఆస్తికులు అక్కడికి వచ్చారు. పవిత్రమయిన గంగాజలంతో, తీర్థయాత్రలలో వీళ్ళు రామేశ్వరం వెళుతున్నట్టు కృష్ణాజికి చెప్పారు. తాము శ్రీబ్రహ్మగిరి మహారాజు శిష్యులమని,

ఆయనకూడా తమతోఉన్నారని, ఆయనతో గంగోత్రి, జమునోత్రి, హింగళాజ్ , గిరినార్, డాకోరు వంటి అనేక పుణ్యక్షేత్రాలు నడకన దర్శించామని అంటారు. ఇంకా మాబ్రహ్మగిరి భగవత్ స్వరూపుడని, బహుశ మీ పూర్వజన్మ పుణ్యఫలంవల్ల మీదగ్గరకు వచ్చారని అంటారు. కావున మాకు షిరా, పూరీలు భుజింపచెయ్యి, మరియు పొగత్రాగేందుకు కొద్దిగా గంజాయి ఇవ్వు, మేము 3 రోజులు ఇక్కడ ఉంటాము, 4వ రోజున వెళ్ళిపోతాము, ఆపిచ్చి వాడికి ఆతిథ్యం ఇచ్చేబదులు మాకు సేవచేసే ఈఅవకాశాన్ని తీసుకుందుకు సంకోచించకు, లేకపోతే ఆవును వెళ్ళగొట్టి గాడిదను మేపినట్టు అవుతుంది. మేము అన్నీత్యజించిన పూర్తి వేదాలు తెలిసిన ఆస్తికులం, నీకు ఇష్టంఉంటే మా ప్రవచనాలువిను అని అన్నారు. ఈరోజుకు రొట్టె / శెనగపిండి కూరతినండి రేపు మీకు షిరా, పూరీలు తినిపిస్తాను, శివుడు స్వయానా శ్రీగజానన్ మహారాజు రూపంలో అక్కడ కూర్చుని ఉన్నారు కావున మీకు కావలసినంత గంజాయ త్రాగడానికి దొరుకుతుంది అని కృష్ణాజి అన్నాడు.

మధ్యహ్నసమయంలో నూతిదగ్గర ఆఆస్తికులు రొట్టెలు శెనగపిండి కూర తిన్నారు. సాయంత్రం వారంతా శ్రీగజానన్ మహారాజు ముందు ఆ పందిరి క్రింద కూర్చుని ఉన్నారు. అప్పుడు వాళ్ళ ముఖ్యుడు శ్రీబ్రహ్మగిరి గీతాధ్యయనం మొదలు పెట్టాడు. ఆస్తికులు మరి కొంతమంది ఊరిప్రజలు బ్రహ్మగిరి ప్రవచనం వింటున్నారు. ఇతను "నైనంచిందంతి" అన్న మొదటి శ్లోకంమీద ప్రవచించటం మొదలు పెట్టాడు. బ్రహ్మచారి ఒత్తి కపటయోగి, మరియు ఏవిధమయిన దైవిక జ్ఞానం లేనివాడు. కావున అక్కడ వింటున్నప్రజలు, సహజంగా అతని ప్రవచనంతో సంతృప్తి పొందక ఈయన మాటలతో గారడి చేస్తున్నాడు అని ఆంటారు. అతని ప్రవచనం పూర్తిఅయిన తరువాత వారంతా శ్రీగజానన్ మహారాజు దర్శనానికి వెళ్ళారు. అక్కడ మేము వేదాంతం విన్నాము కాని ఇక్కడ శ్రీమహారాజు రూపంలో నిజమయిన వేదాంతిని చూస్తున్నాం. అక్కడ చరిత్ర విన్నాం, ఇక్కడ చరిత్రకారుడిని చూస్తున్నాం అని అన్నారు. గంజాయి పొగ పీల్చుతున్న ఆస్తికులకు ఈమాటలు చికాకు కలిగించాయి. శ్రీమహారాజు ఒక మంచంమీద కూర్చుని ఉండగా, భాస్కరు ఆయనకు గంజాయి గొట్టం పొగ పీల్చడానికి ఇస్తూ ఉన్నాడు. ఒక నిప్పుతునక దానినుండి ఆమంచంమీద పడి, నెమ్మదిగా పొగరావడం మొదలయి, మరికొద్ది సేపటిలో మంచం మొత్తం మంటలతో నిండింది. భాస్కరు అది చూసి, ఆమంచం టేకుతోచేసింది, నీళ్ళుపోస్తే తప్ప మంటలు ఆపలేము అని శ్రీమహారాజును మంచం దిగిరమ్మని అన్నాడు. ఆతరువాత మంటలు ఆపడానికి నీళ్ళు తేకండి. ఓబ్రహ్మచారి మాహారాజు వచ్చి ఈమంచంమీద నాతోకూర్చో. గీత ఆర్ధంతోసహా తెలిసినవాడవు నువ్వు, ఇప్పుడు దానిని పరీక్షించే సమయంవచ్చింది. మంటలు బ్రహ్మను మండించవని నిరూపించు. ఒక గంటసేపు నీవు నైనంచిందంతి పై ప్రవచనం ఇచ్చావు, కనుక నువ్వు ఈమండుతున్న మంచంమీద నాతో కూర్చోడానికి భయపడకూడదు, భాస్కర వెళ్ళి అతనిని మర్యాదతో నాతో ఇక్కడ కూర్చునేందుకు తీసుకురా అని శ్రీమహారాజు అన్నారు.

మంచి దృఢమయిన శరీరంకల భాస్కరు, శ్రీమహారాజు యొక్క ఈఆదేశంతో శ్రీమహారాజు దగ్గరకు తీసుకు వెళ్ళడానికి బ్రహ్మగిరి చెయ్యపట్టుకున్నాడు. మంచం పూర్తిగా మంటలతో నిండి, అన్ని వైపులనుండి మంటలు పెద్దఎత్తున పైకి ఎగసి వస్తున్నాయి, కాని శ్రీమహారాజు ఒక్కింత ఇటు అటు కదలకుండా దృఢంగా దానిమీద కూర్చుని ఉన్నారు. కయాదు కుమారుడయిన శ్రీప్రహలాదుని ఈవిధంగా మంటలమధ్య

నిలబెట్టినట్టు శ్రీవ్యాసుడు భాగవతంలో వ్రాసారు, అదేవిధమైన దృశ్యం శ్రీగజానన్ మహారాజు, కృష్ణాజిపాటిల్ తోటలో చూపించారు. శ్రీమహారాజు దగ్గరకు తీసుకు రావడానికి భాస్కరు, బ్రహ్మగిరి చెయ్యి పట్టుకున్నాడు. దయచేసి నన్ను ఆ మండుతున్న మంచం దగ్గరకు తీసుకుపోకు, శ్రీగజానన్ మహారాజు గొప్పతనం, అధికారం నేను గుర్తించలేదు అని అంగీకరిస్తున్నాను అని అతను, భాస్కరును ప్రాధేయపడ్డాడు. కాని భాస్కరు అది లక్ష్య పెట్టకుండా ఈడ్చి అతనిని శ్రీమహారాజు దగ్గరకు తీసుకుని వచ్చాడు. ఇప్పుడు "నైనందహతి పావకహః" అని నిరూపించు అని శ్రీమహారాజు అన్నారు. దానికి బ్రహ్మగిరి భయపడి, నిజం చెప్పాలంటే, మంచి తిండికోసమే నేను ఆస్తికుడను అయ్యాను, కనుక నన్ను క్షమించు. నేను నిష్ఫలితంగా గీతను నేర్చుకుందుకు ప్రయత్నంచేస్తూ మిమ్మల్ని పిచ్చివాడని అన్నాను, కాని దీని కంతటకి నేను చింతిస్తూ మీకు లొంగిపోతున్నాను, దయచేసి క్షమించండి అని అన్నాడు. షేగాం ప్రజలు, ఆయనను ఆవిధంగా మంటలలో కాలిపోతారేమో అని భయపడి కాలుతున్న మంచంమీద నుండి దిగిరమ్మని అర్థించారు. బ్రహ్మగిరి సిగ్గుతో తలవంచుకుని ఏమీ అనలేదు. ప్రజల మాటలు గౌరవిస్తూ శ్రీమహారాజు మంచందిగి వస్తారు. వెంటనే ఆమండుతున్న మంచం కుప్పకూలిపోతోంది. మొత్తం మంచం అంతా కాలిపోయింది. కాని కొద్ది భాగం అయినా, మిగిలిన ప్రజలకు చూపించ వచ్చునని, నీళ్ళుపోసి ఆమంటలను ఆపుతారు.


బ్రహ్మగిరి మొత్తం తన గర్వం వదలి శ్రీమహారాజు ముందు వంగి నమస్కరిస్తాడు. గంగనీళ్ళని తాకిన తరువాత పాపాలు మిగలడం అనేది జరగదు. తరువాత శ్రీమహారాజు అర్థరాత్రి, ఈ కపటి తనం అంతా వదులు, ఆస్తికుడనేవాడు ఈ ప్రాపంచిక సుఖాలను పూర్తిగా త్యజించాలి. స్వయంగా బ్రహ్మజ్ఞానం పొందితేగాని ఇతరులకు భోధించరాదు. మాటల నిజమయిన అర్థాన్ని తెలుసుకొని, పాటించకుండా, ఒత్తిగా మాటలు తెలుసుకోవడం వ్యర్థం. మన సంస్కృతి కాపాడడానికి మనం నేర్చుకుంటున్న విషయాల వెనుక గూడార్థం తెలుసుకోవడం అవసరం. మచ్ఛింద్ర, జలంధర్, ఘోరక్, గహిణినాధ్ మరియు జ్ఞాణేశ్వర్ వంటి యోగులు గొప్ప అధికారం కలిగినవారు. శ్రీశంకరాచార్య ఆత్మసిద్ధి పొందిన ఒక యోగి. సంసారిక జీవనం గడిపిన ఏకనాధ్ కూడా బ్రహ్మజ్ఞానం పొందారు. స్వామిసమర్ధ బ్రహ్మచారి కూడా ఆత్మసిద్ధి పొందారు. ఈగొప్ప యోగులను నీవు గుర్తు చేసుకుంటూ ఉండి, పనికిరాని, ఫలితంలేని ఈ పూరీలు షీరా కోసం తిరగడం మానాలి అని శ్రీమహారాజు అన్నారు.

శాంతంగా ఇవి విన్న బ్రహ్మగిరి, నిజంగా ఈ ప్రాపంచిక అవసరాలు త్యజించాలి అని అనుకున్నాడు. మరి ఎవరిని కలవకుండా మరుసటి రోజు ఉదయాన్నే తన శిష్యులతో ఆచోటు వదిలి వెళ్ళిపోయాడు. మరుసటి రోజు ఈ ప్రకరణ విన్న ప్రజలు ఆకాలిన మంచం చూసేందుకు తోటకు వచ్చారు.

అందరిని ఈ ప్రాపంచిక బంధనాలనుండి ఈ గజానన్ విజయ గ్రంథం ముక్తులను చెయ్యాలని దాసగణు కోరిక. హరి మరియు హరకి నమస్కారములు. పవిత్రత అందరిలో రాగాక

**"శుభం భవతు"**

8. **అధ్యాయము సంపూర్ణము.**



అశ్వం కాళ్ళమధ్య పడుకున్న దృశ్యం

## 9. అధ్యాయము

**శ్రీగణేశాయనమః ! ఓరుక్మిణివరా, చంద్రభాగనదీ తీరంవద్ద నివసించే ఓభగవంతుడా, మురళి చేతబట్టి, యోగులను దీవించేవాడా, పతితులను రక్షించి దీవంచే వాడవు నీవే.** చిన్న వాళ్ళ అస్థిత్వం లేకపోతే గొప్పవాళ్ళ గొప్పతనం ఉండనే ఉండదు, మరియు పాపులు లేనిదే భగవంతునికి ప్రాధాన్యత దొరకదు. ఓభగవంతుడా మావంటి పాపుల కారణంగానే నీవు రక్షకుడవని పిలవబడుతున్నావని గుర్తుంచుకో. స్పర్శవేదమణికి గొప్పతనం, ఇనుమును తాకగానే బంగారంగా మార్చడంవల్ల లభించింది. ప్రతిచిన్న సెలయేరునుండి నీటిని తనలోకి రానిస్తుంది కావున గోదావరి పవిత్రనది అని పిలవబడింది. ఓమాధవా ఈవిషయం మీద ఆలోచించి ఈదాసగణును మునిగిపోకుండా కాపాడడానికి చేయూతను ఇమ్ము.

**గోవిందబువా తకిళికర్ అనే పేరుగల ఒక కీర్తనకారుడు ఒకసారి షేగాంలో కీర్తన చేసేందుకు వచ్చాడు. షేగాంలో శివభగవానుని పురాతన దేవాలయం ఒకటి ఉంది. దానిని మోటే అనే ధనవంతుడు పునరుద్ధరణ చేయించాడు. ఈకాలంలో ధనవంతులకు మందిరాలయందు ఆసక్తిలేదు.** ద్విచక్ర వాహనాలు, మోటరుకారులు ఇష్టపడుతున్నారు. మోటేషాహుకారు ఆవిధమయిన వ్యక్తికాదు. ధనవంతుడయినప్పటికి, భగవంతుడంటే నమ్మకం కలవాడు. అందువల్ల ఆమందిరం మోటేగారి మందిరంగా పిలవబడింది. ఇక కథవినండి:

**గోవిందబువా తకిళికర్ పైన ఉదాహరించిన గుడిలో బసచేసి తన గుర్రాన్ని** ముఖద్వారం ఎదురుగా కట్టాడు. దగ్గరకు ఎవరు వచ్చినా తన్నడం, కరవడం వంటి చెడు లక్షణాలు ఈగుర్రానికి ఉన్నాయి. ఇది తరచు తాళ్ళుతెంచుకుని, ఒకచోట స్థిరంగాఉండక, ఒక్కొక్క సారి అయితే అడవులలోకి పారిపోయేది. రాత్రి పగలు తింటూ చాలా చెడ్డ అలవాట్లు నేర్చుకుంది. గోవిందబువా దీనికోసం ప్రత్యేకంగా ఒక ఇనుప గొలుసు తయారు చేయించాడు కాని, దురదృష్టవశాత్తు ఈసారి షేగాం వచ్చినప్పుడు తేవడం మరచిపోయాడు. ఈగుర్రాన్ని ఏదో ఒక విధంగా తాడుతో కట్టి తను గుడిలో పడుకున్నాడు. అది అర్ధరాత్రి సమయం, ప్రతీది చిక్కటి అంధకారంలో మునిగి ఉన్నాయి. రాత్రి తిరిగే పక్షులు తమ ఆహారంకోసం వెతుకుతూ భయానక ధ్వనులు చేస్తున్నాయి. అన్నిఇళ్ళ తలుపులు మూసిఉండి, చుట్టుప్రక్కలంతా నిశ్శబ్ధంగా ఉంది. ఆ సమయంలో శ్రీగజానన్ ఆగుర్రం కట్టి ఉన్న స్థలానికి వచ్చారు.

**చెడ్డవారిని ఉద్ధరించడానికే, యోగులను జన్మించడం భగవంతుని ఉద్దేశ్యం. ఔషదం జబ్బును నయంచేసినట్టు, యోగులు భ్రష్టుల క్రూరత్వం** తొలిగించేందుకు సహాయ పడతారు. కావున ఆరోజు రాత్రి, శ్రీగజానన్ మహారాజు ఆ గుర్రం దగ్గరకివచ్చి దాని నాలుగు కాళ్ళ మధ్యలో హాయిగా పడుకున్నారు. ఆయన తను సాధారణంగా వర్లించే మంత్రం గణ గణ గణాత బోతె వర్లించుకుంటున్నారు. దీని అర్థం ఎవరికీ

తెలియదు. ఈ భజనకి నా అనువాదం ఏమంటే గణి అంటే లెక్క, ప్రతివారి ఆత్మ, గణ అంటే భక్తుడు, ఎవరూ బ్రహ్మనుండి వేరుకారు అని సూచించడానికి గణత్ అనే పదం వాడబడింది. బోతే అనేది బహుశ భేట్ కు బదులుగా యాశగా వాడబడింది. అర్ధంఏమంటే ప్రతి ఆత్మ స్వయాన బ్రహ్మయే కాని దానినుండి వేరుకాదు అని. ఈభజన గూర్చి రెండు విధాలయిన కధనాలు ఉన్నాయి, కాని మనకు వాటి గురించి చింతించనవసరంలేదు ఎందుకంటే మనకు కావలసింది ఆ కథ గురించే. ఆవిధంగా శ్రీమహారాజు ఆ గుర్రం నాలుగు కాళ్ళ మధ్య పడుకుని పైన చెప్పిన మంత్రం భజన చేస్తుఉన్నారు. ఆ గుర్రం భజన అనే గొలుసుతో కట్టినట్టు స్ధిరంగా నిలబడి ఉంది. గోవిందబువా ఈగుర్రం వల్ల ఎప్పటికి భయపడుతున్న వాడవడం వల్ల, మాటిమాటికి లేచి చూస్తూండేవాడు. ఆగుర్రం స్ధిరంగా నిలబడి ఉండడం చూసి అతను ఆశ్ఛర్యపోయాడు. ఇది బహుశ ఏదయినా అనారోగ్యం వల్లనే అని అనుకున్నాడు. ఇది చాలా అసహజమైన విషయం, ఎందుకంటే ఇంతకుముందు ఎప్పుడూ ఇది ఇలా శాంతంగా లేదు. కావున ఆదుర్దతో అతను ఆగుర్రం దగ్గరకి వెళ్ళాడు. అక్కడ దాని కడుపుక్రింద ఎవరో పడుకుని ఉండడం చూసి దిగ్భ్రాంతి చెందాడు. అతను పరిశీలనగా క్రిందచూసేసరికి, శ్రీగజానన్ మహారాజు నిద్రపోతూ అతనికి కనిపించారు. ఆగుర్రం ఎందువల్ల అలా నిశ్శబ్ధంగా నిలబడి ఉందో, ఇప్పుడు అతనికి అర్ధం అయింది.

ఏవిధంగా అయితే సుగంధం చెడువాసనను దూరంచేస్తుందో, శ్రీమహారాజు వల్ల ఈగుర్రం నిశ్శబ్ధంగా ఉంది. గోవిందబువ, తనతల శ్రీమహారాజు కాళ్ళమీద పెట్టి, నమస్కరించి ఓమహారాజు మీరు నిజంగా అన్ని విఘ్నాలు తొలిగించే గజాననుడవు. ఇది నేను ఈరోజుచూసాను, అనుభవించాను. నా ఈగుర్రం చాలాపెంకిది అవడంతో అందరూ దీనికి భయపడుతూ ఉంటారు. అందువల్ల మీరు దీని ఈ పెంకితనాన్ని పారద్రోలడానికి వచ్చారు. దీనికి నడుస్తూ అకస్మాత్తుగా మధ్యలో ఎగరడం, తన్నడం వంటి చెడు అలవాటు ఉంది. నేను దీనితో విసిగిపోయి అమ్మడానికి కూడా చూసాను, కాని ఎవరూ దీనిని కొనడానికి తయారు కాలేదు. ఉత్తినే తీసుకుందుకు కూడా ఎవ్వరూ తయారు కాలేదు. ఈ జంతువును శాంతపరచి, నన్ను అనుగ్రహించారు, చాలా మంచిది. నావంటి బోధకుడి గుర్రం సౌమ్యంగా ఉండాలి. ఆవులకాపరి ఇంట్లో పులి హానికరం, అని అన్నాడు. ఆవిధంగా, ఆకస్మికంగా గుర్రం సౌమ్యంగా అయింది. దీనితో శ్రీమహారాజు, జంతువులను కూడా చెడ్డదారులనుండి రక్షంచ గలిగే తన శక్తిని తెలియపరిచారు. అప్పుడు ఆగుర్రంతో ఓ స్నేహితుడా ! ఇకనుండి పెంకిగా ఉండకు, చెడు అలవాట్లన్నీ ఇక్కడ వదిలివేయి. నువ్వు శివుడి ముందు నిలబడ్డావు కావున నంది లాగ ప్రవర్తించాలని గుర్తుంచుకో. ఇకమీదట ఎవరికీ ఇబ్బంది కలిగించకు అని ఆయన అన్నారు. జంతువు నడవడికను స్వాధీనపరిచిన శ్రీగజానన్, ఆవిధంగా అంటూ వెళ్ళిపోయారు. మరుసటి రోజు, శ్రీమహారాజు తోటలో ఉండగా, గోవిందబువ తన గుర్రంమీద సవారిచేస్తూ అక్కడికి వస్తాడు. గోవిందబువ గుర్రంగూర్చి షేగాం ప్రజలందరికీ బాగా తెలిసి అది అంటే భయపడే వారు. అది వస్తూ ఉండడం చూసి, గోవిందబువా ఈ ఇబ్బందిని నువ్వు, కూడాఎందుకు తెచ్చావు ? ఈగుర్రం ఇక్కడ ఉన్న స్త్రీలకు, పిల్లలకు హానికలిగిస్తుంది, అని ఒకళ్ళు అన్నారు. శ్రీమహారాజు దీనిని గతరాత్రి శాంతపరిచారు, ఇది దీని చెడు అలవాట్లన్నీ వదిలి వేసింది. ఎవరు ఇకమీదట దీనివల్ల భయపడ నవసరంలేదు అని గోవిందబువా అన్నాడు. ఆగుర్రాన్ని ఒక చెట్టు క్రింద వదిలివేసారు. అది ఒకగంట వరకు ఏతాడు, గొలుసు లేకపోయినా అలాగే నిలబడి ఉంది. చుట్టుప్రక్కల చాలా గడ్డి,

కాయగూరలు ఉన్నా వేటినీ అది ముట్టలేదు. యోగులు ఎంత శక్తి వంతులో చూడండి, జంతువుల నడవడిని స్వాధీనం చేసి చెడు అలవాట్లను కూడా మాన్పించారు. శ్రీమహారాజును స్తుతిస్తూ, ప్రపంచంలో ఎవరూ మీప్రవర్తన అర్ధంచేసుకోలేరు, మీ ఆశీర్వచనాలు ఎటువంటి దుష్టుడినయినా సరిచేస్తాయి. నాఉద్ధారకుడిగా, కృపయా నాతలపై మీచేతులు ఉంచండి అని అంటూ, గోవిందబువా తన గుర్రంమీద తకిళి వెళ్ళిపోయాడు.

తమకోరికలు నెరవేరాలి అనే కోరికతో, ప్రతిరోజు ప్రజలు షేగాం వస్తూఉండేవారు. అటువంటి వారిలో ఒక ఇద్దరు బాలాపూరు నుండి వచ్చారు. వీళ్ళు తమ ముందుప్రయాణంలో, తమకోరిక నెరవేరేందుకు శ్రీమహారాజుకు గంజాయి తెచ్చి ఇస్తామని మొక్కు కుంటారు. శ్రీమహారాజు మిఠాయిల కంటే గంజాయ అంటే ఎక్కువ ఇష్టపడతారని వీళ్ళు అనుకున్నారు. మరుసటి సారి షేగాం వచ్చినప్పుడు గంజాయ తేవడం మరచిపోయారు. వీళ్ళు దీనికి సిగ్గుపడి, మరుసటి సారి వచ్చినప్పుడు రెండింతలు గంజాయ తెస్తామని అనుకొని, మరల వచ్చినప్పుడు తిరిగి మరచి పోయారు. వీళ్ళనిచూసి, మనుష్యులు ఎలా ప్రవర్తిస్తున్నారో చూడు, ఒకపని చేస్తాంఅని మొక్కుకుని మర్చిపోతారు. వీళ్ళు బ్రాహ్మణ కులస్తులు, కాని బ్రాహ్మణులు ఎవరికయినా ఏదయినా చెప్పేముందు, తామే ఆచరణలో పెట్టాలి అని వీళ్ళకి తెలియదు. అందుకే ఈజాతి ఆధిక్యత కోల్పోయింది. ఏదయినా మొక్కుకుని మరిచిపోతే, మరి వారి కోరిక ఎలా పూర్తి అవుతుందనుకుంటున్నారు ? ప్రతివాళ్ళు తమ మాటమీద ఉండాలి, అప్పుడే భగవంతుని ఆశీర్వాదం లభిస్తుంది అని శ్రీమహారాజు భాస్కరుతో అన్నారు. ఈమాటలు వారిని నొప్పించాయి. శ్రీమహారాజుకు తమ మనస్సులో విషయం అంతా తెలుసని, వారిద్దరు ఆశ్చర్యంతో ఒకరినొకరు చూసుకున్నారు. ఈవిధంగా శ్రీమహారాజుకు తమ మనస్సులోని ప్రతివిషయం తెలిసి, తరువాత ఆమొక్కు తీర్చడంలో విఫలం అయినందున వాళ్ళు వెంటనే బజారునుండి గంజాయ తెచ్చేందుకు లేచారు. అప్పుడు " ఒలికిపోయిన పాల గురించి ఇప్పుడు విచారిస్తారెందుకు ? నాకు గంజాయ అంటే ఏమీ వెర్రికోరిక లేదు, కావున మీరు ఇప్పుడు బజారు వెళ్ళకండి. భగవంతుని ఆశీర్వాదం పొందడానికి తాము చేసిన మొక్కులు, ఒప్పందాలు నిలబెట్టుకోవాలని మాత్రమే గుర్తుంచుకోండి. అబద్ధాలు చెప్పేవాళ్ళకు ఇది ప్రాప్తంకాదు. మీరు ఇక ఇప్పుడు వెళ్ళి, మీకోరిక ఫలించిన తరువాతనే గంజాయ తెండి. అది వచ్చేవారం ఫలిస్తుంది. కాని ఏశివుని వల్ల అయితే కుబేరుడు ధనవంతుడయ్యాడో ఆయన దర్శనానికి, ఐదుసార్లు ఇక్కడకు రావాలని గుర్తుంచుకోండి. వెళ్ళి ఆయనకు నమస్కరించి, ఈసారి వచ్చినప్పుడు గంజాయ తేవడం మరువకండి. మనిషి అన్నవాడు భగవంతునికి, యోగులకు అనుకున్న మొక్కును నిరాదరించరాదు"అని శ్రీమహారాజు అన్నారు. అదేవిధంగా వాళ్ళు భగవాన్ శివుని ముందు నమస్కరించి బాలాపూరు తిరిగి వచ్చారు. మరుసటి వారం, తమ కోరిక ఫలించిన తరువాత మాటప్రకారం గంజాయ సమర్పించేందుకు షేగాం వస్తారు. బాలాపూరుదే మరోకథ వినండి:

బాలాపూరువాసి అయిన బాలకృష్ణ శ్రీరామదాసుస్వామి యొక్క గొప్ప భక్తుడు. ఇతని భార్య పుతలాబాయి కూడా సరిసమానమైన పతివ్రత. వీరిద్దరు ప్రతిఏటా నడకన సజ్జనఘడు దర్శించేవారు. వీళ్ళప్రయాణం పుష్యమాసంలో తమసామాను మోసేందుకు ఒకగుర్రంతో

ప్రారంభంఅయేది. మరియు మూడు వస్తువులు, ఒక కట్టిమంచం, ఒక చిన్నకర్ర మరియు పవిత్రగ్రంథం దాస్‌బోధ వీళ్ళతో ఉండేవి. ఇతని పవిత్రత ఏవిధమయిన అహంకారంలేనిది. వీళ్ళు దారిలో గ్రామంలో తమకు లభించే భిక్ష స్వీకరిస్తూ, అది తినేముందు శ్రీరామునికి సమర్పించేవారు. ప్రతి సంవత్సరం పుష్యమాసంలో బహుళ నవమి రోజున తన భార్యతో ఈయన బాలాపూరునుండి రవాణ అయ్యేవారు. దారిలో వీరు రామనామం విడవకుండా అంటూ ఉండేవారు. పెదవులపై ఈనిర్విరామ రామనామంతో, వీళ్ళు షేగాం, ఖాంగాం, మెహకర్, దెవుల్‌గాం, రాజా మరియు శ్రీఆనందస్వామి గ్రామం అయిన జాలనా మీదుగా ప్రయాణించేవారు. జాలనా నుండి శ్రీరామదాసుస్వామి జన్మస్థలమయిన జాంబు వెళ్ళి అక్కడ మూడురోజులు ఉండేవేరు. అక్కడ నుండి వారు దివారు, భీడ్, మెహర్, భళేశ్వర్ మరియు శ్రీరామదాసుస్వామి ప్రముఖ శిష్యుడు కళ్యాణ్ స్థలమయిన డోంగాం వెళ్ళేవారు. తరువాత నరశింగపూర్, ఫండరుపూరు, నాటే పోటే సింగణాపూరు, సతారా మీదుగా సజ్జనఘడు మాఘ బహుళ నవమి ఉత్సవాలలో పాల్గొందుకు మాఘ బహుళపాడ్యమికి చేరేవారు. శ్రీరామదాసుగారికి కానుకగా అతను తన శక్తికొలది బ్రాహ్మణులకు భోజనాలు పెట్టించేవాడు. ఇతను నిజమయిన రామదాసి. ఈకాలంలో ఇటువంటివారిని చూడడం కష్టం. దాసునవమి ఉత్సవాలు అయిన తరువాత వెళ్ళిన దారినే తిరిగి వచ్చేవారు. అతని వయస్సు 60 సం. అయ్యేవరకు ఇలా ఏళ్ళతరబడి ఈపద్ధతి జరిగింది. ఈసారి తిరుగు ప్రయాణం అయ్యేముందు శ్రీరామదాసుస్వామి సమాధి దగ్గర కళ్ళనీళ్ళతో కూర్చుని "ఓసర్వశక్తివంతమయిన రామదాసుస్వామి ఓగురువరా, మార్గదర్శకా, నేను ముసలివాడిని అయ్యాను, అందువల్ల ఇకముందు ఇంతదూరం కాలినడకన రావడం సంభవంకాదు. వాహనంమీద ప్రయాణించి రావడంకూడా కష్టం అయ్యేలా కనిపిస్తోంది. ఇంతవరకు నేను ప్రతిసంవత్సరం రావడం అనే ప్రక్రియ చేయగలిగాను కాని ఇకముందు ఇది సంభవం కాదని పిస్తోంది. ఏవిధ మయిన పుణ్యకార్యంగాని, భగవత్కార్యంకాని వారానుసారంగా చెయ్యడానికి ఆరోగ్యం అవసరం అని మీకుతెలుసు" అని ప్రార్ధిస్తూ బాలకృష్ణ నిద్రపోయాడు. అతనికి కలలో నిరాశచెందకు, నువ్వు ఇకనుండి సజ్జనుఘడు రానవసరంలేదు, నీభక్తికి నేను చాలా సంతోషిస్తున్నాను. అందుకే వచ్చే ఏడాది నవమి ఉత్సవాలు నీఇంట్లోనే జరిపించు. అప్పుడు నేను నీదగ్గరకు వస్తాను. ఇది నావాగ్దానం. నవమి ఉత్సవాలకి ఖర్చునీపరిధిలోనే ఉండాలి అని తనతో శ్రీరామదాసస్వామి అన్నట్టు బాలకృష్ణ చూసాడు. బాలకృష్ణ ఈకలకు చాలాసంతోషించాడు. తన భార్యతో తిరిగి బాలాపూరు వచ్చాడు.

**ఇక మరుసటి సంవత్సరం బాలాపూరులో ఏమి జరిగిందో వినండి. మాఘబహుళ పాడ్యమినాడు బాలకృష్ణ రామదాసునవమి ఉత్సవాలు ప్రారంభించాడు. ప్రతిరోజు కార్యక్రమంగా, పగలు దాస్‌బోధ పఠనం, రాత్రికీర్తనలు, మధ్యాహ్నం బ్రాహ్మణులకు భోజనాలు పెట్టి సాయంత్రం హారతి ఇచ్చేవారు. కాని బాలకృష్ణమాత్రం ఎల్లప్పుడు రామదాసుస్వామి** తన వాగ్దానం ప్రకారం రావడంకోసం ఉత్సుకతతో వేచిచూస్తున్నాడు. గ్రామప్రజలు ఈ ఉత్సవాలకు బాలకృష్ణ అర్ధించగా విరాళాలు ఇచ్చారు. ఈవిధంగా ఉత్సవాలు 9 రోజులు బాలాపూరులో జరిగాయి. తొమ్మిదవరోజున ఒక ఆశ్చర్యం జరిగింది. ఆరోజు మధ్యాహ్నం బాలకృష్ణ మిగిలిన వారితో శ్రీరామునికి పూజచేస్తూండగా ద్వారందగ్గర శ్రీగజానన్ ప్రత్యక్షం అవుతారు. శ్రీమహారాజుకు స్వాగతం చెప్పేందుకు ద్వారందగ్గర ఉన్నవారు బాలకృష్ణను పిలుస్తారు. శ్రీగజానన్

మహారాజును చూసినందుకు అతను సంతోషించాడు, కానీ అదేసమయంలో అతను శ్రీరామదాసుస్వామి తన వాగ్దానంప్రకారం తన ఇంటికి రావడం కొరకు ఉత్సుకతతో ఎదురు చూస్తున్నాడు. అతని మాటలు వ్యర్థంకావని ఇతనికి విశ్వాసం. శ్రీగజానన్ మహారాజు దాస్‌బోధ నుండి శ్లోకాలు చదవడం మొదలు పెట్టారు. ఆ పంక్తులు విని బాలకృష్ణ ఉరుకుతూ ద్వారం దగ్గరకు వచ్చి ఆజాను బాహువు, శరీరంపై ఏమి వస్త్రాలులేని శ్రీగజానన్ మహారాజును చూస్తాడు. అతని ముందు వంగి నమస్కరించి పైకి చూసేసరికి శ్రీగజానన్ స్థానంలో శ్రీరామదాసుస్వామిని చూసాడు. తన ఉద్ధారకుడు తన వాగ్దానం నిలబెట్టు కున్నందుకు బాలకృష్ణ ప్రేమతో, ఆత్మీయతలో తన్మయం అయ్యాడు. మరియు అతని కళ్ళు అమిత ఆనందంవల్ల ఆనంద భాష్పాలతో నిండాయి. క్షణంతరువాత మరల అతనికి శ్రీరామాదాసు స్థానంలో శ్రీగజానన్ మహారాజు కనిపించేసరికి, శ్రీరామదాసు అదృశ్యం అవడం కారణంగా అతను నిరాశచెందాడు. మరల శ్రీస్వామీజీ, శ్రీగజానన్ స్థానంలో కనిపించారు. ఇలా ఒకసారి తరువాత ఒకసారి శ్రీరామదాసుస్వామి మరయు శ్రీగజానన్ మహారాజు సినిమాలో బొమ్మల్లాగా కనిపించారు. అతనికి ఈవిచిత్రం అర్థంకాక విచలితుడయ్యాడు. అలా విచలితుడవుకాకు అని మహారాజు అన్నారు. నేనే నీ రామదాసుస్వామిని. ఇదివరకు సజ్జనఘడులో ఉండేవాడిని, ఇప్పుడు షేగాంలో ఉద్యానవనంలో ఉంటున్నాను. గత సంవత్సరం నీకు సజ్జనఘడులో ఇచ్చిన వాగ్ధానం ప్రకారం నేను నీదగ్గరకు వచ్చాను. నేనే రామదాసును, ఏవిధంగా శంకించకు. ఆత్మను మాత్రమే తెలుసుకో, కానీ దాని మీదఉన్న బాహ్యశరీరాన్ని మర్చిపో. గీతలో ఏమి చెప్పారో గుర్తు తెచ్చుకో. ఇకరా నాకొక పీట కూర్చుందుకు ఇయ్యి అని శ్రీమహారాజు అన్నారు.


శ్రీగజానన్ మహారాజు, అతని చెయ్యి పట్టుకుని, అతనితో ఇంటిలో ప్రవేశించి, ఒక పీటమీద కూర్చున్నారు. ఈయోగి వచ్చిన వార్త బాలాపూరులో వ్యాపించి ప్రజలు ఆయన దర్శనంకోసం రావడం ప్రారంభించారు. బాలకృష్ణ శ్రీమహారాజును పూజించాడు, కానీ ఆరోజంతా శ్రీమహారాజు అన్న విషయం గురించి ఆలోచిస్తూ ఉన్నాడు. రాత్రి శ్రీరామదాసు కలలో కనిపించి, శ్రీగజానన్ మహారాజు నా అవతారమే, కనుక దీనిగురించి ఏవిధమయిన శంక ఉంచకు, లేదా అది నీ అధోగతికి దారి తీస్తుంది. ఆయనకు చేసిన పూజలు నాకు చేసినట్టే అని అన్నారు.

ఆ కల చూసిన పిదప, బాలకృష్ణ అతి మర్యాదతో శ్రీమహారాజుకు నమస్కరించి, నాకలలో కనిపించి నా శంకలన్నీ తీసి వేసారు. నేను ఇప్పుడు ఈ ఉత్సవాలతో పూర్తిగా సంతృప్తి చెందాను, మరియు నేను మీకు చాలాకృతజ్ఞుడను. మీరు దయచేసి మరి కొద్దిరోజులు నాతోఉండి నాకు ఉపకారం చెయ్యండి అని అన్నాడు. దానికి మరి కొన్ని రోజుల తరువాత మరల వస్తానని వాగ్దానం చేసి శ్రీమహారాజు వెళ్ళిపోయారు. ఆయన దారిలో ఎవరూ చూడకుండా క్షణంలో షేగాం చేరిపోయారు.

ఈ గజానన్ విజయయ గ్రంథం భక్తులకు సంతోషాలు తెచ్చుగాక. ఇదే దాస్‌గణు కోరిక. అందరికి శుభం కలుగుగాక.

"శుభం భవతు"

9. అధ్యాయము సంపూర్ణము.



ఆవు ముందుకాళ్ళ మీద వంగిన దృశ్యం

# 10. అధ్యాయము

శ్రీగణేశాయనమహః ! ఓపంఢరపూరి పూర్ణబ్రహ్మ, పవిత్రులకు మీరు ఛాయవంటివారు. కృపయా మీపాదాల దగ్గరనుండి నన్ను దూరంగా పంపకండి. ఓ నారాయణా ఈదాస్‌గణును త్యజించవద్దు లేదా నాపాపాలగూర్చి తలవవద్దు. నాఖాతాలో పుణ్యం అనేది లేదని, నేను మీదగ్గరకు రాతగనని నాకు తెలుసు. అలా అయినప్పటికి, పవిత్ర గోదావరి చిన్నచిన్న ప్రవాహాలను తనలోకి రానిచ్చినట్టు, నన్ను స్వీకరించి, కనికరించండి. ఈవిధంగా కృపయా నన్ను పాపాలనుండి, దుఖంనుండి కాపాడండి. మీరు అత్యంత శక్తి స్వరూపులు, మీరు కోరుకుంటే ఏపని అయినా చేయగలరు. భిక్షగాడు కూడా మీఆశీర్వాదాలతో ధనవంతుడు అవుతాడు.

శ్రీగజానన్ మహారాజు ఒకసారి అమరావతి వెళ్ళి, శ్రీఆత్మారాం భికాజి ఇంటిలో బసచేసారు. కాయస్థప్రభు కులానికి చెందిన ఈ ఆత్మారాం అమరావతిలో ఒకపెద్ద అధికారి. ఇతను మంచి నడవడిక, పవిత్రత కలిగి యోగులను బాగా ఆదరించేవాడు. శ్రీమహారాజు ఆయన దగ్గరకు వెళ్ళారు. ఆత్మారాం ఆయనను పూర్తిభక్తితో, శ్రద్ధతో ఆరాధించాడు. ఈయనకు వేడినీళ్ళ స్నానంచేయించి, గంధపులేపనం శరీరానికి రాసారు. ఉమెరేడు తయారీ అయిన ఒక పట్టుపంచ ఇచ్చి నుదిటిపై కేశరి తిలకం పెడతారు. తరువాత శ్రీమహారాజుకు హారం వేసి అనేకమైన మిఠాయిలు తినడానికి అందచేసాడు. దీని వెనుక దక్షిణగా వంద రూపాయలు హారతి, మంచి సుగంధమయిన అగరవత్తులు ఇచ్చి, తలపైన పువ్వులు ఉంచాడు. ఆత్మారాం అత్యంత ప్రేమతోను, భక్తితోను ఇవి అన్నీ చేసాడు. పెద్ద సంఖ్యలో ప్రజలు, ఆత్మారాం దగ్గరకు శ్రీమహారాజు దర్శనానికి వచ్చారు. ప్రతివారు శ్రీమహారాజును తమ ఇంటికి పూజించడం కోసం తీసుకు వెళ్ళాలని కోరుకున్నారు. అలా అనేకమంది అనుకున్నా, కొంతమందే ఆ భాగ్యం పొందారు, ఎందుకంటే ఇటువంటి యోగుల పవిత్ర పాదస్పర్శ ఇంటికి అంటాలంటే చాలాపుణ్యం కలిగి ఉండాలి. ఎవరయితే ఈవిధమయిన పుణ్యం కలిగి ఉన్నారో వారిఇళ్ళకు శ్రీమహారాజు వెళ్ళారు. యోగులు తమ దివ్యశక్తి వల్ల అన్ని విషయాలు అర్ధం చేసుకుంటారు. అమరావతిలో దాదాసాహెబు అనబడే గణేశ్ శ్రీకృష్ణ ఖాపరడే అనే పేరుగల ఒకమంచి ప్లీడరు. ఇతను పవిత్రమయిన శుక్ల యజుర్వేద బ్రాహ్మణుడు. ఈయన అర్ధించిన మీదట శ్రీమహారాజు ఈయన దగ్గరకు వెళ్ళి ఈయన పూజలు స్వీకరించారు. గణేశప్ప ఆలింగయాత్‌వాణి అనబడే ఒకతను ఉండేవాడు. చంద్రాబాయి అతని భార్య. ఈయోగిని ఏవిధంగా అయినా సరే తమ ఇంటికి తీసుకు వెళ్ళాలని, శ్రీమహారాజును ఆవిధంగా అర్ధించమని ఆమె తనభర్తతో అంది. మన మనస్సు పవిత్రమయింది అయితే మనఇంటికి శ్రీమహారాజు తప్పక విచ్చేస్తారు అని ఆమె అంది. ఎందుకంటే భగవంతుడు ఎప్పుడూ తన భక్తులకు సహాయంచేస్తూ ఉంటారు. ఈవిధంగా ఆలోచించడం ఆమె మూర్ఖత్వం అనీ, ఎందుకంటే యోగుల రాకకోసం, పేరు గడించిన వ్యక్తుల సిఫారిసు పత్రం కావలసి ఉంటుంది అనీ గణేశప్ప అంటాడు. ఇతను ఇంకా ఈయోగిని తమ ఇంటికి తీసుకు వెళ్ళడంకోసం శ్రీఖపారడే పడిన కష్టాలు ఆమెకు గుర్తుచేస్తూ, ఈవిషయంపై ఇక ఎప్పటికి బలవంతం చెయ్యవద్దని అన్నాడు. మీతోనేను అంగీకరించను. ఆయన మన ఇంటికి వస్తారని నామనసు

చెపుతోంది, పేదవాళ్ళంటే యోగులకు ప్రత్యేకమయిన అభిమానం ఉంటుంది, కనుక వెళ్ళి ఆయనను మనవద్దకు రమ్మని అర్థించు అని ఆమెఅంది. అప్ప శ్రీమహారాజుతో మాట్లాడడానికి సాహసించలేక పోయాడు. కానీ శ్రీమహారాజుకు వారి మనసులో ఉన్న విషయం తెలుసు కావున, నేను మీఇంటికి రావాలనుకుంటున్నాను, ఇక్కడనుండి ఎంతదూరమో నాకు చెప్పండి. మీమనసు నాముందు విప్పడానికి సంకోచించకూడదు, అని శ్రీమహారాజు అన్నారు. ఇదివిన్న గణేశప్ప ఆనందానికి అవధులులేవు. శ్రీమహారాజును తమఇంటికి తీసుకు వెళ్ళి శ్రద్ధగా పూజించాడు. తమ వస్తుసామాగ్రి అంతా శ్రీమహారాజు పాదాలకు అర్పిస్తాడు.

ఈవిధమయిన చాలాపూజలు శ్రీమహారాజుకు అమరావతిలో ఇవ్వబడ్డాయి, మరియు ఇటువంటి ప్రతిచోటా ఒక సజ్జనుడు ఉపస్తితుడు అయ్యాడు. ఇతను శ్రీఆత్మారాం భిఖాజి మేనల్లుడు మరియు ముంబయి పోస్టాఫీసులో టెలిగ్రాఫిస్టుగా పనిచేసేవాడు. ఇతనిపేరు బాలాభవ్. శలవుమీద తన మేనమామను చూసేందుకు వచ్చాడు. ఇతను శ్రీమహారాజుతో గొప్ప సంబంధంఉన్న అనుభూతి పొందుతూ, ఈయనను విడిచి వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఇతను సంసారిక జీవితాన్ని త్యజించడానికి ఆలోచించడం మొదలు పెట్టాడు, ఎందుకంటే అది ఉత్తి మిధ్యఅని. ఈవిధమయిన ఆలోచనే ఇతన్ని శ్రీమహారాజుతో ఉండడానికి ప్రోత్సహించింది. అమృతం తిరస్కరించి విషం ఎవరు తీసుకుంటారు అని ఇతను అలోచించాడు. అందుకే ఇతను అమరావతిలో ఆయన ప్రతిపూజకు హాజరు అయ్యాడు తప్ప మరివేరే ఏకారణంలేదు. శ్రీమహారాజు కొద్దిరోజుల తరువాత షేగాం తిరిగి వచ్చి, ఉద్యానవనానికి కాకుండా సరాసరి మోటే మందిరానికి వెళ్ళారు. ఈమందిరానికి తూర్పుగా ఒక ఖాళీస్థలం ఉంది. శ్రీమహారాజు వెళ్ళి అక్కడ కూర్చున్నారు. శ్రీమహారాజు ఈవిధంగా తిరిగివచ్చి తన ఉద్యానవనంలో ఉండేచోటు త్యజించారని కృష్ణాపాటిల్‌కు వార్త అందుతుంది. అందుకోసం అతను పరుగునవచ్చి పాదాలకు నమస్కరించి, తలవంచుకుని ఆయన ముందు కూర్చున్నాడు. కళ్ళ నీళ్ళు రావడం మొదలయి ఛాతీమీద బట్టలు తడిసాయి. ఎందుకు ఏడుస్తునావు ? ఏమిటి దుఖం ? నాతో వెంటనే చెప్పు అని శ్రీమహారాజు అన్నారు. చేతులు కట్టుకుని, పాటిల్ ఆయనను ఈవిధంగా ఉద్యానవనం విడిచిరావడానికి కారణం అడిగి, నేను చేసిన క్షమించరాని అపరాధం ఏమిటి ? ఓజ్ఞానీ నేను మీపిల్ల వాడిని, కారణం చెప్పండి. మీరు ఇప్పుడు కూర్చున్న స్థలం ఒక మాలిది, అతను దేష్‌ముఖ్‌ల సంబంధి. కృపయా ఇక్కడ ఉండకండి. ఇష్టమయితే మా ఇంటికిరండి, నేను మీకోసం ఖాళీచేసి ఇస్తాను. మిమ్మల్ని పొందడానికి ప్రతిదాన్ని పరిత్యగించడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని అంటాడు. ఈవిషయం పాటిల్ సోదరులందరికి తెలిసి వాళ్ళుకూడా అందరూ శ్రీమహారాజుతో వాళ్ళలో ఎవరితో నయినా ఉండమని అర్థిస్తారు.

ఈస్థలానికి నేను రావడం మీమేలుకోరే. ఈ సంగతి మీకు తరువాత తెలుస్తుంది. కనుక ఇప్పుడు ఇంక ఏవిషయం అడగకండి. పాటిల్ మరియు దేష్‌ముఖ్‌ల మధ్యఉన్న తగాదా శాంతియుతంగా కుదురుతుంది అనినేను హామీ ఇస్తున్నాను. అధికారులందరికీ వాళ్ళు చేస్తున్న పనివల్ల కలిగే ఫలితాన్ని ముందునుండి చూసేశక్తి లేకపోవడం అనే సమస్యఉంది. ఇప్పుడు వెళ్ళి బనకటలాల్‌ను తీసుకురండి. నేను అతని ఇల్లు విడిచినప్పుడు అతను కోపగించుకోలేదు. వెళ్ళి మీరు దానికి కారణం అతనిని అడగండి, నా ఆశీర్వచనాలు ఎప్పుడూ మీతోఉన్నాయి,

భవిష్యత్తులో కూడా ఉంటాయి అని శ్రీమహాజారజు అన్నారు. ఆయన కోరికకు వ్యతిరేకంగా దయచేసి ఆయనను ఆ ఉద్యానవనానికి తీసుకు వెళ్ళవద్దు. నాఇంటినుండి ఆయన వెళ్ళినప్పుడు నేను ఏవిధమయిన అభ్యంతరం చెయ్యలేదని గుర్తుంచుకోండి. మనం అందరం ఆయన సంతానమే, ఆయన ప్రేమకూడా మన అందరిమీద సమానంగా ఉంది. సుఖరాం ఆసోల్కరు ఉదార హృదయుడు కనుక అతను ఈస్థలం శ్రీమహారాజుకు ఇవ్వడానికి సంకోచించడు అనినేను అనుకుంటున్నాను. అతను స్థలం ఇచ్చాక తదుపరి కార్యక్రమానికి మనం అందరం ఒకళ్ళం కావచ్చు అని బనకటలాల్ వచ్చి అన్నాడు. ఆవిధంగా ఒప్పందం అయి అక్కడ శ్రీమహారాజు కొరకు పరశురాం సావ్‌జి, కృషితో ఒక మఠం నిర్మించడం అయింది. శ్రీమహారాజు మరియు ఆయన ఐదుగురు అత్యంత భక్తులు ఆయన దగ్గర ఉన్నారు. భాస్కరు, బాలాభవ్, పీతాంబరు, అమరావతి నివాసి గణేశ్ప మరియు రామచంద్ర గురావు. వీరు ఐదుగురు పంచపాండవులుగా మరియు శ్రీమహారాజు వాళ్ళ మధ్య శ్రీహరిలాగా ఉన్నారు. బాలాభవ్ ప్రాపంచిక జీవితాన్ని త్యజించి తన ఉద్యోగం అసలు లెఖ్ఖ చెయ్యటంలేదు. అతనికి తరచుగా వెనక్కిరమ్మని ఉత్తరాలు వస్తున్నా వ్యర్ధం అయ్యాయి. గురుదేవా ఈబాలాభవ్ ఇక్కడ చాలా పాలకోవాలు దొరుకుతాయని మనల్ని వదలటలేదు. మీనుంచి నమ్మకంగా దెబ్బలు తగిలితేతప్ప ఇతను మనల్ని వదలడని నేను అనుకుంటున్నాను. కోతులను కర్రలతోనే లొంగదీయగలం, పర్వతాలు పెద్దపెద్ద పిడుగులతోనే లొంగుతాయి, అని భాస్కరు అన్నాడు. ఒకసారి బాలాభవ్‌ను అతని కోరికకు వ్యతిరేకంగా బయటకు పంపుతారు, కానీ అతను ఉద్యోగంనుండి రాజీనామాచేసి వెనక్కి వస్తాడు, అప్పుడు సిగ్గులేని ఎద్దు మాటిమాటికీ పచ్చికమైదానాలవైపు వెళ్ళినట్టు, ఎందుకు నువ్వు మాటిమాటికీ ఇక్కడికి వచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడతావు. జీవితంలో అన్నీ త్యజించినవాళ్ళు మాత్రమే ఇక్కడకు రావాలి అని భాస్కరు అతనితో అన్నాడు. ఈవిధంగా భాస్కరు వెటకారంగా మాట్లాడడం శ్రీమహారాజుకు నచ్చలేదు. అందుకని అతని తెలివితక్కువ తనం తొలగించడానికి శ్రీమహారాజు ఇలాచేసారు:

అక్కడ కూర్చున్న ఒక సత్పురుషుని చేతిలో ఒక పెద్ద గొడుగు ఉంది. శ్రీమహారాజు ఆగొడుగు తీసుకొని అదివిరిగే వరకు బాలాభవ్‌ను కొట్టడం మొదలు పెట్టారు. ఆతరువాత ఒకబెత్తం తీసుకొని కొట్టడం కొనసాగించారు. చుట్టు ప్రక్కలవాళ్ళు భయపడి పరిగెత్తడం మొదలు పెట్టారు, కానీ బాలాభవ్ స్థిరంగా శ్రీమహారాజు ముందు పడిఉన్నాడు. ఆదెబ్బలకి అతను చనిపోయి ఉంటాడని చాలామంది అనుకున్నారు. భాస్కరు కూడా జరుగుతున్న దానికి చింతించడం మొదలు పెట్టాడు కానీ శ్రీమహారాజుతో ఏమీ అనడానికి సాహసించలేక పోయాడు. ఆబెత్తం కూడా ఆదయాహీనమైన దెబ్బలకి విరిగిపోయింది. అప్పుడు శ్రీమహారాజు కుమ్మరి మట్టిని కుమ్మినట్టు కాళ్ళతో కుమ్మడం మొదలు పెట్టారు. ఇదిఇలా అవుతూ ఉండగా కొంతమంది శిష్యులు, శ్రీమహారాజు అధికంగా ప్రేమించే భక్తులను పిలవడానికి వెళ్ళారు. బనకటలాల్ మరియు కృష్ణాజి పరుగున అక్కడికి వచ్చారు కానీ శ్రీమహారాజు చేస్తున్నదానిని నిరోధించడానికి వాళ్ళుకూడా సాహసించ లేకపోయారు. చిట్టచివరికి, చాలాజంకుతూ బాలాభవ్‌ను కొట్టడం ఆపండి, అతనుకూడా మీ భక్తుడే అని శ్రీమహారాజుతో బనకటలాల్ అన్నాడు. దానికి శ్రీమహారాజు నవ్వి, నువ్వు అసందర్భంగా మాట్లాడుతున్నావు. నేను బాలాభవ్‌ను కొట్టనూలేదు, కుమ్మనూలేదు. స్వయంగా నీవే అతని శరీరం పరిశీలించు. ఓప్రియమైన బాలాభవ్ లేచి నీశరీరం వీళ్ళకి చూపించు అని అన్నారు. దానికి బాలాభవ్ లేచాడు. అక్కడి ప్రజలు అతని

శరీరాన్ని జాగ్రత్తగా పరిశీలించారు. ఒక్క దెబ్బగుర్తు కూడా కనబడలేదు. అతను ఎప్పటిలాగా హుషారుగా, సంతోషంగా ఉన్నాడు. ఈ సంఘటనతో భాస్కరుకు బాలాభవ్ యొక్క అధికారం, గొప్పతనం శ్రీమహారాజు చూపించారు. అప్పటినుండి భాస్కరు అతనితో మంచిగా ప్రవర్తించాడు. ఆగ్నిపరీక్ష తరువాతనే బంగారం గుర్తించ బడుతుంది.

బాలాపూరులో శుఖలాల్ అగర్వాలు అనే ఒకవ్యక్తి ఉండేవాడు. అతనికి ఒక పెంకి ఆవు ఉండేది. అది ఊళ్ళో విచ్చలవిడిగా తిరుగుతూ, కొమ్ములతో ప్రజలను గాయపరచేది. ఏ దుకాణంలోకయినా వెళ్ళి కడుపునిండా ధాన్యంతిని మిగిలినవి తోసి రోడ్డుమీద పోసేది. అది నూనె, నెయ్యి డబ్బాలను తన్ని అందులోని పదార్ధాలు బయట రోడ్డుమీద పడేలా చేసేది. ఒక వేళ ఇంటి దగ్గర కట్టి ఉంచితే, తాళ్ళులాగేసి గొలుసులు తెంచేసేది. అది పులి మాదిరి ప్రవర్తించేది. బాలాపూరు ప్రజలు దాని ఆకతాయితనంతో విసిగు చెందారు. అది గర్భిణీ కావడంలేదు. ఇంటిలో ఉండటంలేదు. చాలామంది దానిని కసాయికి ఇచ్చేయమని లేదా తుపాకితో కాల్చమని శుఖలాల్‌కు సలహాఇచ్చారు. ఏమి చెయ్యగలిగితే అది చెయ్యడానికి వాళ్ళకు అతను అనుమతి ఇచ్చాడు. ఒక ముస్లిం ఒకసారి దానిని తుపాకితో చంపడానికి ప్రయత్నిస్తే, ఎలాగో దానికి తెలిసి అతనిని ఎదుర్కొని కొమ్ములతో విసిరి పడేసింది. అప్పుడు శుఖలాల్ దానిని తీసుకు వెళ్ళి వేరేగ్రామంలో వదలి వస్తే అదితిరిగి బాలాపూరు వచ్చేసింది. గోవిందబువా గుర్రాన్ని శ్రీమహారాజు శాంతపరచిన విషయం ఒకరికి గుర్తువచ్చి ఈఆవును కూడా, షేగాం తీసుకువెళ్ళి శ్రీమహారాజుకు కానుకగా ఇచ్చి దీని బాధనుండి విముక్తి పొందడం మరియు యోగికి గోదానం చేసిన పుణ్యం దక్కించుకోడం వంటి రెండు పనులు పొందవచ్చని శుఖలాల్‌కు సలహాఇస్తాడు. ఈసలహా అందరికి నచ్చింది కానీ ప్రతిసారి దాన్ని పట్టుకోడానికి ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. అప్పుడు పెద్ద పచ్చగడ్డి గుట్టలాపోసి, దూదిగింజలు ఖాళీ స్థలంలో పోసి పెట్టారు. అవి తినడానికి ఆఆవు రాగానే 10/15 మంది చుట్టుముట్టి తాళ్ళతో బంధించారు. ఆతరువాత దాన్ని మోసి ఒక ఎడ్లబండి మీద ఇనుప గొలుసులతో కట్టి శ్రీమహారాజుకు ఇచ్చేందుకు షేగాం తీసుకు వచ్చారు. షేగాం దగ్గరపడుతూండగానే దానిలో మార్పువస్తున్నట్టు కనిపించడం మొదలయింది. శ్రీమహారాజు ముందుకు తెచ్చేసరికి అతి అమాయకంగా కనిపించింది. కళ్ళనీళ్ళతో అది శ్రీమహారాజును చూసింది. అప్పుడు .....

**ఒక అమాయకమైన ఆవును ఈవిధంగా కట్టి హింసించడం మీమూర్ఖత్వం. దాని మెడ, కొమ్ములు మరియు కాళ్ళు తాళ్ళతో గొలుసులతో బంధించారు. అటువంటి బందోబస్తు ఒకపులి కొరకుఅయితే సరిగానీ, ఇటువంటి అమాయక మయిన ఆవుకు తగదు, ఓమూర్ఖుడా, ఇది ఒకఆవు, అందరికీ తల్లివంటిది అని నీకు తెలిసి ఉండాలి. ఈవిధంగా కట్టి నువ్వు పాపం చేసావు. వెంటనే దాన్ని వదలండి, ఎవ్వరినీ అది** ఇబ్బంది పెట్టదు అని శ్రీమహారాజు అన్నారు. అటువంటి ఆశ్వాసన తరువాత కూడా ఎవరూ దానిని ముట్టుకుందుకు సాహసించలేదు. శ్రీమహారాజు అప్పుడు స్వయంగా తన పవిత్రహస్తాలతో ఆతాళ్ళను, గొలోసులను పూర్తిగా విప్పుతారు. అలా బంధనాలు తొలగగానే ఆవు కిందికిదిగి, ఆయన చుట్టూ మూడు ప్రదక్షిణాలు చేసి ముందు కాళ్ళమీద కూర్చుని తలవంచి నమస్కరించి ఆయన పాదాలను నాకడం మొదలు పెట్టింది. ఈ అద్భుతం చూసిన అందరూ ఆశ్చర్యపోయారు. ఓగోమాతా ఇకనుండి ఎవరినీ ఇబ్బంది పెట్టకు, అంతేకాక ఈస్థలం

ఎప్పటికి వదలకు అని శ్రీమహారాజు ఆఆవుతో అన్నారు. ఈసంఘటన జరిగినప్పుడు ప్రజలు శ్రీమహారాజును పొగుడుతూ ధన్యవాదాలు చేసారు. అప్పటినుండి ఆఆవును ఏవిధమయిన తాడుతో కట్టడంలేదు. అదిచాలా మించితెలివిగల ఆవుగా అయింది. ఇప్పటికీ షేగాంలో దాని సంతతి ఉంది. దీనిని బట్టి యోగులు ఏది అంటే అది నిజం అవుతుంది అని ఋజువు అవుతోంది.

ఇక లక్ష్మణఘుడే కథ !

**ఇతను కారంజాలో ఒక ధనవంతుడయిన బ్రహ్మణుడు. ఇతనికి ఉదర సంబంధమయిన వ్యాధిఉంది. చాలా ధనం దీనికొరకు ఖర్చుపెట్టి నివారణకోసం ప్రయత్నాలు చేసాడు కానీ ఫలించలేదు. శ్రీమహారాజు గొప్పతనంవిని, భార్యతో అతను షేగాం వచ్చాడు. ఆవ్యాధి ఎంత తీవ్రంగా ఉందంటే అతను నడవలేక 2/3 వ్యక్తులు అతనిని మోసుకుని మఠానికి తీసుకు వచ్చారు. శ్రీమహారాజుకు కనీసం నమస్కరించడానికి కూడా అతను శరీరం వంచలేని పరిస్థితిలో ఉన్నాడు. అతని భార్య వంగి నమస్కరించి తన భర్త ఆరోగ్యంకోసం అర్ధించింది. ఓమహారాజ్ నేను మీకూతురువంటి దానిని, నాభర్తను ఈవ్యాధి బాధనుండి నివారణచెయ్యండి. అమృతం ఉన్నచోటునుండి మృత్యువు వెళ్ళిపోవాలి. కృపయా నా భర్తను కాపాడండి అని ఆమెఅంది. ఆ సమయంలో శ్రీమహారాజు ఒక మామిడిపండు తింటున్నారు. ఆపండుని ఆమె వైపుకి విసురుతూ ఇకవెళ్ళి ఈ మామిడిపండు నీభర్తకు తినిపించు, అది ఆవ్యాధిని నివారిస్తుంది, నువ్వు** ఒకమంచి భక్తిగల అతని భార్యవు అని శ్రీమహారాజు అన్నారు. తరువాత నిశ్శబ్దంగా కూర్చుని తన పొగపీల్చడం మొదలు పెట్టారు. ఇంకా ఆమె అక్కడే కూర్చునిఉండడం చూసి, ఓతల్లీ ఇక ఇక్కడ కూర్చోకు. నీభర్తను కారంజా వెనక్కు తీసుకు వెళ్ళి శ్రీమహారాజు ఇచ్చిన ఆమామిడిపండు ప్రసాదం అతనికి తినిపించు. మామిడిపండు తిన్న వెంటనే అతని వ్యాధి నయమవుతుంది అని భాస్కరు ఆమెతో అన్నాడు. ఆమె తన భర్తతో కారంజావచ్చి లక్ష్మణుకు మామిడిపండు తినిపిస్తుంది. ఈ దంపతులు కారంజా చేరినతరువాత అక్కడి ప్రజలు షేగాంలో ఏమి జరిగిందని అడగడం మొదలు పెట్టారు. తను లక్ష్మణుకు తినిపించిన మామిడిపండు ప్రసాదంతో సహా అన్ని విషయాలు ఆమె వివరించింది. దానికి వైద్యులు లక్ష్మణు ఈవిధంగా మామిడిపండు తినడం తప్పని, అది ఇంకా ఉదరసంబంధమయిన వ్యాధిని పెంచుతుందని అంటారు. గొప్పవైద్యులయిన మహానిధి, శుశ్రుత్, నిఘంతు మరియు సారంగధరులు ఉదర సంబంధమయిన వ్యాధికి మామిడిపండు బహిష్కృతమైనదని చెప్పారని ఆవైద్యులు అంటారు. తనభర్త బదులు ఆమె ప్రసాదం తినిఉంటే, ఆమె పుణ్యం లక్ష్మణుకు ఉపయోగపడేదని ఆవైద్యులు ఆన్నారు. ఆమెచేసిన పనికి ప్రతివాళ్ళు హేళణచేయడం మొదలు పెట్టారు. కానీ ఒక అద్భుతవింత జరిగింది..... లక్ష్మణు అకస్మాత్తుగా మలవిసర్జన చేస్తాడు, దానితో అతని కడుపు సేదదీరుతుంది. క్రమేణా అతను పూర్తిగా కోలుకుని ఆరోగ్యంపొందుతాడు. అతని వ్యాధులన్నీ ఆ మలం ద్వారా బయటకు పోయాయి. విషయాలు చెయ్యజారితే వైద్యులు ఏమీ సహాయంచెయ్యలేరు, కానీ అటువంటి సమయంలో భగవంతుని మరియు యోగుల ఆశీర్వాదాలు పనికి వస్తాయి. లక్ష్మణు పూర్తిగా కోలుకున్నాక షేగాం వెళ్ళి గౌరవంతో శ్రీమహారాజును తనఇంటిని మీయొక్క పాదశ్పర్శతో పావనం చెయ్యండి అంటూ ఆహ్వానించాడు. శ్రీమహారాజు అయిష్టతగా ఉన్నా, లక్ష్మణు పదేపదే అర్ధించగా చివరికి అంగీకరిస్తారు.


**శ్రీమహారాజు, శంకరు, భవ్ మరియు పీతాంబరు కలసి కారంజా వెళ్ళారు. లక్ష్మణు శ్రీమహారాజును తనఇంటి దగ్గర గౌరవంతో ఎదురుపలికి ఆయనకు పూజను** నిర్వర్తించాడు. దక్షిణగా అతను ఇలా అన్నాడు....................
**మహారజ్ నాదగ్గర ఉన్నవన్నీ మీవే, కావున మీకు** ఇవ్వడానికి నేను ఎవడిని ?అని అంటూ కొన్ని రూపాయలు పళ్ళెంలో ఉంచి శ్రీమహారాజుకు ఇస్తాడు. అది చూసి.. నీవు నీదగ్గర ఏమీ లేదన్నావు మరి ఈరూపాయలు ఎక్కడనుండితెచ్చావు ? లక్ష్మణు నీకపటితనంతో నాతో గమ్మత్తులు చేయకు. నీకు ఉన్న సర్వశ్వం నాకు అర్పించావు కనుక, తలుపులన్నీ తెరచి తాళాళు పారవెయ్యి అని శ్రీమహారాజు అన్నారు. లక్ష్మణు నిశ్శబ్ధంగా ఉన్నాడు. కానీ శ్రీమహారాజు అతని ధనం భద్రపరిచే స్థలాన్ని తెరవమని బలవంతం చేసారు. అనుమాన పడుతూ లక్ష్మణు దానిని తెరచి, దాని తలుపుల దగ్గరకూర్చుని శ్రీమహారాజును ఏదికావాలంటే అది తీసుకోవచసిందిగా అంటాడు. అలా అన్నాకూడా అతని మనస్సులో నిజాయితీగాని, నిష్కల్మషంగాని లేవు. అతని కపటితనం శ్రీమహారాజు అర్ధం చేసుకోగలిగారు. రాజులా వేషంవేసుకున్న అభినేత, ఎక్కువసేపు దానిని దాచిఉంచలేడు. బయటకు బాగుగా కనిపిస్తున్నా ఒక పుల్లటిపండు లోపల పులుపుతప్ప వేరేఏమీ ఉండదు. యోగులు కపటుల ఇంటి దగ్గర సంతోషంగా ఉండరు, కావున శ్రీమహారాజు లక్ష్మణు ఇంటి దగ్గరనుండి ఏమీ తినకుండా వెళ్ళిపోయారు. ఆయన లక్ష్మణు ఇంటినికానీ, ధనాన్నికానీ లెఖ్ఖ చెయ్యలేదు, ఎందుకంటే తనుస్వయంగా వీటితోనిండిన ఒక మాహాసముద్రం వంటివారు. ఆయన కోరినదల్లా, లక్ష్మణు అన్నదాంట్లో నిజాయితీ ఎంతఉందని. అతని కపటితనం తెలుసుకున్నాక ఆస్థలం వదలి వెళుతూ...నీవు ప్రతీది స్వంతంచేసుకుందుకు ప్రయత్నించే చాలా స్వార్ధివి. ఇప్పుడు దాని పరిణామం ఎదుర్కొనేందుకు తయారుకా, నేను నిన్ను ఆశీర్వదించి, నీకుఉన్న దానికి రెండింతలు ఇద్దామని అనుకున్నాను, కానీ నీకు అది పొందడానికి ప్రాప్తిలేదు అని శ్రీమహారాజు అన్నారు.

**అది నిజమయి, ఆరు నెలలో లక్ష్మణు తనకున్నదల్లా పోగొట్టుకొని, ఒక బికారి స్థితికి దిగజారిపోయాడు. ఈకథనంతో ఎవరూ పరమార్ధంలో, కల్మషం, మోసంచేసే గుణం లేకుండా ఉండాలని చూపడమే శ్రీమహారాజు ఉద్దేశ్యం. శ్రీమహారాజు చింతామణి, ఏదికావాలంటే అది పొందగలిగే శక్తి కలవారు, అందుకే అసలు లక్ష్మణు గుళకరాళ్ళను లక్ష్యపెట్టలేదు. అల్యూమినియం భగవంతున్ని అలంకరించగలదా ?**

**భక్తులందరూ తమ మంచికోసం ఈ గజానన్ విజయ కథ వినురుగాక**

"శుభం భవతు"

10. అధ్యాయము సంపూర్ణము.



కాకులు మరియు మహారాజు

# 11. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓపశుపతి, భవానీపతి మీకు ప్రపంచంలో ఎంతమంది మనుష్యులున్నారో అన్ని రకముల రూపాలు ఉన్నాయి. మీఈస్వరూపం బ్రహ్మాండాన్ని వ్యాపించి ఉంది మరియు అది మీ మాయ యొక్క అసలు స్వరూపం. ఓప్రియమైన భగవంతుడా మీయొక్క స్వరూపాన్ని ఊహించడం అసాధ్యం, అందుకనే మీరు దయామయులై అనేక రూపాలలో కనిపిస్తున్నారు. భక్తులు వారివారి ఇష్టం ప్రకారం మీకు పేరుపెట్టారు. ఆపేర్లు మీకు ఏవిధమయిన బేధం చెయ్యలేవు. శైవులు మిమ్మల్ని శివ అని, వేదాంతులు బ్రహ్మ అని, రామానుజులు సీతాపతి అని, వైష్ణవులు విష్ణువు అని పిలుచుకుంటున్నారు. పలు విధములయిన ఆరాధన మీకు ఈపేర్లు తెచ్చిందికానీ మీరు ప్రతిచోటా ఒక్కరే. మీరు సోమనాథ్‌లో విశ్వేశ్వర్, హిమాలయాలలో కేదార్, క్షిప్రానదీ తీరాన్న మహంకాళ్, నాగానాధ్, వైద్యనాధ్ వెరుల్‌లో గ్రుషణేశ్వర్ మరియు గోదావరీ నదీతీరాన్న త్రయంబక్. మీరు గోకర్ణ రూపంలో శంకరులు మరియు శింగణాపూరులో మహాదేవులు. వీరందరి ముందునేను వంగి నమస్కరిస్తున్నాను. ఓదయామయా, భగవంతుడా, దయచేసి నన్ను ప్రాకృతిక బాధలు కలిగించే గుణాలనుండి ముక్తుడిని చేయ్యండి. ఓగిరిజాపతే ! మీరు కుబేరుడిని ఒక్క క్షణంలో ధనవంతుడిని చేసారు, మరి నాకొరకు ఎందుకు ఈ సంకోచం ?

మరుసటి సంవత్సరం శ్రీసమర్ధ, బాలాపూరులో బాలకృష్ణ దగ్గరకు దాస్ నవమికి వచ్చారు. అక్కడ ఆయన యందు అత్యంత భక్తిగల ఇద్దరు భక్తులు శుఖలాల్, బాలకృష్ణ ఉన్నారు. శ్రీమహారాజుతో పాటు భాస్కరుపాటిల్, బాలాభవ్, పీతాంబరు, గణు జగడ్యో మరియు దిండోకర్ ఉన్నారు. దాస్ నవమి ఉత్సవాలు చాలా సంతృప్తికరంగా జరిగాయి, కానీ విధిరాత భాస్కరుకు వేరే విధంగా పొంచిఉంది. ఒక రేబిస్ వ్యాధిగల కుక్క అతనిని కరుస్తుంది. దానితో అక్కడి ప్రజలు ఇతనికి త్వరలో రేబిస్ వ్యాపిస్తుందని భయపడ్డారు. సాధ్యమయినన్ని నివారణలు అతనికి చేసారు. తరువాత ఎవరయినా వైద్యుని దగ్గరకు తీసుకు వెళ్ళవలసిందిగా సలహాయిచ్చారు. తనని ఏవైద్యుని దగ్గరకు తీసుకు వెళ్ళనవసరం లేదనీ, అసలైన తన వైద్యుడు అయిన శ్రీమహారాజు దగ్గరకు వెంటనే తీసుకు వెళ్ళవలసిందిగా భాస్కరు కోరాడు. ఆప్రకారంగానే శ్రీమహారాజు దగ్గరకు భాస్కరును తెస్తారు. బాలాభవ్ ఆకుక్క కరవడం గూర్చి పూర్తి విషయాలు ఆయనకు వర్ణించాడు. శ్రీమహారాజు నవ్వి.......... హత్య, శతృత్వం మరియు ఋణం వీటి ఫలితాన్ని ఎవరూ తప్పించుకోలేరు. శుఖలాల్ ఆవు క్రూరత్వం భాస్కరు షేగాంలో తొలగించాడు, అదే క్రూరత్వం ఈకుక్క రూపంలో వచ్చి అతనిని కరిచింది. భాస్కరు ఎంత స్వార్ధపరుడంటే, ఆ ఆవుపాలు తనేస్వయంగా పొందేందుకు ఆఆవు క్రూరత్వాన్ని తొలగించమని నన్ను అర్ధించాడు. నువ్వు ఆ ఆవుపాలు త్రాగి ఆనందించావు, ఇప్పుడు కుక్కకరిచిందని చింతిస్తున్నావు. నిన్ను నేను రక్షించాలని కోరుకుంటున్నావా ? నిజాయితీగా ఉండు. నీజీవితం అంతంచేయడానికి ఈకుక్కకాటు ఒక కారణం మాత్రమే. నీజీవితం ఇక పూర్తి అయింది, త్వరలో నీవు, ఈ ప్రపంచాన్ని వదిలి వెళ్ళాలి. ఇంకా ఎక్కువ

ప్రతకాలనుకుంటే నేను నిన్ను రక్షంచగలను కానీ ఈమిధ్యా ప్రపంచలో అది ఒక ఇచ్చి పుచ్చుకునే వ్యవహారం లాంటిది. కనుక త్వరగా ఆలోచించుకుని నాకు తెలియచెయ్యి. ఇటువంటి అవకాశం మరల దొరకదు అని శ్రీమహారాజు అన్నారు.

**నేను మీయొక్క అవివేకమయిన పిల్లవాడిని. నాకు ఏది మంచిదో అది మీరే చెయ్యండి. తన పిల్లలకు ఏది మించిదో తల్లి మాత్రమే అర్థం చేసు కుంటుందని శ్రీతుకారాం తన కథనంలో అన్నారు. నేను మీపిల్లవాడిని మరి నేను మిమ్మల్ని అర్థించడం ఎందుకు ? మీరు జ్ఞానంఅనే మహాసముద్రం, అన్ని విషయాలు తెలిసినవారు అని భాస్కరు అన్నాడు. ఇదివిన్న శ్రీమహారాజు చాలా సఞతోషించారు.** స్వయానా నిజాయితీ పరులైనవారికి, ఇతరుల నిజాయితీ సంతృప్తిని కలిగిస్తుంది. భాస్కరు తమ అత్యంత ప్రియమైన భక్తులలో ఒకరు కావున భాస్కరును రక్షించమని కొంతమంది భక్తులు శ్రీమహారాజును అర్థించారు. సజ్జనులారా మీయొక్క తెలివి తక్కువ తనం వల్లనే మీకు ఈవిధంగా అనిపిస్తోంది. జీవన్మరణం అనేది అసత్యం అని తెలుసుకోండి. ఎవరూ జన్మించలేదు, మరణించలేదు. ఈమిధ్యను గూర్చి అవగాహన చేసుకుందుకు అత్యంత గొప్పదయిన, ఆత్మగురించిన జ్ఞానం అవసరం అని మేధావులు సలహా ఇచ్చారు. పూర్వజన్మ కర్మఫలితాన్ని అనుభవించ కుండా మీకు ఈజన్మనుండి విముక్తి లేదు. క్రిందటి జన్మలో మీరు ఏదో చేస్తారు, దానిఫలితాన్ని అనుభవించేందుకు మరల జన్మ ఎత్తుతారు, మరలా ఈజన్మలో చేసిన పనుల ఫలితాన్ని అనుభవించేందుకు మరలా జన్మఎత్తుతారు, ఇలా ఈచక్రం ముందుకు కొనసాగుతుంది. ఎంతకాలం ఈగొలుసును కొనసాగించడం ? భాస్కరు తన పూర్వజన్మ ఫలితాలను అనుభవించడం పూర్తిచేసాడు, ఇక మోక్షం పొందడం కోసం విముక్తుడయ్యాడు. కావున దయచేసి అతనిదారిలోకి రాక అతనిని వెళ్ళనివ్వండి. భాస్కరులాంటి భక్తుడు దొరకడం కష్టమే. ఈకుక్క క్రితం జన్మలో భాస్కరుకు శత్రువు, కనుక అది ఈజన్మలో బాలాపూరులో ఇతనిని కరిచింది అని తెలుసుకోండి. ప్రతీకారం పూర్తి అయింది, కానీ ఈ సంఘటన వలన భాస్కరు మనసులో ఏమాత్రమయినా చేదు మిగిలితే, ఆకాటుకు ప్రతీకారం తీర్చుకోడంకోసం మరోజన్మ ఎత్తడానికి కారణం అవుతుంది. కావున ఈ రోజుతో క్రితంజన్మల శతృత్వాలన్నీ పూర్తి అయి, భాస్కరు ఆజన్మలన్నిటి నుండి పరిశుద్ధుడయ్యాడు అని అర్థంచేసుకోండి. ఇక ఇతనికి రెండు నెలలు ఆయుర్దాయం ఉంది, నేను ఇతనిని ఈ రెండు నెలలూ ఈకుక్క కాటు పరిణామాలనుండి రక్షిస్తాను, అలా నేను చెయ్యకపోతే తిరిగి ఇతను రెండి నెలలు జీవించడం కోసం జన్మించాలి అని శ్రీమహారాజు అన్నారు. శ్రీమహారాజు చెప్పిన ఈబ్రహ్మజ్ఞానం గురించి చాలామంది అర్థంచేసుకోలేక పోయారు, కానీ బాలాభవ్ చేసుకోగలిగి చాలాసంతోషించాడు. అతను భాస్కరు యొక్క నిష్కలమైన భక్తికీ, దానివల్ల జీవన మరణ చక్రంనుండి ముక్తి పొందడాన్ని పదేపదే పొగిడాడు. అప్పుడు అందరూ షేగాం తిరిగి వచ్చారు.

**బాలాపూరులో జరిగిన విషయాలన్నీ భాస్కరు మఠంలోని మిగిలిన భక్తులందరికీ వర్నించి, చేతులు కట్టుకుని వారిని ఈవిధంగా ప్రార్థించాడు: శ్రీగజానన్ మహారాజును పొందడం షేగాం యొక్క గొప్ప అదృష్టం, కావున అమూల్యమయిన ఈమఠాన్ని, ఒక శాశ్వతమయిన** కట్టడం రూపంలో మనం భద్రపరచాలి. ఆయనకు స్వయంగా అటువంటి కట్టడం అవసరంలేదు, కానీ మన భావి ప్రజలకోసం ఇది అవసరం.

ఆళందిలో సంత్ ధ్యానేశ్వర్, సజ్జనఘడ్‌లో శ్రీరామదాసుస్వామి మరియు దీవ్‌లో శ్రీతుకారాం మహారాజు భవనాలు మాదిరి షేగాంలో శ్రీగజానన్ మాహారాజు కొరకు ఒక గొప్పకట్టడం ఉండాలి.

భాస్కరు ఈవిషయం ప్రతి వాళ్ళతో చెపుతున్నా, అతనికి వాళ్ళ అవగాహన మీద అనుమానంగా ఉండేది. అందుకే శ్రీమహారాజు లేని సమయం చూసి, భక్తులందరినీ ఒక సభకోసం షేగాం పిలిచాడు. బనకటలాల్, హరిపాటిల్, మారుతి, చంద్రబాన్, శ్రీపతిరావు వావికర్, తారాచంద్ షాహుకార్లు దానికి హాజరు అయ్యారు. మీతోనేను ఇక కలిసి ఉండేది రెండు నెలలు మాత్రమే, కావున షేగాంలో ఒక గొప్పసంస్థానం శ్రీమహారాజు కొరకు నిర్మించబడాలని నాకోరిక. మీరు ఇది చేస్తామని వాగ్దానంచేస్తే, నేను సంతోషంగా వైకుంఠం వెళ్ళిపోతాను. పుణ్యాత్ములకు చేసిన సేవ వృధాకాదని గుర్తుంచుకోండి. ఆయన మీకోరికలన్నీ పూర్తి చేస్తారు. ఇది నాచివరి కోరిక, మీరు ఆవిధంగా శ్రీమహారాజు కోసం సంస్థానం నిర్మాణం చేస్తామని ఒట్టు పెట్టండి అని భాస్కరు వారితో అన్నాడు. అతని కోరిక నెరవేర్చేందుకు అందరూ వాగ్దానం చేస్తారు. శ్రీభాస్కరు సంతృప్తి పొందాడు. పిల్లలు రాబోయే పండుగ సంబరాలకోసం ఎదురు చూస్తున్నట్టు, భాస్కరు రోజురోజుకూ ఆహ్లాదపూరితుడవుతున్నాడు. మాఘబహుళ త్రయోదశినాడు......

భాస్కరా, మనం శివరాత్రికి త్రయంబకేశ్వర్ వెళదాం, అక్కడ గోదావరీ తీరంలో భవానీవరుడయిన శివుడు నివసిస్తున్నాడు. అక్కడ ఉన్న జ్యోతిర్లింగం చాలా ఆహ్లాదకరమయినది మరియు ఏవిధమయిన పాపాన్నయినా తొలగించగలది. ఆలశ్యం చెయ్యకు. అక్కడికి వెళ్ళి పవిత్ర గోదావరిలో స్నానం చేద్దాంపద. అంతేకాక త్రయంబకేశ్వర్ దగ్గర బ్రహ్మగిరి అని పిలవబడే ఒక కొండఉంది. దానిమీద అనేకములయిన ఔషదీయ జడీబుట్టీలు ఉన్నాయి. ఈ జడీబుట్టీలు అన్నీ తెలిసిన గహీణినాధ్ కూడా ఆకొండమీద ఉన్నాడు. నీ రేబిస్ విరుగుడుకోసం అతని దగ్గరనుండి కొన్ని జడీబుట్టీలు పొందవచ్చు అని శ్రీమహారాజు అన్నారు. నాకు ఔషదాలు అవసరం ఏమి ఉంది ? ఏ విధమయిన ఔషదం కంటేకూడా నాకు మీ ఆశీర్వాదాలే ఉపయోగకరం. మరియు మీ దయవల్ల నేను బాలాపూరులో విషంనుండి విముక్తి పొందాను, మరియు ఇక నేను రెండు నెలలు మాత్రమే జీవంచాలి. నామటుకు అయితే మీరే త్రయంబకేశ్వరుడు, మీపాదాలే గోదావరి, అక్కడే నేను స్నానం చేస్తాను కనుక నన్ను ఈ షేగాంలోనే ఉండేందుకు అనుమతించండి. కావున నాకు వేరే పుణ్యక్షేత్రాలు దర్శించనవసరంలేదు అని భాస్కరు అన్నాడు.

దానికి... అది అంతా నిజమే కానీ ఎవరూ ఆ పవిత్ర పుణ్యక్షేత్రాల ప్రాముఖ్యతను నిర్లక్ష్యం చేయకూడదు. భాస్కరును ఆయన తయారు అవమని, తనతో పాటు పీతాంబరు, బాలాబవ్‌ను కూడా తీసుకు వెళదామని అన్నారు. వీరంతా శివరాత్రి రోజున త్రయంబకేశ్వరు వెళ్ళరు. పవిత్ర కుశవర్ధలో స్నానంచేసారు. ఆలయంలో శివుని దర్శనం చేసుకుని, గాంగాద్వార్ దగ్గర గౌతమికి, మా నీలాంబికకు, నివృత్తికి, గహణినాధ్‌కు పూజలు అర్పించారు. అక్కడనుండి పంచవటిలో కాలారాం ఆలయద్వారంలో ఎదురుగా ఒక రావిచెట్టు చుట్టూ గట్టుతోఉంది. శ్రీమహారాజు తన శిష్యులతో అక్కడికి వెళ్ళి దానిమీద కూర్చున్నారు. గోపాల్‌దాసు చాలా సంతోషంచి తన చుట్టూ ఉన్న వాళ్ళతోఇలా

అన్నారు:......విదర్భ నుండి ఈరోజు మాసోదరుడు వచ్చాడు. ఆయన పేరు గజానన్, వెళ్ళి వినయంగా ఆయన దర్శనం చేసుకోండి. నాతరపున కొబ్బరి, చక్కెర సమర్పించి ఈపూలమాల హారం ఆయన మెడలో వెయ్యండి. మాఇద్దరికీ వేరే శరీరాలు ఉన్నప్పటికీ మేము ఒకళ్ళమే. ఆప్రకారంగానే అతని శిష్యులు శ్రీమహారాజుకు కొబ్బరి, చక్కెర మరియు పూలహారం సమర్పించారు. అది చూసిన శ్రీమహారాజు.. భాస్కర ఈప్రసాదాన్ని అందరికీ పంచు. ఈ పంచవటీలో నేను ఈరోజు మాసోదరున్ని కలుసుకున్నాను. ఇక ఇక్కడ పని అయిపోయింది. నాశిక్ నివాసి అయిన శ్రీధుమాల్ లాయరు దగ్గరకి వెళదాము అని అన్నారు.

శ్రీమహారాజు నాశిక్ వచ్చారు, అక్కడ చాలామంది ఆయన దర్శనం చేసుకున్నారు. కొన్నాళ్ళు అక్కడ ఉన్నాక ఆయన షేగాం తిరిగి వచ్చారు. జ్యాంసింగ్ షేగాం వచ్చి, తనతోపాటు అడగాం రావలసిందిగా అర్ధిస్తాడు. శ్రీమహారాజు విముఖంగాఉన్నా, జ్యాంసింగ్ దీనంగా అర్ధించడంచూసి, రామనవమి తరువాత తను అడగాం వస్తానని అంటారు. శ్రీమహారాజు ఇష్టప్రకారమే జ్యాంసింగ్ అడగాం వెళ్ళిపోయి, రామనవమి తరువాత తిరిగి షేగాం వచ్చాడు. రామనవమి ఉత్సవాల తరువాత శ్రీమహారాజును ఆయన శిష్యులతో కూడా హనుమాన్ జయంతికి జ్యాంసింగ్ అడగాం తీసుకు వచ్చాడు. అడగాంలో ఉండగా శ్రీమహారాజు అనేకమయిన అద్భుతాలు చేసారు. ఒకరోజు మధ్యాహ్నంపూట భాస్కరును ఆయన నేల మీద పడేసి అతని ఛాతీమీద కూర్చుని కొట్టడం మొదలు పెడతారు. అందరూ అది చూస్తున్నారు తప్ప, ఆదెబ్బలనుండి భాస్కరును రక్షించడానికి ఎవరూ వెళ్ళటంలేదు. అప్పుడు, దయచేసి  భాస్కరును వదిలివెయ్యండి, క్రిందఉన్న వేడినేలతో అతను మాడిపోతున్నాడు అని శ్రీమహారాజుతో అన్నాడు. దానికి, ఆవిధంగా ఆయనకు అంతరాయం కలిగించకండి, ఆయన ఇష్టప్రకారం చెయ్యనివ్వండి. ఆయన నాభగవంతుడు. ఆయన నన్ను కొడుతున్నారని మీరు అనుకుంటున్నారు కానీ, ఆయన నాతో ఆడుతున్నారు. ఈసంగతి, ఆయన్ని తెలిసిన వారికే అర్ధం అవుతుంది అని భాస్కరు అన్నాడు. పిదప, భాస్కరు మరియు మిగిలిన శిష్యులతో కలసి శ్రీమహారాజు అడగాం వచ్చి ఉన్నారు. ఇంక భాస్కరుకు రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. పంచమి రోజున అతను ఈప్రపంచాన్ని విడిచి పెడతాడు. ఈరోజు నేను అతనిని కొట్టడానికి కారణం నువ్వు అర్ధం చేసుకుని ఉండాలి. నీకు గుర్తుందా ? షేగాంలో ఈ భాస్కరు నన్ను గొడుగుతో నిన్ను కొట్టేటట్టు చేసాడు, ఆప్రకరణకు విరుగుడుగా నేను ఈరోజు భాస్కరును కొట్టాను. వేరే ఉద్దేశ్యం ఏమీలేదు అని శ్రీమహారాజు బాలాభవ్‌తో అన్నారు. ఇక హనుమాన్ జయంతి ఉత్సవాల తరువాత అడగాంలో ఏమి జరిగిందో వినండి: "కాలా" ప్రసాదం పంచడం అయింది, పంచమి ఉదయం అయింది. ఆరోజు ఉదయం "భాస్కరా నీకు వెళ్ళడానికి ఈరోజు నిశ్చయం అయింది. తూర్పు ముఖంగా పద్మాశన ముద్రలో కూర్చో. నీమనస్సును స్థిరంచేసి మహాశక్తి వంతుడయిన హరి మీద ధ్యానం చెయ్యి. నీవు వెళ్ళ వలసిన సమయానికి దగ్గర అవుతున్నావు. తయారుకా" అని శ్రీమహారాజు భాస్కరుతో అన్నారు. గట్టిగా విఠల, విఠల నారాయణ అని జపించండి. మీ ఈసోదరుడు ఈరోజు వైకుంఠానికి వెళుతున్నాడు. పువ్వులుతో, బుక్కాతో పూజించండి అని మిగిలిన వాళ్ళతో అన్నారు. భాస్కరు పద్మాశన ముద్రలో కూర్చుని, నాశికాగ్రంపై కళ్ళు కేంద్రీకరించి, తన మనస్సును ఆ మహాశక్తి వంతునికి అర్పించి శాంతపరిచాడు. భక్తులందరూ భాస్కరుకు పూజలు అర్పిస్తున్నారు, శ్రీమహారాజు సంతోషంగా వారిని చూస్తున్నారు. పవిత్ర మంత్రోఛ్ఛారణ, భజనలు మధ్యాహ్నం వరకు

కొనసాగాయి. అప్పుడు "హరహర" అని శ్రీమహారాజు గట్టిగా అన్నారు. ఈశబ్దాలతో భాస్కరు ఆత్మ వైకుంఠానికి వెళ్ళింది. మహాత్ముల ఆశీర్వాదం పొందిన వాళ్ళు మాత్రమే ఈవిధంగా తిన్నగా వైకుంఠానికి వెళతారు. భాస్కరును సమాధి చేసే స్థలం కోసం, శ్రీమహారాజును ప్రజలు అడుగుతారు. దానికి అతనిని శివ పార్వతి ఆలయం దగ్గర సమాధి చేయవలసిందిగా ఆయన సలహా ఇస్తారు. పిదప వాళ్ళు ఒక పల్లకి తెచ్చి, ఆకులతో అరటి మొక్కలతో అలంకరించారు. భాస్కరు భౌతిక దేహాన్ని అందులో పెట్టి, భక్తులు దానిముందు భజనలు చేస్తూ, పాడుతూండగా ఊరేగింపుగా మోసుకు వెళ్ళారు. వాళ్ళు ద్వారకేశ్వర్ ఆలయంచేరి సమాధిస్థలం దగ్గర సమాధి కొరకు చెయ్యవలసిన విధులు అన్నీ చేసారు. శ్రీమహారాజు యొక్క అత్యుత్తమ భక్తుడు, తమని విడిచి వెళ్ళిపోయాడని దుఖంతో అక్కడి ప్రజలు కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు.

మరుసటి రోజునుండి భాస్కరుకి స్మృతిగా పేదప్రజలకు అన్నదానం మొదలు పెట్టారు. అడగాంకి ఒకమైలు దూరం ఉత్తరంగా ఈ శ్రీకృష్ణ శంకరపార్వతి మందిరం ఉంది. శ్రీకృష్ణ మందిరం పరిసరప్రాంతం అంతా అశ్వత్థ, నింబ్, మందారు, అవుడంబరు వంటి వృక్షాలతోనూ, ఇంకా అనేక పువ్వుల మొక్కలతో చాలా ఆహ్లాదకరంగా ఉంది. ఆప్రదేశం అకోలి , అడగాం మధ్యలో ఉంది. సంతభండార అనబడే ఈ అన్నదానం 10 రోజులు సాగింది. ప్రజలు చింతచెట్టు క్రింద భోజనాలకి కూర్చున్నారు. కానీ కాకులు అరవడంతోనూ, తినే పదార్ధాలు విస్తర్లనుండి ఎత్తుకు పోవడం, వాళ్ళ మీద రెట్టలు వెయ్యడంతో విసిగించాయి. వీటివల్ల ప్రజలు విసుగు చెంది, వాటిపై బాణాలు వేసేందుకు, పిట్టలను కొట్టే బోయవాళ్ళని పిలుస్తారు. అదిచూసి........... కాకులను కొట్టకండి. మీలాగే అవికూడా భండారా యొక్క ప్రసాదంకోసం వచ్చాయే తప్ప, అవి ఏమీ తప్పుచేయలేదు. పిత్రు లోకంలో ఆగకుండా, భాస్కరు ఆత్మ తిన్నగా వైకుంఠం వెళ్ళిపోయింది. సాధారణంగా మరణించినవారి ఆత్మ 10 రోజులు ఆకాశంలో భ్రమిస్తూ ఉంటుంది. 11వ రోజున అన్నంతో చేసిన ఉండలు (పిండం) కాకులకు ప్రదానం చేసి, కాకులు దానిని ముట్టుకున్న తరువాతే ఆ ఆత్మ ముందుకి ప్రయాణం అవుతుంది. భాస్కరు విషయంలో అతని ఆత్మ తిన్నగా వైకుంఠానికి వెళ్ళి పోయింది కావున, కాకులకు ఈవిధమయిన పిండప్రదానం అవసరంలేదు, అందుకనే కాకులు కోపంగా ఉన్నాయి. అతని ఆత్మ వెంటనే ముక్తిపొందింది, మరియు ఈపాటికి వైకుంఠం చేరిఉంటుంది. ఈ భూప్రపంచంమీద ఉన్నపుడు సర్వంత్యజించాడు కావున, పిండప్రదానం అవసరంలేదు. ఎవరికయితే స్వర్గానికి తిన్నగా వెళ్ళడానికి అనుమతి ఉండదో వాళ్ళకొరకు ఈపిండప్రదానం చెయ్యబడుతుంది. భాస్కరు ఆత్మ తిన్నగా వైకుంఠానికి వెళ్ళిపోయింది అని ఇప్పుడు కాకులకు తెలిసి అవి కోపంగా ఉన్నాయి, అటువంటి వాటి ప్రవర్తనతో, మాకుకూడా మిగిలిన ప్రజలమాదిరి భాస్కరు ప్రసాదం ఇవ్వవలసింది అని తెలియచేయడమే. కావున వాటిని బాణాలతో కొట్టకండి, నేను వాటికి చెపుతాను.....ఓకాకులారా నేను చెప్పేది వినండి. రేపటినుండి ఈస్థలానికి మరల రాకండి, ఎందుకంటే దానివల్ల మా భాస్కరు గౌరవం తగ్గించినట్టు అవుతుంది. ఈరోజు తనివితీరా ప్రసాదం తినండి, కానీ రేపటినుండి ఇక్కడికి రాకండి అని శ్రీమహారాజు అన్నారు. శ్రీమహారాజు అన్నది విని భక్తులందరూ సంతృప్తి చెందారు, కానీ కొంతమంది నమ్మకంలేనివారు ఇది అంతా ఒక రభస అని హేళణగా అన్నారు. మనుష్యుల ఆజ్ఞలను పక్షులు ఎలా పాటిస్తాయి ? అని వాళ్ళు ఒకళ్ళతో ఒకళ్ళు అనుకున్నారు. మరుసటి రోజు ఆప్రదేశానికి శ్రీమహారాజు అన్నమాటల ప్రభావం చూసేందుకు వెళ్ళారు కూడా. అక్కడ ఒక్కకాకి కూడా లేదు. వాళ్ళు ఆశ్ఛర్యపోయి శ్రీమహారాజుకు

లొంగిపోయారు. 12 సంవత్సరాలవరకు ఆ స్ధలానికి కాకులు తిరిగి రాలేదు. 14 రోజులు తరువాత తమ మిగిలిన శిష్యులతో శ్రీమహారాజు షేగాం తిరిగి వచ్చారు.

ఇప్పుడు మరొక కథ వినండి....

ఆ సంవత్సరం దుష్కాలం అవడంవల్ల నీళ్ళకోసం బావి తవ్వడం పని కొనసాగుతోంది. సుమారు 10 అడుగులు తవ్వినతరువాత ఒక గట్టి నల్లరాయి తగలడం వల్ల ఇకముందు తవ్వడం అసంభవం అయింది. అందుకని విస్ఫోటకం కోసం గొట్టంలో 4 కన్నాలు చేసారు. ఒకచివరను కన్నంలోకి పోనిచ్చి, విస్ఫోటక సామాగ్రి దానిలో నింపారు. అవిస్ఫోటకాన్ని అంటించడంకోసం చిన్నచిన్న మండుతున్న చెక్కముక్కలను రెండవ చివరనుండి ఆ గొట్టంలోకి జారవిడుస్తారు. ఏదోకారణం చేత ఆ చెక్కముక్కలు క్రిందకు వెళ్ళకుండా అడ్డుకున్నాయి. క్రిందనున్న నీరు నెమ్మదిగా ఆవిస్ఫోటకాన్ని చెమ్మచెయ్యడం మొదలు పెట్టింది. దీనితో ఆవిస్ఫోటకం ఇక పనికిరాకుండా అవుతుంది. ఎవరయినా వెళ్ళి ఆచెక్కముక్కలను గొట్టంలో ముందుకు తోసి పరిస్థితిని కాపాడాలి. కానీ ఎవరూ ఆవిధమయిన ప్రమాదమైన పనికి సాహసించడానికి తయారుగాలేరు. గణుజవర్యా అనే పనివాడిని అక్కడ ఉన్న కాంట్రాక్టరు వెంటనే క్రిందికి వెళ్ళమని అంటాడు. అతని బీదరికంవల్ల ఆ ఆజ్ఞ పాటించవలసిందే. అమాయకమైన గొర్రెలను మనం బలి ఇవ్వడం చూస్తాం. శ్రీమహారాజు మీద గణుకు అపారమైన విశ్వాసం, కావున ఆయన్ని తలుచుకుని గణు నూతిలోకి వెళ్ళి గొట్టంలో అడ్డుకున్న ఒకదానిని లాగుతాడు. అతను ఇంకొకటి లాగేలోపలే ఆ చెక్కముక్క జారి వెంటనే విస్ఫోటకం దగ్గరకు చేరింది. మొదటిది ప్రేలుతుంది. గణు నూతిలో ఇరుక్కుపోయాడు. తనని రక్షించవలసందిగా శ్రీమహారాజును అతను తీవ్రంగా ప్రార్ధించాడు. మొత్తంనుయ్యి అంతా పొగతో నిండి పోయింది. రెండవ విస్ఫోటకం అయ్యేలోపల ఒకప్రక్క రాయిని గణు పట్టుకున్నాడు. దానిక్రింద సొరంగంలా ఉంది. గణు వెంటనే దానిలోకి జారిపోయాడు. ఒకదాని తరువాత ఒకటిగా మిగిలిన విస్ఫోటకాలతో చాలా రాళ్ళు బయటకు విసరబడ్డాయి. అక్కడ ఉన్న ప్రజలు గణుకూడా అదేవిధంగా ముక్కలు అయిఉంటాడని అనుకున్నారు. కాంట్రాక్టరు అతని శరీరం కోసం చుట్టు ప్రక్కల వెతకమని మిగిలిన పనివాళ్ళని అడిగాడు. అదివిని, గణు ఆనూతిలోపలినుండి అరిచాడు. ఓ మిస్త్రీ గణు చనిపోలేదు, నూతిలో క్షేమంగా ఉన్నాడు. శ్రీగజానన్ మాహారాజు కృపతో నేను ఒక సొరంగంలో ఉన్నాను. ఒక పెద్దరాయి నేను బయటకు రావడానికి అడ్డంగా ఉంది అని అన్నాడు.

గణు మాటలు విన్న పనివాళ్ళు చాలా సంతోషించి, క్రిందికి వళ్ళి గునపాలతో ఆరాయిని తొలగించి గణును పైకితీసుకు వచ్చారు. వెంటనే గణు పరుగున శ్రీమహారాజు దగ్గరకు వెళ్ళి ఆయన పాదాలకు నమస్కరించాడు. ఆ సొరంగంలో కూర్చుని ఎన్ని రాళ్ళు నువ్వు బయటకు విసిరావు ? నువ్వు బయటకు రాకుండా అడ్డుపడ్డ ఆపెద్ద రాయే నిన్ను కాపాడింది, భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఇంక ఇటువంటి మండుతున్న గొట్టాలను ఒకసారి అవిక్రిందికి జారినతరువాత ముట్టుకోవడం వంటి సాహసం చెయ్యకు. ఒక గొప్పప్రమాదం నుండి నువ్వు రక్షించబడ్డావు, ఇక వెళ్ళు అని శ్రీమహారాజు అన్నారు. ఓ మాహారాజు ఆ విస్ఫోటకాలు ప్రేలినప్పుడు మీరే నాచెయ్యి పట్టుకొని సురక్షితంగా ఆ సొరంగంలో పెట్టారు, నన్ను మృత్యవునుండి కాపాడారు అని గణు అన్నాడు. శ్రీమహారాజు గొప్పతనం అటువంటిది, దీనిని వర్ణించడానికి నాదగ్గర మాటలు లేవు.

ఈ గజానన్ విజయగ్రంథం భక్తులందరికీ సుఖాన్ని తెచ్చుగాక ఇదే దాస్‌గణు కోరిక.

**"శుభం భవతు"**

**11. అధ్యాయము సంపూర్ణము.**



చెట్టు చిగురించిన దృశ్యం

## 12. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓగణపతి, మయూరేశ్వరా వచ్చి నా హృదయంలో కూర్చుని నేను ఈగ్రంథం పూర్తి చెయ్యడంలో నాకు సహాయం చెయ్యండి. మీరు విద్య, తెలివితేటలు ఇచ్చేవారు, మీరే అన్ని విఘ్నాలు తొలగించి భక్తులకోరికలు పూర్తి చేసేది మీరొక్కరే. పురాణాలుకూడా అదే చెపుతున్నాయి. ఓ ఏకదంతా, లంబోదరా, పార్వతీసుతా, బాలచంద్రా, సింధూరా నన్ను అన్ని ఆదుర్ధలనుండి బయట పడనివ్వండి.

ధనవంతుడు, ఉదారుడు అయిన ఒక బచులాల్ అగరవాల్ అనే వ్యక్తి అకోలాలో ఉండేవాడు. కారంజావాసి లక్ష్మణగుడే వృత్తాంతం విన్నాక అతని మనసులో కొన్ని అనుమానాలు కలిగాయి. అతను ఇంకా దాని వెనుకఉన్న అసలు కారణం తెలుసుకుందాము అని అనుకుంటూ ఉండగా, శ్రీమహారాజు స్వయంగా అకోలా వచ్చి అతని ఇంటికి చేరారు. బచులాల్ అమిత ఆనందంపొంది, శ్రీమహారాజును పూజించాలన్న తన కోరికను ఆయనకు వ్యక్తపరిచాడు. ఆయన తన అనుమతి ఇచ్చారు. శ్రీబచులాల్ పూజకొరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేసాడు. మొదట శ్రీమహారాజుకు సుగంధ ద్రవ్యాలు కలిపిన నీళ్ళతో స్నానం చేయించి, తరువాత ఒక పట్టుపంచ, ఒక కాశ్మీరీషాలు మరియు పట్టుబట్టతో చేసిన ఒక ముకుటం ఇచ్చాడు. ఒక బంగారం గొలుసు మెడలో వేసి, అన్ని వేళ్ళకీ బంగారం ఉంగరాలు పెట్టాడు. ఒక వజ్రాల కంకణం ఎడమ చేతికి పెట్టి అత్తరు శరీరంమీద చల్లాడు. తరువాత జిలేబి మరియు ఇతర మిఠాయిలతో భోజనం పెట్టారు. ఆతరువాత ఒక బంగారు పళ్ళెంనిండా సుమారు పదివేల రూపాయలు, నాణాలు ఒక కొబ్బరికాయతో సహా శ్రీమహారాజుకు దక్షిణగా అందించాడు. తరువాత చేతులుకట్టుకుని, మహారాజ్ ! రామనవమి ఉత్సవాలు జరిపేందకు నాఇంటి ప్రాంగణంలో స్ధలం సరిపోవడంలేదు, కావున నేను శ్రీరాముని మందిరం కట్టాలనుకుంటున్నాను, దయచేసి నాకోరిక పూర్తి చెయ్యండి అని బచులాల్ అన్నాడు. అలాఅంటూ అతివినయంగా తన తలను శ్రీమహారాజు పాదాలమీద పెడతాడు. శ్రీరామచంద్రభగవానుడు నీకోరిక తీరుస్తారు అని నేను నిన్ను దీవిస్తున్నాను. కానీ ఇన్ని ఆభరణాలు నాశరీరంమీద పెట్టి ఏమిటినువ్వు చేసింది ? నువ్వు నన్ను పోలానాటి ఎద్దును చేసావు. నేను ఇలా "పోలానాటి ఎద్దునుకాని", "దశరానాటి గుర్రాన్నికాని" కాను. ఈ ఆభరణాలు నాకు నిరుపయోగం. ఇవినాకు ఒక విషంలాంటివి. నేను కనీసం వాటిని ముట్టుకోకూడదు. నన్ను ఇటువంటి ప్రాపంచిక వస్తువులతో ప్రలోభితం చెయ్యడానికి ప్రయత్నించకు. లేక ఇవన్నీ నీసంపత్తిని ప్రదర్శించేందుకు చేసావా ? ఎదుటి మనిషి తీసుకుందుకు ఇష్టపడే వస్తువులు మాత్రమే నీవు ఇవ్వాలి. నేను ఒక పిచ్చిగా , నగ్నంగా తిరిగే సన్యాసిని. ఇవన్నీ నీవద్దనే ఉండనీ, నీలా సంసారికజీవనం గడిపేవారికి ఇవి ఉపయోగపడతాయి. భీమానదీతీరాన్న నిలుచుని ఉన్న నాభగవానుడు నేను కోరుకుంటే ఎంత సంపత్తి అయినా నాకు ఇవ్వగలరు అని శ్రీమహారాజు అన్నారు.

అలాఅంటూ ఆ ఆభరణాలు, బట్టలు తీసిపారవేసి, ఒక చిన్న మిఠాయిముక్క తీసుకుని వెళ్ళిపోయారు. చాలామంది అకోలావాసులు శ్రీమహారాజు ఈవిధంగా వదలిపోవడం చూసి నిరాశపొందారు. అందులో కొంతమంది కారంజావాసులు కూడా ఉన్నారు. వారు లక్ష్మణగుడే మీద జాలిపడ్డారు, ఎందుకంటే అతనుకూడా బచులాల్ లాగా శ్రీమహారాజును పూజించాడు కానీ, దక్షిణ ఇవ్వడంలో నిష్కపటంగాలేదు. శ్రీమహారాజుకు ఈవిధమయిన కపటత్వం, మాటలాడడం, దొంగవినయం పసిగట్టడం ఏమీ కష్టమయిన పనికాదు. గుడే పూజ ఉత్తి మాటలమూట. అటువంటి వాళ్ళు దేవుడిని ఆరాధిస్తూ, ఓభగవంతుడా ఈ మహావస్త్రం స్వీకరించు అంటూ నిజంగా అయితే కొన్ని బియ్యంగింజలు ఇస్తారు లేదా ఓభగవంతుడా ఈవిధమయిన మిఠాయిలు స్వీకరించండి అని కొన్ని వేరుశెనగలు అతని ముందు ఉంచుతారు. అటువంటి నిజాయితీలేని, కపట పూజలకు అటువంటి ఫలాలే ఆపూజలు చేసినవారికి దొరుకుతాయి. బచులాల్ మాటలు చేష్టలూ ఎలా అయితే ఒకటో అలాకాక లక్ష్మణగుడే ఇటువంటి ప్రవర్తనకు చెందినవాడు. ఎవరయితే యోగుల ఆశీర్వాదాలు పొందుతారో వాళ్ళు ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటారు. బచులాల్ ఆతరువాత అకోలా అంతా శ్రీమహారాజు కొరకు వెతికాడు కానీ ఆయన లభ్యంకాలేదు.

షేగాంలో శ్రీమహారాజువారి మఠంలో షింపికులానికి చెందిన పీతాంబరు అనేపేరుగల ఒక భక్తుడు ఉండేవాడు. అతను శ్రీమహారాజుకు అత్యంత నిజాయితీతో సేవలు చేసాడు, దానికి ఫలితం పొందేకాలం వచ్చింది. ఒకరోజు అతను జీర్ణావస్థలో ఉన్న ఒక ధోతి కట్టుకుని ఉంటాడు. అది చూసి శ్రీమహారాజు...నీపేరు పీతాంబరు కానీ ఒకమంచి పీతాంబరంకూడా నీకు కట్టుకుందుకు లేదా ? కనీసం నీపిరుదలు అయినా ఎవరూ చూడకుండా ఉండేలా కప్పబడేట్టు కట్టుకో. ఇది ఎలాఉందంటే సోనూబాయి అన్నపేరుగల స్త్రీ దగ్గర కనీసం అల్యూమినియం గాజులయినా లేనట్టు, లేదా గంగాబాయి అనే పేరుగల స్త్రీ నీళ్ళకోసం చనిపోయినట్టు, నీవిషయం అలానే ఉంది. నీవు కట్టుకున్న ధోతర ఇల్లు అలకడానికి మాత్రమే పనికి వస్తుంది. అటువంటి బట్టలు వేసుకోవడంవల్ల నీ పిరుదలను ప్రదర్శిస్తున్నావు. నేను ఇస్తున్న ఈధోతర తీసుకుని, ఏవిధమయిన సంకోచం లేకుండా కట్టుకో, మరి ఎవరు తీయమన్నా తీయకు అని అన్నారు.

పీతాంబరు ఆయన మాటపాటించి ఆధోతర కట్టుకుంటాడు, కానీ ఇతరులు దీనిని సహించలేక పోయారు. ప్రాపంచిక వ్యవహారాలు ఇలానే ఉంటాయి. స్వార్ధంకలిగి ఉండడంవల్ల స్వంత అన్నదమ్ములే శత్రువులవుతారు. ఈవిషయం మీదమాట్లాడుకొని ప్రయోజనం లేదు, ఎందుకంటే మురికి కుండి మూతతీస్తే చెడువాసన మాత్రమేవస్తుంది. అక్కడ చాలామంది తమనుతాము శ్రీమహారాజు శిష్యులమని ఊహించుకొనేవారు ఉన్నారు కానీ అందులో నిజమయిన శిష్యులు మాత్రంచాలా తక్కువ. అటువంటి వారిని వేళ్ళమీద లెఖ్ఖ పెట్టవచ్చు. ఇది, అడవులో అనేకమయిన వృక్షాలమధ్య కొన్ని గంధం చెట్లున్న మాదిరిగా ఉంది. శ్రీమహారాజు చుట్టూఉన్న ప్రజలవిషయం కూడా ఇలానేఉంది. శ్రీమహారాజు ఈవిధంగా పీతాంబరుకు "దుప్పట్ట" ఇవ్వడంచూసి, మిగిలిన శిష్యులు ఈర్ష్యతో పీతాంబరును ఎగతాళి చెయ్యడం మొదలుపెట్టారు, మరియు శ్రీమహారాజు కోసం నిర్దేశించబడ్డ దుప్పట్ట తను ధరించరాదని అంటారు. జవాబుగా శ్రీమహారాజే తనను

ప్రత్యేకంగా దానిని కట్టుకోమన్నారు, ఆయన ఆజ్ఞను అమలు పరిచాను అని పీతాంబరు అన్నాడు. ఇలా శ్రీమహారాజు శిష్యులమధ్య గొడవ ప్రారంభం అయింది. దీనినుండి బయట పడడానికి పీతాంబరుతో.....

**పీతాంబరా తల్లి తన ఎదిగిన, తెలివయిన పిల్లవాడిని వేరేఉంచినట్టు నువ్వు** ఇప్పుడు ఇక్కడనుండి దూరంగా వెళ్ళు. నా ఆశీర్వాదాలు నీతో ఎల్లప్పుడూ ఉంటాయి. వెళ్ళి దిగజారుతున్న వారిని రక్షించు అని శ్రీమహారాజు అన్నారు. కళ్ళనీళ్ళతో పీతాంబరు శ్రీమహారాజుకు నమస్కరించి తరువాత మాటిమాటికీ వెనక్కి చూస్తూ, బరువైన కళ్ళతో మఠాన్ని వదిలి పెట్టాడు. అతను "కొండలి" చేరి, శ్రీమహారాజు యొక్క నామజపంచేస్తూ ఒక చెట్టుక్రింద ధ్యానంలో కూర్చున్నాడు. రాత్రి అంతా ఆవిధంగా చెట్టుక్రింద కూర్చున్నాడు, కానీ ఉదయం అయ్యేసరికి చీమలు శరీరంమీదకి ఎక్కడం మొదలు పెట్టడంవల్ల చెట్టుమీదకు ఎక్కి ఒకకొమ్మ మీద కూర్చున్నాడు. అక్కడకూడా ఈ చీమల భాద అతను ఎదుర్కో వలసి వచ్చింది. అందువల్ల అతను సురక్షితంఅయిన స్ధలంకోసం, చిన్నలేదా పెద్ద కొమ్మలమీదకు వెళతాడు, కానీ అతనికి అటువంటి స్ధలం దొరకలేదు. అక్కడ దగ్గరలో కొంతమంది గొల్లపిల్లవాళ్ళు ఉన్నారు. పీతాంబరు ఈవిధంగా చెట్టుమీద కదలడంచూసి వాళ్ళు ఆశ్ఛర్యపోయారు. ఈవిధంగా అతను ఒకకొమ్మ మీదనుండి ఇంకొక కొమ్మమీదకు వెళ్ళడం చూసి వాళ్ళు ఆశ్ఛర్యపోయారు, మరియు అతను అతిచిన్న కొమ్మమీదకి వెళ్ళినా పడిపోక పోవడంతో వీళ్ళు మరింత ఆశ్ఛర్యపోయారు. శ్రీగజానన్ మహారాజు శిష్యులు ఈవిధమయిన చమత్కారాలు చేస్తూఉంటారు, కావున ఇతనుకూడా శ్రీమహారాజు శిష్యుడయి ఉండాలి అని అందులో ఒకరు అన్నారు. తరువాత వాళ్ళు గ్రామంలోకి తిరిగి వెళ్ళి, ఆమామిడి చెట్టు దగ్గర వాళ్ళుచూసిన విషయంగూర్చి మిగిలినవాళ్ళకి చెపుతారు. ఆవిధంగా ఆగొల్లపిల్లల ద్వారా కధనంవిన్న కొండలి ప్రజలు, ఆమనిషి ఎవరో తెలుసు కుందుకు ఆమామిడి చెట్టుదగ్గరకు వచ్చారు. పీతాంబరును వాళ్ళుచూసి, అతను ఒకకపటి అనీ, ఇటువంటి తమాషాలతో మనల్ని తను శ్రీమహారాజు శిష్యుడని అనుకునేలా చెయ్యడానికి చేస్తున్నాడని అనుకున్నారు. భాస్కరుపాటిల్ అనే ఒక నిజమయిన శ్రీమహారాజు శిష్యుడు ఉండేవాడు కానీ అతను ఈమధ్యకాలంలోనే చనిపోయాడు. శ్రీమహారాజు శిష్యులు షేగాంలో దొరికే మిఠాయిలు విడిచి పెట్టిరారని కొందరు అన్నారు. చివరికి వాళ్ళు ఒక అభిప్రాయం ఏర్పరుచుకునేముందు, పీతాంబరునే తను ఎవరయినదీ, ఎక్కడనుండి వచ్చినదీ మరియు తన గురువు ఎవరు అన్నదీ వాళ్ళలో ఒకరు అడుగుతారు.

**నేను షేగాంనివాసి షింపి పీతాంబరును. శ్రీగాజానన్ మహారాజు శిష్యుడను, ఇక్కడికి మాగురువు ఆదేశానుసారం వచ్చాను, నేను ముందు మామిడి చెట్టు క్రిందకూర్చున్నాను కానీ చీమలు నావంటిమీద ఎక్కడంతో నేను చెట్టు ఎక్కి కొమ్మలమీద కూర్చున్నాను అని పీతాంబరు అన్నాడు. ఈ జవాబుకి ప్రజలకు కోపంవచ్చింది. ఆమాహాయోగి పేరు ఉపయోగించుకుని తమని వెర్రివాళ్ళను చెయ్యవద్దని వాళ్ళు అతనిని హెచ్చరిస్తారు. నేను, ఒక రాజుగారి మాహారాణిని, ఇక్కడకు బ్రతుకు తెరువుకోసం పనిచెయ్యడానికి వచ్చాను అన్నట్టు ఉంది నీమాట అని అతనిని ఇంకా గదమాయించారు. వెర్రివాడా నేను చెప్పేదివిను..... శ్రీగజానన్ మహారాజు** స్వయానభగవంతుడు, నువ్వు ఆయనపేరు

కించపరుస్తున్నావు. శ్రీమహారాజు ఒకసారి మామిడిపళ్ళు వచ్చేసమయంకాని సమయంలో ఒక మామిడి చెట్టుమీద మామిడిపళ్ళు సృష్టించారు, ఇప్పుడు ఈఎండి పోయిన బలిరాంపాటిల్ మామిడి చెట్టుమీద కనీసం ఆకులయినా సృష్టించమని నిన్ను మేము సవాలు చేస్తున్నాం. ఆవిధంగా చెయ్యి, లేదా మాచేత దెబ్బలకు తయారుగా ఉండు. నువ్వు అలాచేస్తే మానుండి పూర్తి గౌరవం పొందుతావు, సాధారణంగా మాహాయోగుల శిష్యులకూడా కొంతవరకు తమగురువు శక్తులను పొందడంచూస్తాం. కావున ఆలస్యం చెయ్యకు. ఈ చెట్టును ఆకులతో ఆకుపచ్చగా చెయ్యి అని ఆగ్రామానికి చెందిన షామారావ్ దేశ్‌ముఖ్ అన్నాడు. పీతాంబరు భయపడి, దయచేసి నన్ను ఇలా ఇరికించకండి. నేను చెప్పేది వినండి. వజ్రాలు గుళకరాళ్ళు ఒకే ఘనిలో ఉండడం మీరు చూస్తారు. నాగురించి మీతో నిజం చెప్పాను. శ్రీగాజనన్ మహారాజు శిష్యులలో నన్ను ఒక గుళకరాయిగా భావించి నిర్లక్షించండి. నేను చెప్పినది ఏమీ అబద్ధంకాదు. ఒకగుళకరాయి ఘని ప్రాముఖ్యతను తగ్గించలేదు. నాగురువు పేరునునేను దాపరికం చెయ్యలేను అని అన్నాడు. అర్థంలేని మాటలు అనకు. శిష్యుడు ఎప్పుడయినా ఆపదలో ఉండి సహాయంకోసం ప్రార్థిస్తే, అవసరమయిన గుణాలు పూర్తిగా లేకపోయినా శిష్యుడిని కాపాడడానికి ఆయన ఆదుకుందుకు వస్తాడు అని షామరావ్ అన్నాడు.

**దానితో పీతాంబరు పరిస్థితి, ముందు నుయ్యి, వెనుక గొయ్యి మధ్య ఇరుకున్నట్టు అయి చింతితుడయ్యాడు. నిశ్సహాయంగా అనిపించింది. ఇకముందు ఏమి అవుతుందో చూసేందుకు ప్రజలంతా ఆమామిడి చెట్టుచుట్టూ చేరారు. పీతాంబరు నిశ్సహాయంగా చేతులు కట్టుకుని శ్రీమహారాజును ప్రార్థించడం మొదలు పెట్టాడు.** ఓ స్వామి గజాననా, నానారాయణా నా రక్షణకు పరుగురండి. నావలన వీళ్ళు మిమ్మల్ని నిందిస్తున్నారు. మీగొప్పతనం నిలబెట్టడం కోసం ఈ చెట్టును ఆకులతో ఆకుపచ్చగా చెయ్యండి, నేను పూర్తిగా మీమీద ఆధారపడి ఉన్నాను. నన్ను కాపాడేందుకు రండి, లేదా నేను ఇక్కడ మృత్యువును ఎదుర్కోవలసి వస్తుంది. ప్రహ్లాదుని మాటలు నిలబెట్టడానికి స్థంబంలో నరహరి ప్రత్యక్షం అయ్యారు మరియు ఏ సూదయిన స్థంబంపై జానాబాయిని చంపదలుచుకున్నారో అది నీళ్ళవలె మారింది. జానాబాయి భగవంతుని మీద ఆధారపడింది, నన్నునేను మీకు అప్పగించు కుంటున్నాను. భగవంతునికీ యోగికీ మధ్య తేడాలేదు. భగవంతుడే యోగి, యోగే భగవంతుడు. నాకు శ్రీగజానన్ మహారాజు శిష్యునిగా తప్ప, స్వయంగా వేరే ఏమీ అస్థిత్వంలేదు. కనుక మీగౌరవం ఇప్పుడు పరీక్షకు పెట్టబడింది. హారంలోని పువ్వులవల్ల దారానికి ప్రాముఖ్యత దొరుకుతుంది. మీరు పువ్వు, నేను దారాన్ని, మీరు కస్తూరి నేను మట్టిని. మీవల్లనే నేను ఈ ఉపద్రవంలో చిక్కుకున్నాను, దయచేసి ఇక ఎంతమాత్రం నన్ను పరీక్షించక పరుగున వచ్చి ఈ చెట్టుమీద చక్కని పచ్చని ఆకులు సృష్టించండి... ఇలా ప్రార్థిస్తూ అక్కడివారినందరిని షేగాం శ్రీగజానన్ మహారాజు యొక్క నామస్మరణ భజనగా చెయ్యడానికి పీతాంబరు పిలుస్తాడు. అలా జైగజానన్ జైగజానన్ అనే భజన ప్రారంభంఅయింది. ఇది కొంతసమయం వరకు సాగిన తరువాత ఒక చమత్కారం జరిగింది. నాజూకయిన చిగుళ్ళు ఆచెట్టుమీద రావడం మొదలయి, కొద్దిసేపటిలో పూర్తిగా ఆచెట్టు ఆకుపచ్చగా అయింది.

ప్రజలు ఆశ్చర్యంతో చూసారు. కొంతమంది అదికల అనుకుని, ఒకరినొకరు గిల్లుకొని చయాసుకొని, అదికల కాదని సంతృప్తిపడ్డారు. మిగిలిన వాళ్ళు అది ఒకగారడి అనుకున్నారు. ఆచిగుళ్ళు తెంపితే పాలు వచ్చేసరికి ఆసందేహంకూడా తొలగిపోయింది. అప్పుడు వాళ్ళకి శ్రీగజానన్ మాహారాజు వల్లనే ఆచెట్టుమీద ఆకులు వచ్చాయని సమ్మతించారు. ఇది పీతాంబరు గొప్పదనాన్ని వాళ్ళు అంగీకరించేలా చేసింది. ఆవు దూడకోసం వెళ్ళినట్టు,

శ్రీమహారాజు ఎప్పటికయినా తన శిష్యుని చూసేందుకు కొండలి రావచ్చనే ఆశతో, వాళ్ళు పీతాంబరును కొండలి తీసుకు వెళ్ళారు. శ్రీరామదాసు స్వామి తన శిష్యుడయిన కళ్యాణ్‌ను డోంగాంలో ప్రజలను ఉద్ధరిచడంకోసం పంపినట్టు, శ్రీమహారాజు పీతాంబరును కొండలి పంపించారు. ఇది కొండలి అదృష్టం. ఆమామిడి చెట్టు ఇప్పటికీ కొండలి లోఉంది. ఇది చుట్టుప్రక్కల ఉన్న మామిడి చెట్లు అన్నిటికంటే కూడా ఎక్కువ కాస్తుంది. కొండలి ప్రజలు పీతాంబరును గౌరవించడం మొదలు పెట్టారు. అతను అక్కడ ఒక మఠం స్థాపించి అక్కడనే మరణించాడు.


**ఒకసారి షేగాంలో శ్రీమహారాజు అసహనంగా ఉండడం చూసి, ఆయన శిష్యులు ఆయనను దానికి కారణం అడిగారు.** రోజూనాకు వక్క ఇచ్చే కృష్ణా పాటిల్ పోయాడు. ఈరోజునేను అతనిని తలుచు కుంటున్నాను. అతని కొడుకు అయిన రాం చాలాచిన్నవాడు. మరినాకు అలా వక్కఇచ్చే వాళ్ళు ఎవరూలేరు, రాం పెద్దవాడయిన తరువాత బహుశ నాకు సేవచెయ్యవచ్చు, కాబట్టి ఈమఠంలో ఇకనుండి ఉండదలుచుకోలేదు అని శ్రీమహారాజు జవాబు ఇచ్చారు. ఈమాటలు ప్రజలకు ఆదుర్దా కలిగించాయి, ఎందుకంటే ఆయన మఠం విడిచి పెడతాననడానికి ఇది చక్కటి సంకేతం. ఆయన కాళ్ళు పట్టుకుని, ఆయనను షేగాం విడవవద్దని అనడానికి వాళ్ళు నిశ్చయించుకున్నారు. శ్రీపతిరావు, బనకటలాల్, తారాచందు, మారుతి మరియు ఇతరులు వచ్చి శ్రీమహారాజు కాళ్ళు పట్టుకొని... మహారాజ్ దయచేసి మానుండి దూరంగా వెళ్ళి మమ్మల్ని విడవకండి. మీకు ఎక్కడ ఇష్టం ఉంటే అక్కడ ఉండండి కానీ షేగాం వదలకండి అన్నారు. ఈ షేగాం ప్రజలలో విభజనలు అయ్యాయి కావున నేను ఎవరి ఇంటిలో ఉండడానికి ఇష్టపడటంలేదు. ఎవరి సొంతంకాని స్థలం ఇస్తే బహుశా షేగాంలో ఉంటాను అని తదుపరి ఆయన అన్నారు. ఆయన ఈకోరిక ప్రజలను చిక్కు పరిస్థితిలో పెట్టింది. ఎవరి స్థలంలో ఆయన ఉండేందుకు తయారుగాలేరు. అంటే ఇక ప్రభుత్వంనుండి స్థలంపొందడం ఒక్కటే ఉపాయం. కానీ విదేశీయుల ప్రభుత్వానికి మనయోగుల మీద గౌరవం ఎలా ఉంటుంది ? కావున అటువంటి విషమావస్థలో పెట్టవద్దని శ్రీమహారాజును బనకటలాల్ అన్నాడు, ఎందుకంటే ఈ పరదేశ ప్రభుత్వం స్థలం విరాళంగా ఇస్తుందని నమ్మకంలేదు. తమలో ఎవరి స్థలం అయినా అడగండి అని మరోసారి వాళ్ళు శ్రీమహారాజును వేడుకున్నారు. దానికి.......... మీరు అవివేకులు. ఈస్థలం అంతా ఆమహాశక్తి వంతుడిది అని తెలుసుకోండి. చాలామంది రాజులు వచ్చారు, నశించారు కానీ ఈ స్థలం, భూమి ఎప్పటికి పాండురంగకు చెందిందే. రాజులు ఆనవాయితీ ప్రకారం భూములు పొందుతారుతప్ప వేరే ఏమీలేదు. వెళ్ళి హరిపాటిల్ చేత ప్రయత్నం చెయ్యించండి. ఈప్రభుత్వంనుండి స్థలం పొందడంలో మీరు సఫలీకృతులు అవుతారు అని శ్రీమహారాజు అన్నారు.

**ప్రజలు హరిపాటిల్ దగ్గరకువచ్చి, ఆయన సలహాతో ప్రభు**త్వానికి స్థలంకోసం అర్జీ ఇస్తారు. బుల్‌దానా జిల్లాకి కరి కలక్టరు. అతను అంగీకరించి ఒక ఎకరం స్థలం ఆ అర్జీకి ఇస్తాడు. మొదటిగా ఒక ఎకరం స్థలం కేటాయిస్తున్నాను, కానీ దానిని సరిగా ఉపయోగించి, ఒక సంవత్సరంలో అభివృద్ధి చేస్తే ఎక్కువ స్థలం కేటాయిస్తానని తన అధికార పత్రంలో అన్నాడు. ఆ కలేక్టరు యొక్క ఆ నిర్ణయం ఇప్పటికీ రికార్డులో ఉంది. ఇదంతా శ్రీగజానన్ మహారాజు మాటవల్ల అయింది. తరువాత హరి మరియు బనకటలాల్ విరాళాలు సంపాదించడం మొదలు పెట్టి త్వరలోనే అవసరమయిన సొమ్ము పోగుచేసారు. తరువాత కట్టడంమొదలు పెట్టారు.తరువాత కథ మరుసటి అధ్యాయంలో వర్ణించబడింది. భగవంతుడు యోగులకోరికలు తీర్చేందుకు ఎల్లప్పుడూ తయారుగా ఉంటాడు. డోంగరగాం విఠూపాటిల్, వాడెగాం లక్ష్మణపాటిల్ మరియు షేగాం జగ్గుఅబ్బాలు విరాళ సేకరణకి ప్రతినిధులు.

**ఓ శ్రోతలారా మీ** స్వయంఅభివృద్ధికి అమూల్యమయిన ఈ గజానన్ విజయను చిత్తశుద్ధితో వినండి. **ఓం శ్రీహరిహరార్పణమస్తు.**

"**శుభం భవతు**"

12. **అధ్యాయము సంపూర్ణము.**



గంగాభారతి నయమయిన దృశ్యం

# 13. అధ్యాయము

**శ్రీగణేశయనమః ! ఓశ్రీహరీ మీరు మహాయోగి, దయాసాగరుడవు మరియు గోప, గోపికలకు స్నేహితులు. ఓశ్రీహరి దయచేసి మీరు నాకు ప్రత్యక్షం కండి.** మీదైవత్వం చూసేందుకు బ్రహ్మదేవుడు గోకులంనుండి ఆవులను దూడలను దొంగిలించవలసి వచ్చింది. ఆసమయంలో మీరు స్వయంగా ఆవులు దూడలుగా అయి మీ దైవత్వాన్ని బ్రహ్మదేవునకు ప్రత్యక్షించారు. యమున లోని కాళీయ అనే తాచుపామును చిత్తుచేసి అక్కడనుండి అతనిని రమణిక ద్వీపం పంపించి గోపాలులకు అతని బాధనుండి ముక్తి కలిగించారు. అదేవిధంగా నాదురదృష్టాన్ని అణచివేసి నన్ను అన్ని భయాలనుండి విముక్తుడిని చెయ్యమని వేడుకుంటున్నాను. ఓహరీ నేను అతి తెలివితక్కువయిన మీభక్తుడను, మీదీవెనలకు అర్హుడను, తగినవాడినీ కాను అయినా మీసహకారం, కృపయానాయందు ఉంచి నన్ను ఈచింతలన్నిటినుండి వెంటనే ముక్తుడిని చెయ్యమని కోరుకుంటున్నాను. ఇప్పుడు వినండి....

**బనకట్, హరి, లక్ష్మణ్ విఠు మరియి జగదియోలు కలిసి శ్రీమహారాజు మఠానికి విరాళాలు కోసం తిరిగారు. నమ్మకం ఉన్నవాళ్ళు వెంటనే ఇచ్చారు, మరికొంతంమంది ఆకతాయి ప్రజలు మీయోగికి విరాళం అవసరం ఎందుకు ? శ్రీగజానన్ మహారాజు గొప్ప యోగి, ఏవిధమయిన చమత్కారమైనా చెయ్యగలవాడు అని మీరు ఎప్పుడూ అంటూఉంటారు కదా, మరి తన మఠం కోసం డబ్బు అవసరం ఎందుకు వచ్చింది ? కుబేరుడు ఆయన బ్యాంకరు, ఈ విధంగా ప్రతిగుమ్మం దగ్గరకూ డబ్బుకోసం వెళ్ళనవసరంలేకుండా కుబేరుని పేర ఒక హుండీ తీస్తే సరిపోతుంది అని అన్నారు. దానికి జగదియో** నవ్వి, ఈ విధంగా విరాళాల కోసం యాచించడం మీమంచికోసమే.శ్రీమహారాజుకోసం మఠంకానీ మందిరంకానీ నిర్మించవలసిన అవసరంలేదు. ఈ ప్రయాసఅంతా మీ సుఖసంతోషాల కోసమే. ఈ ప్రపంచం అంతా శ్రీమహారాజుకు మఠం, ఈ అడవులన్నీ ఆయనకి ఉద్యానవనాలు, మరియు భూమి ఆయనకు శయనశయ్య. ఎనిమిది సిద్ధులు ఆయనకు సేవలు చేస్తూఉంటాయి. నీగురించి ఆయన లక్ష్యపెట్టరు, ఎందుకంటే ఆయన గొప్పతనం నీవు ఊహించుతున్న దానికంటే పూర్తిగా భిన్నమయినది. చీకటి పారద్రోలడానికి సూర్యునికి క్రొవ్వొత్తి ఏమి సహాయం చెయ్యగలదు ? సూర్యుడు స్వయనా కాంతివంతుడు, క్రొవ్వొత్తి అవసరం లేనేలేదు. ఒక గూర్ఖా మహారాజుకి ఏమి విశిష్ఠత తేగలడు ? మానవులకి ప్రాపంచిక సుఖాలు, కోరికలు ఇటువంటి మంచిపనులు చెయ్యటంవలన పూర్తి అవుతాయి. ఔషధం శారీరిక రోగాన్ని నయంచెయ్యడానికి కానీ ఆత్మకోసం కాదు అని గుర్తుంచుకోండి. శరీరం రోగ గ్రస్తం అవచ్చుకానీ ఆత్మకాదు. ఇంత ఎందుకు జీవన్మరణాల వల్లకూడా ఈ ఆత్మకు ఏవిధమయిన పరిణామంఉండదు. కావున ఈపుణ్యం అనేఔషధం మీశరీరంలో ఉన్న ప్రాపంచిక సుఖాలను, పాపం అనే జబ్బుని రక్షించేందుకు అవసరం. ఈపుణ్యం అనే ఔషధం ఆపాపం అనే రోగాన్ని నాశనం చేస్తుంది. కావున ఈ మీ వెర్రి ఆలోచనలు ఆపడానికి పుణ్యాన్ని పెంచండి. మంచిపనులు అనేవిత్తనాలు నాటి, సుఖాలుఅనే పంటను పొందండి. రాళ్ళమీద నాటిన విత్తనాలు ఎప్పటికి మొలకెత్తవు. చెడుకోరికలు, కార్యాలు ఇటువంటి రాళ్ళవంటివి, వాటిమీద విసిరిన

విత్తనాలు పక్షులు, క్రిమికీటకాలు భక్షిస్తాయి. యోగులకు సేవ చెయ్యడంకంటే మించిన పుణ్యం వేరొకటిలేదు. ప్రస్తుతం శ్రీగజానన్ మహారాజు, యోగులలో మాణిక్యం వంటివారు. ఒక్కగింజ నాటితే అనేకములయిన గింజలు వస్తాయి. అలానే యోగులకొరకు ఏదయినా ఇస్తే అది మీపుణ్యాన్ని లెఖ్ఖలేనన్నిసార్లు పెంచుతుంది. ఒకగింజ వెనక్కి ఎలా అయితే అనేకమయిన గింజలు ఇస్తుందో అలానే పుణ్యం విషయంలోకూడా అని అన్నాడు.

**ఇదివిన్న ఆ ఆకతాయి మనుషులు నిశ్శబ్ధంగా ఉండిపోయరు. నిజం అన్ని వాగ్వివాదాలను ఒకకొలిక్కి తెస్తుంది. సంఘంలో గౌరవంవున్న వ్యక్తులనుండి మాత్రమే విరాళాలు సేకరించవచ్చు. సాధారణ వ్యక్తులు ఆకార్యానికి ఏమీ ఉపయోగంఉండదు. అప్పడు శ్రీమహారాజు కొరకు సంపాదించిన స్ధలంచుట్టూ గోడకట్టడం ప్రజలు ప్రారంభించారు. షేగాంలో ప్రతీవాళ్ళు దీనికి చేయూతనిచ్చారు. రాళ్ళు, సున్నం, ఇసుక వంటి పనికి కావలసిన వస్తువులు ఎడ్లబండి మీద మోసుకు వెళ్ళబడ్డాయి. ఆసమయంలో శ్రీమహారాజు తమ పాతమఠంలో కూర్చుండేవారు. తను** స్వయంగా వెళ్ళి ఆక్రొత్త స్ధలంలో కూర్చుంటేతప్ప కట్టడంపని త్వరగాకాదని ఆయన అనుకున్నారు. అలా ఆలోచించి మఠానికి ఇసుక మోసుకు వెళుతున్న ఒక ఎడ్లబండిమీద ఎక్కికూర్చున్నారు. ఆబండి తోలేవాడు ఒక మహార్ కులానికి చెందినవాడు అవడంతో వెంటనే ఆబండికి దూరంగా వెళ్ళిపోయాడు. ఆవిధంగా అతను ప్రవర్తించడానికి శ్రీమహారాజు కారణం అడుగుతూ, తను పరమహంసననీ, అచ్చుతులను ముట్టుకోవడం వల్ల తనకు ఏమీ పరిణామం ఉండదని అన్నారు. అది నిజమేకానీ బండిమీద మీప్రక్కన కూర్చోడం నాకు సమంజసంకాదు, మారుతి శ్రీరామునితో ఒకడయ్యాడు కానీ ఎప్పడూ ఆయన ప్రక్కన కూర్చోలేదు. ఎప్పడూ అతను ఆయనముందు చేతులు కట్టుకు నిలబడ్డాడు అని ఆ మహార్ అన్నాడు. శ్రీమహారాజు దానికి సమ్మతించి, ఆఎద్దులను ఆబండి తోలేవాడిని అనుసరించ వలసిందిగా అన్నారు. అవి నిజంగా చాలాబాగా ప్రవర్తించి బండి తోలేవాడు లేకపోయినా కోరుకున్న స్ధలానికి బండిని తెచ్చాయి. శ్రీమహారాజు దిగి ప్రస్తుతం మందిరం నిలబడ్డ  స్ధలంలో మధ్యలో కూర్చున్నారు. ఈస్ధలం రెండు సర్వేనంబర్లలో ఉంది 43/45. శ్రీమహారాజు కూర్చున్న చోటుని మందిరనిర్మాణానికి కేంద్రంగా పరిగణించాలి. అలా చెయ్యాలంటే వాళ్ళు రెండు సర్వేనంబర్లనుండి స్ధలం ఉపయోగించాలి. వాళ్ళకి ఒక ఎకరం మాత్రమే ఇవ్వబడింది కానీ ఈవిధంగా కేంద్రంనిర్ణయించడం వల్ల, 11 గజాలస్ధలం వేరే స్ధలంనుండి మఠం నిర్మాణానికి ఆక్రమించబడింది. కలక్టరు నిర్మాణంప్రగతి చూసినతరువాత ఇంకా ఎక్కువ స్ధలం ఇస్తానని హామీ ఇచ్చినకారణంగా వీళ్ళు ఈసాహసం చేసారు. కానీ కొంతమంది తుంటరులు ఈవిషయాన్ని ప్రభుత్వానికి ఫిర్యాదు చేసారు. ఈ వార్తకి శ్రీమహారాజు భక్తులు కలతచెంది, జోషీ అనే ఆఫీసరు ఈ ఆక్రమణ విషయంలో విచారణకోసం వస్తున్నట్టు చెపుతారు. శ్రీమహారాజు నవ్వి, ఈఆక్రమణ కొరకు విధించిన జరిమానా రద్దు చేయబడుతుందని అన్నారు. అది నిజమయింది. జోషీ విచారణ పత్రాలు చూసిన పిదప శ్రీగజానన మహారాజు ట్రస్టుమీద వేసిన జరిమానా రద్దుచేస్తున్నట్టు ఉత్తర్వులు జారీచేసారు. ఈఉత్తర్వుల పత్రాలు అందినప్పడు హరిపాటిల్‌కు తనని మహార్‌ను కొట్టినప్పటి కధనం గుర్తువచ్చింది. అప్పడుకూడా శ్రీమహారాజు తనని రక్షిస్తానని వాగ్దానంచేసి, హరిపాటిల్‌ను నిర్భంధం కాకుండా కాపాడారు. ఇలా శ్రీమహారాజు అన్నదల్లా నిజమని నిరూపించబడింది.

ఇప్పుడు శ్రీమహారాజు కొత్తమఠానికి వచ్చిన తరువాత చేసిన చమత్కారాలను నేను వర్నిస్తాను:
గంగాభారతి అనే అతను మెహకర్ దగ్గర సావదాద్ అనే గ్రామంనుండి షేగాం వచ్చాడు. ఇతను కుష్టురోగంతో బాధపడుతున్నాడు. ఇతని శరీరంకుళ్ళి, రెండు కాళ్ళుకూడా చాలాపగిలి ఉన్నాయి. ఈరోగం అతని వేళ్ళచివర్లను పూర్తిగా తినేసింది. మరియు మొత్తం శరీరం అంతా ఎర్రగా మారి, అతనికి శరీరం అంతా దురదగా ఉంది. గంగాభారతి ఈబాధకు విసుగుచెంది, శ్రీమహారాజు గూర్చి విన్నతరువాత, షేగాం వచ్చాడు. ఈవ్యాధి అంటువ్యాధి కాబట్టి అతన్ని శ్రీమహారాజు దగ్గరకు భక్తులు వెళ్ళనివ్వటలేదు. దూరంనుండి శ్రీమహారాజు దర్శనం చేసుకోవలసిందని వాళ్ళు అతనికి సలహా ఇచ్చారు. ఈవిధయిన సలహా తరువాతకూడా, ఒకరోజు గంగాభారతి అవకాసం తీసుకొని, త్వరగా వెళ్ళి శ్రీమహారాజుకు నమస్కరించి, ఆయన పాదాలమీద తలఉంచి దర్శనం చేసుకున్నాడు. శ్రీమహారాజు అతని తలమీద పెద్దదెబ్బ కొట్టారు, దీనికి అతను తలఎత్తి చూసేసరికి మరల రెండుచెంపల మీద కొట్టారు. ఆతరువాత అతనిని కాళ్ళతో తన్ని, అతనిమీద ఉమ్ముతారు. శరీరంమీద పడిన ఆఉమ్మును గంగాభారతి ప్రసాదంగా భావించి, దాన్ని లేపనంగా శరీరం అంతా ఆఉమ్మును రాసుకున్నాడు. అది చూస్తున్న ఒక వ్యక్తి ఆవిధంగా ఉమ్మును అప్పటికేకుళ్ళిన ఆశరీరం మీద రాసుకున్నందుకు హేళన చేస్తాడు. సబ్బుతో ఆఉమ్మును కడుగుకొని, అటువంటి మూఢనమ్మకాల నుండి దూరంగా ఉండమని అతను సలహా ఇస్తాడు. అతను ఇంకా ఎంతవరకు వెళ్ళాడంటే, గంగాభారతి శ్రీగజానన మహారాజు వంటి పిచ్చివాని దగ్గరకు రావడంకంటే, మంచి ఔషధం తీసుకోడం మంచిది అని అంటాడు. నీవు అన్నది తప్పు అని గంగాభారతి నవ్వుతూ అన్నాడు. యోగులలో అశుభ్రమయినది ఏదీఉండదు. కస్తూరి ఎప్పుడూ చెడ్డవాసన ఇవ్వదు. నీకు ఉమ్ములాకనిపించినది నిజంగా కస్తూరివాసన ఇచ్చే ఒక ఔషధీయ లేపనం. నువ్వు అనుమానిస్తూఉంటే నాశరీరం ఒకసారి తాకి వాసన చూడు, నీకు ఏవిధమయిన ఉమ్ముతునక కూడా కనిపించదు. అది మొత్తం ఔషధమే. ఈఉమ్మును ఔషధంగా భావించడానికి నేను ఏమీ వెర్రివాడనుకాను. శ్రీమహారాజు గొప్పతనం నీకు తెలియదు. నామాట నిరూపించాలంటే మనం ఇద్దరం శ్రీమహారాజు స్నానంచేసే ఏచోటునుండి నేను మట్టితీసి నాశరీరానికి రాసుకుంటానో ఆస్థలానికి ఇద్దరం వెళదాం అని వాళ్ళు ఇద్దరూ ఆయన స్నానంచేసే స్థలానికి వెళ్ళారు. గంగాభారతి అక్కడ మట్టి తీసుకున్నాడు అది అతనిచేతిలో లేపనంగా మారింది. ఆ వెటకారి అదేపని చేసాడు కానీ అతని చేతిలో అది మట్టిగానే మిగిలింది. ఇది అతనని అసలు విషయంగ్రహించేలా చేసింది, దానితో అతను శ్రీమహారాజుకు లొంగిపోయాడు.

ఎవరుకూడా గంగాభారతిని శ్రీమహారాజు దగ్గరకు వెళ్ళనిచ్చేవారు కాదు. అందుకే అతను ఆయన దగ్గరనుండి దూరంగా కూర్చుని భజనలు పాడుతుండేవాడు. అతనికి మధురమైన స్వరంఉంది. మంచి గాయకుడుకూడా. ఇలా ఒక 15 రోజులు జరిగిన తరువాత ఒక అద్భుతం జరిగింది. అతని శరీరంమీద ఎర్రదనం మాయంఅయింది, చెవులకొనలు మామూలు రూపానికి వచ్చాయి, కాళ్ళమీద పగుళ్ళు పోయి శరీరంనుండి దుర్గంధం రావడం మాయంఅయింది. గంగాభారతి తీయని ధ్వనితో భజనలు పాడడం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇది అందరినీ సంతోషపరిచింది. గంగాభారతి భార్య అనసూయ తన తనయుడు సంతోషభారతితో తన భర్తను ఇంటికి వెనక్కి తీసుకు వెళ్ళడానికి షేగాం వచ్చింది. వాళ్ళు చేతులు కట్టుకుని, మీజబ్బు శ్రీమహారాజు దయవల్ల నయమయింది, కాబట్టి మాతో ఇంటికి వెళ్ళడానికి

ఆయన నుండి అనుమతి అర్ధించమని అన్నారు. దయచేసి నన్ను ప్రార్ధించకండి. నేను ఎంతమాత్రం ఇక మీకు చెందినవాడినికాను. శ్రీమహారాజు నన్ను చెంపమీద కొట్టి, నేను వేసుకున్న కాషాయ వస్త్రాలను కించపరచ కూడదని నన్ను స్పృహలోకి తెచ్చారు. నాకళ్ళు ఇప్పుడు తెరుచుకున్నాయి, అందుచే నేను ఈసంసారిక జీవనంనుండి దూరంగా ఉండదలచాను. సంతోషభారతి నీవు వినయంగాఉంటూ తల్లిసేవ చెయ్యి. ఇకమీరు ఇంటికి వెళితేమంచిది. తల్లిసేవ చేయడానికి పుండలీకుని నడవడి అనుసరించు. అదినీకు వాసుదేవుని ఆశీర్వాదాలు తెస్తుంది. నేను తిరిగి సావదాద్ వస్తే ఆవ్యాధి తిరిగి నన్ను పట్టుకుంటుంది. కావున నన్ను బలవంతం పెట్టకండి. ఇంతవరకు నేను మీకు సంబంధితుడను, ఇకనుండి నేను భగవంతునికి అర్పించుకుంటున్నాను. ఈవిధమయిన నా ఆలోచన సరళిలో మార్పు శ్రీమహారాజు దయవల్ల వచ్చింది. దయచేసి నన్ను ఇంకఏమాత్రం మోహించకండి అని గంగాభారతి జవాబు చెప్పాడు. ఇలా అంటూ వాళ్ళని సావదాద్ వెనక్కి పంపి, తను షేగాంలో ఉండిపోయాడు. రోజూ సాయంత్రం, శ్రీమహారాజు ముందుకూర్చుని, భజనలు పాడేవాడు. ఇవి అందరినీ ఆహ్లాదపరిచేవి. అతను ఆ జబ్బునుండి పూర్తిగా నయమయి, శ్రీమహారాజు ఆజ్ఞానుసారం మల్కాపూరు వెళ్ళాడు.

ఒకసారి పుష్యమాసంలో జాంసింగ్ షేగాం వచ్చి శ్రీమహారాజును తనతో తనగ్రామం రమ్మని అర్ధిస్తాడు. తను ఇదివరకు ఇలానే అర్ధిస్తే మరొకసారి రమ్మని అన్నమాట శ్రీమహారాజుకు గుర్తు చేసాడు. అందుకని అతను శ్రీమహారాజును ఇప్పుడు ముండగాం తీసుకు వెళ్ళేందుకు వచ్చాడు. శ్రీమహారాజు అతనితో వెళ్ళారు. చాలామంది ప్రజలు ముండగాం చేరి ఆయన దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జాంసింగ్ ఒక గొప్పవిందు ఏర్పాటు చేసాడు. ముండగాం రెండో పైఠాన్‌గా అయింది. షేగాంలో శ్రీగజానన మహారాజు ఎలాగనో పైఠాన్‌లో యోగి ఏకనాథ్ అలానే. చాలా మంది పాటల గుంపులు, దేవుని పొగుడుతూ పాడేందుకు అక్కడికి చేరాయి. వంటవాళ్ళు పెద్దఎత్తున వంటకాలు తయారు చెయ్యడం ప్రారంభించారు. అవి సగంలో ఉండగా, జాంసింగ్ ఈరోజు చతుర్ధశి, సహజంగా ఇది ఖాళీగా ఉండే తిధి(విశేషమయిన పనులు చెయ్యరు) కాబట్టి ప్రజలకోసం విందు రేపు పౌర్ణిమ నాడు ఏర్పాటు చేస్తే మంచిది అని శ్రీమహారాజు జాంసింగ్‌తో అన్నారు. వంటకాలు అన్నీ తయారయ్యాయి, మరియు అతిధులు అందరూకూడా ప్రసాదానికి వచ్చారు అని జాంసింగ్ అప్పుడు ఆయనతో అన్నాడు. నీదృష్టిలో నీవు అంటున్నది నిజమే కానీ భగవంతునికి అది అంగీకారంకాదు. జాంసిగ్ ఈ వంటకాలు వృధాకావలసిందే, మీసంసారికులంతా ఎప్పుడూ కార్యక్రమాలు మీఇష్ట ప్రకారమే అవ్వాలనుకుంటారు, కానీ అదిసాధ్యంకాదు అని శ్రీమహారాజు జవాబు చెప్పారు. అయినాసరే ప్రజలు భోజనంకోసం పంక్తులలో కూర్చున్నారు. ఒక్కసారిగా మేఘాలు గుమిగూడి, ఉరుములతో పెద్దగా వానపడింది. మెరుపులు, ఉరుములు, దుమారంతో చెట్లు పెకళించబడ్డాయి. ఈకుండపోతతో కొద్ది సేపట్లోనే వంటకాలతోసహా అంతటా నీరు నిండింది. మొత్తంవంట అంతా వృధాఅయింది. అప్పుడు ఓమాహారాజ్ ప్రజలంతా ఈవానతో చాలానిరాశ చెందారు. కనీసం ఇంక రేపు ఈవిధంగా కాకుండా ఉండాలి. ఇది వాన పడడానికి వానాకాలం కూడాకాదు. చూస్తూఉంటే ఒక్క మనతయారీని నాశనం చేసేందుకే వచ్చినట్టు కనిపిస్తోంది. ఇటువంటి అకాల వర్షాలు పంటలను పాడుచేస్తాయి, మరియు ప్రజలు ఇదేనా జాంసింగ్ పుణ్యఫలం అని నన్ను హేళన చేస్తారు అని జాంసింగ్ శ్రీమహారాజుతో అన్నాడు. దానికి మరుసటి రోజు ఈవిధంగా అవదు అని శ్రీమహారాజు ఆశ్వాసన ఇస్తూ ఒక్కసారి ఆయన

మామూలుగా తలఎత్తి ఆమేఘాల వైపు చూసారు. ఒక్కక్షణంలో ఆ మేఘాలన్నీ మాయంఅయి చక్కటి సూర్యకాంతి బయటకు వచ్చింది. శ్రీగజానన్ మహారాజు మనఃశక్తి అటువంటిది. మరుసటిరోజు జాంసింగ్ భండారా చేసి ఆగ్రామ ప్రజలందరికీ భోజనాలు పెట్టాడు. ఇప్పటికీ ఈవిధంగా భోజనసమారంభం ఆరోజున ముండగాంలో జరుగుతోంది. జాంసింగ్ మొత్తం తన యావదాస్థిని శ్రీమహారాజు పాదాలకు సమర్పించాడు.

శ్రీమహారాజు యొక్క ఈయాత్రతో ముండగాంలో అనేకమంది ప్రజలు ఆయన శిష్యులు అయ్యారు. వీళ్ళలో పుండళీక భోకరే అనే యువకుడు ఉన్నాడు. ఈతను ఉకిర్డా అనే కుంభి కులానికి చెందిన వ్యక్తికి ఏకైక కుమారుడు. బెరారులో ఎవరయినా పిల్లలు బ్రతకరని సందేహం ఉంటే ఈవిధంగా వాళ్ళకి ఉకిర్డా అనిపేరు పెట్టడం రివాజు. ఇదేవిధంగా తెలంగాణాలో పెంటయ్య, మహారాష్ట్రలో కెరుపుంజా అనేపేర్లు పిల్లలు బ్రతకడానికి ఇచ్చేవారు. భక్తులు క్రమంతప్పకుండా ఎలాఅయితే పంఢరపూరు, దెహు, మరియు అళందీ వెళతారో, ఈ పుండలీకుడు క్రమతప్పకుండా ప్రతీ బహుళ ఏకాదశి నాడు షేగాం సందర్శించేవాడు. ఈవిధంగా ప్రతీనెలా శ్రీమహారాజు దర్శనంకోసం షేగాం వెళ్ళడం పుండలీకుడికి కార్యక్రమం. ఒకసారి బెరారులో ప్లేగు వ్యాపించింది, ప్రజలంతా ఇళ్ళు వదలి గ్రామానికి, ఊరుకి దూరంగా బహిరంగ స్థలాలలో నివశించడం మొదలు పెట్టారు. ఈ వ్యాధిలో మొదట రోగికి వణుకు ప్రారంభం అవుతుంది, తరువాత జ్వరం వస్తుంది. కళ్ళు రక్తంలా ఎర్రబడి శరీరంలో ఏదోఒక కీళ్ళదగ్గర ఒకగడ్డలా వస్తుంది. అప్పుడు ఆరోగి చలనం కోల్పోయి మరణిస్తాడు. గతంలో ఎప్పుడూ ఇటువంటి వ్యాధి భారతదేశంలో చూడలేదు. ఇది యూరోప్‌లో బాగా విజృభించి ఉంది. అక్కడనుండి భారతదేశం వచ్చి దేశంఅంతా వ్యాపించింది. ఇది ప్రజలని తమ ఇళ్ళువదలి బహిరంగ స్థలాలో తమనితాము రక్షించుకుని నివశించేలా చేసింది. ఈ మహామ్మారి ముండగాం కూడా వచ్చింది. ఆరోజు బహుళ ఏకాదశి, పుండలీకుడు తన నియమయిన కార్యక్రమం ప్రకారం షేగాం వెళ్ళలి. అతనికి కొద్దిగా జ్వరంలా అనిపించిది, అయినాసరే తన తండ్రితో షేగాంకోసం బయలుదేరాడు. ఒక 10 మైళ్ళు నడిచినతరువాత బాగా జ్వరంతో వేడిఎక్కి ఒక్కఅడుగు కూడా ఇక ముందుకు వెయ్యలేక పోతున్నాడు. ఒకగడ్డకూడా చంకలో లేచింది. పూర్తిగా అలసిపోయినట్టు అనిపించింది. అతని పరిస్థితిచూసి తండ్రి ఆదుర్దాగా అతని ఆరోగ్యం ఎలాఉందని అడిగాడు. బాగా ఎక్కువ జ్వరంగా ఉందనీ, చంకలో గడ్డలేచిందని, తీవ్రమయిన నీరసంగా ఉందనీ పుండలీకుడు అన్నాడు.


పుండలీకుడు చేతులు కట్టుకుని ఓగజాననా నాక్రమం తప్పకుండా బహుళ ఏకాదశి నాడు మీవద్దకు వచ్చే కార్యక్రమానికి అంతరాయం రాకుండా దయచేసి చూడండి. నన్ను ఈరోజు మీపాదాల దగ్గరకు చేరనియ్యండి. ఒకసారి షేగాం చేరినతరువాత మరణించినా నేను ఏమీఅనుకోను. దయచేసి నేను షేగాం చేరేంతవరకూ నన్ను ఈప్లేగు అనే శతృవునుండి రక్షించండి. మంచి ఆరోగ్యం ఉంటేనే పుణ్యక్షేత్ర దర్శనం వీలవుతుంది అని అన్నాడు. పుండలీకుని ఈపరిస్థితి చూసి, అతని తండ్రి చింతితుడై కళ్ళనుండి నీళ్ళు వచ్చాయి. తన ఏకైక కుమారుని ఈ వినాశనం నుండి కాపాడమని భగవంతుడిని ప్రార్థించాడు. ఒక ఎడ్లబండి ప్రయాణానికి తీసుకుందామని, పుండలీకునితో అతను

అన్నాడు. దానికి పుండలీకుడు...వద్దు నేను షేగాం నడకమీదనే వెళ్ళాలి, నేను నెమ్మదిగా నడిచి ఎలాగయినా షేగాం చేరాతాను. ఒకవేళ దారిలో చనిపోతే కనుక నాశరీరం షేగాం మోసుకు వెళ్ళండి, చింతించకండి అన్నాడు. అలా అంటూ నెమ్మదిగా నడుచుకుంటూ అతి కష్టంమీద షేగాంచేరాడు. అతను శ్రీమహారాజును చూసి పాదాలకు నమస్కరించాడు. శ్రీమహారాజు పుండలీకుని చూసి, తన చంకక్రింద నొక్కుకుని, పుండలీకా నీప్రమాదం తప్పింది కావున అసలు చింతించకు అని అన్నారు. అలా శ్రీమహారాజు అనగానే పుండలీకుడి చంకక్రింద గడ్డ అకస్మాత్తుగా అదృశ్యం అయింది. కానీ అతనికి కొంత నీరసంగా అనిపించింది. పుండలీకుని తల్లి సమర్పించిన నైవేద్యం రెండు ముద్దలు శ్రీమహారాజు తినేసరికి అదికూడా మాయంఅయింది. పుండలీకుడు మామూలుగా ఉన్నట్టు అనుభూతి పొందాడు. ఇదంతా గురుభక్తి ఫలితం, మరియు నమ్మకం లేనివాళ్ళు గమనించదగ్గ విషయం. సరిఅయిన గురువుమీద భక్తి ఎప్పటికీ వృధాకాదు అని ఇద తెలియచేస్తోంది. నిజమయిన గురువు ఇంట్లో కామధేనువు ఉండి మనకోరికలన్నీ తీర్చినట్టు. పుండలీకుడు తన కార్యక్రమంలోని పనులు పూర్తి చేసుకుని ముండగాం తిరిగి వచ్చాడు. మీరు ఈ చరిత్ర చదివితే మీకు వచ్చే ప్రమాదాలన్నీ తొలుగుతాయి. ఇది ఒక గొప్పయోగి జీవిత చరిత్రే కానీ ఏదో ఊహించిన కథకాదు. ఈ పుస్తకంలో వివరించినవి అన్నీ నిజంగా జరిగిన విషయాలు. ఈయోగి యొక్క కథలపై ఎవరూ అపనమ్మకం చూపరాదు.

దాస్‌గణు రచించిన ఈ గజానన్ విజయ గ్రంథం అందరికీ సుఖాలు తెచ్చుగాక. ఈ విధంగా దాస్‌గణు ప్రార్థిస్తున్నాడు. అందరికీ శుభంకలుగుగాక.
హర మరియు హరి కి నానమస్కారములు.

"శుభం భవతు"

13. అధ్యాయము సంపూర్ణము.



నర్మదే మంగళే దేవి

## 14. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! కౌశల్యతనయా రామా ఓ రఘుకులంలోని రత్నమా ఓ సీతాపతే. మీ ఈ పిల్లవాని మీద దయఉంచండి. మీరు త్రతికను ఉద్ధరించి రాతి రూపంలో ఉన్న అహల్యకు జీవితం ఒసగేరు. శబరి దగ్గరకు వెళ్ళి ఆమెకోరిక నెరవేర్చారు. ఓ దశరథ తనయా మీరు మీభక్తుని రక్షించేందుకు సింహాసనం త్యజించారు మరియు వానరులు మీదయవల్ల శక్తి పొందారు. ఓ రావణసంహారా మీపేరు మాత్రంతోటే రాళ్ళు నీటిలో తేలాయి. మీరే మీభక్తుడయిన విభీషణునిని సింహాసనం పైన కూర్చుండబెట్టారు. మీకు ఎవరయితే సమర్పించుకున్నారో వాళ్ళు దరిద్రంనుండి, దుఖంనుండి, ఉపద్రవాలనుండి ముక్తి పొందారు. అది గుర్తుఉంచుకొని ఈ దాస్‌గణును ఆదుకోండి. తల్లి నుండి పిల్ల దూరంగా ఎలా వెళ్ళ గలదు ? మీరే నా తల్లి తండ్రి మరియు గురువు. మీరు భక్తులకోరికలు నెరవేర్చే కల్పతరువులు. ఓ రామా మీరు జీవితమనే సముద్రంలో తేలుతున్న ఓడ.

"బండుతత్యా" అనే బ్రాహ్మణుడు మెహకరులో ఉండేవాడు. అతను చాలా పుణ్యాత్ముడు, ఉదార హృదయుడు. సంసారిక జీవితంలో అనేక వినాశకాలు ఎదురు వస్తూఉంటాయి, అయినా ఇతను ఈ జీవితానికి, దాని సుఖాలకి ఉన్న సంబంధం విడవలేదు. చాలామంది అతిథులు ఈ బండుతత్యా దగ్గరకు వచ్చేవారు. వారి అవసరాలు తనే స్వయంగా చూసేవాడు. ఇదిఇలా చాలాకాలం జరిగింది. అతను ధనంఅంతా ఖర్చుపెట్టాడు. తనఇల్లు తాకట్టు పెట్టి వడ్డీలకు డబ్బుఇచ్చే వాళ్ళ దగ్గరనుండి కూడా ధనం అప్పుగా తెచ్చాడు. ఈ పెరుగుతున్న అప్పులవల్ల అతను మనుషుల ఎదుట పడడానికి సిగ్గుపడ్డాడు. ఇంటిలో ఉన్న వస్తువులు, వంటసామాగ్రి కూడా అమ్మేసాడు. ఇంక ఏమీ మిగలలేదు. ఇతను పూర్తిగా బీదవాడయ్యాడు. అప్పులవాళ్ళు తమధనం కోసం ఇతని వెనక పడ్డారు. రెండుపూటలా కనీసం తిండికూడా సమకూర్చలేక భార్యా పిల్లల అవమానం ఇతను ఎదుర్కోవలసి వచ్చింది. ఈవిధంగా పూర్తిగా గౌరవం పోయినందువల్ల ఎవరూ డబ్బు అప్పు ఇవ్వడంలేదు. ఇతను జీవితంమీద విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకుందుకు ఆలోచించడం ప్రారంభించాడు. ధనంలేకుండా ఈ ప్రపంచంలో ఎవరికీ విలువలేదు, మరియు ఇల్లే దుఖాలతోనిండిన స్థలం అవుతుంది. ఇది ప్రాపంచిక పద్ధతి. నూతిలోకి దూకితే ఎవరయినా చూసి తనని బయటకు తీస్తారు, అటువంటి పరిస్థితులలో చావుదొరకదు పైగా ఆత్మహత్యా ప్రయత్నంకారణంగా కోర్టువిచారణ ఎదుర్కోవలసి వస్తుంది అని అతను ఆలోచించాడు. అందుకని అతను హిమాలయాలకు వెళ్ళి ఆత్మహత్య చేసుకుంటే ఆత్మహత్య చేసుకున్న పాపంనుండి కూడా విముక్తి కలుగుతుందని నిశ్చయించు కున్నాడు. ఆవిధంగా ఆలోచిస్తూ చివరికి ఒకజీర్ణవస్త్రంతో తనని ఎవరూ గుర్తుపట్టలేకుండా శరీరం అంతా విభూదిరాసుకుని అతను ఇల్లు వదిలిపెట్టాడు. గౌరవనీయ కుటుంబంలో వారు బహిరంగంగా నిరశించబడడానికి భయపడతారు అనేది బాగా ఎరిగిన సత్యం. అతను తన మనసులో......

**ఓ భగవంతుడా నామీద ఎందుకు ఇంత అసంతుష్టిగా ఉన్నారు ? మీమీద పూర్తి నమ్మకంతో జీవించాను, మరియు మీదయతో బికారులు కూడా ధనవంతులవుతారని పురాణాలు చెపుతున్నాయి. కానీ నా అనుభవం అది తప్పని నిరూపిస్తోంది, మరియు కవులు మిమ్మల్ని పేదవాని పెన్నిధి అని చేసిన వర్ణన తప్పు అనుకునేలా నన్ను ఆలోచించేట్టు చేస్తోంది. ఓశ్రీహరి నేను ఇకఇప్పుడు నాజీవితం అంతం చెయ్యబోతున్నాను. మిమ్మల్నే నాచావుకి నిందిస్తారు, కనుక ఈవిధమయిన నిందలనుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి అని మిమ్మల్ని అర్థిస్తున్నాను అని బండుతత్యా అనుకున్నాడు. అలా తనలోతాను అనుకుంటూ టిక్కెట్టు కొనడంకోసం బండుతత్యా రైల్వే ఆఫీసుకు వెళ్ళాడు.**

**ఒకబ్రాహ్మడు అతన్ని చేరి............** హరిద్వారు కొరకు టిక్కెట్టుకొనకు. మొదట వెళ్ళి యోగి దర్శనం చేసుకుని తరువాత హరిద్వారు వెళ్ళు. గజానన్ మహారాజు అనే గొప్పయోగి షేగాంలో ఉన్నారు. వెళ్ళి ముందు ఆయనని కలువు. క్షణిక విరక్తివల్ల ఇటువంటి అర్థంలేని అడుగు వెయ్యకు. యోగుల దర్శనం ఎప్పటికీ వృధాకాదని తెలుసుకో అని అన్నాడు. బండుతత్యా దీనికి కలవరపడ్డాడు, బ్రాహ్మడు తనని గుర్తుపట్టినట్టు ఉన్నాడని అతనికి అనుమానం వచ్చింది. కానీ అతనిని ఎవరూ, ఏమిటి అని అడగడానికి సిగ్గు అనిపించింది. ఆయన ఎవరో అతనికి తెలియదుకూడా. కానీ షేగాం వెళ్ళి శ్రీగజానన్ మహారాజుకు నమస్కరించేందుకు అతను నిశ్చయించుకున్నాడు. అతను అక్కడికిచేరి శ్రీమహారాజుకు వంగి నమస్కరించినప్పుడు, మహారాజు నవ్వి...బండుతత్యా ఆత్మహత్య చేసుకోడం కోసం హిమాలయాలకు ఎందుకు వెళుతున్నావు ? ఓకుర్రవాడా ఎవరూ స్వయంగా జీవితంఅంతం చేసుకోకూడదు. ఆశ వదులుకోకు, మరియు కోరుకున్నవి పొందడానికి ప్రయత్నాలుమానకు. సంసారిక జీవితంలోని వినాశకాలవల్ల నువ్వు ఇప్పుడు ఆత్మహత్య చేసుకుంటే ఈజన్మలో అనుభవించవలసిన బాధలు ఈ ఆత్మహత్యవల్ల నువ్వు ఎగవేస్తే అవి అనుభవించడానికి తిరిగి జన్మించవలసి వస్తుంది. ఇప్పుడు నీజీవితం ఆగంగలో అంతం చేసుకుందుకు హిమాలయాలకు వెళ్ళకు. దాని బదులు వెంటనే ఇంటికి వెళ్ళు. నిన్ను రైల్వేస్టేషనులో కలిసిన బ్రాహ్మణున్ని గుర్తుపట్టావా ? ఇక్కడ ఇంకఉండకుండా ఇంటికి వెళ్ళు. మీఇంటిలో తోటలో ఒకపాత మసోబా విగ్రహంఉంది. అక్కడికి అర్ధరాత్రి ఒంటరిగా వెళ్ళి, మసోబా విగ్రహానికి తూర్పుగాఉన్న బబుల్ చెట్టుదగ్గర 3అడుగులు లోతువరకు త్రవ్వు. నీకు కొంతధనం దొరుకుతుంది. అందులోంచి కొంత నీ అప్పులవాళ్ళకి ఇచ్చి మిగిలినది నువ్వు ఉంచుకో. నీ భార్య పిల్లలను విడిచిపోకు, ఈ పనికిరాని త్యాగాలని వదులు అని అన్నారు.

ఇదివిని ఆ బండుతత్యా బ్రాహ్మడు తన స్వగ్రామం అయిన ఖేరడా తిరిగి వచ్చి, శ్రీమహారాజు సలహాప్రకారం ఆ బబుల్చెట్టు దగ్గర అర్ధరాత్రి తవ్వడం మొదలుపెడతాడు. అతను 3అడుగులు తవ్వేసరికి, మూతకట్టి ఉన్న ఒకరాగిపాత్ర అందులో కనిపించింది. అది విప్పి తీస్తే అందలో 400 బంగారు నాణాలు(మోహరలు) అతను చూసాడు. అది పైకితీసి సంతోషంతో జైగజానన్ జైగజానన్ అని నాట్యంచెయ్యడం మొదలు పెట్టాడు. అప్పుడు అతను తనఅప్పు తీర్చి తాకట్టు పెట్టిన తోట, వాడ తిరిగి పొందాడు. శ్రీగజానన్ మహారాజు దయవల్ల తన పరిస్థితులు సరిగా అయి తిరిగి సంతోషవంతుడు అయ్యాడు. చనిపోయేముందు సమయానికి అమృతందొరికినట్టు, మునిగిపోయేముందు రక్షించడానికి వచ్చిననావలాగా ఉంది బండుతత్యా పరిస్థితి మరియు అతనికి చెడ్డరోజులు వెళ్ళిపోయాయి. అప్పుడు అతను షేగాం వచ్చి చాలాధనం

సంఘసేవకు ఖర్చుపెట్టాడు. శ్రీమహారాజుకు నమస్కరించాడు. నాముందు ఎందుకు వంగుతావు ? దానిబదులు ఎవరయితే నీకు ఈసంపద ఇచ్చారో ఆయన ముందు వంగు. ధనం విచక్షణతో ఖర్చుపెట్టాలన్న పాఠంనేర్చుకో. అతికనికరం పనికిరాదు, నీమంచి రోజులలోనే ప్రజలు నీదగ్గరకు వస్తారు, కానీ భగవంతుడు అయిన నారాయణుడు ఎల్లప్పుడూ, చెడుకాలంలోకూడా నీతో ఉంటాడు. ఎప్పుడూ ఆయనను ప్రార్థిస్తూ ఉండు. ఆయన నిన్ను నిర్లక్ష్యంచెయ్యరు అని శ్రీమహారాజు అన్నారు. ఈ సలహా విన్న బండుతత్యా మరోసారి శ్రీమహారాజు పాదాలకు నమస్కరించి సంతోషంతో తన గ్రామానికి తిరిగి వచ్చాడు.

ఒకసారి సోమవారం అమావాస్య (సోమావతి అనబడే రోజు) అయిన ఒక శుభసమయం వచ్చింది. ఈరోజు మహాత్యాన్ని పురాణాలు చాలా వివరంగా చెప్పాయి. ఈరోజున ప్రతివాళ్ళు తప్పక పుణ్యనది నర్మదలో స్నానం చెయ్యాలని చెప్పబడింది. కావున షేగాంప్రజలు ఈసోమావతికి నర్మదానదికి వెళ్ళాలని విచారించారు. వీళ్ళలో మార్తాండపాటిల్, బనకటలాల్, మారుతి, చంద్రబాను మరియు భజరంగలాల్ ఉన్నారు. వీళ్ళు ఓంకారేశ్వరు వెళ్ళేందుకు నిశ్చయిస్తారు. శ్రీమహారాజుకూడా తమతో ఈ నర్మదాస్నానానికి వస్తే బాగుంటుందని బనకటలాల్ ఆలోచించాడు. కావున ఈనలుగురూ శ్రీమహారాజు దగ్గరకు చేరి తమతో ఓంకారేశ్వరు రావలసిందిగా అర్ధించారు. మీరు ఉపస్థితులయితే అన్ని వికల్పాలనుండి మేము రక్షించబడతాము అని ఆయనతో అంటారు. పదేపదే శ్రీమహారాజును తమ అర్ధింపు అంగీకరించి మన్నించమని వీళ్ళు అన్నారు. అప్పుడు.... పవిత్రమయిన నర్మద నాతోనే ఉంది కాబట్టి మరలనేను తన దగ్గరకి వెళ్ళిఇబ్బంది పెట్టనవసరంలేదు. నేను ఇక్కడే నర్మదాస్నానం చేస్తాను. కానీ మీరందరూ ఓంకారేశ్వరు వెళ్ళండి. మంధాత అనే ధైర్యశాలి అయిన గొప్పరాజు పూర్వకాలంలో ఆ ప్రదేశాన్ని పాలించాడు. ఓంకారేశ్వరులోనే శ్రీశంకరాచార్యుడు మొదట సన్యాసానికి మొక్కు పెట్టుకున్నాడు. తరువాత అక్కడనుండి ఆయన ప్రజలను ఈ ప్రాపంచిక బంధనాలనుండి విముక్తి చెయ్యడానికి పూనుకున్నాడు. కావున మీరు అక్కడికి వెళ్ళి నర్మదను కలుసుకోండి, నన్ను మీతోపాటు రమ్మని బలవంతం చెయ్యకండి. ఇక ఇప్పుడు నాకు ఇటువంటి కార్యాలు చెయ్యనవసరంలేదు అని శ్రీమహరాజు వాళ్ళతో అన్నారో. కానీ వాళ్ళు ఆయన మాట వినకుండా, ఆయన కాళ్ళు గట్టిగా పట్టుకుని మరొకసారి అర్ధిస్తారు. మీరు చూస్తూఉంటే దొంగభక్తులులా ఉన్నారు. ఇక్కడ నాతిలో నీళ్ళలో నర్మదఉంది. నేను తనని ఇక్కడ వదలి ఓంకారేశ్వరు వెళితే నాప్రియమయిన నర్మదకు కోపంవస్తుంది. కాబట్టి మీమంచికోసం నన్ను ఇక్కడనే వదిలేయమని మీకు సలహాఇస్తున్నాను, నన్ను నమ్మండి అది మీమంచికోసమే అని శ్రీమహారాజు అన్నారు. కాని మారుతి మరియు చంద్రబానులు ఆయన లేకుండా వెళ్ళము అన్నారు. దానికి తనువాళ్ళతో వెళ్ళడంవల్ల ఏదయినా చెడుజరిగితే తనని నిందించవద్దని శ్రీమహారాజు వాళ్ళను హెచ్చరించారు.

శ్రీమహారాజుతో వాళ్ళంతా ఓంకారేశ్వరు వచ్చారు. చాలామంది ప్రజలు ఆ పుణ్యపర్వం అయిన సోమావతికి అక్కడగుమిగూడారు. ఆడ, మగ అంతా నదీతీరానికి రెండుప్రక్కలా ఆక్రమించి ఉన్నారు. కొంతమంది పవిత్రస్నానం చేస్తున్నారు, కొంతమంది పవిత్ర మంత్రోఛ్ఛారణ చేస్తున్నారు మరి కొంతమంది చేతులలో పువ్వులు తీసుకొని మందిరంలోకి వెళుతున్నారు. చాలామంది మిఠాయిలు తింటూ కనిపించారు. భజన గుంపులు చాలా కొల్లలుగా వస్తున్నాయి. ఆ పవిత్రసమయంలో శ్రీఓంకారేశ్వరుకు అభిషేకం చేస్తున్న భక్తులతో మందిరం నిండిఉంది. అటువంటి ప్రశాంతస్థలం అయిన ఓంకారేశ్వరులో పవిత్ర నర్మదాతటాకం ఒడ్డుమీద పద్మాసనముద్రలో శ్రీమహారాజు కూర్చున్నారు. ఆయన నలుగురు భక్తులు ఓంకారేశ్వరుని దర్శనం చేసుకుని శ్రీమహారాజు దగ్గరకు వెనక్కి వచ్చారు. చాలా ఎక్కువ వాహనాలు రోడ్డుమీద ఉండడంవల్ల, రోడ్డుదారిన వెనక్కి వెళ్ళడం క్షేమంకాదనీ, అంతేకాక తమ ఎడ్లుకూడా అంతభరోసా ఉంచదగినవి కావని వాళ్ళుసూచించారు. కావున చిన్నపడవలో ఆనదిలో వెనక్కి వెళితేమంచిదని వాళ్ళు కోరారు. శ్రీమహారాజు ఏవిధమయిన అభిప్రాయం ఇవ్వకుండా వాళ్ళు ఎలా చెయ్యాలనుకుంటే అలా చెయ్యమని అన్నారు. అలా అని శ్రీమహారాజు వాళ్ళతో పడవలో కూర్చున్నారు. నదిలో ఖేదార్‌ఘాట్‌కు తిరుగు ప్రయాణం ప్రారంభమయింది. దారిలో ఆపడవ ఒకరాయిని కొట్టుకుని పడవ క్రిందిభాగంలో ఒకచెక్క నీళ్ళలో కొట్టుకుపోయింది. నీళ్ళు పడవలోనికి దూసుకు రావడం మొదలు పెట్టాయి. ఇది చూసి పడవ నడిపేవాడు వాళ్ళజీవితాలు రక్షించేందుకు నదిలోకి దూకుతాడు. కానీ శ్రీమహారాజు ప్రశాంతంగా కూర్చుని గణ గణ గణాత బోతే అని నిర్విరామంగా భజించడం మొదలు పెట్టారు. మారుతి, భజరంగ్, మార్తాండ్ మరియు బనకటలాల్ భయపడి వాళ్ళ గుండెలు భయంతో బిగుసు కోవడం మొదలు పెట్టాయి. వాళ్ళు చేతులు కట్టుకుని ఓకరుణా హృదయుడైన మహారాజ్ షేగాంలో మీమాట అలక్ష్యం చేసినందుకు మేము సిగ్గు పడుతున్నాం, దానిఫలితంగానే నర్మద మమ్మల్ని ముంచి శిక్షిస్తోంది. ఓ స్వామీ ఇక నుండి మేము మీయొక్క ప్రతిమాట వేదవాక్కులా అనుకరిస్తాము. కావున ఈ ప్రమాదంనుండి మమ్మల్ని కాపాడి క్షేమంగా షేగాం తీసుకు వెళ్ళండి అన్నారు.

వాళ్ళు అలా ప్రార్ధిస్తూండగానే అప్పటికే సగంపడవ నీళ్ళలోకి పోయింది. దానిని చూస్తున్న వాళ్ళు, ఈ ఐదుగురూ త్వరలో మునిగి పోతారు అని అంటున్నారు. కలవరపడకండి ఈ పవిత్ర నర్మద మీకు హానిచేయదు అని అప్పుడు శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ నర్మదని పొగుడుతూ శ్రీమహారాజు ఇలా వర్ణించడం మొదలు పెట్టారు......... ప్రతిచెడునూ నాశనంచేసే ఓ పవిత్రమైన నర్మదాదేవీ మీదయతో వీళ్ళతప్పును క్షమించు అని ఆయన ప్రార్ధిస్తూండగానే పడవలోనుండి నీళ్ళు బయటకు వెళ్ళిపోయాయి, నర్మద తన చేతితో పడవక్రింద కన్నాన్ని మూసివేసింది. పడవ మామూలుగా ఇదివరకటిలాగా నదిలో పైకితేలింది. దానితో పాటు నర్మదకూడా మనుష్యరూపంలో కనిపించింది. ఆమె ఒక మత్స్యకన్య రూపంలో రింగుల జుత్తుతో నడుంవరకు తడిగా ఉంది. పడవ ఒడ్డుకు చేరింది. అందరూ పడవ క్రిందిభాగం చూసి, ఓదేవీ మీరు మమ్మల్ని రక్షించారు. దయచేసి మీరు ఎవరో మాకు చెప్పండి. దయచేసి ఈ తడిబట్టలు మార్చుకోండి. మాదగ్గర మీకుఇచ్చేందుకు పొడిబట్టలు ఉన్నాయి అన్నారు. నేను ఓంకార్ అనే చేపలు పట్టేవాని కుమార్తెను, నాపేరు నర్మద, నాకు ఇలా తడిబట్టలలో ఉండడం అలవాటు, నేను ఎప్పుడూ తడిగానే ఉంటాను, నారూపమే నీళ్ళు అని పవిత్రమైన నర్మద అంది. అలా అంటూ

శ్రీమహారాజుకు నమస్కరించి, ఆకాశంలో మెరుపులా అకస్మాత్తుగా అదృశ్యం అయింది. ఇదంతా చూసిన ఈ నలుగురూ స్వయంగా నర్మద ఆయన దర్శనానికి వచ్చినందుకు శ్రీమహారాజు ఆధిక్యానికి పరవసులయ్యారు.

అయినాసరే బనకట్ శ్రీమహారాజును అ స్త్రీ ఎవరో తమకు చెప్పవలసిందిగా అడిగాడు. నువ్వు అడుగుతున్నది నర్మద నీకు ఇదివరకే చెప్పింది. ఓంకార్ మశ్చ్యకారుడు ఈ ఓంకారేశ్వరుడు, నాస్వరూపం నీళ్ళు అని ఆమెఅంది, అంటే తనే స్వయంగా నర్మద. మనసులో ఏవిధమయిన సంకోచం పెట్టుకోకు, ఆమె ఎప్పుడూ కష్టంలోఉన్న తన భక్తులకు చేయూతనిస్తుంది. కావున గట్టిగా ఆమెకు జేజేలు చేస్తూ ఎప్పుడూ మమ్మల్ని ప్రమాదస్థితుల నుండి కాపాడమని ప్రార్ధించండి అని శ్రీమహారాజు వాళ్ళతో అన్నారు. ఇది విన్న బనకటలాల్ మరియు మిగిలిన ముగ్గురూ పదేపదే శ్రీమహారాజుకు మొక్కారు. వాళ్ళు క్షేమంగా షేగాం చేరి ఈ వృత్తాంతాన్ని సంతోషంగా అక్కడి ప్రజలకు చెప్పారు.

సదాశివ రంగనాథ్ వానవలె తన స్నేహితునితో ఒకసారి, శ్రీగజానన్ మహారాజు దర్శనానికి షేగాం వచ్చాడు. తాత్యా ముద్దుపేరుగల ఈ సదాశివ, మాల్వాలో అనేకమంది అనుచరులున్న, యోగవిద్యలో ప్రావీణ్యతగల, చిత్రకూట్ వాసిఅయిన శ్రీమాధవనాథ్ మహరాజు శిష్యుడు. సదాశివ్ శ్రీగజానన్ మహారాజు దర్శనానికి వచ్చినప్పుడు ఆయన తన భోజనం తీసుకుంటున్నారు. సదాశివ్ కనిపించగానే, శ్రీమహారాజు శ్రీమాధవనాథ్ మహారాజును గుర్తు చేసుకున్నారు. యోగులు కలవకుండానే ఒకరిగురించి ఒకరికి తెలుస్తుంది. శ్రీనాథ్ శిష్యులను నాముందుకు తెండి, భోజనం చేసి ఇప్పడే వాళ్ళగురువు వెళ్ళిపోయారు. కొద్దిగా కనక ముందు వచ్చిఉంటే వాళ్ళ గురువును వాళ్ళు ఇక్కడే కలిసి ఉండేవారు. ఇప్పడు వీళ్ళు తమగురువు తాంబూలం మర్చిపోయి వెళ్ళినతరువాత వచ్చారు అని శ్రీమహారాజు అన్నారు. తన సహోదరుని పిల్లలవడంతో శ్రీమహారాజు వానవలెను ఆలింగనం చేసుకుని ఆనవాయితీ ప్రకారం ఆహ్వానించారు. శ్రీనాథ్ కు ఇచ్చేందుకు రెండు తమలపాకులు ఆయన అప్పడు వాళ్ళకి ఇచ్చి, మాటలు మార్చకుండా ఉదహరించిన సందేసం ఇయ్యమని అన్నారు. "మనం కలిసి భోజనంచేసాం, కానీ మీకిళ్ళీ ఇక్కడ మర్చిపోయారు, ఇప్పుడు మేము దానిని మీకోసం తెచ్చాము". వానవలె అదివిని ఆరెండు తమలపాకులతో తిరిగి వచ్చాడు. శ్రీనాథ్ కు షేగాంలో జరిగిన చర్చలు వివరంగా వర్నించి, మీరు నిజంగా షేగాం ఆరోజు వెళ్ళారా అని అడిగాడు. శ్రీగజానన్ ఏమి చెప్పారో అది నిజం. తను భోజనం చేస్తున్నప్పుడు నన్ను గుర్తు చేసుకోవడమే మేము కలుసుకోవడం. ఈ విధంగా మేము తరచు కలుసుకుంటూ ఉంటాం. దీనిగురించి ఏవిధమయిన శంక లేకుండా ఉండు. ఒకళ్ళని ఒకళ్ళు గుర్తుచేసుకోవడమే మేము కలుసుకోవడం. మాఇద్దరి శరీరాలు వేరుగా ఉన్నా, మాజీవనధార ఒక్కటే. ఇది చాలా గూఢమయిన జ్ఞానం, దీనిని అర్ధం చేసుకోవడానికి నీకు ఇంకా కొంత సమయం కావాలి. నేను షేగాంలో మర్చిపోయిన తాంబూలం తెచ్చి మంచిపని చేసావు అని శ్రీనాథ్ అన్నారు. శ్రీనాథ్ ఆ తమలపాకులు తీసుకొని నూరి తిన్నారు, ఆయన కొంత వానవలకి కూడా ప్రసాదంగా ఇచ్చారు.

శ్రీధ్యానేశ్వరు మాహారాజు తన చాందోపనిషత్తులో యోగులు ఈవిధంగా కలుసుకోవడం గురించి వివరంగా వర్నించారు. వారు ఆవిధంగా కలుసుకునే పద్ధతి తెలుసుకుందుకు అది చదవాలి. యోగులు ఒకరికొకరు ఎంతదూరంగా ఉన్నా తమ స్థానం వదలకుండా కలుసుకోడం అనే సంగతి తెలుసుకోడం కుతూహలమైన విషయం. షేక్ మహమ్మద్ శ్రీగోండాలోను, శ్రీతుకారాం దెహులోను ఉన్నారు, కానీ శ్రీతుకారాం దెహులో కీర్తన చేస్తున్న మండపానికి నిప్పు అంటుకున్నప్పుడు శ్రీగోండానుండి షేక్ మహమ్మద్ దానిని ఆపుతారు. దీనిని భక్తి విజయలో మహిపాల్ వర్నించారు. శ్రీమాణిక్ ప్రభు హలి గ్రామంచేరి పాటిల్ కొడుకును బావిలో మునగకుండా రక్షించారు. నిజమైన యోగులే ఇటువంటి చమత్కారాలు చెయ్యగలరు. యోగ అన్నిటికంటే కుడా శక్తివంతమయినది. కాబట్టి దేశాన్ని పటిష్ఠం చెయ్యడానికి యోగ నేర్చుకోండి.

ఈ మహాకావ్యమయిన గజానన్ విజయను ప్రియమైన భక్తులు పూర్తి విశ్వాసంతో వినుగాక. అందరికీ సంతోషంకలుగుగాక.

హర మరియు హరికి నమస్సులు.

"శుభం భవతు"

14. అధ్యాయము సంపూర్ణము.



లోకమాన్య తిలక్ మరియు మహారాజు

# 15. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓ కశ్యపకుమారా వామనా, ఓచిన్న నారాయాణా, రాజా బలి ఇచ్చిన బహుమానాన్ని స్వీకరించి మీరు అతనిని అనుగ్రహించారు. ఈలోకంలోని అతని రాజ్యాన్ని తీసుకుని, పాతాళలోకాన్ని అతనికి ఇచ్చారు. ఈపని చెయ్యడంతో మీరు అతని దగ్గరనుండి రాతిఉసిరికాయ తీసుకొని, ఆ మునిలాంటి రాజా బలికి కొబ్బరికాయ ఇచ్చారు. అంతేకాక అతని అత్యంత భక్తివల్ల మీరు అతని ద్వారపాలకునిగా ఉండేందుకు అంగీకరించారు. మీ ఆశీర్వచనాల వల్లనే ఈకథనంచివర రాజా బలి దేవతలకు రాజు అయ్యాడు. ఓ అనంతా మీరు వేదాలన్నిటినీ ఒక్కక్షణంలో నేర్చుకున్నారు. మీ అవతారాలన్నిటిలోనూ మీ ఈశ్రీహరి అవతారం చాలా పవిత్రమయినది. ఎందుకంటే మీరు ఎవరినీ సంహరించకుండా, స్నేహితులను, శత్రువులనుకూడా సంతోషపరిచారు. అందువల్లనే మీరు దేవతలచేతా, దానవులచేతా గౌరవించబడ్డారు. మీరు ఈ అవతారంలో దేవతలను సంతోషపెట్టి, దానవులను రక్షించి మీదైవత్వానికి సమర్ధన కలిగించారు. ఓవామనా నేను మరోసారి మీకు నమస్కరిస్తున్నాను. దయచేసి మీపవిత్ర హస్తాలను ఈదాస్‌గణు తలపై ఉంచండి.

శ్రీబాలగంగాధర తిలక్ మహారాష్ట్రమొక్క కొహినూరు. మంచి దూరదృష్టి కలిగి, రాజకీయాలలో రాణించాడు. ఈయన చాలా ధైర్యంకలవాడు, మనదేశ స్వాతంత్రంకోసం చాలా కష్టపడి పనిచేసాడు. మనదేశం యొక్క దయనీయ పరిస్థితిచూసి, భీష్మునివలె దృఢంగా విదేశీయుల పాలననుండి విముక్తి కలిగించడానికి ఒట్టుపెట్టుకున్నాడు. మరియు తనపని మీదఉన్న నిజాయితీ వలన ఏవిధమయిన భయంలేకుండా ఉండేవాడు. బృహస్పతి లాంటి వాక్చాతుర్యం కలిగి తన నిప్పులాంటి వ్రాతలతో బ్రిటిషు వారిమనస్సులో ఆందోళన సృష్టించాడు. తిలక్ ఎంత ధైర్యస్థుడంటే తన చేతలవల్ల లోకమాన్య అనే బిరుదు సంపాదించాడే తప్ప ఎవరూ ఆయనకి ప్రదానం చెయ్యలేదు. ప్రజల అర్ధింపు మీద ఒకసారి శివాజీజయంతి సందర్భంగా ఉపన్యసించేందుకు ఆయన అకోలా వచ్చారు. ఈ ఉత్సవానికి చాలామంది పండితులు తమ చేయూతనిచ్చారు. వారిలో దామళే, కొలాట్కర్, ఖపార్డే ఇంకా అనేక ఇతరులు ప్రత్యేకం శివాజీజయంతి కోసం అకోలా చేరారు. శ్రీతిలక్‌ను ఈ కార్యక్రమానాకి అధ్యక్షునిగా ఆహ్వానించారనితెలిసి బెరారు ప్రజలు సంతోషించారు. శివాజీ జన్మదినోత్సవం ఇంకాచాలా ముందు బెరారులో జరిగి ఉండవలసింది, ఎందుకంటే శివాజీ తల్లి జీజాబాయి బెరారులోని శింద్‌ఖెడ్‌లో పుట్టి పెరిగింది. ఈమె శివాజీ లాంటి ధైర్యస్తుడికి జన్మనిచ్చి తనయొక్క కౌశలంతో బెరారును, మహారాష్ట్రను ఒకటిచేసింది. తల్లి బెరారునుండి, తండ్రి మహారాష్ట్రనుండి అవడంతో ఈజోడి అద్భుతమైన మరియు తోలలేని జోడి. శివాజీ ఉత్సవాలు మహారాష్ట్రలో ఒక గొప్ప సంఘటన, దాని ప్రాధాన్యత తిలక్ అధ్యక్షత వహించడంతో మరింత పెరిగింది.

ఒక నెలముందు నుండి ఈ ఉత్సవాల తయారీ ప్రారంభమయింది. అందరూకూడా చాలా సంతోషంగా పాల్గొన్నారు. ఈకార్యనిర్వాహణ సమితికి అధ్యక్షున్ని, ఉపాధ్యక్షున్ని ఎన్నుకున్నారు, మరియు కార్యకర్తలను ఎంచుకున్నారు. కార్యక్రమం ఘనత పెంచేందుకు శ్రీగజానన్ మహారాజును ఈ ఉత్సవాలకు అహ్వానించాలని అనేకమంది కోరుకున్నారు. దేశంకోసం శివాజీ సేవలు శ్రీరామదాసు స్వామి దీవెనలవల్ల సఫలం అయ్యాయి కావున శ్రీతిలక్ రాజకీయ పోరాటం ఫలించడానికి శ్రీగజానన్ మహారాజు ఆశీర్వాదాలు ఉండాలి. కొంతమందికి ఈఆలోచన నచ్చలేదు. ఈ షేగాం "అవలియా" నగ్నంగా వచ్చి లోకమాన్యను కొట్టవచ్చు కూడా అన్నారు. కానీ ఇతరులు దీనికి అంగీకరించక శ్రీగజానన్ మహారాజు యొక్క పవిత్రపాదాలు ఆప్రదేశాన్ని దర్శించాలని పట్టుపట్టారు. ఆయన పిచ్చివాళ్ళ మధ్య పిచ్చివానిగా ప్రవర్తించినా, అక్కడకి చేరే పండితుల మధ్య అలా ప్రవర్తించరని వారు వాదించారు. లోకమాన్య నిజంగానే గొప్పనేత అయితే శ్రీమహారాజు తప్పక ఈకార్యక్రమానికి వస్తారని వారిలో ఒకరు అన్నారు. కాబట్టి చాలామంది శ్రీమహారాజును ఆహ్వానించడానికి షేగాం వెళ్ళరు.

వాళ్ళని చూసి.. నేను శ్రీశివాజీ జన్మదినోత్సవాలకు వచ్చి అక్కడచేరిన సంఘోద్ధారకుల పూర్తి సంతృప్తిమేరకు మంచిగా ప్రవర్తిస్తాను, తిలక్ చలా సరిఅయిన మరియు దేశోద్ధారణకు కృషిచేస్తున్న దేశనేత. రాబోయేకాలంలో ఇతనికి సరిసమానులు ఎవరూ ఉండరు, నేను తిలక్‌ను, ఆళందికి చెందిన శ్రీనరసింహసరస్వతి శిష్యుడయిన అన్నాపట్వర్ధన్‌ను కలిసేందుకు అకోలా వస్తాను అని శ్రీమహారాజు శ్రీఖాపరడేతో అన్నరు. శ్రీమహారాజు వాళ్ళ ఆహ్వానాన్ని స్వీకరించినందుకు శ్రీఖాపరడే సంతోషంచాడు. బెరారు మాణిక్యం శ్రీమహారాజుకు అకోలాలో జరిగినదంతా తెలుసు అని అతను కొల్హాట్కర్‌తో అన్నాడు. శ్రీమహారాజు తమ ఆహ్వానాన్ని స్వీకరించడం ఈకార్యక్రమానికి శుభసూచన. వారు శ్రీమహారాజుకు నమస్కరించి అకోలా వెనక్కి వెళ్ళిపోయారు. శివాజీ జయంతి మహోత్సవానికి ఇంకా ఎనిమిది రోజులు మిగిలి ఉన్నాయి, ప్రజలంతా తిలక్ అకోలా రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఈకార్యక్రమం శక సంవత్సరం 1830 వైశాఖమాసంలో జరగవలసి ఉంది. దీనికోసం పెద్దషామియానా కట్టారు. ఈకార్యక్రమం అవవలసిన రోజు విదర్భ ప్రజలకు అత్యంత ప్రాముఖ్యమయిన పండగరోజు అయిన అక్షయ తిదియ. అయినా దూరదూరాలనుండి చాలామంది ప్రజలు శ్రీతిలక్‌ను చూసేందుకు అకోలా చేరారు. వారికి శ్రీగజానన్ మహారాజుకూడా వస్తారని తెలిసి మరింత అనందం తోడయింది. శ్రీమహారాజు వాగ్దానం ప్రకారం, సమయానికి చేరి వేదికమీద లోకమాన్యతిలక్, అన్నాపట్వర్ధన్, ఖాపరడే, దామళే, కొల్హాట్కర్, భవే, వెంకటరావు దేశాయి మరియు కార్యక్రమ ఇతర నేతలతోపాటు కూర్చున్నారు. సభప్రారంభిక ఆహ్వాన పలుకులతో ప్రారంభించబడ్డ తరువాత, సింహనాదంగల శ్రీలోకమాన్యతిలక్ ఉపన్యసించేందుకు లేచి నిలుచున్నారు.

ఈరోజు చాలా పవిత్రమయిన రోజు, ఎవరయితే తనజీవితాన్ని దేశసేవలో ఖర్చుపెట్టారో అటువంటి గొప్పశివాజీ జన్మదినం. శ్రీరామదాసు స్వామి ఆశీర్వాదాలు, శివాజీ కీర్తిని దేశంఅంతా వ్యాపింపచేసాయి. అదేవిధంగా శ్రీగజానన్ మహారాజు ఆశీర్వాదాలు ఈకార్యక్రమానికి ఉన్నాయి. మహానీయుడు అయిన శివాజీ జీవితం మరియు పనులవలే, ఈ నాటి సభకూడా సఫలీకృతం కావాలని నేను వాంఛిస్తున్నాను. దేశానికి ఈరోజులలో ఇటువంటి సభలు, కార్యక్రమాలు అవసరం. స్వాతంత్రం అనే సూర్యుడు అస్తమించి, బానిసత్వం అనే చీకటి అన్నిప్రక్కలా వ్యాపించింది. స్వాతంత్రం లేని ఏదేశమయినా నిర్జీవిలాంటిది. కావున ప్రజలకు ఇటువంటి తరిఫీదు ఇవ్వడం అవసరం. ఇందువల్ల వాళ్ళకు స్వాతంత్రం కొరకు ప్రేమ పెరుగుతుంది. కానీ ప్రస్తుత పరిపాలకులు ఈవిధమయిన తరిఫీదు ఇవ్వగలరా ? అని శ్రీతిలక్ అన్నారు. దేశపాలకులను ఉద్దేశించి అన్న ఈవిధమయిన ఎత్తిపొడుపు మాటలు విని శ్రీమహారాజు లేచి, నవ్వుతూ... వద్దు వద్దు అలా అనకు, ఇది ప్రభుత్వంనుండి నీనిర్భంధాన్ని ఆహ్వానిస్తుంది అని అన్నారు. అలా అంటూ శ్రీమహారాజు తన మామూలు భజన గణ గణ గణాతబోతే మొదలు పెట్టారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది, ప్రజలు లోకమాన్య తిలక్‌ను పొగిడి, జయజయకారాలు చేసారు. కానీ శ్రీమహారాజు భవిష్యవాణి, ఆ సంవత్సరమే నిజమయింది. శ్రీతిలక్ కలం 124 క్రింద నిర్భంధించబడ్డారు. ప్రభుత్వసత్తా దృష్ఠిలో ప్రతివారూ నిస్సహాయులే. ప్రఖ్యాత న్యాయవాదులు తిలక్‌ను చట్టరీత్యా ఆదుకునేందుకు పరిగెత్తారు, మరికొంతమంది దైవరీత్యా ఈశిక్షనుండి ఆదుకునేందుకు ప్రయత్నించదలిచారు.

లోకమాన్య విచారణ నిమిత్తం, గొప్ప వ్యక్తిఅయిన శ్రీదాదాసాహెబ్ ఖాపరడే అమరావతి నుండి బొంబాయి వెళ్ళారు. ఇలావెళుతూ అకోలాలో శ్రీకొల్హాట్‌కర్‌తో నువ్వు షేగాంవెళ్ళి తిలక్‌ను ఈవినాశనం నుండి రక్షించమని శ్రీగజానన్‌మహారాజును అర్ధించు, నేనే షేగాం వెళదామని కోరుకున్నాను కానీ ఈవిచారణ కోసంనేను బొంబాయి వెళ్ళితీరాలి, కనుక వెళ్ళి శ్రీమహారాజును అభ్యర్ధించమని అన్నారు. తిలక్ భక్తుడయిన శ్రీకొల్హాట్‌కర్ వెంటనే షేగాం వెళ్ళారు కానీ అతను అక్కడికి చేరేసరికి శ్రీమహారాజు నిద్రపోతూ ఉండడం చూసాడు. ఆయన మూడురోజులవరకు లేవలేదు. నిజాయితీ పరుడయిన శ్రీకొల్హాట్కరు ఆమూడురోజులూ అక్కడనుండి కదలలేదు. ఆయనకు తిలక్ మీదఉన్న ప్రేమ, ఆత్మీయత మరియు భక్తి నిజంగా గొప్పవి. నిప్పులేకుండా బొబ్బలు ఎక్కువ, ఆత్మీయతలేకుండా దుఖంలేదు అని మరాఠీలో సామెత ఉంది. నాలుగో రోజున శ్రీమహారాజు లేచి... మీ ప్రయత్నాలన్నీ విఫలం అవుతాయి. శ్రీరామదాసు స్వామి ఆశీర్వాదాలు ఉన్నప్పటికీ మొఘలాయిలు శివాజీని నిర్భంధించారు. మంచివాళ్ళు కష్టాన్ని అనుభవిస్తే తప్ప విముక్తి సాధ్యంకాదు. కంసుడి చరిత్ర గుర్తు తెచ్చుకోండి, నేను అంటున్నది ఏమిటో మీకు అర్ధంఅవుతుంది. నేను ఒక రొట్టె ఇస్తాను, సాధ్యమయినంత త్వరలో తిలక్‌ను దానిని తినమనండి. ఈప్రసాదం అయిన రొట్టెవలన, అతను చాలా దూరంవెళ్ళి పోయినా, ఒక మహాకార్యం చేస్తాడు, ఇది అనివార్యం అని శ్రీమహారాజు అన్నారు.

ఇది అంతావిన్న కొల్హాట్కర్ కలవరపడ్డాడు. శ్రీమహారాజుకు నమస్కరించి ఆయన ఇచ్చిన రొట్టెతో అతను వెళ్ళిపోయాడు. బొంబాయిలో అంతా వర్ణించి శ్రీతిలక్‌కు ప్రసాదం అయిన రొట్టెను ఇచ్చాడు. కొల్హాట్కర్ నుండి అదివిన్న తిలక్ శ్రీగజానన్ మహారాజు ఒకగొప్ప యోగి, ఆయన అన్నది నిజమే అవచ్చు. మీరు ఖచ్చితంగా గెలవలేరు, ఎందుకంటే ప్రభుత్వం తమని రక్షించుకుందుకు న్యాయశాస్త్రాన్ని పాటిస్తుంది. స్వప్రయోజనం లేకపోతే న్యాయానికి కట్టుబడి ఉండడం అనేది లోకం అంగీకరించిన సత్యం. నేను ఒకగొప్ప కార్యం చేస్తానని శ్రీమహారాజు అన్నారు, అదినేను అర్థం చేసుకోలేకపోతున్నాను. యోగులు భూత, భవిష్యత్తు, వర్తమానలను గూర్చి తెలిసి ఉంటారు. మనం సాధారణ మానవులం, కనుక భవిష్యత్తులో ఏమి జరగబోయేదీ వేచిచూద్దాం అన్నారు. పళ్ళు లేకపోవడంతో, తిలక్ ఆప్రసాదం అయిన రొట్టెను పొడిచేసుకుని తిన్నారు. ఆతదుపరి ఆయనకు కారాగారశిక్ష విధించి, గీతమీద అతిప్రసిద్ధమయిన ప్రబంధం వెలువడిన మండలే కారాగారానికి పంపించారు. ఇదే ఆయన చేసిన గొప్ప కార్యం, మరియు ఆయనకు జగత్‌గురు అనే గౌరవం సంపాదించింది. అనేక ప్రబంధాలు గీతమీద అనేకమంది విజ్ఞులు తమతమ జీవంచిన సమయానుసారం వారివారి జీవనసరళి మీద ఆధారపడి సామాన్యమానవుని ఉద్ధారణకొరకు వ్రాసారు. కొంతమంది అద్వైతం ఆధారంగా చేసుకుని వ్రాస్తే కొంతమంది ద్వైతం ఆధారంగా చేసుకున్నారు. మరికొంతమంది గీత "కర్మ" గురించి బోధించిందని తలచారు. గీత మీద ప్రబంధం శ్రీతిలక్ చేసిన గొప్ప కార్యం, మరి ఏదీ దీనతో పోల్చలేనిది. ఇది తిలక్‌ను అజన్మునిగా చేసి ఆయన కీర్తిని దూరదూరాలకు వ్యాపింపచేసింది. స్వాతంత్రం సంపాదించడం ఈ గీతా ప్రబంధం కంటే గొప్ప విషయం కాకపోవచ్చు. స్వాతంత్రం పొందడం ఒక అద్భుతమైన భౌతిక ప్రకృతికలిగినది కానీ గీత మానవజాతిని ఈదైహిక బంధనాలనుండి విముక్తి పొందించి సామాజిక క్రమశిక్షణ నిలబెడుతుంది. ఈ కార్యంవల్ల సూర్య, చంద్రులున్నంత వరకు బాలగంగాధర్ తిలక్ పేరు, కీర్తి ఉంటాయి.

కరవీర్ కొల్హాపూరుకు చెందిన శ్రీధర గోవిందకాళే పేరుగల ఒకపేద చిత్‌పవన్ బ్రాహ్మణ కుర్రవాడు ఇంగ్లీషు బడిలోచేరి మెట్రిక్ ఉత్తీర్నుడయ్యాడు. తరువాతా కళాశాలలో చేరాడు కానీ ఇంటర్‌లో ఉత్తీర్నుడుకాలేదు. కేశరి అనే వారపత్రిక చదువుతూ ఒయామా మరియు టొగోల జీవిత చరిత్రగూర్చి తెలుసుకుంటాడు. దాని ప్రేరణతో సాంకేతిక విద్యకోసం విదేశం వెళ్ళాలని తలుస్తాడు. ఒయామా మరియు టొగోలు ఆపని చేసి తమ జ్ఞానంతో జపానుకు అభివృద్ధి తెచ్చారు. శ్రీధర్‌కుడా మాతృదేశానికి అదేపని చేద్దామని కోరుకున్నాడు, కానీ పేదరికంవల్ల నిస్సహాయునిగా తలచాడు. పేదవాళ్ళకి ఎవరూ సహాయం చెయ్యరు. అతను అప్పుడు మాన్‌రో ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న స్నేహితుని దగ్గరకు, కలిసేందుకు భండారా వెళ్ళడు. అతను తన స్నేహితునికి తనమనసులోనివి అన్నీ చెప్పాడు. ఈవిచారణకు అతనుకూడా అభినందించాడు. కానీ డబ్బుసంగతి ఏమిటి ? ఈప్రపంచంలో ధనం లేకుండా ఏదీవీలుకాదు. మరియు పేదవాళ్ళు గాలిలో మేడలు కట్టడమే. విదర్భలోని వేసవి ఎండకు, వాళ్ళు కొల్హాపూరు వెళదామని నిశ్చయించుకున్నారు. గొప్పయోగి అయిన శ్రీగజానన్ మహారాజు గురించి వినడంవల్ల, దారిలో వాళ్ళు ఆయోగిని చూసేందుకు షేగాంలో దిగుతారు. వాళ్ళు తమసామాను తపాలా ఆఫీసులో పెట్టి, శ్రీగజానన్ మహారాజు మఠానికి వెళ్ళారు. నమస్కారంచేసి చేతులు కట్టుకుని, ఆయన ముందు కూర్చున్నారు. శ్రీమహారాజుకు దివ్యశక్తి వల్ల శ్రీధరు కోరికలు తెలుసు. నీకు కావలసినవన్నీ ఇక్కడే లభ్యంఅవుతాయి. ఈ భౌతిక శాస్త్రం పనికిరానిది, కాబట్టి ఆధ్యాత్మిక జ్ఞానం


సంపాదించడానికి ప్రయత్నించు, దీనివల్ల నీకు సంతృప్తి కలుగుతుంది అని శ్రీమహారాజు అన్నారు. ఈ సలహాతో, అకస్మాత్తుగా శ్రీధరు తన ఆలోచనలో మార్పు అనుభూతి పొందాడు, మరియు ఇది కొల్హాపూరులో సరగ్గా శ్రీగజానన్ మహారాజులా మాట్లాడే ఒకయోగిని గుర్తుకు తెచ్చింది. అతని మనసులోని కలవరాన్ని గ్రహించి... హిందుస్తాన్ వదలాలని అనుకోకు, చాలా మంచి పనులు చేసిన తరువాత ఇక్కడ జన్మదొరుకుతుంది. యోగశాస్త్రం మిగిలిన అన్ని విజ్ఞానాలకంటే విశిష్టమయినది, ఎవరయితే యోగశాస్త్రం ఎరిగి ఉంటారో వాళ్ళు మరి ఏవిజ్ఞానాన్ని లెఖ్ఖ చెయ్యరు. ఆత్మజ్ఞానం ఈ యోగశాస్త్రంకంటే విశిష్టమయునది, దానిని నేర్చుకనేందుకు ప్రయత్నించు, కానీ ఎక్కడికి వెళ్ళకు అని శ్రీమహారాజు అన్నారు.

ఈ మాటలువిన్న శ్రీధరు చాలా ఆనందం అనుభూతిచెంది, పశ్చిమంలో అస్తమించిన ఆలోచన అనే సూర్యుడు తనని సంతోషపరిచేందుకు తిరిగి తూర్పున ఉదయించి నట్టుగా భావించాడు. ఒక్కయోగులే ఈవిధమయిన ఆలోచనా మార్పు తేగలరు, ఎందుకంటే వాళ్ళకు సత్యం తెలుసు కనుక. నువ్వు ఇక్కడనే రాణిస్తావు, ఇక నీ స్నేహితునితో కొల్హాపూరు వెళ్ళు, నీ భార్య ఎదురు చూస్తోంది అని శ్రీమహారాజు అన్నారు. ఆయన వాక్కు నిజం అని నిరూపించబడింది, శ్రీధరు చాలా రాణించాడు. అతను బి.ఎ మరియు ఎం.ఎ పరీక్షలలో ఉత్తీర్ణుడయి, సింధియారాజ్యంలోని శివపురిలో కళాశాల ప్రధాన అధ్యాపకునిగా అయ్యాడు. యోగులు ఈభూమి మీద అవతరించిన భగవస్వరూపులు. వారి ఆశీర్వాదాలు ఉన్నవారు ఎప్పుడూ అభివృద్ధి పొందుతారు. శ్రీధరు ఆలోచనలో మార్పు, శ్రీమహారాజు ఆశీర్వచనాల వల్లే అయింది. ఈవిధమయిన యోగులు మనపుణ్య భూమిమీద పెరుగుతారు. స్వర్గం అనే వృక్షాలు మరి ఎక్కడా వేళ్ళుపొందవు.

దాస్‌గణు విరచించిన ఈ గజానన్ విజయ గ్రంథం ఎల్లప్పుడూ భక్తులకు సరి అయిన బాట చూపించుగాక.

"శుభం భవతు"

15. అధ్యాయము సంపూర్ణము.



కావరు రొట్టె శెనగపిండికూర ఇస్తున్న దృశ్యం

# 16. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓ పరశుధారా, జమదగ్ని కుమారా మీకు జై జై లు. దయచేసి నన్ను మరువకండి. బ్రాహ్మణులకు కలిగిన అవమానం సహించలేక మీరు సహస్రార్జునుని సంహరించి బ్రాహ్మణులను రక్షించారు. ఇప్పుడు చూస్తుంటే మీరు వాళ్ళదారిన వాళ్ళని వదలివేసి కళ్ళు మూసుకున్నట్టు ఉంది. మీరు నిద్రలో ఉన్నారా ? ఈవిపరీతి తల ఎత్తుతున్న పరిస్థితులలో మీరు దయచేసి కళ్ళు తెరవండి. ఇది ఈప్రస్తుత పరిస్థితులలో చాలా అవసరం. మీ సమర్ధనలేనిదే ప్రతికార్యం వ్యర్థం. మీ సహాయం లేనిదే ఈ ఆర్యుల జీవనసరళి పొదిల పరచడం వీలుకాదు.

శ్రీగజానన్ మహారాజు చర్యలు విచిత్రంగా ఉంటాయి. ఎవరూ వాటిని ఊహించలేరు. ముండగాంలో శ్రీమహారాజు భక్తుడు ఒకడు ఉన్నాడు. అతని పేరు పుండలీక. ఇతను ప్రతినెల ఒక నిశ్చయించిన రోజున నిష్ఠగా షేగాం వెళ్ళేవాడు, మరియు శ్రీగజానన్ మహారాజు మీద అత్యంత భక్తి కలిగి ఆయనే ఇతనికి ముఖ్యదైవం. అదే గ్రామంలో భగాబాయి అనే పేరుగల స్త్రీ ఉండేది. ఈమె చంచలమైన మనస్సుతో దేనిమీద స్థిరమయిన ఏకాగ్రత లేకుండా ఉండేది. ఒకరకంగా ఈమె కపటి సన్యాసిని మరియు ప్రజలను మభ్యపెట్టడమే ఆమె పని. ఒకసారి పుండలీకునితో... ఇంతవరకూ ఏగురువునూ సంపాదించలేని నీజీవతం వృథా అయింది. నీవు తరచు షేగాం వెళ్ళి శ్రీగజానన్ మహారాజును గురువుగా భావిస్తున్నావు, ఆయన నీకు ఏదయినా గురుమంత్రం ఇచ్చారా ?(గురువు తన భక్తునికి చెవిలో చెప్పే గూఢమయిన మంత్రం) నాకు చెప్పు. క్రమమయిన క్రియాదికాలు లేకుండా ఎవరూ గురువు కాలేరని తెలుసుకో. నిజానికి ఈ షేగాం నివాసి గజానన్ ఒక పిచ్చివాడు. నువ్వు ఒక్క జ్వరవిముక్తుడవి కావటం కారణంచేతనే ఈయనని గురురువుగా అంగీకరిస్తున్నావు. అది యాదృచ్ఛికంగా జరిగింది. కనుక నువ్వు దానికి బలి కాకూడదు. గణ గణ గణాత అనే ఆయన జపం, పిచ్చిగా ప్రవర్తించడం, ఎవరి చేతి ఆహారమయినా తినడం ఇవన్నీ ఆయన ఒక దిగజారిన మనిషి అని రుజువు చేస్తున్నాయి. అందుకే మనం అంజనగాం వెళ్ళి కెకాజీ శిష్యుడిని మనగురువుగా చేసుకుందాం అని చెప్పడానికే నేను వచ్చాను, రేపు తెల్లవారు ఝామున అంజనగాంలో ఆయన కీర్తనకు హాజరు అవుదాం. గురువు అనేవాడు బాగా చదువుకుని, విషయావగాహన కలిగి, తెలివైనవాడై, అన్ని శాస్త్రాలలో నిపుణుడయి, అత్యంత ఉన్నత సామర్ధ్యతకలిగి, ఆత్మజ్ఞానం పొందేలా నీకు దారి చూపించే మార్గదర్శి అయి ఉండాలి. ఇందులో ఏఒక్క గుణంకూడా నీ గజానన్‌లో కనిపించదు, కావున మనం అంజనగాం వెళదాం అని భగాబాయి అంది.

ఇటువంటి భగాబాయి మాటలకి పవిత్రుడయిన పుండలీకుడు కలత చెందాడు. మరుసటిరోజు ఉదయం అంజనగాం వెళ్ళేందుకు ఆమెకు తన అంగీకారం తెలిపాడు. పుండలీకుడు ఈవిధంగా నిశ్చయిచుకున్నాకా, బాగా నిద్రపోయాడు. రాత్రి రెండవ భాగంలో అతను కలలో శ్రీగజానన్ మహారాజు వంటి వ్యక్తిని చూస్తాడు. పుండలీకా చూస్తూఉంటే నువ్వు గురువుని పొందడంకోసం భగాబాయితో అంజనగాం వెళ్ళేందుకు నిశ్చయించు కున్నట్టు ఉన్నావు. ఇష్టమయితే నువ్వు వెళ్ళు. అతని పేరు కాశీనాథ్. అక్కడికి వెళ్ళిన పిదప నువ్వు పూర్తిగా నిరాశచెందుతావని నేను చెపుతున్నాను, అని ఆయన అన్నారు. చెవిలో గుసగుసలాడడం వలన ఎవరయినా గురువు అవుతారా ? చాలామంది ఒకళ్ళ చెవిలో ఒకళ్ళు గుసగుసలాడుతూ ఉంటారు. దీని అర్థం వాళ్ళు ఒకరికొకరు గురువనా ? పుండలీకా ఇటువంటి దొంగ సన్యాసులమాట వినకు. రా నామాటవిను. నీచెవిలో నేను ఒక మంత్రం చెపుతాను, అని అంటూ గణ గణ అని నిశ్శబ్దం అయ్యారు. తదుపరి ఆయన పుండలీకునితో ఏదయినా కోరుకో అది జరుగుతుంది అన్నారు. ఈమాటలకి పుండలీకుడు చాలా సంతోషించాడు. కలలోని ఆవ్యక్తిని నిశితంగా పరీక్షించి, షేగాం శ్రీగజానన్ మహారాజును చూసినందుకు అతను చాలా ఆనందించాడు. తదనంతరం పుండలీకుడు వేరే ఏమికాకుండా పూజించేందుకు ఆయన పాదుకలు కోరాడు. ఈ పాదుకలు తీసుకో రేపు మధ్యాహ్నంనుండి పూజించు అని శ్రీమహారాజు అన్నారు. ఆ పాదుకలు తీసుకుందుకు పుండలీకుడు లేచేటప్పటికి అతను నిద్రనుండిలేచాడు. అతను చుట్టూచూసాడు కానీ ఎవరూ అక్కడ లేరు, పాదుకలుకూడా లేవు. అతను సందిగ్ధంలో పడ్డాడు, కానీ శ్రీమహారాజు మాటలు ఎప్పటికీ వ్యర్ధంకావన్న విషయం అతనికి తెలుసు. శ్రీమహారాజు భగాబాయి గురించి చెప్పిన విషయాలూ మరియు మరుసటిరోజు మధ్యాహ్నం పాదుకలు పూజించమని చెప్పిన సూచనలు అతనికి గుర్తు ఉన్నాయి. శ్రీమహారాజు సూచనలు పాటించాలంటే, పూజించడానికి పాదుకలు అవసరం. కానీ తన దగ్గర అవిలేవు. అతను పూజించడం కోసం కొత్తపాదుకలు తయారు చేయించుదాము అనుకున్నాడు, కానీ శ్రీమహారాజు తన పాదుకలు కలలో తనకు ఇవ్వడం మరల గుర్తువచ్చింది. మరి క్రొత్తవి తయారు చెయ్యడం ఎందుకు ? ఇలా పుండలీకుడు ఆలోచిస్తూ ఉండగా అంజనగాం వెళ్ళేందుకు భగాబాయి పిలవడం విన్నాడు. శ్రీగాజనన్ మహారాజును తప్ప వేరెవరినీ గురువుగా స్వీకరించను అని అంటూ భగాబాయితో వెళ్ళడానికి నిరాకరించాడు. కావున భగాబాయి ఒక్కర్తే అంజనగాం వెళ్ళింది.

ఇక షేగాంలో ఏమిజరిగిందో వినండి. ఈ సంఘటన జరగడానికి రెండురోజులు ముందు, జాంసింగ్ రాజపుత్ శ్రీమహారాజు దర్శనంకోసం షేగాం వెళ్ళాడు. అతను ముండగాం తిరిగి వెళ్ళడానికి తయారవుతున్నప్పుడు, శ్రీమహారాజు బాలాబవ్‌ను పిలిచి, తన పాదుకలను జాంసింగ్ చేత పుండలీకునికి అందచెయ్యడం కోసం పంపమన్నారు. బాలాబవ్ అలానే చేసాడు. జాంసింగ్ పాదుకలు తీసుకుని వెళ్ళాడు. ముండగాం ఊరిసివార్లలో జాంసింగ్ పుండలీకుని కలిసాడు. పుండలీకుడు జాంసింగును శ్రీమహారాజు తనగురించి ఏదయినా ప్రసాదం పంపించారా అని అడిగాడు. జాంసింగ్ ఆశ్చర్యపోయాడు. అతనిని తన ఇంటికి తీసుకువెళ్ళి ఆవిధంగా విచారించడానికి కారణం అడిగాడు. పుండలీకుడు తన కలగురించి నిజం చెపుతాడు. దానితో జాంసింగ్ మనసులోని సందేహాలు అన్నీతీరాయి. వెంటనే అతను పాదుకలను పుండలీకునికి అందించాడు, అవి ఇప్పటికీ అతని దగ్గర ముండగాంలో ఉన్నాయి. పుండలీకుడు భక్తితో ఆబహూకరింబడిన పాదుకలను మధ్యాహ్నం

**పూజించాడు. యోగులు తమ భక్తులను తప్పుదారిన వెళ్ళనివ్వరని** ఈకథను బట్టి తెలుస్తోంది. శ్రీమహారాజు తన భక్తుల కోరికలు ఎలాతీరుస్తారు అనే కథగూర్చి ఇప్పుడు వినండి:

**అకోలాలో బంగారం, వెండి ఆభరణాలు / వస్తువులు వ్యాపారంచేసే రాజారాం కావర్ అనే పేరుగల బ్రాహ్మణుడు ఉన్నాడు. శ్రీమహారాజుమీద రాజారాంకు గొప్ప** విశ్వాసం ఉంది. అందుకే అతని కొడుకులు కూడా శ్రీమహారాజును గౌరవించేవారు. అతనికి గోపాల్ మరియు త్రయంబక్ అనే ఇద్దరు కొడుకులు. చిన్నవాడయిన త్రయంబక్ ముద్దుపేరు భవ్, హైదరాబాదులో వైద్యకళాశాల విద్యార్థి. చిన్నప్పటినుండి కూడా ఇతను చాలానమ్మకం కలవాడు, అందువల్ల ఎటువంటి క్లిష్టపరిస్థితి వచ్చినా, శ్రీగజానన్ మహారాజును గుర్తుచేసుకునేవాడు. ఆవిధంగా అతను శ్రీమహారాజు భక్తుడు. ఒకసారి శెలవులకు ఇంటికి వచ్చినప్పుడు, శ్రీమహారాజుకు ఇష్టమయిన భోజనం ఇవ్వాలని కోరుకున్నాడు. కాని ఎలాచెయ్యడం ? అతని తల్లి అతని చిన్నతనంలోనే చనిపోయింది. అతని అన్నభార్య "నాని" కోపిష్ఠి. అతను శ్రీమహారాజును ప్రార్ధించాడు.....ఓ మాహారాజ్ నేను మీరు ఇష్టపడే రొట్టె, ఉల్లిపాయ, శెనగపిండి కూర మరియు పచ్చిమిరపకాయలు మీకు ఇవ్వాలని కోరుకున్నాను. కానీ మావదినకు ఇవి తయారు చెయ్యమని ఎలా చెప్పడం ? తల్లి ఒక్కర్తే తన కుమారుని కోసం ఏదయినా చేస్తుంది. అతను అలా ఆలోచిస్తూ ఉండగా, అతని వదిన అక్కడికి రావడం తటస్థపడింది, మరియు అతను ఉదారంగా ఉండడం చూసి, చింతకు కారణం అడిగింది. అతను చెప్పడానికి సంకోచిస్తూఉంటే, అన్న భార్యను తల్లిగా భావించి తన మనసు విప్పి చెప్పాలని ఆమెఅంది. ఈమాటలు అతన్ని ప్రోత్సాహపరచగా, శ్రీమహారాజుకు ఇష్టమయిన భోజనం షేగాంవెళ్ళి ఇవ్వాలని కోరికగా ఉన్నట్టు ఆమెకు చెప్పాడు. ఆమెనవ్వి ఏపదార్ధాలు చెయ్యాలి అని అడిగింది. భవ్ శ్రీమహారాజుకు ఇవ్వాలని కోరుకున్న పదార్ధలు ఆమెకు చెప్పాడు. సంతోషంగా ఆమె వంటగదికి వెళ్ళి, పదార్ధాలు తయారుచేసి వెన్నరాసిన మూడు రొట్టెలు, మూడు ఉల్లిపాయలు మరియు శెనగపిండికూర ఒక టిఫిన్ డబ్బాలోపెట్టి తీసుకుని వెనక్కి వచ్చింది. ఆమె అది భవ్‌కు ఇచ్చి సమయానికి రైలు పట్టుకుందుకు త్వరగా స్టేషనుకు వెళ్ళమని అడిగింది. భవ్ అప్పుడు తన తండ్రి అనుమతి తీసుకుని రైల్వేస్టేషనుకు వెళ్ళాడు. కానీ దురదృష్టవశాత్తు 12 గం. బండి తప్పి పోయింది. అతను చాలా నిరాశపొందాడు, కళ్ళలో నీళ్ళు వచ్చాయి.

**ఓమాహారాజ్ ఎందుకు నన్ను నిరాశపరిచారు ? పుణ్యకార్యంచేసి ఆనందం పొందడాన్ని ఎప్పుడూ తప్పిపోతున్న ఒకచిన్న అనాథను నేను. నేను మానసరోవరం చేరలేని ఒక కాకిలాంటి వాడిని. 12 గం. బండి తప్పిపోవడానికి నేను చేసినటువంటి క్షమించరాని తప్పుఏమిటో చెప్పండి. ఇది నాదురదృష్టం తప్ప మరేమీకాదు.** ఇవ్వాల ఈభోజనం మీకు ఇవ్వలేకపోతే నేనుకూడా నాకొరకు ఏమీ తినని ఒట్టు పెట్టుకుంటున్నాను. ఓగురుదేవా దయచేసి మీఈ బాలకుడిని విశ్మరించకుండా, మీకోసం ప్రత్యేకంగా తయారు చేయించిన ఈపదార్ధాలను స్వీకరించేందుకు పరుగునరండి. మీరు అత్యంత శక్తివంతులు. ఒక్క క్షణంలో కేదారేశ్వరు చేరగలరు. ఆజ్ఞాపించడంలేదు, కావున ఇందులో మీకు ఏమీ అవమానంలేదు. తరువాత బండి వచ్చేందుకు ఇంకా 3 గం. సమయంఉంది, ఆపాటికి మీ భోజనం అయిపోతుంది అనినేను

అనుకుంటున్నాను అని అతను అన్నాడు. భవ్ ఏమీ తినకుండా స్టేషనులోనే ఉండి 3 గం. బండిలో షేగాం వెళ్ళాడు. షేగాంచేరిన పిదప శ్రీమహారాజుకూడా భోజనం చెయ్యకుండా ఉండడం భవ్ చూసాడు. తిను పదార్ధాలతో నిండిన అనేక మయినపళ్ళాలు ఆయనముందు స్వీకరించడానికి పెట్టబడి ఉన్నాయి. వాటిలో జిలేబి, నేతిమిఠాయి, మోతిచూర్, పాయసం, శ్రీఖండ్, పూరి వంటివి ఉన్నాయి. బాలాభవ్ ఈ పళ్ళాలు తెచ్చి శ్రీమహారాజు ముందుఉంచి, భక్తులకు ప్రసాదం దొరకడం కొరకు ఆయనను భోజనం చెయ్యవలసిందిగా అర్ధించాడు, కానీ ఆయన దేనినీ ముట్టుకోలేదు. తను సాయంత్రమే భోజనం చేస్తానని, ఈ భోజనం సమర్పిస్తున్నవారు ఇష్టమయితే ఆగవచ్చు లేదా వెళ్ళిపోవచ్చు అని శ్రీమహారాజు అన్నారు. భవ్ అక్కడికిచేరి శ్రీమహారాజును చూసి, చాలా సమయం తరువాత పిల్ల తల్లిని చూసినట్టు అమిత ఆనందంపొందాడు. భవ్ శ్రీమహారాజుకు సాష్టాంగ నమస్కారంచేసి లేచి నిలుచుని, చేతులుకట్టుకుని గురువు తదుపరి ఆజ్ఞల కోసం ఎదురు చూస్తున్నాడు.

**భవ్‌ను చూస్తూ ఆయన నవ్వి ఇది ఎటువంటి ఆహ్వానం ? భోజనం చేసేందుకు ఇదేనా వేళ ? నీ ఆహ్వానానికి** బంధితుడనయి నేను ఇంకా భోజనం తినకుండా ఉన్నాను, ఇప్పుడు వెంటనే నాకు ఇవ్వు అని అన్నారు. భవ్ ఈమాటలకు అపరిమిత ఆనందపడి, తను 12 గం. బండి తప్పిపోవడం వల్లనే ఈఆలస్యం అయింది అని అన్నాడు. బాలాభవ్ అప్పుడు భవ్‌తో, జరిగినదానికి విచారించక, శ్రీమహారాజుకు త్వరగా భోజనం వడ్డించమని అన్నాడు. బాలాభవ్ అప్పుడు రొట్టె, కూర, ఉల్లిపాయలు బయటకుతీసి శ్రీమహారాజుకు సమర్పించాడు. ఆయన రెండు రొట్టెలుతిని, ఒకటి భక్తులకు ప్రసాదంగా వెనక్కి ఇచ్చారు. ఇదిచూసిన వారందరూ శ్రీమహారాజుకు తన భక్తులమీద ఉన్నప్రేమ, ఆత్మీయతలకు ఆశ్చర్యపోయారు. ఇది శ్రీకృష్ణుడు కౌరవుల విందుభోజనాలు వదలి, విదురుని ఇంటిలో సామాన్యమైన భోజనం ఇష్టపడినట్టుఉంది. అదే విధంగా శ్రీమహారాజు మిగిలిన భక్తులు తెచ్చిన శ్రేష్టమయిన పదార్ధాలు మరియు మిఠాయిలు వదలి, భవ్ కావర్ రొట్టెలకోసం వేచి ఉన్నారు. శ్రీమహారాజునుండి భవ్ కుడా ప్రసాదం తీసుకున్నాడు. ఎక్కడయితే ఇటువంటి నిజమయిన భక్తి ఉందో, ఇటువంటి ఘటనలు జరుగుతాయి. వైద్యపరీక్షలో ఉత్తీర్ణుడవు అవుతావు అని భవ్‌ను ఆశీర్వదించి, శ్రీమహారాజు భవ్‌ను అకోలా వెనక్కి వెళ్ళమన్నారు. తాను ఆయన ఆశీర్వచనాల కోసమే తప్ప మరిఏమీ కోరడానికి రాలేదని భవ్ జవాబు చెప్పాడు. ఇంకా, శ్రీమహారాజు పాదాలే తనకు నిజమయిన ఆస్థి అనీ, అది ఎప్పుడూ మనసులో ఉంచుకుంటాననీ భవ్ అన్నాడు. అలా అంటూ భవ్ అకోలా తిరిగి వెళ్ళిపోయాడు.

షేగాంలో తుకారాం షేగాంకర్ అనే పవిత్రుడు ఉండేవాడు. అతను ఒకపేద వ్యవసాయకుడు. అతను రోజంతా పొలంలో పనిచేసిన తరువాత, శ్రీమహారాజు దర్శనంకోసం మరియు ఆయన పొగగొట్టంలో పొగాకునింపడం కోసం, ఇంకా ఇతరములైన చిల్లరపనులు చేసేందుకు మఠానికి వెళ్ళేవాడు. ఈవిధమయిన అతని దినచర్య చాలారోజులు జరిగింది. విధి ఎవరినీ విడువదు. విధిప్రకారం జరగవలసిన ఘటనలు జరుగుతాయి. యదావిధిగా ఒకరోజు తుకారాం తనపొలానికి వెళ్ళాడు. ఒక వేటగాడు చేతిలో తుపాకితో కుందేళ్ళకోసం అక్కడికి వచ్చాడు. అది ప్రొద్దుట సమయం అవడంవల్ల, తుకారాం తన పొలంలో మంట ముందు కూర్చుని ఉన్నాడు. అతని వెనుక పొదలో ఒక తెల్లటి

కుందేలు కూర్చునిఉంది. దానిని వేటగాడు చూసాడు. అతను తుపాకీతీసి కుందేలుమీద గురిపెట్టి కాల్చాడు. కుందేలు చంపబడింది, కానీ చిన్న గుండుతునక తుకారాంకి చెవి వెనుక తగిలి తలలో ప్రవేశించింది. వైద్యులు ప్రయత్నించారు కానీ దానిని బయటకు తీయడంలో విఫలం అయ్యారు. దీని ఫలితంగా అతనికి నిరంతరం తలలో నొప్పిగా ఉండి నిద్రకూడా పట్టేదికాదు. అప్పుడు అతను భగవంతునికి మొక్కుకున్నాడు. కానీ ఉపశమనం ఏమీ లభించలేదు. అలాంటి పరిస్థితిలోకూడా అతను మఠానికి వెళ్ళడం కొనసాగించాడు. మఠంలోని ఒక భక్తుడు, మందులు వాడడంమాని, మఠంలోనేల ఊడ్చడం వంటి నిజమైన సేవలు మహారాజుకు అందించి ఆయన ఆశీర్వచనాలు పొందితే ఈబాధ నయమవుతుంది అని సలహా ఇచ్చాడు. తుకారాం అంగీకరించి రోజూ ఊడవడం మొదలుపెట్టి మఠాన్ని అద్దంలా శుభ్రంగా ఉంచేవాడు.

ఇలా ఇతనిసేవ 14 సం. జరిగింది. ఒకరోజున ఇలా తుడుస్తూఉంటే, తలలో దూరిన ఆ గుండుతునక, చెవిలోనుండి బయటపడింది. అకస్మాత్తుగా అతని నొప్పికూడా మాయంఅయింది. ఇది ఖచ్చితంగా అతను 14 సం. పాటు శ్రీమహారాజుకు చేసిన సేవలఫలితమే. అతను మిగిలిన జీవితం అంతాకుడా మఠాన్ని తుడవడం కొనసాగించాడు. దైవిక నమ్మకం సాధారణంగా స్వయంగా అనుభవించిన మీదట పుట్టి తరువాత దృఢంగా ఉంటుంది. యోగులకు చేసిన సేవ ఎప్పుడూ వృధాకాదు.

ఈ గజానన్ విజయ గ్రంథం భక్తులకు, ఈజీవన సాగరంలో రక్షకునిగా అగుగాక.

శ్రీహరిహరార్పణమస్తు

**"శుభం భవతు"**

**16. అధ్యాయము సంపూర్ణము.**




రైల్వే స్టేషనులో మహారాజు

## 17. అధ్యాయము

**శ్రీగణేశాయనమః ! అత్యంత పవిత్రమయినవాడా మీకు జై. భక్తులను రక్షించేవాడా మీకు జై. చీకటిని పారద్రోలేవాడా మీకు జై. దిగజారిన వాళ్ళను కాపాడేవాడా, ఓ భగవంతుడా !**

**హిరణ్యకశ్యపుడు చాలాక్రూరుడు, మంచివాళ్ళకు శత్రువు. ప్రహ్లాదుడిని రక్షించడానికి మీరు స్థంబంలోనుండి ప్రకటించి అతనిని సంహరించారు. ఆ సమయంలో మీరు ఉగ్ర** స్వరూపం కలిగి ఉన్నారు. భయంకరమైన పళ్ళతోనూ, దౌడలతోనూ, జుత్తు మెడమీద వరకు పాకుతూ, నిప్పులాంటి ఎర్రని కళ్ళు పూర్తి బ్రహ్మాండాన్ని దహనం చేద్దామన్నట్లు ఉన్నాయి. కానీ ఈవిధమయిన భయానక అవతారానికి పులిపిల్లలు తల్లిపులి ఒడిలో ఆడుకున్నట్లుగా, భక్తులు భయపడలేదు, మీయొక్క ఈ స్వరూపంచూసి లక్ష్మీదేవికూడా మీ దగ్గరకు రావడానికి ధైర్యం చెయ్యలేదు కానీ భక్తులు మీపాదాలు స్పర్శించారు. **ఓలక్ష్మీకాంతా మీరు మీ భక్తులను ప్రేమిస్తారు. వారికోరికలు అన్నీమీరు పూర్తిచేస్తూ వాళ్లకి ఎప్పుడూ లేదు, కాదు అని అనరని యోగులు చెపుతారు. ఇప్పుడు దాస్‌గణు మీకు నమస్కరించి, నన్ను నిర్భయుడునిచేసి, మీయొక్క ఆఘనతను నిలబెట్టుకోమని ప్రార్ధిస్తున్నాడు.**

**అకోలాలో చాలామంది శ్రీగజానన్ భక్తులు ఉన్నారు. వీళ్ళఇళ్ళకి ఆయన తరుచు వెళుతూఉండేవారు. వీళ్ళలో చపడగాంకి చెందిన బాలకృష్ణ, ఖటావ్‌శేఠ్, గౌండులాల్ కుమారుడయిన బచులాల్, జిజాబాయి పండిత్ ఇంకా అనేకులు ఉన్నారు. ఒకసారి శ్రీమహారాజు అకోలావచ్చి ఖటావ్ మిల్లులో ఉన్నారు. విష్ణుసా అనే శ్రీమహారాజు భక్తుడు, శ్రీమహారాజును తనదగ్గరకు మల్కాపూరుకి తీసుకువెళ్ళలని కోరుకుని, భాస్కరును దీనికి ఏర్పాటు చెయ్యమని అర్ధించాడు. అడగాంలో నిర్వాణం** పొందిన భాస్కరు ఇతనే. భాస్కరు శ్రీమహారాజు నిత్యావసరాలు చూసేందుకు ఆయనతో ఉన్నాడు. శ్రీమహారాజు కృపపొందడానికి, విష్ణుసా ఇతనిమీద ఆధారపడి ఉన్నాడు. విష్ణుసా ఆహ్వానంతో వచ్చాడు కావున, మల్కాపూరు సందర్శించ వలసిందిగా భాస్కరు శ్రీమహారాజును అర్ధించాడు. భాస్కరా నేను మల్కాపూరు వెళ్ళాలని కోరుకోటంలేదు, కాబట్టి నన్ను బలవంతం చెయ్యకు. నువ్వు ఇంకా ఎక్కువ బలవంతంచేస్తే, నువ్వు నిరశ పొందేలా చేస్తుంది అని నేను చెపుతున్నాను. తాడును ఎక్కువ సాగదీస్తే అది తెగుతుంది. నేను ఇక్కడనుండి కదల దలుచుకోలేదు, కావున నన్ను ఇబ్బంది పెట్టకు అని శ్రీమహారాజు అన్నారు. మీరు ఏమి అన్నాసరే, విష్ణుసా కొరకు మల్కాపూరు సందర్శించాలని మిమ్మల్ని నేను అర్ధిస్తున్నాను. నేను మీప్రియమైన భక్తుడిని. మీరు మల్కాపూరు వస్తారని నేను విష్ణుసాకు వాగ్దానంచేసాను. మీ ఈనిరాకరణకు నేను ఖంగుతిన్నాను, దయచేసి నా వాగ్దానాన్ని ఆదరించండి. మనం మల్కాపూరు వెళదాం అని భాస్కరు అన్నాడు. ఈవిదంగా బలవంతంచేసి, మల్కాపూరు వెళ్ళేందుకు శ్రీగజానన్ మహారాజును భాస్కరు రైల్వేస్టేషనుకు తీసుకు వచ్చాడు. భాస్కరు అభ్యర్ధన మీద స్టేషను మాష్టరు ఒకబోగి శ్రీమహారాజు కొరకు ఖాలీ చేసి

ఇస్తాడు. రైలు బైలుదేరేవరకు, శ్రీమహారాజు కదలలేదు, ఏమీ మాట్లాడలేదు. రైలు బయలుదేరేందుకు గంటా మ్రోగినప్పుడు, ఆయన ఎవరూగమనించకుండా, ఖాళీచేసిన బోగీలోకాకుండా, మహిళల డబ్బాలో ఎక్కుతారు. ఈనగ్నయోగిని చూడడంతో మహిళలు భయపడి, పోలీసుకు తెలియపరిచారు. పోలీసు ఆఫీసరు వచ్చి, ఓదిగంబరా మహిళల డబ్బాలో ఎలా ఎక్కావు ? నీకు బుద్ధిలేదా అని అంటూ డబ్బానుండి బయటకు ఈడవడం మొదలు పెట్టాడు. శ్రీమహారాజు ఒక్కఊపుతో అతని చెయ్యివదిలించుకొని, ఆ ఆఫీసరు అంటే భయంలేకుండా అక్కడనే కూర్చున్నారు. అప్పుడు ఆ ఆఫీసరు, స్టేషను మాష్టరు దగ్గరకు వెళ్ళి, అతనిని మహిళల దబ్బాదగ్గరకు తెచ్చాడు. యోగిరాజు మహిళల డబ్బాలో కూర్చుని ఉండడం అతను చూసాడు. ఆయన ఒకగొప్ప యోగి, దురాగతంచేసే అవకాశం లేదు కావున శ్రీమహారాజును ఆ మహిళల డబ్బాలో ప్రయాణం చేసేందుకు అనుమతించవచ్చు అని స్టేషను మాష్టరు పోలీసు ఆఫీసరును అర్థించాడు. దానిమీదట పోలీసు ఆఫీసరు, తన పైన అధికారికి తంతి ద్వారా అప్పటికే ఈవిషయం తెలియపరిచానని, తనచేతిలో ఇక ఏమీలేదని, కావున మీకు తోచిన ప్రకారం చెయ్యమని అన్నాడు. అప్పడు స్టేషనుమాష్టరు గౌరవసూచకంగా తన టోపీతీసి, చట్టాన్ని గౌరవించే నిమిత్తం, శ్రీమహారాజును డబ్బానుండి బయటకు రావలసిందిగా నమ్రతతో అర్థించాడు. తరువాత చట్టప్రకారం శ్రీమహారాజుమీద ఆరోపణ దాఖలు చెయ్యబడింది. ఈకేసు విచారణకు శ్రీజాఠరు కచేరీకి వచ్చింది. ఆయన ఈ విచారణ షేగాంలో జరగడానికి తేదీ నిశ్చయించారు. ఈకేసు విచారణకోసం ఆయన షేగాం వచ్చి వసతి గృహంలో బసచేసారు. అకోలా వాసి అయిన వెంకటరావు దేశాయి కూడా వేరేపనిమీద ఆరోజున షేగాంరావడం తటస్థపడింది. ఈకేసు విచారణ ప్రకటనవిని చాలామంది ఆవసతి గృహందగ్గర గుమిగూడారు. ఇంతమంది గుమిగూడడానికి కారణమయిన కేసు ఏమిటా అని శ్రీదేశాయి, శ్రీజాఠరును విచారించాడు. శ్రీజాఠరు అతని అవివేకానికి ఆశ్చర్యపోయి, ఈకేసు శ్రీమహారాజు నగ్నంగా బహిరంగంలో తిరగడంమీద దాఖలు చెయ్యబడింది అని చెప్పారు. శ్రీదేశాయి దుఖితుడై, చేతులు కట్టుకుని, ఈకేసు సరి అయినదికాదు. శ్రీగజానన్ మహారాజు ఒకగొప్ప యోగి, భగవంతుని అవతారం, ఒక దివ్యమైనవ్యక్తి. ఆయన ఏవిధమయిన బంధనాలులేని ఒక పవిత్రమయిన మనిషి, అందరిచే గౌరవించబడే యోగులలో యోగి. పోలీసు ఆయనని ఈవిధంగా చట్టరీత్యా విచారణచెయ్యాలని తప్పుచేసారు, మీరు దానిని ఉపసంహరించుకొని ఈతప్పును సరిదిద్దుకోవాలి అని అన్నాడు.

**పోలీసులు ఈకేసు దాఖలు చేసేముందు ఆలోచించి ఉండవలసిందే తప్ప ఈపరిస్థితులలో చట్టరీత్యా తను నిశ్శహాయుడనని శ్రీజాఠరు అన్నారు. అప్పుడు శ్రీగజానన్ మహారాజును పిలవవలసిందిగా తనగుమాస్తాకు సూచన ఇచ్చారు. దానిమీదట ఆగుమాస్తా శ్రీమహారాజును కోర్టు కచేరీకి తీసుకు రావడానికి ఒక పోలీసు కానిస్టేబులును పంపించాడు. ఆకానిస్టేబులు వెళ్ళి శ్రీమహారాజును తనతో రావలసిందిగా అన్నాడు. పైగా నిరాకరిస్తే బలవంతంగా తీసుకొని వెళతానని బెదిరిస్తాడు. శ్రీమహారాజు వెళ్ళడానికి నిరాకరించి, తనను బలపూర్వకంగా** తీసుకువెళ్ళమని సవాలుచేసారు. అలాఅంటూ శ్రీమహారాజు తన చెయ్యిచాపి ఆజవాను చేతిని పట్టుకున్నారు. ఆపట్టు ఎంతగట్టిగా ఉందంటే, అతని చేతి రక్తప్రసరణ ఆగిపోయి ఆ కానిస్టేబులుకు నొప్పివల్ల అసహనం అయింది. జవాను రాకపోవడంతో శ్రీజాఠరు, వెంకటరావు దేశాయిని శ్రీమహారాజును తీసుకువచ్చేందుకు పంపి అక్కడ గుమిగూడిన వారిని వెళ్ళిపోవలసిందిగా ఆదేశించారు. కానిస్టేబులు దయనీయస్థితి

గూర్చి అక్కడకి చేరగానే, శ్రీదేశాయికి తెలిసింది. అప్పుడు భక్తులతో, శ్రీమహారాజుకు బట్టలు తొడగవలసిందిగా ఆయన అన్నారు. ఆవిధంగా శ్రీమహారాజుకు పంచ కట్టించారు, కానీ ఆయన విశ్రాంతి గృహం వెళ్ళేదారిలోనే దానిని విసిరివేసి, నగ్నంగానే ఆయన కచేరీకి వెళ్ళరు. శ్రీజాఠరు మర్యాద పూర్వకంగా శ్రీమహారాజును ఆహ్వానించి కూర్చునేందుకు కుర్చీ ఇచ్చారు. నగ్నంగా నగరంలో తిరగడం, చట్టరీత్యా సమంజసంకాదు, కావున నగ్నంగా తిరగవద్దని నేను మిమ్మల్ని అర్ధిస్తున్నాను అని శ్రీజాఠరు శ్రీమహారాజుతో అన్నారు. దానికి శ్రీమహారాజు నవ్వి... దానితో నీకేమిట సంబంధం ? అటువంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వక, నాపొగగొట్టంలో పొగాకునింపు అని అన్నారు. ఇదివిన్న శ్రీజాఠరు పూర్తిగా కరిగిపోయాడు. ఈయన ఈప్రాపంచిక విషయాలకు అతీతులు అని గ్రహించాడు. ఇతను శ్రీమహారాజు పొందిన విముక్తిని, అతీతమైన మానసిక స్థితిని గ్రహించి, ఈయోగిమీద ఏవిధమయిన ఆరోపణ చెయ్యరాదని శ్రీజాఠరు అనుకున్నారు. నిప్పును దాని వేడితీవ్రతనుండి వేరుచేయలేము, కావున దానిని ఒక సురక్షితమైన పాత్రలో ఉంచాలి. లేకపోతే అది ఇంటినే పూర్తిగా కాల్చివేస్తుంది. అటువంటి పరిస్థితిలో ఆనిప్పును అదిచేసిన పనికి ధోషించలేము. అలానే శ్రీమహారాజు నగ్నత్వంకూడా ఆనిప్పు లాంటిది మరియు ఆయన శిష్యులే ఆయనని ఈపరిస్థితిలో ఉంచడానికీ, ఆయనను బట్టలు అనే పాత్రలో ఉంచలేక పోవడానికి కారకులు. ఈవిధంగా ఆలోచించి... శ్రీగాజానన్ మహారాజు ఒక విముక్తాత్మ. ఆయన సరిఅయిన సంరక్షణ భారం భాస్కరుది. అతను దానిని నిర్లక్ష్యంచేసాడు, కావున నేను భాస్కరును రూ. 5/ జరిమానా కట్టవలసిందిగా ఆదేశిస్తున్నాను అని శ్రీజాఠరు ఆదేశాలు జారీచేసారు. ఈఆదేశం విన్న శ్రీమహారాజు, భాస్కరును భవిష్యత్తులో తన ఇష్టానికి విరుద్ధంగా ఏపనీ చెయ్యవద్దని అడిగారు. భాస్కరు మౌనంగా ఉండిపోయాడు. కానీ మిగిలిన భక్తులు అందరూ శ్రీమహారాజుకు అటుమీదట రైలుప్రయాణం చేయించడం మానేసేందుకు నిశ్చయించి, ఎడ్లబండి ఆయన ప్రయాణానికి వినియోగించారు.

ఒకసారి శ్రీమహారాజు అకోలా వచ్చి బాపురావు ఇంటిలో బసచేసారు. ఆకాలంలో మెహతబ్షా అనే ఒక ముస్లిం సాధువు ముర్తిజాపూరు దగ్గర కురుంలో నివసించేవాడు. అతను బాపురావుతో శ్రీగజానన్ మాహారాజు ఎప్పుడు వస్తే అప్పుడు తనకు తెలియచేయ వలసిందిగా అన్నాడు. ఆప్రకారంగా బాపురావు ఒక మనిషిని మెహతబ్షాకు శ్రీగజానన్ మహారాజు రాకగురించి తెలియపరచడానికి పంపాడు. కాని మెహతబ్షా అప్పటికే అకోలాకి బయలుదేరాడు, బాపూరావు పంపిన ఈమనిషి ఆయన్ని దారిలో కలిసాడు. అతనిని చూసి... కురుం వెళ్ళకు, వచ్చి మాబండిలో కూర్చో, నేనే మెహతబ్షాను అని అతను అన్నాడు. ఒకయోగి కదలికలు రెండవ యోగికి ఎలా తెలుస్తాయో చూడండి ? వీళ్ళు నిజంగా ప్రతిచోటా ఉంటారు. మెహతబ్షాతో పాటు 3/4 గురు ముస్లిం భక్తులుకూడా ఉన్నారు. వీళ్ళంతా బాపూరావు ఇంటిలో బసచేసారు. మరుసటిరోజు ఉదయం శ్రీగజానన్ మహారాజు శ్రీమెహతబ్షా ఉన్న గదికి వచ్చి అతని జుత్తుపట్టుకొని, మెహతబ్షాను నమ్మకంగా కొడతారు. ఈవిధంగా చేయడంలో ఆయన ఉద్దేశ్యం ఏమిటంటే, ముస్లిం సమాజంలో పుట్టుక వ్యర్ధంచేస్తున్నావు, ఎందుకంటే ఈ సమాజానికి ప్రత్యేకత అయిన మొరుటుతనం ఇంకా అతనిలో ఉండి, అది అతనికి ఆత్మజ్ఞానం పొందడంలో ప్రతిబంధకం కావచ్చు అని తెలియ పరచడానికి. చెడు అనే చీకటికి దూరంగాఉంటూ మెహతబ్షా తన పేరు సార్ధకం చేసుకోవాలని శ్రీమహారాజు వాంఛించారు.

ఈవిధంగా కొట్టడంద్వారా, చెడునుండి ఇంకావిముక్తి కాలేదని, మెహతబ్‌షాకు శ్రీమహారాజు సంకేతం ఇచ్చారు. యోగులు ఒకరి మనసు ఒకరు అర్ధంచేసుకుంటారు. కావున సంకేతం దొరికినందుకు శ్రీమెహతబ్‌షా సంతోషించాడు. శ్రీమహారాజు మెహతబ్‌షాను కొడుతున్నప్పుడు, అతనితో పాటువచ్చిన ముస్లింభక్తులు ఉద్రిక్తులు అయ్యారు, కానీ శ్రీమెహతబ్‌షా వాళ్ళని శాంతిగా ఉండమనీ, తమ మంచికోసం కురుం వెనక్కి వెళ్ళమని అన్నాడు. ఒక్క షేక్‌కడు తప్ప మిగిలినవాళ్ళు కురుం వెళ్ళారు. అదే సమయంలో షేక్ బచులాల్ వచ్చి శ్రీగజానన్ మహారాజును మరుసటిరోజు తన ఇంటిదగ్గర భోజనానికి ఆహ్వానించాడు.

శ్రీమహారాజును మరుసటిరోజు టాంగాలో భోజనం కోసం బచులాల్ ఇంటికి తీసుకు వచ్చాడు. అక్కడికి చేరిన తరువాత ఆయన క్రిందికి దిగకుండా టాంగాను వెనక్కి తీసుకువెళ్ళమన్నారు. ఈయన ఈ ప్రవర్తనకి అందరూ ఆశ్చర్యపోయారు, ఎందుకంటే ముందురోజు ఆయన ఈ ఆహ్వానాన్ని ఒప్పుకున్నారు. బహుశా శ్రీమెహతబ్‌షాను ఆహ్వానించక పోవడమే దీనికి కారణం అయి ఉండవచ్చు అని, వాళ్ళలో ఒక తెలివయిన వ్యక్తి అన్నాడు. కావున వాళ్ళువెళ్ళి మెహతబ్‌షాను ఆహ్వానించారు. అప్పుడు ఇద్దరూ ఒకే టాంగాలో బచులాల్ ఇంటికి వచ్చారు. శ్రీమెహతబ్‌షా బసచేసేందుకు దగ్గరలోని ఒకగృహంలోను, శ్రీమహారాజుకు శ్రీరామ మందిరంలోనూ ఏర్పాటుచేసారు. కానీ చివరికి శ్రీమహారాజుకూడా ఆగృహానికే వెళ్ళారు. అందరూ భోజనాలు చేసారు, అప్పుడు శ్రీమెహతబ్‌షా తన శిష్యులతో తనకు పంజాబ్ వెళ్ళేందుకు టిక్కెట్టు తెమ్మని చెప్పారు. సగం కట్టడం అయిన మసీదు కట్టడం పూర్తిఅయిన తరువాతనే శ్రీమెహతబ్‌షాను కురుం వదలవలసిందిగా షేక్‌కడు అర్ధించాడు. అటుపిమ్మట...నాకు పంజాబ్ వెళ్ళడానికి శ్రీగజానన్ మహారాజునుండి ఆదేశంవచ్చింది, కావుననేను ఏవిధమయిన విలంబన చెయ్యకుండా వెళ్ళితీరాలి, నేను మీకు నిజం చెబుతున్నాను, శ్రీగజానన్ మహారాజు కృపవల్ల ఆమసీదు కట్టడం పూర్తి అవుతుంది. యోగులు మతబేధం నమ్మక అన్ని మతాలు ఒకటిగానే వాళ్ళు చూస్తారు, ఈవిధంగా మసీదులకు, మతానికి అవసరంలేని ప్రాముఖ్యత ఇస్తే మీఅందరినీ నాశనం చేస్తుంది. గుడి, మసీదు రెండూకూడా ఒకే రకమయిన సామాగ్రితో కట్టబడ్డాయి, కానీ వాటి ఆకారాలు వేరవడంవల్ల కొట్టుకోవడం మూర్ఖత్వం. ముస్లింలు మాత్రమే భగవంతునికి చెందినవారు, హిందువులు భూతాలకి చెందినవారు అని అనడం మీ ఉద్దేశ్యమా ? పూర్తి మానవాళి మంచికోరి తెలివిగా ఆలోచించండి, ముస్లింలను, హిందువులను ఒకే భగవంతుడు సృష్టించాడు అని గుర్తుంచుకోండి. తమతమ మతాన్ని ప్రేమించాలి కానీ దానితోపాటు ఇతరమతాలనికూడా గౌరవించాలి. ఆ విధమయిన ఆలోచన లేకపోతే సంతోషం అనేది చాలాదూరంగా ఉంటుంది. ఇక ఇప్పుడు వెళ్ళండి. మసీదు కట్టడంపని శ్రీమాహారాజు కృపవల్ల పూర్తి అవుతుంది అని శ్రీమెహతబ్‌షా అన్నారు.

శ్రీమెహతబ్‌షా వెళ్ళిపోయారు, తరువాత ఎప్పటికి తిరిగి రాలేదు. హిందువులు, ముస్లింలు ఇద్దరూకూడా ఈసలహా గూర్చి ఆలోచించాలి. శ్రీమహారాజు, శ్రీమెహతబ్‌షాను కొట్టినా ఆయన హృదయం పూర్తిగా అతనిమీద ప్రేమతో నిండిఉంది. అందులో ఏవిధమయిన మాలిన్యంలేదు. శ్రీమహారాజు మెహతబ్‌షా లేకుండా వెళ్ళి భోజనం చెయ్యలేదు, ఈవిషయం మీద అందరూ ఆలోచించాలి.

బాపూరావు భార్య బాణామతి చిక్కులో ఇరికింది. ఒకనిమిషానికి నుదిటిమీద కుంకం వస్తే ఇంకోక్షణంలో మెడలోతాడు వచ్చేది, ఒక్కోసారి ఆమె బట్టలో మంటతో వెలిగేవి, ఒక్కోక్కప్పుడు నల్లచారలు వీపుమీద వచ్చేవి, ఆరవేసిన ఆమె బట్టలకు నిప్పు అంటుకునేది. ఈవిధమయిన విచిత్రమయిన పిచ్చిసంగతులు ఆమె ఆరోగ్యం దెబ్బతీసాయి. ఆమెకు భోజనంమీద చవిపోయి చివరికి చాలా నీరసించిపోయింది. బాపూరావు ఆమె నయమవడం కోసం చాలా డబ్బు ఖర్చుపెట్టాడు, కానీ ఉపయోగం లేకపోయింది. చివరికి మిగిలిన ఒకేఒక ఉపాయంగా అతను శ్రీగజానన్ మహారాజుకు లొంగిపోయి, చేతులు కట్టుకుని... మహారాజ్ నాభార్య బాణామతితో బాధపడుతోంది, నేను నాసాయశక్తులా ప్రయత్నించాను, కానీ ఫలితం లేకపోయింది. నేను పూర్తిగా ఈ బాధతో విసిగిపోయాను. మీరు నివసించే స్థలంలో బాణామతి ఎలా చొరపడగలదు ? ఒక నక్కకి సింహం గుహలోకి వచ్చి అరవడానికి ఎంతధైర్యం ? కస్తూరి దరిదాపులలో ఉండగా మురికివాసన ఎలా ఉండగలదు ? అని అన్నాడు. ఇది విన్న శ్రీమహారాజు బాపురావు భార్యవైపు చూసారు అంతే బాణామతి మాయం అయింది.


ఒకసారి శ్రీమహారాజు తన పరిభ్రమణాలలో, తనతోటి యోగి సోదరుడయిన శ్రీనరసింహాజీని కలిసేందుకు అకోట్ చేరతారు. ఆయన మఠం దగ్గర ఒక బావిఉంది. శ్రీమహారాజు వెళ్ళి కాళ్ళు బావిలో వేళ్ళాడేట్టు ఆబావి గట్టుమీద కూర్చున్నారు. ఆయన తదేకంగా బావిలోకి చూస్తున్నారు. అందరూ ఆయన ఇలా చెయ్యడంచూసి ఆశ్చర్యపోయారు. నరసంహాజీ అయితే ఆయనని ఆవిధంగా చూస్తూ ఉండడానికి కారణం అడిగారు. గోదావరి, భగిరధి మరియు యమునను నేను ఈబావిలో చూస్తున్నాను, ఇంకా ఏ పుణ్యనదులు వాటితోపాటు ఉన్నాయో నేను తెలుసుకుందామని. నీకు రోజూ వాటి నీళ్ళు స్నానానికి దొరుకుతూంటే, నేను ఎందుకు ఆ ఆనందంనుండి వంచితుడిని కావాలి ? ఈ నదులన్నీ పైకి వచ్చి నాకు పవిత్ర స్నానం చేయించాలి. అలా అవి చేసేంతవరకూ నేను ఈస్థలం వదలను అని శ్రీమహారాజు అన్నారు.

ఈవిధంగా ఆయన అనడం విన్న ప్రజలు, ఆవిధంగా జరగాలని అనుకోవడానికి ఆయనకు నిజంగా పిచ్చి అని తలచారు. కానీ కొద్ది క్షణాలతరువాత ఆబావిలో నీరు ధారలాగా ఉబికి వచ్చి శ్రీమహారాజుమీద పడింది. ఆయన ప్రజలందరినీ తనతో ఈ పుణ్య నదులయిన గంగ, యమున, గోదావరి మరియు ఇతర నదుల అన్నిటి నీళ్ళతో స్నానం చేయడంలో కలవమని పిలిచారు. నమ్మకం ఉన్నవాళ్ళు వెళ్ళి శ్రీమహారాజుతోపాటు ఆ పవిత్ర స్నానం చేసారు. శక్తివంతుడయిన భగవంతుడు ఎల్లప్పుడూ యోగుల కోరిక నెరవేర్చుతూ ఉంటారు. స్నానం అయిన తరయవాత శ్రీమహారాజు వెళ్ళి పోయారు, ఆధార వెనక్కి వెళ్ళిపోయి బావిలో నీళ్ళు ముందటి సహజ స్థితికి వచ్చాయి. శ్రీమహారాజు శ్రీనరసింహజీని కలసి మనోవేగంతో షేగాం వెళ్ళిపోయారు.

శ్రీదాస్గణు చేత వ్రాయబడ్డ ఈ గజానన్ విజయ గ్రంథం భక్తులకు రక్షకునిగా నిరూపించుగాక

"శుభం భవతు"

17. అధ్యాయము సంపూర్ణము.



బాపుకాలేను మహారాజు ఆశీర్వదించిన దృశ్యం

## 18. అధ్యాయము

**శ్రీగణేశాయనమః** చిద్విలాసా జై, ఓ గోవిందా, శ్రీనివాసా, ఓ ఆనందభండారా, దిగజారినవారి సోదరుడా, నావైపు చూడండి. ఓకేశవా కేశీమర్ధనా, మాధవా, మధుసూధనా, ఓ పూతన సంహారా, పాడురంగా, రుక్మిణీవరా, నాకు ఏదికావాలో మీకుతెలుసు. పైకి చెప్పడం అవసరమా ? మీ భక్తుల కోరికలన్నీ మీరు తీరుస్తారని పురాణాలు చెపుతున్నాయి. పూర్తిగా మీవాడయిన ఈ దాస్‌గణు కోరికలు పూర్తిచెయ్యమని నేను మిమ్మల్ని అర్ధిస్తున్నాను.

**భాయిజాబాయి అనేపేరుగల భక్తురాలు అకోట్ దగ్గర ముండగాంలో ఉండేది. ఆమె హల్దీమాలి అనే కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి శివరాం, తల్లి భులాబాయి. ఆమెకు చిన్నతనంలోనే వివాహం చెయ్యబడింది. ప్రతీదీ వారివారి కర్మప్రకారం అవుతాయి. భాయిజా రజస్వల అయ్యాకా, ఆమె తండ్రి తన అల్లుడి ఇంటికి తీసుకు వెళ్ళాడు, కానీ లాభంలేకపోయింది. ఎందుకంటే ఆ అల్లుడు నపుంసకుడిగా ఉన్నాడు. ఈవిషయం భాయిజా తల్లి తండ్రులను బాధించింది. ఆమె యవ్వన వయసుచూసి భులాబాయి వేరే ఎవరితో అయినా వివాహం చెయ్యమని సలహాఇచ్చింది. శివరాం దానికి అంగీకరంచక, ఒక్కోసారి కొంతకాలం గడిచాక పురుషత్వం** చురుకుగా అవుతుంది అనిఅన్నాడు. కావున వాళ్ళు భాయిజాను ఆమె భర్తదగ్గర వదిలి వేచిచూద్దాం, బహుశా సరి అయిన ఔషదసేవ వల్ల పురుషత్వం రావచ్చునేమో అని నిశ్చయించారు. వాళ్ళిద్దరూ తిరిగి ముండగాం వచ్చేసారు. 15 / 16 సం. వయసుకల భాయిజా, గోధుమ వర్ణంతో, యవ్వన శరీరం కలిగి ఉంది. ఆమె పొడుగయిన ఖాయం, అందమైన కళ్ళు, సూటిగా ఉన్నముక్కుతో ఏరసికుడినయినా ఆకర్షించే శక్తి కలిగిఉంది. ఆమెభర్త అన్నగారు ఈమె అందానికి మోహితుడై ఆమెతో ప్రేమసాగించాలని అనుకున్నాడు. చాలావిధాలుగా ప్రయత్నించాడు, తనని భర్తగా ఆమెను పరిగణించమని అన్నాడు. జీవితాంతం పోషిస్తాననికూడా ఆమెకు వాగ్దానం చేసాడు. ఆమెను ఊరించడానికి అతను చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్ధం అయ్యాయి. ఈ జరుగుతున్న ఘటనలవల్ల.... ఓభగవంతుడా నన్ను ఎందుకు ఇలా బాధ పెడుతున్నావు ? చిన్నప్పటినుండి నేను మీపాద పూజచేసాను, ఇదేనా నేను చేసిన పూజలకు పొందేఫలం ? నాకు వివాహంచెయ్యబడ్డ మనిషి నపుంసకుడిగా రుజువయ్యాడు, మరి నాకు నా భవిష్యత్తు తెలుసు. ఒకవిధంగా ఇది మంచిదే, ఎందుకంటే నేను పూర్తిగా మీపాదాలకు అంకితం అవవచ్చు. వేరే ఏపురుషుడూ నన్ను తాకకూడదు అనేదే నా ఒకేఒక అర్ధింపు అని భాయిజా ప్రార్ధించింది.

ఒకరోజు రాత్రి ఆమెభర్త అన్నగారు, ఆమెదగ్గరకు వచ్చి తన కోరిక ఆమెకు తెలియ చేసాడు. కానీ అతని ఈ తప్పుపనిని భాయిజా నిరాకరిస్తూ సిగ్గులేని వాడివి అంది. భర్తయొక్క అన్న తండ్రితో సమానం కాబట్టి ఆవిధంగా ప్రవర్తించాలి అని అతనికి సూచించింది. ఆమెమాటలు లెక్కచెయ్యక, ఆమెను పట్టుకోడానికి ప్రయత్నించాడు, అప్పుడే అతని కొడుకు మొదటి అంతస్తునుండి క్రిందపడి తలకి బాగా గాయం అవడం విన్నాడు. భాయిజా పరుగున వెళ్ళి ఆపిల్లవాడిని ఒడిలోకి తీసుకుని మందులు రాసింది. తరువాత ఇతర స్త్రీలమీద మోహంమానుకోమని పాఠంనేర్చుకోమని భాయిజా అతనితో అంది. పిల్లవాడి గాయంచూసి, తనుచేసిన పనికి పశ్చాత్తాపడి తరువాత భాయిజాను ఎప్పుడూ విసిగించలేదు. శివరాం తరువాత తన కూతురును ముండగాం తీసుకుని వెళ్ళాడు. భులాబాయి శ్రీగజానన్ మహారాజు దగ్గరకు వెళ్ళి, భాయిజా భవిష్యత్తు గురించి అడగవలసిందిగా తనభర్తకు సూచనఇచ్చింది. అప్పుడు వాళ్ళు ఇద్దరూ భాయిజాతో కలసి షేగాం వెళ్ళి శ్రీమహారాజు ముందు సాష్టాంగపడి భాయిజాకు పిల్లలు కలగాలని దీవించమంటారు. శ్రీమహారాజు నవ్వి... ఈమెకు పిల్లలు పుట్టేగతిలేదు. ప్రపంచంలో మగవాళ్ళంతా ఆమెకు తండ్రివంటి వారు, కాబట్టి ఆమె వివాహం విషయం మర్చిపోవడం మంచిది అన్నారు. శ్రీమహారాజునుండి ఇలావినడంతో శివరాం బాధపడ్డాడు. వాళ్ళు ముండగాం తిరిగి వచ్చారు. కాని భవిష్యత్తు తెలుసుకున్న భాయిజా మాత్రం అమితఆనందం పొందింది. మరియు ఈషేగాం దర్శించడంతో ఆమె శ్రీమహారాజు యొక్క దృఢమయిన భక్తురాలయింది.

ముండగాంకే చెందిన పుండలీకునితో, భాయిజా క్రమంగా షేగాం వెళ్ళడం మొదలు పెట్టింది. ఈవిధంగా షేగాం వెళ్ళడంలో ఆమె వైవాహిక జీవితం బాగుపడుతుందేమో అనితలచి తల్లితండ్రులు దీనికి ఏవిధమయిన అభ్యంతరం చెయ్యలేదు. కానీ ఈవిధంగా పుండలీకునితో షేగాం ఆమె వెళ్ళడం మిగిలిన వాళ్ళ మనసులో శంక ప్రారంభమయింది. మరియు భాయిజా పుండలీకులు ఈవిధంగా షేగాం వెళ్ళేనెపంతో వారిశరీరక వాంఛలు తీర్చుకుంటున్నారని పుకార్లు ప్రారంభించారు. ఇంకా పుండలీకుడు మరాఠా జాతికి చెందినవాడు, భాయిజా మాల జాతికి చెందింది కావున వాళ్ళు అభ్యంతరం తెలుపుతూ, వీళ్ళ ఈసంబంధం తెంచడానికి గొడవ గోల మొదలు పెట్టారు. కానీ వీళ్ళ ఇద్దరి హృదయాలు స్వచ్ఛమయినవి. యవ్వనంలో ఉన్న యువతీ యువకులు శరీరిక ఆకర్షణవల్లనే దగ్గరికి చేరతారని భులాయి, భాయిజాని తరచు పుండలీకుని దగ్గరకు వెళ్ళడానికి ఆడిపోసింది. అంతేకాక తమకులంలో ఎవరయినా సరిపడే వ్యక్తితో ఆమెకు వివాహం చెయ్యవలసిందిగా శివరాంకు ఆమె సలహాఇచ్చింది.

తరువాత ఆమె భయిజాను శ్రీగజానన్ మహారాజు దగ్గరకు తీసుకు వెళ్ళి, ఈ పుండలికునితో సంబంధానికి కారణం అడగాలని ఆలోచించింది. యోగులు అన్ని విషయాలు ఎరిగి ఉంటారని, శ్రీగజానన్ మహారాజు ఎప్పటికీ చెడువాసన వెయ్యని గంధం చెక్కలాంటి వారని ఆమె నమ్మకం. భులాబాయి, శివరాం, భాయిజా మరియు పుండలీకులు కలిసి, షేగాం వెళ్ళి శ్రీమహారాజుకు నమస్కరించారు. పుండలీకుని చూస్తూ....

పుండలీకా భాయిజా క్రితం జన్మలో నీసోదరి, కాబట్టి ప్రజలు హేళన చేసినాసరే ఆమెకు నీ ఆత్మీయతను ఇవ్వడం మానకు. మీరిద్దరూ కలిసి ఆ మహాశక్తి వంతుడయిన భగవంతుడుని ఆరాధించండి. భులాయి నువ్వుకూడా నీకూతురు చేస్తున్న పనికి అభ్యంతరం చెప్పడంకానీ ధూషించడం కానీ చెయ్య కూడదు. ఈమె పుండలీకుని సోదరి, అంతేకాక భాయిజాకు భర్తను పొందేప్రాప్తి లేదు. పంఢరపూరు లోని జానాబాయిలా ఈమె జీవితాంతం కుమారిగానే ఉంటుంది. జానాబాయికి నామదేవ్ గురువుగా దొరికారు, భాయిజా నాకు వశమయింది. కాబట్టి నాజానాబాయిని ఎవరూ ఇబ్బంది పెట్టకూడదు అని శ్రీమహారాజు అన్నారు. ఈ మాటలు విన్న శివరాం ఆత్మీయతాభావంతో ఉప్పొంగి ఏమీ మాటలాడలేక పోయాడు. తరువాత వాళ్ళు భాయిజాతో ముండగాం వచ్చారు. అప్పటినుండి ఆమెను పుండలీకునితో షేగాం వెళ్ళడానికి ఎప్పుడూకూడా అభ్యంతరం చెయ్యలేదు.

శ్రీమహారాజు ఎప్పుడూ తన భక్తులను ఎలా కాపాడుతూ ఉంటారనే కథ ఇప్పుడు నేను చెపుతాను:..... డా. భవ్‌కావర్ అనే అతను ఖాంగాంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిఅధికారిగా ఉండేవాడు. ఇతనికి భయానకమైన శెగగడ్డ ఒకటి వేసింది. దీనివైద్యం కోసం బుల్‌దానా, అకోలా మరియు అమరావతి నుండి ప్రాముఖ్యతగల వైద్యులను తీసుకు వచ్చారు. మందులతో, శస్త్రచికిత్సతో చేసిన అన్ని ప్రయత్నాలు, భవ్‌కు ఉపశమనం కలిగించడంలో విఫలమయ్యాయి. భరించలేని నొప్పివల్ల మంచంలోనే అసహనంగా పడిఉన్నాడు. భవ్ యొక్క ఈవ్యాధికి అతని అన్న చాలా చింతితుడు అయ్యాడు. శ్రీగజానన్ మహారాజు పవిత్ర పాదాలు తలుచుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదు. ఇలా అనుకుంటూ భవ్ చేతులు కట్టుకుని తన రక్షణకువచ్చి ఈవ్యాధినుండి తనని నయంచెయ్యమని శ్రీమహారాజును ప్రార్ధించాడు. అర్ధరాత్రి, చిట్టచీకటి, నక్కలు అరుస్తున్న సమయంలో, ఒకచక్కని ఎడ్లజోడితో గూడుకల ఒక ఎడ్లబండి డాక్టరు ఇంటికి వచ్చింది. డాక్టరు తన మంచంమీద నుండి ఈవిధంగా బండివచ్చి తన ఇంటిదగ్గర ఆగడం చూడగలిగాడు. ఒక బ్రాహ్మణుడు ఆబండిలోనుండి దిగి డాక్టరు ఇంటి తలుపు కొట్టాడు. అతని సోదరుడు తలుపుతీసి ఆవచ్చిన వ్యక్తిని రాకకు కారణం అడిగాడు. ఆ బ్రాహ్మణుడు తనపేరు గజ అని షేగాంనుండి తీర్ధం, అంగారుతో భవ్‌కావర్ కొరకు వచ్చానని అన్నాడు. ఇంకా, బాధిస్తున్న ఆ శగగడ్డకు ఈఅంగారు రాసి, నోటిలో తీర్ధంపొయ్యమని ఆయన సలహా ఇచ్చారు. ఆవిదంగా ఆరెండు వస్తువులు భవ్ సోదరునికి ఇచ్చి ఉండేందుకు తనదగ్గర సమయం లేదని ఆ బ్రాహ్మణుడు వెళ్ళిపోయాడు. ఇది అంతావిన్న భవ్ వెంటనే ఆయన్ని వెనక్కి పిలవడానికి ఒకమనిషిని పంపించాడు, కానీ అతని అతాపతా గాని, ఆఎడ్లబండి జాడకాని వారికి తెలియలేదు. అప్పుడు భవ్ ఆ అంగారు గడ్డమీద రాసుకున్నాడు. వెంటనే అది చిట్లి చీము రావడం మొదలయింది. ఒక గంటలో మొత్తంచీము అంతా బయటకుపోయి భవ్‌కు గాఢనిద్ర పట్టింది. తదుపరి అతను పూర్తిగా కోలుకున్నాక శ్రీమహారాజుకు ధన్యవాదం తెలిపేందుకు షేగాంవెళ్ళాడు. భవ్‌నుచూసి నవ్వుతూ ఆరోజురాత్రి నువ్వు కనీసం గడ్డిఅయినా నా ఎడ్లకు ఇవ్వలేదు అని శ్రీమహారాజు అన్నారు. తీర్ధం అంగారు తెచ్చిన ఆ నిశాచరుడు శ్రీమహారాజే అని భవ్ అర్ధం చేసుకున్నాడు. భవ్ అప్పుడు కృతజ్ఞతా పూర్వకంగా షేగాంలో ప్రజలకు భోజనం తినిపించాడు.

ఒకసారి శ్రీమహారాజు చంద్రభాగ నదీతీరాన్న ఉన్న విఠ్ఠలభగవానుని కలిసేందుకు పంఢరపూరు వెళ్ళారు. ఈయనతో పాటు అనేక మంది భక్తులు కూడా ఉన్నారు. ఆషాఢ ఏకాదశి శుభసందర్భంలో పంఢరపూరు వెళ్ళేందకు చాలామంది ఉండబట్టి, ప్రభుత్వం ప్రత్యేక రైలుబండ్లు ఏర్పాటు చేసింది. జగ్గు, అబాపాటిల్, బాపునా మరియు అనేక మంది శ్రీమహారాజుతో ముందు నాగ్ఝరి వెళ్ళారు. నాగ్ఝరిలో ఒక కొండగుట్ట మీద ఒకసొరంగం ఉంది, చాలా ప్రాకృతిక సెలయేర్లు ఆకొండగుట్ట దగ్గర ఉండడంవల్ల ఆప్రదేశం నాగ్ఝరి అని పిలవబడింది. ఈనాగ్ఝరి దగ్గర ఉన్నగుహలోనే మహా యోగి అయిన శ్రీగోమాజి సమాధి తీసుకుని భగవంతునిలో కలసిపోయారు. మహద్జిపాటిల్‌కు మొదటి గురువు శ్రీగోమాజి మహారాజు. ఈయననుండే పాటిల్ సామ్రాజ్యం సంరక్షణ మరియు ప్రగతికోసం శ్రీమహద్జిపాటిల్ ఆశీర్వాదం పొందాడు. అందువల్లనే పంఢరపూరు వెళ్ళేప్పుడు, షేగాం పాటిల్ ముందు నాగ్ఝరి వెళ్ళి, శ్రీగోమాజికి తమనమస్కారాలు తెలిపి ముందుకు వెళ్ళేవారు. ఈ ఆనవాయితీ వల్లనే పంఢరపూరు వెళుతూ వీళ్ళుముందు నాగ్ఝరిలో దిగారు. హరిపాటిల్‌తోపాటు, శ్రీమహారాజు, బాపునా ఇంకా ఒక 50 మంది ఇతరులు ఉన్నరు. ఆరోజు ఆషాఢ శుద్ధ నవమి. వేలకొలది వార్‌కారిలు(క్రమంగా దర్శించేవారు పంఢరపూరు చేరడం ప్రారంభించారు. ఆకాశం మేఘావృతమయి చిన్నగా వానపడుతోంది. పంఢరపూరు మానవ సముద్రంలా ఉండి, భూమిమీద వైకుంఠంలా కనిపించింది. ప్రదక్షిణకొరకు ఉన్న మందిర ప్రాంగణం అంతా జైజై రామకృష్ణహరి అనే భజనచేస్తున్న భక్తులతో నిండిపోయింది. వాతావరణం అంతా సంతోషంతో నిండిఉంది. నాథ్, నివృత్తి, ధ్యనేశ్వర్, సవతా, గోరాకుంభర్, శ్రీతుకోబా దెహకర్, సోపాన, ముక్తాబాయి, జనార్ధన్ వంటి యోగుల పల్లకిలు పంఢరపూరు చేరాయి. భక్తులు వీరికి అభివాదంగా బుక్కా గాలిలో చల్లారు. దీనితో ఆకాశం అంతా బుక్కాతో నిండి దీనిసుగంధం చుట్టూ వ్యాపించింది. పువ్వులూ, తులసి దళాలుకూడా ప్రజలు పల్లకిమీద వేసారు. అటువంటి వాతావరణంలో శ్రీమహారాజు పంఢరపూరు చేరి, ప్రదక్షిణకు వెళ్ళేదారిలో ఉన్న కుకాజీపాటిల్ ఇంటిలో బసచేసారు. చుట్టూ చాలామంది ప్రజలు ఉన్నారు. వీళ్ళని అదుపులో పెట్టేందుకు డజనులకొలది పొలీసులు అక్కడ హాజరు అయి ఉన్నారు.

ఏకాదశి రోజున బాపునా తప్ప మిగిలిన షేగాం ప్రజలు హరిపాటిల్‌తో కలిసి మందిరానికి వెళ్ళారు. బాపునా స్నానంకోసం వెళ్ళడంతో వెనక వదలబడ్డాడు. స్నానంనుండి తిరిగివచ్చిన అతనికి అందరూ అప్పటికే మందిరానికి వెళ్ళిపోయినట్టు తెలిసింది. అతనుకూడా త్వరగ వాళ్ళని అనుసరించేందుకు చూసాడు, కానీ మందిరం చుట్టూ చాలామంది ఉండడంతో పాపం బాపూనాకు ఎటువైపునుండి లోపలికి వెళ్ళడానికి దారిదొరకలేదు. నిస్సహాయంగా...ఓ విఠ్ఠలా, ఋషీకేశా నాతో ఇంత అసంతృప్తి ఎందుకు చెందావు. మీదర్శనంనాకు ఎందుకు ఇవ్వడంలేదు ? మీరు సవతామాలికి దర్శనం ఇవ్వడానికి అరణ్ వెళ్ళారు, అలానే ఓ పాండురంగా నన్ను కలవడానికి మందిరంనుండి రండి. అరణ్ అయితే 16 మైళ్ళు దూరంలోఉంది, కానినేను ఇప్పుడు మీమందిరం దగ్గరలో ఉన్నాను. మిమ్మల్ని ప్రజలు నిస్సహాయులకు సహాయుడవు అని పిలుస్తారు, మరి నన్ను ఎందుకు విస్మరిస్తున్నారు అని మనసులోనే బాపునా ప్రార్ధించాడు. అలా ప్రార్ధించి, ప్రార్ధించి చివరికి నిరాశతో సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చాడు. రోజంతాకూడా ఏమీ ఆహారం తీసుకోలేదు, పైగా ఈనిరాశ ఇంకా అతనిని పేలగాచేసి కృంగదీసింది.

విఠ్ఠలభగవానుని కలవాలన్న ఆయనకోరిక అంతతీవ్రమయినది. దానితో అతనిమనసు నిరంతరంగా మందిరం చుట్టూ తిరుగుతోంది. అందరూ బాపునాను చూసి అత్యంత దురదృష్టవంతుడవని నవ్వడం మొదలు పెట్టారు.

పంఢరపూరు వచ్చి, మందిరానికి వెళ్ళేబదులు దుకాణాలు దర్శిస్తూ తిరిగి ఉంటాడు అనిఅన్నారు. కొంతమంది అతను దురదృష్టవంతుడు, కపటి అనిఅన్నారు. మరికొంతమంది బాపూనాకు వేదాంతం అంతా తెలుసు కావున అతనికి మందిరానికి వెళ్ళవలసిన అవసరంలేదని వెక్కిరించారు. వేదాంతులు భగవంతుడు తమ మనసులోనే ఉన్నాడు, ఆరాళ్ళలో కాదు అని నమ్ముతారు, మూర్ఖులు మాత్రమే మందిరానికి వెళతారు, బాపునా పంఢరపూరు వచ్చేబదులు విఠోబాను షేగాం పిలిచి ఉండవలసింది అనిఅన్నారు. ఈ వేదాంతులు అనుభవం ఏమీలేకుండా, తము పాటించకుండా ఇతరులకు బోధిస్తారు, కనిపిస్తున్న భగవంతుడుని ఆరాధించకుండా ఆత్మజ్ఞానంకలగదని వీరు అర్థంచేసుకోరు. బాల్యం లేకుండా యవ్వనం పొందగలరా ? ఈవిధమయిన వెక్కిరింతలు అవహేళనలు బాపూనా మీద గురిపెట్టారు. ఎవరూ అతనిని ఈదాడినుండి కాపాడలేదు. అతను ఏవిధమయిన ఆహారం తీసుకోకుండా, నిశ్శబ్దంగా కూర్చున్నాడు. శ్రీమహారాజు అతని చుట్టూ జరుగుతున్న తతంగాన్ని చూస్తున్నారు. భగవంతుడు పేదల మరియు నిస్సహాయులను కాపాడేందుకు వస్తాడు. యోగుల సాంగత్యం పొందినవారు అదృష్టవంతులు.
బాపూనా విచారించకు రా నేను నీకు రుక్మిణీ రమణుని ఇప్పుడే చూపిస్తాను అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ శ్రీమహారాజు లేచి నిలుచుని తన కాళ్ళు విఠోబాలా ఉంచి, చేతులు నడుంమీద పెట్టారు. ఈభంగిమలో మెడలో తులసీదళాలు, పువ్వుల దండతో ఉన్న ఆయనను బాపూనా దర్శించాడు. ఆయన పాదాలకు నమస్కరించి పైకిచూసేసరికి తిరిగి విఠోబా స్థానంలో శ్రీమహారాజు కనిపించారు. ఈవిఠోబా దర్శనానికి బాపూనా అమిత ఆనందం పొందాడు. తరువాత అతను మందిరానికి వెళ్ళినప్పుడు సరిగ్గా శ్రీమహారాజు తనకు చూపించిన, కుకాజీవాడలో చూసిన భంగిమలాంటి విగ్రహం చూసాడు. మిగిలిన వాళ్ళు బాపూనాకు లభించిన ఈదర్శనం సంగతివిని, శ్రీమహారాజును తమకు కూడా విఠోబా దర్శనభాగ్యం కలిగించి దీవించమని వేడుకున్నారు. ముందు మీరు మీమనసును బాపూనాలా అభివృద్ధి చేసుకోండి, తరువాత విఠోబాను చూపిస్తాను. ఈదర్శనం అనేది బజారులో దొరికే మామూలు వస్తువుకాదు. బాపూనాకు లభించిన దర్శనంలాంటిది పొందడానికి పవిత్రమయిన మనసు కావాలి అని శ్రీమహారాజు సమాధానం ఇచ్చారు.

శ్రీమహారాజు పంఢరపూరులో బాపూనాకు విఠోబాను నిజంగా ఎలాచూపించారో చూడండి. ఇది ఆయన నిజమైన యోగికనుకనే. భగవంతునికి, యోగికి మధ్య బేధంలేదు. ఇది చక్కెర మరియు తియ్యదనం లాగా ఒకదానినుండి ఒకటి వేరు చెయ్యలేనివి. ప్రసాదంతీసుకున్న తరువాత అందరూ షేగాం తిరిగి వచ్చారు. విఠోబా ఆశీర్వచనాలతో బాపూనాకు కొడుకు పుట్టి చాలా తెలివయిన వాడిగా పెరిగాడు. యోగులకు చేసిన సేవ ఎప్పటికీ వృధాకాదు. విఠోబా ఆశీర్వచనాలవలన బాపూనాకు పిల్లవాడు కలిగాడు కావున అతనికి నామదేవ్ అని పేరు పెట్టారు.

కవాఠే బహుడె విదర్భనుండి వచ్చిన భక్తుడు కావడంవల్ల కుకాజీ వాడలో బసచేసాడు. ద్వాదశినాడు పంఢరపూరు కలరా వ్యాధికి చిక్కుకుంది. అనేక డజనుల మంది ప్రజలు మరణిస్తున్నారు. పోలీసులు వైద్యులసలహా మీదట ప్రజలను బలవంతంగా వెళ్ళగొడుతున్నారు. ఈ కవాఠే బహుడే భక్తుడికి కలరా వ్యాధి సోకింది. వాంతులు, విరేచనాలు అవుతున్నాయి. అతని శక్తి అంతా కోల్పోయి చాలా నీరసించిపోయాడు. ఎవరూ అతనికి సేవచేసి మందులివ్వడానికి రాలేదు. పోలీసుల భయంతో వైద్యులకు కూడా తెలియపరచలేదు. అతనిని మృత్యువు గుప్పిటిలో వదలి అందరూ వెళ్ళిపోయారు. మీరు అభివృద్ధిలో ఉన్నప్పుడే ప్రజలు మీస్నేహితులుగా ఉంటారు, విపరీత పరిస్థితులలో వాళ్ళు మిమ్మల్ని విడిచిపెడతారు. అటువంటి పరిస్థితులలో ఒక్క భగవంతుడే లేదా యోగులు మాత్రమే మీసహాయానికి వస్తారు. భక్తుడు కవాఠే బహుడే వరండాలో పడిఉండడం చూసి, శ్రీమహారాజు మిగిలిన భక్తులతో అతనిని తమతో తీసుకు వెళ్ళవలసిందిగా అన్నారు. ఇతను చావుకు దగ్గరలో ఉన్నాడు, మనం అతనికి సహాయం చెయ్యబోతే మనంకూడా ప్రమాదంలో పడతాము. మనదగ్గర 50 మంది ఉన్నారు, మరియు కలరా దావానలంలా పంఢరపూరులో వ్యాపిస్తోంది కావున ఇటువంటి పరిస్థితులలో ఒక్కక్షణం కూడా ఇక్కడ ఉండడం ఉచితంకాదు వెంటనే ఇక్కడనుండి బయటపడదాం అని వాళ్ళు అన్నారు. వాళ్ళ ప్రదేశానికే చెందిన వాళ్ళ సోదరుడిని ఆ పరిస్థితులలో వదిలివేయడం మూర్ఖత్వమని శ్రీమహారాజు అన్నారు. అప్పుడు శ్రీమహారాజు వెళ్ళి ఆ భక్తుని చెయ్యపట్టుకుని, లేచి కూర్చోడానికి సహాయంచేసి, రా లేచి నిలబడు, విదర్భ వెళదాం పద అన్నారు. నేను విదర్భ ఎలా వెళ్ళగలను ? నేను చావుకు దగ్గరవుతున్నాను, మరియు నా బంధువులు ఎవరూ తోడులేరు అని ఆభక్తుడు అన్నాడు. ఈవిధంగా భయపడకు, నీజీవితానికి ప్రమాదం తప్పింది అని శ్రీమహారాజు అన్నారు. ఇలా అంటూ శ్రీమహారాజు తన చేతిని ఆ భక్తుని తలమీద పెట్టారు. ఆ స్పర్శతోటే అతని వాంతులు, విరేచనాలు వెంటనే ఆగిపోయి అతనికి నిలబడడానికి శక్తి ఉన్నట్టు అనిపించింది. యోగుల చేతిలో ఉన్నమనిషిని మృత్యువు ఎలా తీసుకుపోగలదు ? ఒక గంటలో అతను పూర్తిగా కోలుకుని మిగిలిన వాళ్ళతో కలసి ఇంటికి తిరిగి వచ్చాడు. చావు పిడికిలినుండి రక్షించబడినందుకు అతను చాలా సంతోషించి శ్రీమహారాజు ముందు పదేపదే నమస్కారాలోచేసి, స్వామీజీ మీరునన్ను మృత్యువు నోటినుండి వెనక్కు తెచ్చారు అని అన్నాడు. ఈ అద్భుతాన్ని చూసిన భక్తులు శ్రీమహారాజుకు జైజైధ్వానాలు చేసారు. ఆవిధంగా శ్రీమహారాజుతో పంఢరపూరు వెళ్ళిన వాళ్ళంతా క్షేమంగా షేగాం తిరిగి వచ్చారు.

ఒక మహానిష్ఠాపరుడయిన బ్రాహ్మణుడు ఒకసారి శ్రీమహారాజు దర్శనానికి షేగాం వచ్చాడు. శ్రీమహారాజు గొప్పతనంవిని అతను చాలాదూర ప్రదేశం నుండి వచ్చాడు. చాలా నిష్ఠాపరుడు అవడంవల్ల, ఎవ్వరూ అతనిని ముట్టుకున్నాకూడా సహించలేక పోయేవాడు. కాబట్టి శ్రీమహారాజును చూసిన తరువాత, ఆయనను కలవడానికి అంత దూరంనుండి వచ్చినందుకు అతను పశ్చాత్తాపపడ్డాడు. శాస్త్రనిర్దేసితమయిన దైవకార్యాలకు విరుద్ధంగా ప్రవర్తించే శ్రీమహారాజును అతను పిచ్చివాడుగా భావించాడు. అందకే ప్రజలు అటువంటి పిచ్చివాడిని పూజిస్తూ ఉండడం అతనికి నచ్చలేదు. ఆ మఠంలో నీళ్ళకోసం నూతికి వెళ్ళే దారిలో ఒక కుక్క చచ్చిపడి ఉండడం అతను చూసాడు. కాబట్టి అక్కడికి వెళ్ళలేక ఎవరూ ఈ చచ్చిన కుక్కను తీసేందుకు లక్ష్యపెట్టటలేదు, పైగా ఈ గంజాయి తాగేవాడిని వీళ్ళు మహారాజు అని పిలుస్తున్నారు, ఈయన దర్శనానికి వచ్చిన నేను ఒక మూర్ఖుడిని అని గొణిగాడు. శ్రీమహారాజు ఇదివిని ఆ బ్రాహ్మణుని దగ్గరకు వెళ్ళి ఏవిధమయిన


అనుమానాలు పడకు. ఆకుక్క చనిపోలేదు, నిరభ్యంతరంగా నీ పూజచేసుకో అని అన్నారు. నీలా పిచ్చివాడిని కాను, ఒక గంటనుండి ఆకుక్క అక్కడ చచ్చిపడి ఉంది, దానిని తీసేందుకు ఎవరూ లక్ష్యపెట్టటంలేదు అని ఆ బ్రాహ్మణుడు కోపంగా సమాధానం చెప్పాడు. మేము తెలివిలేని అవివేకులం. నీవంటి జ్ఞానంకూడాలేదు, కానీ చింతించకు నీ కమండలం తీసుకుని నీళ్ళకోసం ఆనూతి దగ్గరకు నన్ను అనుసరించు అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ, శ్రీమహారాజు కుక్కదగ్గరకు వచ్చి కాళ్ళతో దానిని ముట్టుకున్నారు. అకస్మాత్తుగా అది లేచినిలబడింది. ఈవిచిత్రం ఆ బ్రాహ్మణుడిని మాటలేని వాడిని చేసింది. శ్రీమహారాజు గొప్పదనం అతను గ్రహించి, ఆయనను అవహేళన చేసినందుకు పశ్చాత్తాపపడ్డాడు. పాదాలకు నమస్కరిస్తూ నాతప్పుడు ప్రవర్తనని మన్నించమని ఆ బ్రాహ్మణుడు వేడుకున్నాడు. అదేరోజున అక్కడి వారందరికీ అన్నాదానంచేసి, అనుమానాలు పూర్తిగా తొలిగినవాడై, శ్రీమహారాజుకు పూర్తిగా లొంగిపోయాడు. తరువాత ప్రసాదం తీసుకుని, శ్రీగజానన్ మహారాజు స్వయంగా భగవంతుడేనని దృఢ అభిప్రాయంతో తిరిగి వెళ్ళిపోయాడు.

దాస్‌గణుచే రచించబడిన ఈ గజానన్ విజయ మహాగ్రంథం భక్తులను సరియైన మార్గంలో ఉండేందుకు దారి చూపించుగాక.

ఇది ఒక్కటే దాస్‌గణు కోరిక.

**"శుభం భవతు"**

18. **అధ్యాయము సంపూర్ణము.**



పంఢరపూరులో హరి పాటిల

# 19. అధ్యాయము

శ్రీగణేశాయనమః ఆనందం ఇచ్చేవాడా, అభేదా జై. ఎల్లప్పుడూ మీముందు శిరస్సు వంచుకుని నన్ను ఉండనివ్వండి. ఓరాఘువా, రఘుపతీ ఆలస్యం చెయ్యక దయచేసి వచ్చి నన్ను ఆశీర్వదించండి. క్రూరంగా ఉండడం మీవంటి గొప్పవాళ్ళకి శోభించదు. ఓఅనంతా నేను అన్న దాని గురించి ఒకసారి ఆలోచించండి. ఓ జగన్నాధా నేను మిమ్మల్ని అత్యంత నిజాయితో పిలుస్తున్నాను, ఈదాస్‌గణును నిరాశ పరచకండి.

శ్రీమహారాజు షేగాంలో ఉన్నప్పుడు, కాశీనాథ్ ఖండేరావ్ గరడే అనే బ్రాహ్మణుడు ఆయన దర్శనానికి వచ్చాడు. అతను మహారాజుముందు సాష్టాంగ పడ్డాడు. తన తండ్రి రాసినవిధంగా జీవన్ముక్తునిలో ఉండవలసిన గుర్తులన్నీ ఈయనలో ఉండడంచూసి అతను చాలా సంతోషించాడు. ఖాంగాం నుండి షేగాం శ్రీమహారాజు దర్శనానికి రావడానికి చాలా అదృష్టవంతుడిని అని తనలోతాను అనుకున్నాడు. అతను అలా అనుకుంటూ ఉండగా, శ్రీమహారాజు మోచేతితో కొంచెంతోసి, వెళ్ళు నీకోరిక ఫలించింది, పోస్టుమనిషి నీకోసం తంతితో వేచి చూస్తున్నాడు అని శ్రీమహారాజు అన్నారు. శ్రీమహారాజు అన్నదానికి అర్ధం అవగాహనకాక, కాశీనాథ్ కలవరపడ్డాడు. ఎందుకంటే ఆయనను ఏదీ అడగడానికి తను ఆయన దగ్గరకు రాలేదు. శ్రీమహారాజునే ఆయన అన్నదానికి అర్ధం అడుగుదామన్న సాహసంకూడా లేకపోయె. శ్రీమహారాజు ముందు చేతులు కట్టుకుని వంగి, తరువాత అతను ఖాంగాం తిరిగి వచ్చాడు.

ఖాంగాంలో నిజంగానే ఒక పోస్టుమనిషి తన ద్వారందగ్గర తంతితో వేచి చూస్తున్నాడు. త్వరత్వరగా ఆతంతి అందుకుని, తనకు మునిసిఫ్‌గా ఉన్నత పదవి లభించి, మోర్షికి వేసినట్టు అందులోని వార్త చూసాడు. అప్పుడు శ్రీమహారాజు మోచేతితో తనకు ఇచ్చిన పొడుపు గురించి అర్ధం అయింది. ఆయోగి యొక్క జ్ఞానానికి ఆశ్చర్యపోయాడు.

శ్రీబుటే ఆహ్వానంమీద ఒకసారి శ్రీమహారాజు నాగపూరు వెళ్ళారు. ఈ నాగపూరు ఒకకాలంలో భోంసలే రాజ్యానికి రాజధాని, కానీ ఇప్పుడు ఆ గొప్పదనం పోయింది. ఇదంతా స్వాతంత్రం కోల్పోవడం వల్లనే. ఒక యజమానిని ముష్టివానిగా మార్చింది. విదేశీయులమీద గొప్పదనం కురిపించింది. మారుతున్న సమయంవల్ల ఏనుగులు, గుర్రాలు, పల్లకిలూ అంతర్ధానమయి మోటర్లుకు చోటు ఇచ్చాయి, దీనికి ఎవరినీ నిందించలేము. సితబుల్దిలో శ్రీగోపాలబుటే నివాసగృహం ఉంది. శ్రీమహారాజును ఆగొప్ప భవనంలో ఒకపులిని కోటలో పెట్టినట్టు పెట్టారు. శ్రీమహారాజు ఎల్లకాలం తనతో ఉండాలని శ్రీబుటే వాంఛించాడు. షేగాం ప్రజలకు ఇతను శ్రీకృష్ణుని మధురకు తీసుకు వెళుతున్న అక్రూరుని లాగా కనిపించాడు. శ్రీమహారాజులేని షేగాం ఎడారిలా అవడంతో, భక్తులు హరిపాటిల్‌ను ఆయనను షేగాం వెనక్కు తేవలసిందిగా

అర్థించారు. శ్రీమహారాజులేని షేగాం జీవంలేని శరీరంలా ఉంది. భక్తులు హరిపాటిల్‌కు తను షేగాంకు ముఖ్యుడని మరియు బుటే ఒకగొప్ప షాహుకారని, మరి సహజంగా ఒక ఏనుగు ఇంకొక ఏనుగుతో తలపడాలి తప్ప తమలాంటి నక్కకాదని గుర్తుచేసారు. జాంబుమాలితో యుద్ధానికి హనుమంతుని ఎన్నుకున్నారు, అర్జునుడిని కర్ణునితో, అలా అంటూ హరిపాటిల్‌ను నాగపూరు వెళ్ళి శ్రీమహారాజును షేగాం వెనక్కు తేవలసిందిగా వాళ్ళు అర్థించారు. శ్రీకృష్ణుడు ఏవిధంగా అయితే అయిష్టంగా హస్తినాపూరులో బసచేసారో, అదేవిధంగా శ్రీమహారాజుకూడా అయిష్టంగానే శ్రీబుటేతో బసచేసారు, కానీ అతను అది లక్ష్య పెట్టక శ్రీమహారాజు షేగాం వెళ్ళేందుకు వదలలేదు. బుటే పవిత్రుడు, మంచిమనిషి అయినప్పటికీ ఆస్తిమీద చాలాగర్వం ఉండేది. శ్రీమహారాజుతో పాటు అనేకమంది ప్రజలకుకూడా ఇతను భోజనం పెట్టేవాడు, మరియు భజనలు రోజంతా జరిగేవి. కానీ షేగాంనుండి వచ్చిన ప్రజలను శ్రీమహారాజును చూసేందుకు అనుమతించబడేవారు కాదు. ఒకసారి కొంతమంది శ్రీమహారాజును వెనక్కు తిసుకు రావడానికి షేగాంనుండి వెళ్ళారు కానీ వాళ్ళు రిక్తహస్తాలతో వెనక్కి రావలసి వచ్చింది.

**ఇక ఇప్పుడు గొప్పభక్తుడయిన హరిపాటిల్ కొంతమంది స్నేహితులతో శ్రీమహారాజును వెనక్కు తీసుకు వచ్చేందుకు నాగపూరు బయలుదేరాడు. అతను షేగాంలో రైలు ఎక్కుతుంటే, నాగపూరులో ఓగోపాలా హరిపాటిల్ నాగపూరు వస్తున్నాడు, కాబట్టి అతను వచ్చేముందే నన్ను వెళ్ళనీ, అతను ఇక్కడికి చేరితే శాంతి భంగం అవుతుంది. అతను ఒక బాధ్యతగల అధికారి అని గుర్తుంచుకో. నీఆస్తి నీకు బలం కానీ అతను శరీరక బలంతో నన్ను తీసుకుపోతాడు అని శ్రీమహారాజు అన్నారు. హరిపాటిల్ నాగపూరు చేరి, తనని అటకాయిస్తున్న కాపరి వాడిని ప్రక్కకుతోసి,** బలపూర్వకంగా బుటే ఇంటిలో ప్రవేశించాడు. ఆ సమయంలో పెద్దపంక్తిలో బ్రాహ్మణులు భోజనం చేసేందుకు సిద్ధంగా కూర్చుని ఉన్నారు. వాళ్ళందరికీ వెండి కంచం, గిన్నెలలో వంటకాలు వడ్డించబడ్డాయి. మరియు వారందరికీ కూర్చునేందుకు సీసంచెక్కతో చేసిన పీటలు ఇవ్వబడ్డాయి. అనేక పదార్థాలు వడ్డించబడ్డాయి. వాళ్ళమధ్యలో ఎత్తయిన అలకంరించబడిన ఆసనంమీద శ్రీమహారాజు కూర్చున్నారు. బుటే ఆస్థివిషయం అటువంటిది. అతనిని నాగపూరు కుబేరుడు అని పిలవడం సమంజసమే. శ్రీమహారాజు, హరిపాటిల్‌ను ద్వారంలో చూడగానే అవు ఏవిధంగా దూడని కలవడానికి త్వరగా వెళుతుందో అదేవిధంగా శ్రీమహారాజు లేచి అతన్ని కలిసేందుకు వెళ్ళారు. ఓహరీ మనంషేగాం వెళ్ళిపోదాం. నేను ఇక్కడ ఉండదలచుకోలేదు. నువ్వు రావడం మంచిదయింది అని శ్రీమహారాజు అన్నారు. శ్రీమహారాజు బయటకు వెళ్ళిపోతూఉంటే గోపాల్ బుటే పరుగున వచ్చి ఆయనకాళ్ళు పట్టు కుంటూ ఓమహారాజ్ నన్నుఈవిధంగా తిరస్కరించకండి, దయచేసి భోజనంచేసి తరువాత మీకు ఎక్కడికి వెళ్ళాలన్నా వెళ్ళండి అని అన్నాడు.

**తరువాత హరిపాటిల్‌తో శ్రీమహారాజుతో పాటు ప్రసాదం తీసుకుని తనకు ఉపకారం చేయమని, ఆయన ఇక ఏమాత్రం ఉండరని నేను అర్థం చేసుకున్నాను. ఈబ్రాహ్మణుల సమక్షంలో నాగౌరవం కాపాడమని మిమ్మల్ని అర్థిస్తున్నాను. శ్రీమహారాజు భోజనం తీసుకోకుండా వెళ్ళిపోతే ఈ బ్రాహ్మణులు కూడా తినరు, అది నాకు ఈ నాగపూరులో ఒక గొప్ప అవమానం, తిరస్కృతి అవుతాయి అని బుటే అన్నాడు. అతను**

అంగీకరించి, శ్రీమహారాజు, మరియు ఇతర షేగాం భక్తులతో ఆగి భోజనం చేసారు. భోజనం అయిన తరువాత, శ్రీమహారాజు వెనుతిరగడానికి తయారు అవుతుండగా, అనేక మంది ఆయన దర్శనానికి వచ్చారు. గోపాల్ బుటే భార్య అయిన సౌభాగ్యవతి. జనక్‌బాయి చాలా పవిత్రమైన స్త్రీ. అతని ఇంటి లక్ష్మి. ఆమె శ్రీమహారాజు పాదాలనుచూస్తూ, తనకోరిక పూర్తికాలేదు అంది. శ్రీమహారాజు అర్ధంచేసుకుని, ఆమె నుదిటిమీద కుంకుమ అద్ది, నీకు మరొక కొడుకు పుడతాడు, అతను అత్యంత ప్రయోజకుడుగా నిరూపించుకుంటాడు, చివరికి నువ్వు ఈజన్మలోనే నీభర్త సన్నిధిలో మోక్షం పొందుతావు అని అన్నారు. ఆవిధంగా ఆమెను ఆశీర్వదిస్తూ, శ్రీమహారాజు సితాబుల్‌ది వదలి రఘుజీరాజే భవనానికి వెళ్ళారు. రఘుజి చాలా ఉదారుడు, సజ్జనుడు, పవిత్రమయిన వాడు మరియు శ్రీరాముని భక్తుడు. ఈ అనిశ్చితమైన ప్రపంచకంలో తన రాజ్యం అయితే అతను పోగొట్టుకున్నాడు కానీ శ్రీమహారాజు రూపంలో దైవలోకం వంటిరాజ్యం సంపాదించాడు. అతను అత్యంత భక్తితో శ్రీమహారాజును పూజించాడు, తరువాత శ్రీమహారాజు రామటెక్ వెళ్ళి శ్రీరాముని దర్శనం చేసుకుని హరిపాటిల్‌తో కలసి షేగాం తిరిగి వచ్చారు. ధర్‌కళ్యాణ్‌కు చెందిన గొప్ప యోగి శ్రీరంగనాథ్ ఒకసారి శ్రీమహారాజును కలిసేందుకు షేగాం వచ్చారు, వాళ్ళు ఇద్దరూ ఆధ్యాత్మ మీద తమతమ అభిప్రాయాలను ఒకరికొకరు మిగిలిన వాళ్ళు అర్ధం చేసుకోలేని విధంగా తెలుపుకున్నారు.

మాన్గాంలో పుట్టి కృష్ణానది ఒడ్డున నివసిస్తూ కర్మమార్గం అనుసరించేవారు శ్రీవాసుదేవానంద సరస్వతి. ఈయన ఒకసారి షేగాం రావలసి ఉండగా ఓబాలా నాసోదరుడు ఒకరు రేపు నన్నుకలిసేందుకు వస్తున్నాడు. ఆయన సరిగా గౌరవించబడేట్టు చూడు. అతనుచాలా నిష్టాపరుడు, కాబట్టి పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచి, ఒక్క గుడ్డముక్కకూడా ఎక్కడా లేకుండా ఉండేట్టుచూడు. అలాంటిది ఏదయినా అతనుచూస్తే, చాలా చిరాకుపడి, జమదగ్నిలా కోపగించుకుంటాడు. ఆ కరహడ బ్రాహ్మణుడు ఎప్పుడూ శుభ్రంగా ఉండే గొప్పవిద్వానుడు. ఎట్టి పరిస్థితులలోనూ క్రమంగా దైవకృత్యాలు చెయ్యడం విషయంలో రాజీపడడు అని శ్రీమహారాజు బాలాభవ్‌తో అన్నారు. ఈవిధంగా శ్రీమహారాజు, బాలాభవ్‌తో ఆయన వచ్చే ముందురోజు అన్నారు. మరుసటిరోజు ఉదయం స్వామీజీ షేగాం వచ్చారు. వాళ్లు ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు. ఇద్దరూ అమిత ఆనందం పొందినట్టుగా కనిపించారు. ఒకళ్ళు తియ్యటి మల్లె వాసన అయితే, ఇంకొకళ్ళు గులాబీ, ఒకళ్ళు గంగ, ఇంకొకరు గోదావరి, ఒకళ్ళు పశుపతి స్వరూపం మరియొకరు శైషశయ్యపైన శయనించిన నారాయణుడు. స్వామీజీ మఠానికి వచ్చినప్పుడు, శ్రీగజానన్ మహారాజు తన మంచంమీద కూర్చుని వేళ్ళతో వాయిస్తున్నారు. స్వామీజీ చేరగానే ఆవాయించడం మాని, వాళ్ళ ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి, స్వామీజీ వెళ్ళడానికి అనుమతి అడిగారు, శ్రీమహారాజు చాలామంచిది అని అంగీకరిస్తున్నట్టు తలఊపారు. స్వామీజీ వెళ్ళిపోయారు. కానీ బాలాభవ్ కలవరపడి, తనసందేహం తొలగించవలసిందిగా శ్రీమహారాజును అర్ధించాడు. మీఇద్దరి ప్రవర్తనలూకూడా వేరుగా ఉన్నాయి, మరిమీరు ఆయనని మీసోదరుడు ఎలా అంటున్నారు ? దయచేసి నాకు విసదీకరించండి అని బాలా అన్నాడు.

బాలా నువ్వు మంచిప్రశ్న వేసావు అని శ్రీమహారాజు అన్నారు. భగవంతుడుని చేరేందుకు మూడు మార్గాలు ఉన్నాయి. ఇవి అన్నీకూడా నిన్ను ఆత్మజ్ఞానం అనే ఊరుకి తీసుకు వెళతాయి. అవి వేరువేరుగా కనపడి చూసేవాళ్ళని కలవర పెడతాయి. శుభ్రంగా ఉండడం, పట్టుపంచ

కట్టుకోవడం, ఎవరినీ ముట్టుకోకుండా ఉండడం రోజూ మూడుసార్లు పూజలు చేయడం, ఉపవాసం ఉండి నిష్టగా, క్రమశిక్షణగా విధులు పాటించడం వంటి వ్యవహారాలు కర్మమార్గానికి సంబంధించినవి. ఎవరయితే ఇవి పాటిస్తారో వాళ్ళే నిజమయిన జ్ఞానంఉన్న నిష్టాపరులు. ఈక్రమంలో ఏవిధంగా అయినా వక్రించినా, విస్మరించినా కర్మమార్గంనుండి వంచితుడవుతాడు. ఈమార్గంలో అతను చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎవరినీ మాటలతో నైనా నొప్పించరాదు. భక్తిమార్గం ఎన్నుకున్న వారికి మనసు స్ఫటికంలా నిష్కల్మషంగా ఉండాలి. ఒక్కచెడు ఆలోచన ఛాయ వచ్చినా వారు భక్తిరహస్యం నుండి వంచితులవుతారు. క్షమ, ప్రేమ, నిరాడంబరత ఖచ్చితంగా తోడుగా ఉండాలి. అతనికి వేదశాస్త్రాలు వినడం, పూజించడం మీద నమ్మకంఉండి నిరంతరం హరినామస్మరణ చెయ్యాలి. ఇవి భక్తిమార్గానికి అవసరమయిన నియమాలు. వీటిని సాధనచేసిన వారు శ్రీహరిని కలుస్తారు. నిజానికి ఆత్మజ్ఞానానికి ఇది అత్యంత సులభమయిన మార్గం, కానీ ఆకాశం ఎలాఅయితే మనకళ్ళకు దగ్గర ఉన్నట్టు కనిపిస్తుందో, ఇది పాటించడం, సాధనచెయ్యడం కర్మమార్గం కంటే కష్టమయినది.

ఇప్పుడు యోగమార్గం గురించివిను: యోగమార్గం మిగిలిన రెండిటికంటే కూడా ఎక్కువగా ప్రచలితమైనది, కానీ ఇది మనలోనే ఇమిడిఉంది. యోగమార్గం సాధన చేస్తున్నవారికి బయటనుండి ఏదీ అవసరంలేదు. ప్రపంచంలో ఏమయితే ఉన్నాయో అవిఅన్నీ మనలోనే మనంచూడవచ్చు. అలాలోపల ఉన్నవాటి సహాయంతో మనం యోగమార్గాన్ని అనుసరించాలి. దీనికోసం రేచక, కుంభక ఆసనాలు గూర్చి తెలియడం అవసరం మరియు ఇద, పింగళ నాడులగూర్చి, ధౌతి, ముద్రాతతక్ గూర్చి జ్ఞానం అవసరం. యోగమార్గం అనుసరించేవారు తనప్రగతికోసం మొదట కుండలిని, సుషుమ్న గూర్చి పూర్తి జ్ఞానంకలిగి ఉండాలి. వీటి అన్నిటి చిట్టచివరి ఫలం ఆత్మజ్ఞానం, కానీ ఆ ఆత్మను గూర్చి తెలుసుకోవడం దానిమీద ప్రేమ లేకుండాకాదు. ఏపని అయినా చేసేదానియందు ప్రేమలేకపోతే వృధాయే. కాబట్టి ఈమూడు విధాలయిన విజ్ఞానమార్గాలలోనూ ఈప్రేమ అనేదాన్ని రక్షించడం అవసరం. నలుపు, మంచిఛాయ, పొట్టి, పొడుగు, అందం, కురూపి అనేవి శరీరానికి సంబంధించినవి. వీటి ప్రభావం ఆత్మకి ఏమీ ఉండదు. శరీరాలు వేరుగా ఉన్నాకానీ ఆత్మ అందరికీ ఒక్కలాగే ఉంటుంది. అలానే ఇది మూడు విధములయిన జ్ఞానమార్గాలకూ వర్తిస్తుంది. బాహ్యంగా అవివేరుగా కనిపించినా, చివరి లక్ష్యం వీటి అన్నిటిదీ ఒక్కటే. ఒకసారి అవి లక్ష్యంచేరాకా, మార్గాలు వేరనేది మరిచిపోతాం. ఎవరు ఏమార్గాన్ని పాటిస్తారో వాళ్ళకి అది సాధ్యం అవుతుంది. ఎవరయితే తమలక్ష్యం చేరలేరో వాళ్ళుమాత్రమే తాము పాటించిన మార్గం గొప్పతనం నిరూపించేందుకు యుద్ధం చేస్తారు. ఈమూడు మార్గాలు అనుసరించిన వారందరూ, లక్ష్యం చేరిన మీదట యోగులయి ఒకరిలో ఒకరు కలిసి పోతారు.

వశిష్టుడు, వామదేవ్, జమదగ్ని, అత్రి, పరాసరు మరియు శాండిళ్యముని ఈలక్ష్యం కర్మమార్గం ద్వారా పొందారు. వ్యాస, నారద, కాయద కుమార, మారుతి, శబరి, అక్రూరుడు, ఉద్ధావ. సుధామ, పార్ధ మరియు విధురుడు భక్తియోగం అనుసరించారు. శ్రీశంకరాచార్య గురువార్, మఛ్చీంద్రకు సమానమైన ఫలం దొరికింది, వాళ్ళచివరి ఫలితంలో ఏవిధమయిన బేధంలేదు. అదే సాంప్రదాయం ఆ తరువాతకూడా కొనసాగుతోంది. కావున ఏవిధమయిన సంకోచంపడకు. కర్మమార్గం ప్రాముఖ్యతను శ్రీపాదవల్లభుడు కాపాడారు. గంగాపూరుకు చెందిన

మహాయోగి శ్రీనరసింహసరస్వతి కూడా ఇదేపని చేసారు. నామా, సవతా, ధ్యానేశ్వరు, సేనా, కన్హు, చోఖామహరు మరియు దామాజీపంత్ థానేదార్ భక్తిమార్గం అనుసరించారు. శ్రీగోండాకు చెందిన షేక్ మహమ్మదు, జాల్నాకు చెందిన ఆనందస్వామి, సురుజీ అంజనగాం కి చెందిన దేవనాథ్ మహారాజు యోగమార్గం ఇష్టపడ్డారు. ఇప్పుడు ప్రస్తుతం వాసుదేవ్ కర్మమార్గం అనుసరిస్తున్నారు. నేను ఇంకా అనేకులు భక్తిమార్గం ఇష్టపడ్డాం. పాలస్‌కు చెందిన దోండిబువా, సోన్‌గర్‌కు చెందిన నానా, జాల్నాకు చెందిన యశ్వంతరావు భక్తిమార్గంలో కృతార్ధులయారు. ఖల్లాఅమ్మా, షిరిడీ సాయిబాబా మరియు గులాబరావు కూడా చివరి లక్ష్యంఅయిన ఆత్మజ్ఞానం పొందారు. చాందూరు తాలూకాలో వార్‌ఖడేకు చెందిన యోగి అడ్‌కుజి, మురహాకు చెందిన యోగి జింగాజి మరియు నాగపూరు తాజుద్దీన్ బాబా భక్తిమార్గం అనుసరించారు. ఈయోగులందరూ వేరువేరు ప్రవర్తనలు కలిగి ఉన్నా, దేవునిలో ఒకటవడానికి అధికారం సంపాదించారు. ఏమార్గం అనేది విషయంకాదు, చిట్టచివరి లక్ష్యంచేరడం ప్రాముఖ్యం. పవిత్రులయిన మనుషులకు మోక్షమార్గానికి దారి చూపడానికి మేము ఈయోగి సోదరులం ఈప్రపంచంలోకి వచ్చాం.ఎవరి ఇష్టంవచ్చిన మార్గం వాళ్ళు ఎన్నుకుని చివరికి మోక్షంపొందాలి. ఇక ఎక్కువ ఏమీ అడగకు, అంతేకాక ఈవిషయాలగురించి కూడా ఎవరికీ చెప్పకు. నన్ను ఇలా పిచ్చివాడి వేషంలో శాంతిగా కూర్చోనివ్వు. ఎవరికయితే నామీద నమ్మకం ఉందో, నేను ఎవరిని ప్రేమిస్తున్నానో వాళ్ళకోరికలు మాత్రమే తీరుతాయి. నాకు మిగిలిన వాళ్ళ అవసరంలేదు. బ్రహ్మజ్ఞానం పశ్చాత్తాప పడేవాళ్ళకు చెప్పాలేతప్ప, నమ్మకంలేని వాళ్ళకికాదు. భగవంతుని కలవడానికి మనమార్గం మీద దృఢంగా ఉండాలి, అని శ్రీమహారాజు విశదీకరించారు. ఈవిధంగా ఉపదేశంవిన్న బాలాభవ్ ప్రేమతో ఉప్పొంగిపోయి, ఆనందభాష్పాలతో కళ్ళు కళకళలాడాయి. వర్ణనాతీతమయిన రీతిలో అతని మొత్తం శరీరంఅంతా అమిత ఆనందంతో కంపించింది. మానవోద్ధారణ కోసం అవతారం ఎత్తిన షేగాం యొక్క ఈమహాయోగికి బాలాభవ్ అభివందనలు చేసాడు.

సాలూబాయి శ్రీమహారాజు యొక్క నిజమయిన భక్తురాలు. ఒకసారి శ్రీమహారాజు ఆమెతో సాలూ పిండి, పప్పు దినుసులు తీసుకుని రాత్రిపగలు వంటచేస్తూ ఉండు. ఇక్కడికి వచ్చిన వాళ్ళందరికీ తినిపిస్తూ ఉండు. ఇలా చెయ్యడంవల్ల నీవు నారాయణుడిచేత ప్రేమించబడతావు అని అన్నారు. ఆ వైజాపూరుకు చెందిన సాలూబాయి ఇప్పటికీ షేగాంలో జీవించిఉంది. ప్రహ్లాదబువా జోషికి ఒకసారి శ్రీమహారాజు ఆశీర్వాదాలు పొందేందుకు అవకాశం వచ్చింది కానీ దురదృష్ట వశాత్తూ దానిని పోగొట్టుకున్నాడు.

ఖాంగాం దగ్గర జాలంబ్‌లో తులసీరాం అనే అతను ఉండేవాడు. అతని కుమారుడు ఆత్మారాం చాలా తెలివైనవాడు. ఇతనికి వేదాలంటే ప్రత్యేకమయిన ఇష్టత కలిగి, వాటి అధ్యయనం కోసం కాశీ వెళ్ళాడు. రోజా భగీరధి నదిలో స్నానంచెయ్యడం, భిక్షాటనచేసి వచ్చిన ఆహారం తీసుకోవడం మరియు వేదాభ్యాసానికి గురువు దగ్గరకు వెళ్ళడం ఇతని దినచర్య. దీనికి విరుద్ధంగా, చదువుకి బదులు ఇతరత్రములైన ఆనందోల్లాసాలలో సమయం వృధాచెయ్యడం అనేది ఇప్పటి విద్యార్ధుల ప్రవర్తన. ఇటువంటి ప్రవర్తనవలన వాళ్ళు ఏమయినా జ్ఞానంపొందగలరా ? ఆత్మారాం ఆవిధమైన వాడుకాదు. తన బాధ్యత బాగా తెలిసినవాడు. తన అభ్యాసం పూర్తిచేసిన తరువాత ఇంటికి వచ్చి,

మొదట తిన్నగా శ్రీమహారాజుకు అభివాదనలు తెలియ పరిచేందుకు షేగాం వెళ్ళాడు. ఆత్మారాంకు ఇప్పుడు వేదాలు తెలుసు, కానీ శ్రీమహారాజు జ్ఞానంతో వెలిగే సూర్యుడు. ఆత్మారాంతోపాటు వేద పఠనం చేసి, అవసరం అయినచోట సరిదిద్దారు. శ్రీమహారాజు ఈవిధంగా వేదాలు పఠించడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఆత్మారాం శ్రీమహారాజుతోనే ఉండడం కొనసాగించాడు. తేనెటీగ తేనెను ఎలా వదలగలదు ? జాలంబ్ నుండి రోజూ షేగాం వచ్చి తనసేవలు అందించేవాడు. అతని భక్తి ఎటువంటిదంటే, శ్రీమహారాజు భౌతిక ప్రపంచం వదిలేకాకూడా, ఆత్మారాం షేగాంలో ఉండి రోజూ సమాధికి పూజలు చేసాడు. ఈసేవలకోసం అతను ఏవిధమయిన తనఖా స్వీకరించలేదు, పైగా తన ఆస్థి అయిన ఇల్లు, కొంచెం స్థలం మందిర ట్రస్టుకి ఇచ్చివేసాడు. ఎవరు చేసిన దానం విలువ కాదు, కానీ ఎంతభక్తితో చేసారన్నది ముఖ్యం. శబరి రేగిపళ్ళు అర్పించడం ద్వారా శ్రీరాముని కృపను పొందింది, అదే ఇక్కడకూడా జరిగింది. స్వామి దత్తాత్రేయకేదార్, నారాయణజాంకర్ మరియు పాలమీద జీవించే దుదాహరిబువా వీళ్ళందరికీ శ్రీమహారాజుమీద నిజమయిన భక్తి ఉండేది.

ఇప్పుడు బాలాపూరు తాలుకాలో మోరుగాం భాకరేకు చెందిన మారుతీపంతు పత్వారి కథ వినండి. పొలంలో పంటకాపాడే సేవకు / పనికి మారుతిపంతుకు తిమాజీమాలి ఉన్నాడు. ఒకరోజు రాత్రి ఆపంట మోపును కాపలాకాస్తూ నిద్రపోయాడు. ఆ సమయంలో కొన్ని గాడిదలు పొలంలో చొరబడి, ధాన్యంతినడం మొదలు పెట్టాయి, కానీ మారుతి భక్తుడు అవడంవల్ల శ్రీమహారాజు పరుగున వెళ్ళి ధాన్యం రక్షించారు. అకస్మాత్తుగా పొలంలో ప్రత్యక్షంఅయి తిమాజీని లేవమని పిలిచి, తిమాజీ లేచిన తరువాత శ్రీమహారాజు పొలంనుండి అదృశ్యం అయ్యారు. అతను ఆగాడిదలను చూసి, వాటిని బయటకు తరిమి వేసాడు, కానీ తన యజమానికి ఈ నష్టంవల్ల వచ్చే కోపం గురించి ఆలోచించాడు. ఈవిధంగా ధాన్యం సంరక్షణలో తన విఫలత్వానికి తను యజమానికి చేసిన నమ్మకద్రోహాన్ని అతను గ్రహించాడు. సుమారు సగంవరకు ఆగుట్టలో నుండి ధాన్యం ఆగాడిదలు ఆరగించాయి. ఈవిదమయిన పనిఎడల తన నిర్లక్ష్యానికి ఏకారణం సాకుగా అతనికి కనిపించలేదు. తమ యజమాని బాగోగులు లక్ష్య పెట్టకుండా, దురుసుగా, అవినీతిగా ఉండే ప్రస్తుత పనివాళ్ళలా కాకుండా, ఆరోజులలో పనివాళ్ళు ఎటువంటి బాధ్యతతో ఉండేవారో చూడండి. తిమాజీ అటువంటి వాడుకాదు. ఈ నష్టానికి అతను దుఖించి తనని క్షమించుకుందుకు ఏకారణం తెలుసుకో లేకపోయాడు. ఈ నష్టానికి తను బాధ్యత వహించి తన యజమానిని క్షమించమని అర్థించేందుకు నిశ్చయించుకున్నాడు. తన యజమాని తనని ఖచ్చితంగా క్షమిస్తాడని అతనికి నమ్మకం. అతను తన యజమాని దగ్గరకు వెళ్ళి పాదాలు పట్టుకొని.... ఓ స్వామీ, నానిద్ర మీకు గొప్ప నష్టాన్ని కలిగించింది. నేను నిద్రపోతూ ఉండగా గాడిదలు సగంవరకు ధాన్యం ఆరగించాయి, దయచేసి పొలానికి వచ్చి నష్టం ఎంతఅయిందో అంచనా వెయ్యండి, అప్పుడే నాకు ఉపశమనం కలుగుతుంది అన్నాడు. దానికి తనకు పొలానికి వెళ్ళేందుకు సమయంలేదనీ, తను శ్రీగజానన్ మహారాజు దర్శనానికి షేగాం వెళుతున్నానని మారుతి అతనితో అన్నాడు. అక్కడ నుండి తిరిగి వచ్చిన తరువాత పొలానికి వస్తానని వాగ్దానం చేసాడు.

మారుతి ఉదయం 10 గం.కు షేగాం చేరాడు. శ్రీమహారాజు ఆసనంమీద కూర్చుని ఉన్నారు. ఆయన దగ్గరలో జగ్గుపాటిల్, బాలాభవ్ ఉన్నారు. మారుతిని చూసి నవ్వుతూ, నిన్నరాత్రి నీకోసం నేనుచాలా ఇబ్బంది పడవలసి వచ్చింది. మీరు నా భక్తులయి సోమరిపోతు పనివాళ్ళని పనిలో పెట్టి, మీరు హాయుగా ఇంటిదగ్గర నిద్రపోతూ, నాచేత కాపలావాడి పని చేయిస్తారు. మారుతీ నిన్నరాత్రి తిమాజీ నిద్రపోయేసరికి గాడిదలు నీపొలంలో చేరి ధాన్యం తినడం మొదలు పెట్టాయి. నేను వెళ్ళి తిమాజీని లేపి, ధాన్యం కాపాడవలసింది అనిచెప్పి వెనక్కి వచ్చాను అని శ్రీమహారాజు అన్నారు. మారుతి విషయం అర్ధంచేసుకుని, ఆయన పాదాలు ముట్టుకుని, మీరే మాఏకైక రక్షకులు. పిల్లల బాధ్యతలన్నీ తల్లిమీద ఉంటాయి. ఆవిధంగా మీరు మాతల్లి వంటివారు. మాకు ఉన్నది అంతా మీకు సంబంధించినదే, మరియు ప్రతీదీ మీచేతులలో ఉంది. ఆ ధాన్యంగుట్ట మీది, పేరుకి తిమాజీ నౌకరు, కానీ మీరు యావత్ ప్రపంచాన్ని ఇక్కడ కూర్చుని రక్షిస్తారు. పిల్లలు కలగచేసే అన్ని ఇబ్బందులనీ తల్లి సహిస్తుంది. నేను మీపిల్లవాడిని కాబట్టి మీరు పరుగున మోరగాం వెళ్ళి నష్టపోకుండా నన్ను కాపాడారు. దయచేసి ఎల్లప్పుడూ ఇటువంటి కృప నాయందు ఉండనివ్వండి. నేను ఇప్పుడు వెళ్ళి తిమాజీనీ పనిలోనించి తీసివేస్తాను అని అన్నాడు. లేదు లేదు తిమాజీని పనిలోనుండి తియ్యకు, అతను చాలా నమ్మకస్తుడని నాకు తెలుసు. గాడిదలు ధాన్యంతినడం చూసి అతనుచాలా పశ్చాత్తాప పడ్డాడు. అతను నీదగ్గరకు వచ్చి ఈనష్టం గురించి చెప్పలేదూ ? అంతేకాక పొలానికి వచ్చి, నష్టం ఎంతఅయిందో అంచనాకూడా వేయమని నిన్ను అర్ధించాడు, కానీ నువ్వు షేగాం వెళుతున్నానని, తిరిగి వచ్చాక పొలానికి వస్తానని అన్నావు అని శ్రీమహారాజు అన్నారు. శ్రీమహారాజు యొక్క ఈవిధమయిన అపరితమైన కృపకు మారుతి అమిత ఆనందంపొందాడు. ఆయనకు గాడిదలు పొలంలో చొరబడ్డట్టు ఎవరూ చెప్పలేదు, కానీ ఆయన స్వయంశక్తివల్ల తెలుసుకున్నారు.

శక సం. 1816లో బాలాపూరులో జరిగిన మరోకథ ఇప్పుడు వినండి:....... ఒకరోజు శ్రీమహారాజు శుఖలాల్ బన్శీలాల్ ఇంటి వరండాలో ఆనందంగా కూర్చుని ఉన్నారు. ఏవిధమయిన బట్టలు లేకుండా పూర్తిగా నగ్నంగా ఉన్నారు. ఆవీధిన వెళుతున్నవారు శ్రీమహారాజును ప్రార్ధిస్తూ వెళుతున్నారు. అది బజారులో ముఖ్యమయిన రహదారి కావడంతో ఒక పోలీసు గుమాస్తా అటు వెళ్ళడం తటస్థించింది. అతని పేరు నారాయణ అశ్రాజి. అతను మహారాజును చూసి, వివేకంకోల్పోయి, ఈదిగంబరుడు యోగికాదు, కపట సన్యాసి, కావాలని అక్కడ కూర్చున్నాడు కావున విస్మరించరాదు అని అన్నాడు. అలా అంటూ ముందు శ్రీమహారాజును తిట్టడం మొదలు పెట్టాడు, దానితో తృప్తి పడక ఆయనని బెత్తంతో కొట్టాడు. ఆబెత్తం దెబ్బల గుర్తులు శ్రీమహారాజు శరీరంమీద వచ్చాయి. అయినా సరే అతను కొట్టడం కొనసాగించాడు. ఇదిచూసి, శ్రీహుండివాలా అనేఅతను ముందుకు వచ్చి కారణంలేకుండా ఈవిధంగా ఒక సన్యాసిని కొట్టడం మంచిదికాదు. భగవంతుడు యోగుల రక్షకుడు, ఆయన శరీరంమీద ఈబెత్తం గుర్తులు చూసి నీచెయ్యి వెనక్కి తీసుకో. ఈవిధమయిన పనివల్ల నీవేనీఅంతిమ స్థితిని దగ్గరకు తెచ్చుకుంటున్నావు. అనారోగ్యంగా ఉన్న మనిషి ఆరోగ్యం కొరకు ఉన్న నిబంధనలు ఉల్లంఘిస్తే మృత్యువును ఆహ్వానించినట్టే. ఈరోజు నువ్వు పుణ్యాత్ముడిని కొట్టడం ద్వారా అదేపని చేసావు, ఇంకా సమయం మించిపోలేదు, శ్రీమహారాజును క్షమించమని అడుగు అని అన్నాడు. క్షమాయాచన చేయడానికి నాకు కారణం కనపడటంలేదు. ఒకకాకి శాపం జంతువులను చంపలేదు అనినాకు తెలుసు.

ఈముఖ్యమయిన రహదారిమీద కూర్చుని, ఈదిగంబరుడు అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్నాడు, అటువంటి మనిషిని కొట్టినందుకు భగవంతుడు నన్ను తప్పుపడితే ఇది అవినీతికి పరాకాష్ఠత వంటిది అవుతుంది అని హవల్దారు అన్నాడు. అతని భవిష్యవాని నిజం అని నిరూపించబడింది. హవల్దారు అతని బంధువులు యోగిని కొట్టిన ఫలితంగా 15 రోజులలో మరణించారు. కాబట్టి విషయంనిజంగా తెలిసేవరకూ, యోగులతో ప్రవర్తించడంలో జాగ్రత్తగా ఉండాలి.

**నాగర్ జిల్లాలో ప్రవదనది తీరాన్న చిన్నదే కానీ సుందరమయిన పట్టణం సంగమ్‌నేరు నిర్మించబడి ఉంది. ప్రఖ్యాత కవి ఆనంద్ ఫండి ఈఊరి వాడే. ఇప్పుడు ఈఊరివాడయిన హరీజఖడ్యా కథవినండి:......ఇతను ఒకచోట నుండి ఇంకొకచోటుకి భుక్తికి తిరిగే యజుర్వేద** బ్రాహ్మణుడు. తన ప్రయాణంలో షేగాంచేరి శ్రీమహారాజు దర్శనం చేసుకున్నాడు. శ్రీమహారాజు కృపవల్ల తమవాంఛలు పూర్తి అయిన మీదట, ప్రసాదం పంచడం కోసం, లేదా బ్రాహ్మణులకు భోజనం పెట్టడంకోసం వేలకొలది ప్రజలు అక్కడకు రావడం అతను చూసాడు. అదిచూసి ఈమహాయోగి దగ్గర నుండి ఏమీ పొందకుండానే నేను వెనక్కి వెళ్ళిపోవాలి, ఇది రాయిమీద గడ్డికూడా మొలకెత్తని విధంగా, నా దురదృష్టం వల్లనే. నాకు ఒకరోజు భోజనం దొరుకు తుంది, కానీ మరుసటిరోజు అదృష్టం ఎలా ఉంటుందో తెలియదు. ఇంతవరకూ నాజీవితం ఇలా ఉంది. నాదగ్గర ధనంకానీ, ఆస్థికానీ లేవు. నాకు వధువును ఎవరు ఇస్తారు ? ఓ స్వామీ గజాననా ఆనందభండారా నాకు సంసారిక జీవితం గడపాలని తీవ్రమయిన కోరిక ఉంది. మంచి కుటుంబం నుండి నాకు తగిన భార్యను, పిల్లల్ని కూడా ఇచ్చి నా ఈకోరికను దయచేసి పూర్తి చెయ్యండి అని అతను ఆలోచించాడు. ఈవిధంగా అతను ఆలోచిస్తూ ఉండగా, శ్రీమహారాజు అతని మనసు తెలుసుకొని అతనిమీద ఉమ్మి విలువలేని వాటిని అతను నానుండి కోరాడు కావున నేను అతని మీద ఉమ్మాను, ప్రజలు నాదగ్గరకి, ఈప్రాపంచిక బంధనాలనుండి విముక్తి పొందడానికి వస్తారు, కానీ ఈహరి నానుండి ఈ ప్రాపంచిక సుఖాలు అడిగాడు. చూడండి ప్రపంచ విషయాలు ఎలాఉన్నాయో ? అందరికీ అనిశ్చితమైన సుఖాలు కావాలి, అతి శక్తివంతుడయిన హరిని ఎవరూ చూడాలని కోరుకోవడం లేదు అని తనలోతాను అనుకున్నారు.

**తరువాత శ్రీమహారాజు హరిని చూసి, నువ్వు ప్రస్తుతం నీమనసులో కోరుకున్న వన్నీ పొందుతావు. నీకు భార్య, పిల్లలు, దనం కూడా లభిస్తాయి. ఇక ఇంటికి వెళ్ళి ఆనందకరమైన వైవాహిక జీవితం గడుపు, కానీ ఆ అతి శక్తివంతుడయిన భగవంతుడిని మరువకు అని అన్నారు. ఇటువంటి ఉపదేశం ఇస్తూ శ్రీమహారాజు అతనికి వివాహంకోసం కొంత డబ్బుకూడా ఇచ్చారు. తదనంతరం హరిజఖడ్యా వివాహం అయి సంతోషంగా ఉన్నాడు. శ్రీమహారాజు మాటలు ఎలా వృథాకాగలవ ?**

**ఒకసారి, భూముల సమాచార సేకరణ అధికారి అయిన శ్రీరామచంద్ర గోవిందనిమోన్కర్ మరియు వాసుదేవ ఖేంద్రేలు నాశిక్ జిల్లా, ఇగత్‌పురి తాలూకా, సహయాద్రికొండలో ఉన్న ముకానా నదికి వెళ్ళారు. అక్కడ అడవి చక్కటి ఆకుపచ్చ చెట్లు, పళ్ళబరువుతో వంగి ఉండి, ఆనేకమయిన అడవి జంతువులు స్వేఛ్ఛగా తిరుగుతూ ఉన్నాయి. ఆముకానా నది దగ్గర సన్నటి ఒకకొండపాయలో కపిలధార పేరుగల**

జలపాతం ఉంది. అది పవిత్ర స్థలంగా నమ్మబడేది. అందుకని పవిత్రదినాలలో ప్రజలు అక్కడ స్నానం చేసేందుకు వెళ్ళేవారు. కావున నిమోన్కర్ కూడా ఒక పవిత్రదినంనాడు అక్కడికి వెళ్ళాడు. ఇతనికి యోగ గూర్చి ప్రాథమిక జ్ఞానంఉంది. దానిని తదుపరి అభివృద్ధి చేసుకోవాలని, అక్కడ కలసిన ప్రతి ఆస్తికుడినీ అభ్యర్ధించాడు. అందరూకూడా అతని ఈ అభ్యర్ధనను నిరాకరించారు, కావున అతను చాలా నిరుత్సాహపడ్డాడు. అతను చేతులు కట్టుకుని, తనకు యోగ నేర్పించేవ్యక్తిని చూపమని భగవంతుని వేడుకున్నాడు. అకస్మాత్తుగా ఒక ఋషిలా కనిపిస్తున్న ఆజానుభాహుడిని కపిలధారలో అతను చూసాడు. ఈ ఆజాను భాహుడు, నిర్మల మయిన మనసుతో దీక్షలో కూర్చుని ఉన్నాడు. నిమోన్కరు అతనికి సాష్టాంగపడి, సాయంత్రంవరకు ఆయన కళ్ళు తెరవడంకోసం వేచిచూసాడు. కానీ ఆయోగి కళ్ళు తెరవలేదు, ఏమీ మాట్లాడలేదుకూడా. రోజంతా అతను భోజనం లేకుండా ఉన్నాడు. సాయంత్రం అవుతూంటే మిగిలిన ఆస్తికులు కపిలధారనుండి వెనుతిరగడం మొదలు పెట్టారు. కావున శ్రీనిమోన్కరు ఆయోగిని తనకు యోగ నేర్పవలసిందిగా చేతులు కట్టుకుని ప్రార్ధించాడు. ఆయోగి అతనికి ఒక చిత్రంఇచ్చి నీకోరిక ఈచిత్రం వలన పూర్తి అవుతుంది, దీనిమీద ఒక 16 అక్షరాల మంత్రం రాయబడిఉంది. దానిని నువ్వు స్మరించడం కొనసాగించు. దానిశక్తివల్ల బహుశ నువ్వు కొంచెం యోగ నేర్చుకోవచ్చు. యోగమార్గం అన్ని యోగాలలో కష్టమయినది. ఒక చిన్న పురుగు హిమాలయం చుట్టూ తిరగలేదు, నత్త మేరుపర్వతం ఎక్కలేదు. నువ్వు నిక్కచ్చిఅయిన బ్రహ్మచారిగా ఉంటూ, మనసునీ, అంతః శరీరాన్ని, ధౌతి మరియు నౌతి ద్వారా శుభ్రంచేసుకుని కొంచెం యోగ ప్రయత్నించవచ్చు. నువ్వు నిజాయితీగా చేస్తే, కొన్ని అసనాలు నువ్వు చెయ్యగలవు. ఇక నన్ను ప్రశ్నలు వెయ్యకు, ఈప్రసాదం తీసుకో అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ, అతనికి ఒక ఎర్రగుళకరాయి ఇచ్చి అదృశ్యం అయ్యారు. అదేయోగి నాశిక్‌లోని గోదావరీ తీరాన్న నిమోన్కరును కలిసారు. నిమోన్కరు పరుగున వెళ్ళి, ఆయన కాళ్ళు ముట్టుకుని, ఓగురుదేవా మీరు నాతో విసిగిపోయినట్టు ఉన్నారు, పోయినసారి మీరు ఎక్కడ ఉంటారు, పేరేమిటో చెప్పకుండా వెళ్ళిపోయారు అని అన్నాడు. నేను ఎర్రగుళకరాయి ఇవ్వడం ద్వారా నాపేరు చెప్పాను. నర్మదనుండి వచ్చిన గణపతి ఎప్పుడూ ఎర్రగా ఉంటాడు, కానీ నువ్వు తెలివిలేని వాడివి అవడంతో దానిని అర్ధంచేసుకోలేక పోయావు. నేను షేగాం వాసిని, నాపేరు గజానన్. నువ్వు శ్రీధుమాళ్ ఇంటికిరా మనం మరోసారి కలుద్దాం అని శ్రీమహారాజు అన్నారు. అలా అంటూ శ్రీమహారాజు అదృశ్యం అయ్యారు. నిమోన్కరు ఆయనను చూడలేకపోయాడు. తరువాత అతను శ్రీధుమాళ్ ఇంటికి వెళ్ళాడు, అక్కడ శ్రీమహారాజు కూర్చుని ఉండడం చూసి చాలా సంతోషించాడు. మనసులోనే శ్రీమహారాజుకు నమస్కరించి, కపిలధారనుండి, నాశిక్ వరకు జరిగిన సంగతులన్నీ ధుమాళ్‌కు చెప్పాడు. శ్రీధుమాళ్ ఇవి అన్నీవిని చాలా ఆనందించి, శ్రీమహారాజును, ఆయన దివ్యశక్తికి పదేపదే పొగిడాడు. ఆ ఎర్రగుళకరాయిని రోజూ భక్తితో పూజిస్తూ దానిముందు యోగాసనాలు చెయ్యమని నిమోన్కరుకు ఆయన ఉపదేశించాడు. ఆవిధంగా శ్రీమహారాజు కృపవల్ల శ్రీనిమోన్కరు యోగాసనాలు నేర్చుకున్నాడు.

షేగాం వాసిఅయిన తుకారాం కొకాటేకు పిల్లలు చిన్నతనంలోనే చనిపోవడం అనేదురదృష్టం ఉండేది. అందుకు తనపిల్లలు బతికితే ఒక పిల్లవాడిని శ్రీమహారాజుకు ఇస్తానని అతను మొక్కుకున్నాడు. అటు పిదప కొకాటేకు ముగ్గురు పిల్లలు పుట్టి అందరూ బతికారు, కానీ అతను

తనమొక్కు మరిచి, వాగ్దానం ప్రకారం ఒక పిల్లవాడిని శ్రీమహారాజుకు ఇవ్వలేదు. అతని పెద్దకుమారుడు నారాయణ జబ్బుపడి ఏవిధమయిన ఔషదానికి తేరుకోలేదు. రోజురోజుకు అతని పరిస్థితి క్షీణించి పోతోంది. తుకారాంకు అకస్మాత్తుగా తనమొక్కు గుర్తువచ్చి, నారాయణకు నయం అవగానే అతనిని శ్రీమహారాజుకు ఇచ్చవేస్తానని అనుకున్నాడు. నారాయణ నిజంగా నయమయి, తరువాత అతనిని మొక్కుప్రకారం శ్రీమహారాజు సేవకొరకు ఇచ్చారు, నారాయణ ఇంకా షేగాంలో ఉన్నాడు మరియు శ్రీమహారాజుకు ఒకసారి మొక్కుకున్నాక అది నిభాయించాలని భక్తులకు ఉపదేశిస్తూ ఉంటాడు.

శ్రీగజానన్ మహారాజు హరిపాటిల్‌తో కలసి చిట్టచివరికి చేరవలసిన లక్ష్యంఅయిన, కల్పతరువూ, కమలనాభుడు, యోగులకు సర్వస్వం అయిన విఠల భగవానుని కలిసేందుకు పంఢరపూరు వెళ్ళారు. వేదాలన్నీ గుణగానం చేసిన, పూర్తి బ్రహ్మాండానికి ఈయనే ఆధారం. రుక్మిణికి అధిపతి, మరియు యోగులందరి హృదయాలలో నివసించేవాడు. ఈయన పూర్తి కరుణామయుడు మరియు భక్తుల ఎడల దయకలవాడు. శ్రీమహారాజు పంఢరపూరు చేరి పవిత్ర చంద్రభాగనదిలో స్నానంచేసి, శ్రీపాండురంగని దర్శనానికి మందిరానికి వెళ్ళారు. ఓభగవంతుడా, పంఢరినాధా, భక్తులను రక్షించువాడా, సహాయంచేసేవాడా మరియు అత్యంతశక్తివంతమైన రుక్మిణీకాంతా నాఅర్ధింపు వినండి. మీఆజ్ఞ ప్రకారం ఈభూప్రపంచంలో జీవించి, పవిత్రులయినవారి కోరోకలు తీర్చాను. నాఈ భూప్రపంచంమీద పని అయిందని మీకు తెలుసు. ఓపాండురంగా ఇక నాకు వెళ్ళేందుకు అనుమతి ఇవ్వండి. నేను వైకుంఠం చేరి మీపాదాలవద్ద స్ధిరపడాలని కోరుకుంటున్నాను. ఇలా అంటూ శ్రీసమర్ధ చేతులు కట్టుకున్నారు. హరిపాటిల్ నుండి వేరు అవుతాననే ఆలోచనతో కళ్ళు నీళ్ళతో నిండాయి. ఓగురుదేవా మీ ఈకళ్ళలో నీళ్ళు ఎందుకు ? నేను ఏవిధంగానయినా మిమ్మల్ని నొప్పించానా ? దయచేసి వెంటనే చెప్పండి అని హరిపాటిల్ చేతులు కట్టుకుని అన్నాడు. నేను దీనికి కారణం చెప్పినా నువ్వు బహుశ అర్ధం చేసుకోలేవు. ఇది చాలాగూఢమయిన జ్ఞానం. దానిగురించి తెలుసుకుందుకు నువ్వు ఇప్పుడు చితించనవసరంలేదు. మన సాంగత్యం ఇక పూర్తి అవవచ్చింది అన్నది ఒక్కటే నేను చెప్పగలను, పద మనం షేగాం వెనక్కి వెళదాం, నీకు నీతరువాత కుటుంబీకులకి ఎప్పటికీ ఏవస్తువుకి కొరతరాదు అని శ్రీమహారాజు జవాబు ఇచ్చారు. పంఢరపూరు నుండి తిరిగి వచ్చాక, దైవిక విధులు అన్నీ జరపబడ్డాయి, కానీ హరిపాటిల్ మాత్రం ఆదుర్దాతో ఉన్నాడు. తనసాంగత్యం అంతం అయ్యేసమయం వచ్చిందని శ్రీమహారాజు తనతో అన్న విషయం మిగిలిన వారందరితో అతను చెప్పాడు.

శ్రావణమాసం పూర్తి అయింది. శ్రీమహారాజు రోజురోజుకీ నీరసిస్తున్నారు. తరువాత భాద్రపదమాసం వచ్చింది. ఇకవినండి ఏమయిందో:... ఆరోజు వినాయకచవితి, మీరందరూకూడా గణపతి విసర్జనానికి మఠానికి రావాలి. చవితినాడు మట్టితో గణపతినిచేసి పూజలుచేసి మిఠాయిలు ఇచ్చిన తరువాత, ఆయనను మరుసటిరోజు నీళ్ళలో నిమర్జనం చెయ్యాలిఅని గణేశపురాణంలో చెప్పబడింది. ఆరోజు ఇప్పుడు వచ్చింది, ఆఉత్సవాన్ని నా ఈశరీరాన్ని నీళ్ళలో నిమర్జనం చెయ్యడంద్వారా జరుపుకోవాలి. అసలు ఎవరు ఏడవకూడదు, నేను ఎప్పుడూ ఇక్కడేఉండి మిమ్మల్ని కాపాడుతూ ఉంటానని మరువకండి. నేను మిమ్మల్ని ఎప్పటికీ మరువలేను. బట్టలు మార్చినవిధంగా శరీరాన్ని మారుస్తూ

ఉండాలని శ్రీకృష్ణుడు భగవద్గీతలో అర్జునుడుకి చెప్పారు. బ్రహ్మవేత్తలు అందరూకూడా ఇదేపని చేసారు అని గుర్తుంచుకోండి. వాళ్ళు ఉత్త శరీరాన్ని మాత్రమే మార్చారు అని శ్రీమహారాజు అన్నారు. చవితినాడు రోజంతా శ్రీమహారాజు చాలా ఆహ్లాదకరమయిన మనసుతో బాలాభవ్‌తో గడిపారు. మరుసటిరోజు బాలాభవ్ చెయ్యిపట్టుకుని తనప్రక్కన కూర్చుండబెట్టి, నేను నిన్ను విడిచి వెళ్ళిపోయాను అని అనుకోకు, నీభక్తిని ఎదావిధిగా ఉంచి, నన్ను ఎప్పటికీ మర్చిపోకు, నేను ఎప్పుడూ ఇక్కడే ఉంటాను అని అన్నారు. అలా అంటూ ఆమహాయోగి ప్రాణాయామం ద్వారా తన శ్వాశను ఆపివేసి తలలోకి తీసుకు పోయారు. ఆరోజు శక సం. 1832 సాధారణ నామసంవత్సరం, భాద్రపద శుద్ధపంచమి గురువారం మధ్యాహ్న సమయం. ఆవిధంగా శ్వాశ నిలబెడుతూ జైగజానన్ అనే మాటలు అంటూ షేగాంలో అతీతుడయిన బ్రహ్మలో తనని విలీనం చేసుకున్నారు. ఆయన కదలికలన్నీ ఆగిపోయాయి. శ్రీమహారాజు సమాధిని చూసి దుఖంతో అందరూ కళ్ళనీళ్ళు కార్చారు. తరువాత శ్రీమహారాజు సమాధి పొందినట్టు షేగాంలో బహిరంగపరిచారు. ఈవార్త తెలియగానే ప్రజలు దుఖంతో ఛాతీకొట్టుకోడం మొదలెట్టారు.

వెళ్ళిపోయారు, వెళ్ళిపోయారు మన జీవంతమైన భగవంతుడు. ఎల్లప్పటికి రానివిధంగా వెళ్ళిపోయారు. పేదలని, దిగజారినవారిని కాపాడేవారు వెళ్ళిపోయారు. కాలం అనే గాలి జ్ఞానం అనే ఈ మంటను ఆపివేసింది. ఓగజాననా మమ్మల్ని ఇప్పుడు ఎవరు రక్షిస్తారు ? ఇంత త్వరగా మమ్మల్ని వదలి ఎందుకు వెళ్ళిపోయారు ? అని వాళ్ళు అన్నారు. శ్రీమహారాజు భక్తులు మార్తాండపాటిల్, హరిపాటిల్, విష్ణుసా, బనకటలాల్, తారాచంద్, శ్రీపతిరావు, కులకర్ణి మఠానికి చేరారు. ఆరోజు పంచమి. శ్రీమహారాజును మరుసటిరోజు సమాధిలో కప్పి ఉంచేందుకు అందరూ నిశ్చయించారు. శ్రీమహారాజు ఇక ఎన్నటికీ కనిపించరు కనుక, సాయంత్రం వరకూ భక్తులుచివరి దర్శనం చేసుకునేందుకు వేచి ఉండేందుకు సలహాఇచ్చారు. అదృష్ట వంతులకు దర్శనం దొరుకుతుంది అనివాళ్ళు అన్నారు. కాబట్టి దూరప్రదేశాలకు శ్రీమహారాజు సమాధి విషయంగూర్చి వార్త పంపించారు. శ్రీమహారాజు తన జీవాత్మను తననుదుటియందు, తన ఆత్మీయులయిన భక్తులు దర్శనంచేసుకునే వరకూ ఉంచుతారని విద్వాంసుడయిన శ్రీగోవింద శాస్త్రి అన్నారు. అది నిరూపించడానికి శ్రీశాస్త్రి, కొద్ది వెన్న శ్రీమహారాజు తలమీద పెట్టగానే తలలోఉన్న వేడివల్ల ఆవెన్న కరిగిపోయింది.ఇది శ్రీమహారాజు సాధించిన యోగశాస్త్ర ఫలితం. శ్రీమహారాజు ఆ తన్మయంలో ఒక సంవత్సరమయినా జీవించగలరని శ్రీగోవింద శాస్త్రి అన్నారు, కానీ ఆయన భక్తులు అందరూ దర్శనం చేసుకున్నాక సమాధిలో మూసివెయ్యడం ఉచితం అని అన్నారు. అందరూ దానికి అంగీకరించారు. శ్రీమహారాజు ముందు భజనలు ప్రారంభం అయ్యాయి, సుమారు 1000 మంది ఇందులో పాల్గొన్నారు. దూరంగా ఉన్నభక్తులకు శ్రీమహారాజు తనే స్వయంగా వాళ్ళ కలలో కనపడి ఈవార్త అందచేసారు.

ఆ ఋషిపంచమి రోజున లెఖ్ఖలేనంతమంది ప్రజలు షేగాంలో శ్రీమహారాజు దర్శనంకోసం గుమిగూడారు. ఒక రథం ఆయన యాత్రకోసం తయారు చెయ్యబడింది. భజనలు చేసేవారు ఊరేగింపుగా షేగాం చేరారు. ఆడవాళ్ళు ఆవుపేడ కలిపిన నీళ్ళు రోడ్లమీద చల్లి, అందమైన

ముగ్గులు వేసారు. దారి పొడుగునా ఉన్న ఇళ్లన్నీ దీపాలతో దేదీప్యమానం చేసారు. అలంకరించబడిన ఆరథం మీద శ్రీమహారాజు శరీరాన్ని ఉంచి శ్రీమహారాజు అంతిమయాత్ర ఊరేగింపు ప్రారంభించారు. రాత్రంతా ఆఊరేగింపు ఆఊరంతా తిరిగింది. అనేక విధములయిన వాద్యాలు ఊరేగింపుముందర మ్రోగుతున్నాయి. దానివెనుక భజనలు పాడుతున్నవాళ్ళు తరువాత విఠల భగవానుని పవిత్రనామోఛ్ఛారణ చేస్తున్నవారు ఉన్నారు. తులసీ, బుక్కా, గులాల్ మరియు పూలు శ్రీమహారాజు మీద జల్ల బడ్డాయి. కొంతమందియితే శ్రీమహారాజును మోస్తున్నరథం మీద రూపాయలు, నాణాలు కూడా జల్లారు. ఆవిధంగా ఆఊరేగింపు షేగాంలోని వీధులన్నీ తిరిగి ఉదయానికి మఠానికి తిరిగి వచ్చింది. ఆయన శరీరాన్ని సమాధి స్థలానికి మోసుకు వచ్చి, చివరి రుద్రాభిషేకం జరిపించారు. చిట్టచివరి పూజలు పూర్తి లాంఛనాలతోనూ విధులతో చేసి, భక్తులు తమ గొంతు పెద్దది చేస్తూ...
జైగజానన్... మానవరూపంలో ఉన్న నారాయణా జై


అవిఛ్ఛిన్నమైన ఆనందాన్ని ఇచ్చేవాడా జై... ఇలా అంటూ ఆయన ముఖం ఉత్తరంవైపు ఉండేట్టు ఆయన శరీరాన్ని సమాధి గోతిలో ఉంచారు. అందరూ జైగజానన్ అంటూ చివరిగా దర్శనం చేసుకున్నారు. ఆతరువాత ఆగోతిని ఉప్పు, అర్గజ, అబీరు వేసి, బరువైన హృదయాలతో ఒక పెద్ద రాతితో భక్తులు ఆ సమాధిని మూసారు. శ్రీమహారాజు ఇంకా అక్కడ ఉన్నారు. 10 రోజుల వరకు అందరికీ భోజనాలు శ్రీమహారాజు ప్రసాదంగా ఇచ్చారు. అనేకమింది ప్రజలు ఆప్రసాదం పొందారు. ఆయోగి యొక్క గొప్పతనం, అధికారం అతీతమయినది. ఒక రాజయినా ఆయనముందు ప్రత్యేకత లేనివాడవుతాడు.

కాబట్టి ఈ దాస్‌గణు చేత చెప్పబడ్డ ఈ గజానన్ విజయ మహాగ్రంధం భక్తులకు సరి అయిన మార్గం చూపి వారిలో హరిభక్తి పెంపొందించుగాక.

"శుభం భవతు"

శ్రీహరి హరార్పణమస్తు

19. అధ్యాయము సంపూర్ణము.



బోరిబందరులో లక్ష్మణజాంజలుకు దృష్టాంతం ఇచ్చిన మహారాజు

## 20. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓరుక్మిణీవరా మీకుజై. చంద్రభాగ నదీతీరాన్న నివసించే భగవంతుడా ఈదాస్‌గణును దయచేసి ఆశీర్వదించండి. మీరు రాజాధిరాజు. ప్రతీదీ మీచేతులలోనే ఉంది. మరినన్ను ఎందుకు విస్మరిస్తున్నారు ? మీయొక్క కృపచేతనే పాపాలు చింతలు నాశనం చేసి నామనసును మీగుణగానం చేసేవిధంగా ఉల్లాస పరచండి. అలా చెయ్యకపోతే, అనవసరమయిన అపనిందమీకు వస్తుంది. గొప్పవాళ్ళు అటువంటి అపనిందను రానీయకూడదు. కాబట్టి ఓశ్యామసుందరా, ఓరుక్మిణీపతీ, ఓదయామయా పాండురంగా నాకోరిక నెరవేర్చండి. శ్రీగజానన్ మహారాజు నిర్యాణం తరువాత, కొంత ధూళితప్ప షేగాంలో మరిఏమీ మిగలలేదని ప్రజలు అనడం ప్రారంభించారు. నీళ్ళులేకుండా సముద్రం, పూలమొక్కలు పువ్వు లేకపోతే వాటి ప్రత్యేకత కోల్పోతాయి. కాబట్టి షేగాం దర్శించడంలో ఫలితంలేదు. ఎందుకంటే భగవంతుడులేని గుడిలో పువ్వులు అర్పించడం అర్థంలేని పని. ఇలా చాలామంది అన్నారు, కానీ ఇది సరికాదు. అగోచరమైన శ్రీమహారాజు "జీవాత్మ" ఇప్పటికీ షేగాంలో ఉంది. ఇంద్రియాణి నది ఒడ్డున చాలాకాలం క్రితం శ్రీధ్యానేశ్వర్ మహారాజు సమాధి తీసుకున్నా, అనేకమంది తన భక్తులను ఆస్థలంలో కలిసేవారు. అలానే శ్రీగజానన్ మహారాజు, ఎవరయితే తను షేగాంలో ఉన్నానని నమ్ముతారో వారికి దర్శనం ఇస్తారు. ఇది ఇకముందు చెప్పబోయే సంఘటనతో నిజమని తెలుస్తుంది:

శ్రీగణపత్ కొటాడే అనే శ్రీమహారాజు యొక్క గొప్పభక్తుడు ఉన్నాడు. అతను రాయలీకంపనీ యొక్క షేగాం శాఖకి ఏజంటు. సాయంత్రంపూట శ్రీమహారాజు సమాధికి వెళ్ళి, అక్కడకూర్చుని కొద్దిసేపు ధ్యానంచెయ్యడం అతని దినచర్య. ఒకసారి అలా కూర్చున్నప్పుడు, విజయదశమి రోజున శ్రీమహారాజుకు అభిషేకం చేయించి కొంతమింది బ్రాహ్మణులకు భోజనం తినిపించాలని కోరుకున్నాడు. ఆప్రకారం అన్నిఏర్పాట్లుచేసి, సరిపడా ధాన్యం ఇతర వంటసామాగ్రి మఠానికి పంపించాడు. అతని భార్య దీనికి ఇష్టపడక ఓస్వామీ ఏమిటి మీరు చేస్తున్నది ? ఇది ధనంవృథా చెయ్యడమే. రేపు విజయదశమి కోసం మీరు పిల్లలకు క్రొత్తబట్టలు కొని ఉండవలసింది. ఈవిధంగా అభిషేకాలమీదా, బ్రాహ్మణుల కొరకు డబ్బు ఖర్చుపెట్టడం మంచిదికాదు. మనకు మనపిల్లలు తినేందుకు ఉన్నారు, అంతేకాక నాదగ్గర ఒక్క గ్రాముబరువు ఉన్న ఆభరణంకూడా పెట్టుకుందుకులేదు. ఇది సంసారికి శోభిస్తుందా ? మీరు కుటుంబంకోసం, మన భవిష్యత్తుకోసం కొంతధనం జమచేసి ఉండాలి అని అంది. గణపత్‌రావుకు తనభార్య యొక్క ఈవిధమయిన సలహా ఏమాత్రం నచ్చక, తను సామాజిక జీవితంకంటే పరమార్థం గొప్పదిగా భావిస్తానని ఆమెతో అన్నాడు. అదేరోజు రాత్రి శ్రీమహారాజు అతని భార్యకలలో కనబడి, నీభర్తను ఏమాత్రం ఇకహింసించకు. అతనికి ఇష్టమయినట్టు చెయ్యనీ, దానివల్ల నువ్వు నష్టపోయేది ఏమీలేదు. ఈ అశాశ్వతమయిన వస్తువులకోసం ప్రేమ, మక్కువ ఉంచుకోకు. చివరికి ఈడబ్బు అంతా ఇక్కడే ఉండి, చేసిన మంచి చెడుపనులు మాత్రమే నీకుతోడుగా వస్తాయి. అభిషేకం, బ్రాహ్మణులకు భోజనం పెట్టడం అనేది చాలా మంచిపని ఎందుకంటే ఇందులో త్యాగంఉంది, మరియు ఇతరుల కొరకు ఏదో

చెయ్యబడుతోంది. దీనికోసం ఖర్చుపెట్టిన ధనం ఎప్పటికీ వృధాకాదు. ఇది భూమిలో విత్తనం నాటినట్లు, కాబట్టి అతనిని అటకాయించవద్దుని నేను చెపుతున్నాను అని అన్నారు. మరుసటి రోజుఉదయం ఆమె ఈస్వప్నం గురించి తనభర్తకు చెప్పగా అతను అదివిని చాలా సంతోషించాడు అప్పుడు అతను షేగాంలో శ్రీమహారాజు ఇప్పటికీ ఉన్నారన్న పూర్తివిశ్వాసం ఉంచమని ఆమెకు ఉపదేశించాడు, మరియు ఈపిల్లలు, డబ్బు ప్రతీదీ శ్రీమహారాజుకు చెందినవి అని నమ్ముతూ వాటిగురించి చింతించడం మానమనికూడా చెప్పాడు. తరువాత చాలా సంతోషంగా గణపత్‌రావు దసరారోజున శ్రీమహారాజుకు పూజలు అర్పించి దానికోసం ధారాళంగా ఖర్చుపెట్టాడు. అప్పటినుండి గణపత్‌రావుకు శ్రీమహారాజు పట్ల విశ్వాసం ఇంకా పటిష్టం అయింది.

ఇప్పుడు శ్రీలక్ష్మణ హరిజంజల్ అనుభవం వినండి:....... శ్రీగజానన్ మహారాజు భక్తుడయిన లక్ష్మణ వ్యాపారం పనిరీత్యా బొంబాయి వెళ్ళాడు. తన ఇంటివ్యవహారాలలోని కొన్ని ఇబ్బందులవల్ల అతను కలతచెందిన మనసుతో ఉన్నాడు. అతను బొంబాయి స్టేషను తనతిరుగు ప్రయాణానికి వెళ్ళినపుడు, ఒక ఆజానుభాహుడు, కళ్ళునాశికాగ్రంపై కేంద్రీకృతమయి, భగవన్నామస్మరణ చేస్తున్న ఒకమునిని చూసాడు. అతను లక్ష్మణునితో, శ్రీగజానన్ మహారాజు భక్తుడవు అయికూడా అంతవిసిగిపోయినట్టు ఎందుకు కనిపిస్తున్నావు ? అమరావతిలో పుణ్యతిధి జరిపేందుకు తయారీ చేస్తూ 400 మందికొరకు వంటకాలు తయారు చేయించినప్పుడు ఏమయిందో గుర్తుచేసుకో, ఆసమయంలో బాపట్ తనకుమారుడు చనిపోయినప్పటికీ, శ్రీపాటుర్కరుతో కలసి నీదగ్గరకు వచ్చి ప్రసాదం తీసుకున్నాడు, ఇదంతా శ్రీగజానన్ మహారాజు వాళ్ళకలలో కనబడి నీదగ్గరకు ప్రసాదంకొరకు వెళ్ళమని సలహా ఇచ్చిన కారణంగానే. ఇవన్నీ మర్చిపోయావా ? అన్నారు. ఆముని ఈవిషయాలన్నీ గుర్తుచేయడం లక్ష్మణును కలవరపెట్టి ఈ మనిషి ఎవరా అని అతను ఆలోచనలో పడ్డాడు. లక్ష్మణ వినయంగా అతనికి వంగి నమస్కారం చేసాడు. అతను అకస్మాత్తుగా అదృశ్యం అయ్యారు. లక్ష్మణ ఇంటికి తిరిగివచ్చి తనయొక్క సాధారణ నడవడి ప్రారంభించి, ప్రతిసంవత్సరం పుణ్యతిధి జరపడం మొదలు పెట్టాడు. శ్రీమహారాజు అవధూత జైరాంభేద్కరును మునివస్త్రాలలో రోహిత్ గ్రామందగ్గర కలిసారు.

ప్రభుత్వ రెవిన్యూ అధికారి అయిన మాధవ మార్తాండ జోషీ ఒకసారి కాలంబ కాసుర్ గ్రామ భూమి సర్వేకి వచ్చాడు. అతను శ్రీగజానన్ మహారాజు భక్తుడు అవడంవల్ల, ఆరోజు గురువారం అవడంవల్ల సాయంత్రం దర్శనంకోసం షేగాం వెళ్ళాలని అతనికి అనిపించింది. అందువల్ల అతను తన గుమాస్తా కుతుబుద్దీన్‌ను షేగాం వెళ్ళేందుకు ఎడ్లబండి తయారు చెయ్యమని చెప్పాడు. కుతుబుద్దీన్ వినయంగా, వాతావరణం మబ్బుగా ఉందనీ, మాన్ నది మట్టినీళ్ళతో పొంగుతోందని అన్నాడు. అతని అభ్యర్ధన విస్మరించి, జోషీ బండిలోకి ఎక్కి కుతుబుద్దీన్‌ను షేగాం నడిపించమని అన్నాడు. ఆబండి నదిలో దిగాక, వాళ్ళు అది దాటకముందే, ఆబండిలోకి అకస్మాత్తుగా నీళ్ళు తోసుకువచ్చాయి. మెరుపులతో తుఫాను ప్రారంం అయి మాన్ నది వరదతో పొంగింది. పెద్దవాన, తుఫానువల్ల చెట్లు, రైతుల గుడిసెలు పెకళించ బడ్డాయి. కుతుబుద్దీన్ భయపడి అటువంటి పరిస్థితులలో తమచావు తథ్యం అని అన్నాడు. జోషీకూడా భయపడి తమను

ఈవినాశనం నుండి కాపాడవలసిందిగా శ్రీమహారాజను ప్రార్ధించాడు. చేతులు కట్టుకుని ఓగజాననా దయచేసి మమ్మల్ని రక్షించండి. మీరుతప్ప వేరేఎవరూ మమ్మల్ని రక్షించలేరు. మునీశ్వరులు తమచేతులతోనే ఒక మునుగుతున్న ఓడను రక్షించారని పురాణాలలో చెప్పబడింది. మీరుకూడా ఒకగొప్ప యోగి, దయచేసి వచ్చి మమ్మల్ని ఈ వరదలనుండి రక్షించండి అని అన్నాడు. బండిలోకి నీళ్ళు చొరబడేటప్పటికి, ఎద్దులుకూడా భయపడ్డాయి, జోషీ తనగుమాస్తాను ఆకళ్ళాలు వదలి శ్రీమహారాజును సహాయతకోసం ప్రార్ధించమని అన్నాడు. అప్పడు అతను శ్రీమహారాజుతో, ఓశక్తివంతమైన మహారాజ్ మాజీవితాలు మీచేతిలో ఉన్నాయి, మీకు ఇష్టం వచ్చినట్టు చెయ్యండి అన్నాడు. అలా అంటూ ఆఎడ్ల కళ్ళాలు విడిచిపెట్టి, ఇద్దరూ కళ్ళుమూసుకున్నారు. అప్పడు ఒక అద్భుతం ఒరిగింది. ఆబండి క్షేమంగా నదిని దాటి అవతల గట్టుమీద నిలబడింది. అదిచూసి వారిద్దరూ, శ్రీమహారాజు శక్తికి ఆనందించారు. ఆవిధంగా వాళ్ళు ఆవరదతో పొంగుతున్న నదినుండి కాపాడబడ్డారు. జోషీ రాత్రి షేగాం చేరాడు, శ్రీమహారాజు సమాధిముందు సాష్టాంగపడి, సాయంత్రం ఊరేగింపులో పాల్గొన్నాడు. మరుసటిరోజు జోషీ ఉదారమయిన సేవలుచేసి, బాలభవ్‌కు బ్రాహ్మణుల భోజనం కోసం కొంతడబ్బు తన మొక్కుప్రకారం ఇచ్చి, అగత్యమయిన పని ఉండడంతో జోషీ వెంటనే షేగాంనుండి వెళ్ళిపోయాడు.

యాదవ్ గణేష్ సుబేదార్ హింగణిలో పత్తివర్తకంలో దలాలీ చేసేవాడు. ఒకసారి తనవ్యాపారంలో పదవేల రూపాయలు నష్టంరావడంతో అతని ఆరోగ్యంమీద చాలాప్రభావం పడింది. ఈనష్టంనుండి తేరుకుని తిరిగి వ్యాపారం పునస్థాపించుకోడానికి అతను తన సాధ్యమయినంత ప్రయత్నాలు చేసాడు, కానీ ఫలితం లేకపోయింది. అటువంటి సమయంలో వార్ధాలో ఉన్న తన స్నేహితుడయిన అసర్కరు దగ్గరకు వెళ్ళాడు. ఆసమయంలో ఒక భిక్షకుడు అసర్కరు ఇంటికి భిక్షకోసరం వచ్చాడు. అతను మరాఠీ మనిషిలా వస్త్ర ధారణతో ఉన్నాడు. అతను ముసలి వానిమాదిరి వణుకు తున్నాడు. అసర్కరు అతనిని చూసి చికాకుపడి ఇంటి గుమ్మం దగ్గర నిలబడి భిక్ష అడగమని అతనితో అన్నాడు. ఆభిక్షకుడు అతని మాటలు లక్ష్య పెట్టక ఇంటిలోకి వచ్చి యాదవ్ సుబేదార్ ప్రక్కన కూర్చున్నాడు. నాకు కొంచెం భిక్షఇయ్యి అంటూ ఆ భిక్షకుడు యాదవ్ ముందు ఒక గిన్నె చాపాడు. ఈ భిక్షకుని చొరవకు అతను ఆశ్చర్యపడి, అతనిని జాగ్రత్తగా చూసాడు. షేగాం శ్రీగజానన్ మహారాజులాగా, అదేవిధమయిన కళ్ళలో కాంతి, మాట్లాడేతీరుతో అతనికి కనిపించాడు. ఒక్క తేడాఏమిటంటే ఇతను ఏదో వ్యాధితో నిరంతరంగా వణుకు తున్నాడు. అతని ముఖంకూడా శ్రీమహారాజు వలె ఉంది. ఇతను శ్రీగజానన్ మహారాజు ఎలా అవగలరు, ఆయన చాలా కాలంక్రితమే సమాధి తీసుకున్నారు ? ఏమయితేనే నేను ఇతనిని శ్రీగజానన్ మహారాజుగా భావించి కొంత డబ్బు ఇవ్వాలి అని సుబేదార్ అనుకున్నాడు. ఆభిక్షకుడు డబ్బుతీసుకుని, ఇంకా ఇవ్వమని అడిగాడు, శ్రీగజానన్ మహారాజుకు మొక్కిన మొక్కుప్రకారం బెల్లం పంచిపెట్టమనీ, తను మొక్కు చెల్లించని కారణంగానే వ్యాపారంలో నష్టం వచ్చిందని అతను యాదవ్‌తో అన్నాడు. యాదవ్ మరల కొంత డబ్బుఇచ్చాడు, అయినా ఆభిక్షకుడు ఇంకా అడిగాడు. యాదవ్ మరలా డబ్బు ఇచ్చాడు. ఆసమయంలో అసర్కరు ఏదో పనిమీద ఇంటిలోకి వెళ్ళాడు, యాదవ్ ఒక్కడే ఆభిక్షకుడితో ఉన్నాడు. శ్రీగజానన్ మహారాజు గురించి నీకు అనుమానం ఎందుకు ఉంది, నువ్వు బట్టలు తీసివెయ్యి, నన్ను నీశరీరం మొత్తం చూడనీ, దానివల్ల నీరోగాలన్నీ మాయం అవుతాయి, నువ్వు నాకొడుకు లాంటివాడివి, కావున సిగ్గుపడకు

అని అప్పుడు ఆభిక్షకుడు అన్నాడు. అలా అంటూ, శ్రీమహారాజు తనచేతులను యాదవ్ మొత్తం శరీరం మీద తిప్పారు. అదేసమయంలో అసర్కారు తిరిగి వచ్చాడు, ఆభిక్షకుడు కూడా వెళ్ళిపోయాడు. యాదవ్ ఆతరువాత మర్లా ఆఊళ్లో ఆభిక్షకునికొరకు వెతికాడు కానీ ఎక్కడా చూడలేకపోయాడు. ఆభిక్షకుడే కనుక శ్రీమహారాజు అయితే తనకు తప్పకుండా వ్యాపారంలో, మంచి లాభాలు రావాలని అతను అనుకున్నాడు. అదేరోజున అతని దూదినింపిన బళ్ళు వార్ధాకు అమ్మకానికి తేబడ్డాయి. వాటికి మంచిధర వచ్చింది. అప్పడు యాదవ్ శ్రీగజానన్ మహారాజు తన దగ్గరకు ఆభిక్షకుని రూపంలో వచ్చినట్టు నమ్మాడు.

శ్రీమహారాజు తన భక్తులను సదా కాపాడుతారు. ఇప్పుడు కావర్ అనుభవం వినండి:...... భవ్ రాజారాం కావర్ ఖాంగాంలో వైద్యుడు, అతనికి తెల్హారా బదిలీ అయింది. తెల్హారాలో పనిలో చేరేముందు, అతను తన కుటుంబంతోపాటు షేగాం దర్శనానికి వచ్చాడు. షేగాంలో ఒక ఎడ్లబండిని తెల్హారా వెళ్ళేందుకు అద్దెకు తీసుకున్నాడు. అతను సాయంత్రం బయలుదేరబోతూ ఉంటే, రేపు ప్రసాదం తీసుకున్నాకా మీరు షేగాంనుండి వెళ్ళాలని నావినంతి. ఇంతకు ముందు ఎప్పుడూ మీరు షేగాంనుండి భోజనం చెయ్యకుండా వెళ్ళలేదు, మరి ఈరోజు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు ? పైగా ఈరోజు వ్యాతిపతి, ప్రయాణానికి అశుభమయిన రోజు అని బాలాభవ్ అన్నాడు. కావర్ పాక్షికంగా అంగీకరించాడు. తనురాత్రి భోజనం చెయ్యగానే వెంటనే బయలుదేరతాను అన్నాడు. ఆప్రకారంగా కుటుంబంతో కలిసి బయలుదేరాడు. అరోజు చిక్కటి చీకటి రాత్రి. ఆచీకటి అంధకారంలో తెల్హారా దారితప్పి ఒకసన్నటి దారిన చుట్టూ అడవిలా ఎదురుగా పెద్ద సరస్సు ఎదురయింది. బండి ఆగింది. దారి అడుగుదామన్నా చుట్టుప్రక్కల ఎవరూ లేరు. మనం తప్పుదారిన ఉన్నాంఅని బండివాడు అన్నాడు. కావర్ ఆశ్చర్యపోయాడు. బండిదిగి అతను నిజంగానే తెల్హారా వెళ్ళవలసిన దారి తప్పడం చూసాడు. కావర్ ఈతప్పుకు బండివాడిని దూషించాడు. దానికి, నన్ను ఎందుకు దూషిస్తున్నారు, నేను తరచు ప్రయాణికులను తెల్హారా తీసుకు వెళుతూ ఉంటాను. నాకు తెలిసినంతవరకు నేను సరిఅయిన దారినే అనుసరించాను, ఎడ్లుకూడా ఎటూ తిరగకుండా తిన్నగా నడిచాయి. ఈసరస్సు చూసిన తరయవాతనే అవి ఆగాయి, ఇది ఖచ్చితంగా తెల్హారా దారికాదు అని బండివాడు అన్నాడు. అప్పడు కావర్ దీనికి కారణం అర్ధం చేసుకున్నాడు. బాలాభవ్ ప్రార్ధన లక్ష్యపెట్టకుండా, ప్రసాదం తీసుకోకుండా షేగాం వదిలి రావడంవల్ల ఈపని శ్రీమహారాజుదే అని అతను అనుకున్నాడు. చేతులు కట్టుకుని, ఆ అడవిలో తనను కాపాడవలసిందిగా శ్రీమహారాజును ప్రార్ధించాడు. వెంటనే ఎడ్ల గంటలమోత వినిపించింది. అది అతని ధైర్యం తిరిగి పుంజుకునేలా చేసింది. బండివాడిని ఆ శబ్దంవస్తున్న దిశలో నడవమని సూచిస్తాడు. అతను అలాగేచేసి ఒక పెద్దరోడ్డు చేరాడు. అక్కడ విచారించగా, వాళ్ళు ఇంకా షేగాం శివార్లలోనే ఉన్నారని తెలిసింది. అప్పడు కావర్ ఆ బండివాడితో, షేగాం వెనక్కి తీసుకు వెళ్ళమని అన్నాడు. వాళ్ళు తెల్లవారుఝాము సమయంలో షేగాం చేరారు. తరువాత బాలాభవ్‌కు జరిగినదంతా వర్ణించి చెప్పాడు. శ్రీమహారాజు మిమ్మల్ని వ్యాతిపతి(చతుర్ధశి) నాడు వెళ్ళనివ్వక పోవడం మంచిది అయింది. ఈరోజు ప్రసాదం తీసుకుని, రేపు తెల్హారా వెళ్ళండి. శ్రీమహారాజు ప్రసాదం ఎవరూ ఎప్పుడూ తిరస్కరించరాదు. మిమ్మల్ని క్షేమంగా వెనక్కి తీసుకు వచ్చింది ఆయనే. యోగులు ఏది

కోరుకుంటే అది అవితుంది. ఆయన మీద పూర్తి విశ్వాసంతో మనం నిశ్శబ్ధంగా ఉండాలి అని బాలాభవ్ అన్నాడు. మరుసటిరోజు డా. కావర్ ప్రసాదం తీకున్నాక తెల్వారా వెళ్ళాడు.

**ఇప్పుడు ఇంకొక కథ వినండి:..........భవసార్ కులానికి చెందిన రతన్సా అనే అతను ఒకడుండేవాడు. ఒక సం. వయస్సు ఉన్న అతని కొడుకు దినకరు ఏదో అనారోగ్యంసోకి పాలిపోయి నీరసించిపోయాడు. చాలామంది వైద్యలను సంప్రదించి, చాలా ఔషదాలు ఇచ్చారు కానీ ఉపశమనం దొరకలేదు. అతను పాలుకూడా తీసుకోవటలేదు. మరియు తీ**వ్రజ్వరం వల్ల ఏడుస్తున్నాడు. ఈవ్యాధి నివారించబడేది కాదని వైద్యులు రతన్సాతో అన్నారు. రతన్సా చాలా దుఖించాడు. కాళ్ళు చేతులూ చల్ల బడుతూ, కళ్ళలో కాంతి తగ్గి, నాడి తప్పుతూ, ఆపిల్లవాడు చావుకు దగ్గరవుతున్నాడు. అటువంటి ఆరోగ్య పరిస్థితిలో రతన్సా ఆపిల్లవాడిని శ్రీగజానన్ మహారాజు సమాధి ద్వారం దగ్గరకు తెచ్చి, అక్కడ ఉంచి, నాపిల్లవాడిని దయచేసి నయం చెయ్యండి, ఇతను బతికితే నేను 5 రూపాయలు విలువచేసే మిఠాయిలు పంచిపెడతాను అని శ్రీమహారాజుకు మొక్కకున్నాడు. మీరు అనేక మంది భక్తులను దీవించారు, నాకు కూడా ఇప్పుడు మీకృప యొక్క అనుభవం కావాలి. నేను కూడా మీభక్తుడను, కావున నన్ను విశ్మరించకండి, మీద్వారంలో నాపిల్లవాడు చనిపోతే, అదిమీకే అవమానం తెస్తుంది. మీ పాదస్పర్శ అమృతం లాంటిది అని ప్రజలు అంటారు, కావున మీ ఆశీర్వాదాలతో నన్ను కరుణించండి. నాకొడుకు చనిపోతే నేను మీద్వారం దగ్గర నాతల పగల కొట్టుకుంటాను. ఓగజాననా మీయొక్క అమృతమయిన ఆగొప్ప చూపును నాయందు ఉంచి, నాపిల్లవాడిని రక్షించండి అని అన్నాడు. కొద్దిసేపటి తరువాత ఆపిల్లవాడు కదిలి ఏడవడం మొదలు పెట్టాడు. ఆ అద్భుతంచూసి అందరూ ఆశ్చర్యపడ్డారు. అదంతా శ్రీమహారాజు కృపవల్లనే. సూర్యుని ముందు చీకటి ఏమి చెయ్యగలదు. కొద్దిరోజులలోనే దినకరు పూర్తిగా నయమయి, చలాకీగా, ఆరోగ్యంగా అయ్యాడు. ఇది పూర్తి విశ్వాసంతో అతను మొక్కుకున్న ఫలితం. అదే విధంగా శ్రీగజానన్ మహారాజు కృపవల్ల, దాదా కొల్హాట్కరుకు కుమారుడు కలిగాడు. అతని పేరు రాజా. ఈ యోగి కృపకి హద్దులులేవు.

16 సం. **వయసుగల శ్రీరామచంద్రపాటిల్ కుమార్తె చంద్రభాగకు కష్టతరమైన కాన్పు అయింది. సాధారణంగా కాన్పు అనేది, స్త్రీజాతికి, బాధతో కూడిన విషయం. ఆనవాయితీ ప్రకారం లాడెగాంనుండి తనతల్లి ఇంటికి కాన్పుకు వచ్చింది. కాన్పు తరువాత కొన్నిరోజులు జ్వరంతో బాధ పడింది. దానిని మొదట టైఫైడుగా ఘోషించారు. చాలామంది వైద్యులు చికిత్సచేసారు కానీ** జ్వరం తగ్గలేదు. ప్రతి వైద్యుడు ఆమెవ్యాధిని వేరువేరుగా విశ్లేషించారు. వారి అభిప్రాయాలలో ఏకతలేదు. ఈ ఫలితంలేని చికిత్సలతో అలసిపోయి, చికిత్సకోసం శ్రీమహారాజును శరణు కోరడం కోసం పాటిల్ నిర్ణయించాడు. శ్రీగజానన్ మహారాజును ధ్యానిస్తూ ఆమెకు విభూది, తీర్థం అతను ఇవ్వడం మొదలు పెట్టాడు. శ్రీమహారాజులో అతనికి ఉన్న గొప్ప విశ్వాశానికి చంద్రభాగ కోలుకుంటున్న చిహ్నాలు కనిపించాయి. ఒకానొక సమయంలో మంచమీదనుండి కదలలేని ఆమె, ఇప్పుడు శ్రీమహారాజు దర్శనానికి వెళ్ళగలుగుతోంది. శ్రీమహారాజు యొక్క విభూది మరియు

తీర్థం ప్రభావం అటువంటిది. తనలో నిజమయిన విశ్వాసం ఉన్నవాళ్ళని భగవంతుడు ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తారు, కాబట్టి తాముచేసే పూజలలో భక్తులకు అచంచలమైన విశ్వాసం ఉండాలి.

రామచంద్రపాటిల్ భార్య అయిన జనక్‌బాయి, విధిరాతవల్ల పడవలసిన బాధలనుండి తప్పించుకోలేక పోయింది. ఉదరసంబంధమయిన బాధతో ఆమెకు నిరంతరం కడుపు నొప్పిగా ఉండేది. మందులు తాత్కాలిక ఉపశమనం ఇచ్చేవి, ఆమె బాధలుకొనసాగాయి. చివరికి ఈవ్యాధి ఆమె మెదడును దెబ్బతీసింది, ఆమె వెర్రిదానిలా ప్రవర్తించడం మొదలు పెట్టింది. ఆమె మాట్లాడే మాటమీద అంకుశం తప్పి ఒకోసారి ఆకలి వేస్తున్నా జ్ఞానంకూడా ఆమెకు పోయేది. కొంతమంది క్షుద్రశక్తులు ఆమెను వెంటాడుతున్నాయన్నారు. మరికొంతమంది అదొకరకమైన వ్యాధి అని విశ్లేషంచారు, పాటిల్ సత్తాఉన్న అధికారి అవడంవల్ల గ్రామంలో చాలామంది శత్రువులను సృష్టించుకున్నాడని, వాళ్లలో శక్తిలేని వాళ్ళు ఎదురు తిరగలేక ఈవిధమయిన గారడి ప్రయోగించారు అని వాళ్ళు అన్నారు. మందులు అన్నివిధాలయిన ఉపశమనాలు ప్రయత్నించారు, పాటిల్ ధనవంతుడు అవడంతో కొంతమంది దుష్టులు చాలా మోసగించారు. ఈ నిమిత్తం అతను చాలాధనం ఖర్చుచేసాడు. కానీ భార్యకు ఏవిధమయిన ఉపశమనం కలగలేదు. ప్రయత్నాలన్నిటితో విసిగిపోయి, ఇక శ్రీగజానన్ మహారాజు మావైద్యుడు, యోగి, భగవంతుడు సర్వస్వం. నాభార్య ఆయన కోడలు. అదినా నమ్మకం, కాబట్టి ఆమెకు మరి ఏవిధమయిన చికిత్స అవసరంలేదు అని అతను అన్నాడు. ఆ తరువాత తన భార్యను ఉదయాన్నే తొందరగాలేచి, స్నానంచేసి మఠానికి వెళ్ళి శ్రీగజానన్ మహారాజు సమాధికి రోజూ ప్రదక్షిణాలు చెయ్యమన్నాడు. ఆమెతన భర్త మాటను పాటించి ఆయన సలహా ప్రకారం చెయ్యడం మొదలు పెట్టింది. ఆప్రదక్షిణాలు వృధాకాలేదు, ఆమె వ్యాధినుండి విముక్తి పొందింది. నిజాయితీగా అసలయిన యోగులకు చేసిన సేవ ఎప్పటికీ వృధాకాదు, కానీ అది పూర్తి అచంచలమైన విశ్వాసంతో చెయ్యాలి.

శ్రీగజానన్ మహారాజు తరువాత బాలాభవ్ ఆయన స్థానంగ్రహించి, కొన్ని చమత్కారాలు చేసాడు. వైశాకశుద్ధ షష్టినాడు ఇతను షేగాంలోనే వైకుంఠం పొందాడు. తరువాత అతని స్థానం నారాయణ గ్రహించాడు. బాలాభవ్ వైకుంఠం ప్రాప్తిపొందినప్పుడు, నారాయణకు నందూరాలో శ్రీగజానన్ మహారాజు కలలో కనబడి, షేగాం వెళ్ళి భక్తులను కాపాడవలసిందిగా చెప్పారు. నారాయణ కొన్నాల్లు అధికారంలో ఉండి, చైత్రశుద్ధ షష్టి నాడు సమాధి తీసుకున్నాడు. యోగులకు సేవచెయ్యడం అనేది గొప్ప పుణ్యకార్యం, కానీ పూర్వంచేసిన మంచిపనులు మనభాగంలో లేకపోతే ఇది సాధ్యంకాదు. ఆకాశంలో నక్షత్రాలలా శ్రీగజానన్ మహారాజు గొప్పతనాలు లెఖ్ఖలేనివి. నేను బుద్ధిహీనుడిని, తెలివిలేని వాడిని, కాబట్టి మహాసాగరం వంటి శ్రీమహారాజు జీవితంగురించి వర్ణించలేక పోయాను. ఆయన నాచేత ఎంత చెప్పిచారో అంతేనేను చెప్పాను. కలం రాసినా, ఆరాయడం అనే గొప్పతనం కలందికాదు. కలం పట్టుకున్న వాడు వ్రాసాడు. కలం రాయడంలో ఒకసాధనం మాత్రమే. ఇదే ఈవిషయంలోకూడా. నేను కలాన్ని అయ్యాను. మరియు రాసిన వారు శ్రీగజానన్ మహారాజు. నేను ఈ పవిత్ర

గ్రంథం వ్రాయడం ఆయనవల్లనే. ఓ శ్రోతలారా దీనికి ఎంతమాత్రం నేను మెప్పు పొందదగను. కావున దాస్‌గణు రచించిన ఈ గజానన్ విజయ గ్రంథం చివరికి చేరుతోంది. ఇక చివరి అధ్యాయం ముందు ఉంది.

"శుభం భవతు"

శ్రీహరి హరార్పణమస్తు

20. అధ్యాయము సంపూర్ణము.



రామచంద్ర మహారాజును గోసావి వేషంలో చూసిన దశ్యం

# 21. అధ్యాయము

శ్రీగణేశాయనమః ! ఓ అనంతవేషా జై, ఓ అవినాశా జై, ఓబ్రహ్మాండదిశా నేను మీకు నమస్కరిస్తున్నాను. ఓ భగవంతుడా మిమ్మల్ని మీరు పతిత పావనుడనని పిలుచుకుంటారు అన్నది గుర్తుంచుకోండి. మీకు నిజంగా పాపులంటేనే ఆత్మీయత ఎక్కువ, ఓ కృపాలూ వాళ్ళేమీకు ప్రాముఖ్యత తెస్తారు. కావున దయచేసి, నాపాపాలను చూడకండి. మురికి బట్టలు, శుభ్రం అవడంకోసం మంచి నీళ్ళదగ్గరకు వస్తాయి. కావున భగవంతుడా దిగజారిన వాళ్ళని విస్మరించకండి. భూదేవి ఎప్పుడయినా ముళ్ళ మొక్కలను తిరస్కరించిందా ? మీరు పాపులను, పుణ్యాత్ములనూ ఇద్దరినీ కాపాడే వారు, అయినా వీరద్దరి స్పర్శనుండి దూరంగా ఉంటారు. సూర్యునికి, చీకటిని నాశనం చేయడానికి ఏవిధమయిన ప్రయత్నం అవసరంలేదు. సూర్యోదయం అవుతూనే, చీకటి మాయం అవుతుంది. పాపం, పుణం అనే పరిస్థితులు మీరు సృష్టించినవే, మీరు మీగొప్పతనం నిభాయించడంకోసం, పాపులనుకూడా మీరే సృష్టిస్తారు. ఏది ఏమయినా సరే, మీ ఆశీర్వచనాలద్వారా నన్ను అన్ని చింతలనుండి స్వతంత్రుడిని చెయ్యమని నేను మిమ్మల్ని అర్థించాలి. ఓ పాండురంగా మీరు సర్వశక్తి సంపన్నులు, నాకు మీరుతప్ప వేరెవరూ ఆధారం లేరు.

ఓ భక్తులారా ఇప్పుడు చివరి అధ్యాయం వినండి. ఒక మహాయోగి యొక్క ఈజీవిత చరిత్ర వినడానికి మీరు నిజంగా చాలా అదృష్టవంతులు. శ్రీగజానన్ మహారాజులో ఎవరికయితే పూర్తి విశ్వాసం ఉందో, వారు జీవితంలోని బాధలనుండి, కష్టాలనుండి రక్షించబడతారు.

మందిర నిర్మాణం సమయంలో ఒకపనివాడు మందిరంమీద తాపీమేస్త్రితో పనిచేస్తున్నాడు. అతను రాళ్ళను ఆమేస్త్రికి అందిస్తూఉండగా, సంతులం తప్పి 30 అడుగుల ఎత్తునుండి క్రింద రాళ్ళగుట్టమీద పడ్డాడు. ప్రజలు అతను పడుతూ ఉండడంచూసి, అతనిచావు తథ్యంఅని అనుకున్నారు. కానీ అలాజరగలేదు. అతను ఒకబంతిని చేతిలో సురక్షితంగా పట్టుకున్నట్టు, లేదా ఎవరయినా మెట్లు దిగివస్తున్నట్టుగా ఒక చమత్కారం జరిగింది. తను సంతులం తప్పినప్పుడు, ఎవరో తన చెయ్యిగట్టిగా పట్టుకుని, తన కాళ్ళునేలను తాకాక చెయ్యివిడిచి పెట్టారు అని ఆపనివాడు చెప్పాడు. కానీ చుట్టుప్రక్కల అయితే ఎవరూ కనిపించలేదు. శ్రీగజానన్ మహారాజే ఆపనివాడిని రక్షించారని తెలిసి ప్రజలు అమిత ఆనందం పొందారు. శ్రీగజానన్ మహారాజు తనమందిర నిర్మాణంలో ఎవరికీ హానిజరగనివ్వలేదు. ఈఘటనవల్ల శ్రీమహారాజు చేతిస్పర్శ పొందిన ఆపనివాడు చాలా అదృష్టవంతుడు.

క్షుద్రశక్తుల ప్రభావితురాలయిన ఒక రాజ్‌పుత్ స్త్రీ జైపూరునుండి షేగాం వచ్చింది. దత్తాత్రేయ భగవానుడు, శ్రీరామనవమి రోజున షేగాం వెళ్ళి శ్రీగజానన్ మహారాజు కృపతో ఆక్షుద్రశక్తులనుండి విముక్తి పొందవలసిందిగా ఆమెను ప్రేరేపించారు. ఆవిధంగా ఆమె రామనవమి రోజున షేగాంకి వచ్చింది. చైత్రమాసం పాడ్యమి రోజునుండి రామనవమి ఉత్సవాలు అక్కడ ఆరంభంఅయి, నవమిరోజున రాముని జన్మదినం జరిపేందుకు చాలామంది జనం గుమిగూడారు. ఆసమయంలో సభామండపం పనిజరుగుతూ ఉండడంవల్ల 1.5 5 అడుగుల కొలతగల రాయిస్తంభాలు, సరిఅయిన ఆధారంలేకుండా ఉంచబడి శ్రీరామనవమి ఉత్సవాల కారణంగా పని తాత్కాలికంగా ఆపివెయ్యడంతో వాటిని అక్కడ అలానే వదిలి వేసారు. శ్రీరాముని జననం అయిన తరువాత, జనంఅంతా ప్రసాదంకోసం దూసుకుపోవడం ప్రారంభించారు. ఆ స్త్రీ తనఇద్దరు పిల్లలతో సురక్షితం కోసం ఒకస్తంభం ప్రక్కకి వెళ్ళింది కానీ ఆసన్తభమే ఆమెమీద, పిల్లలమీద పడింది. ఆస్తభం బరువుతో ఆమె మరణించి ఉంటుందని ప్రజలు భయపడ్డారు. ఆమె ఎక్కడ ఉందో ఎవరికీ తెలియలేదు. వాళ్ళు ఆస్తంభంనిలబెట్టి ఆమెను బయటకుతీసి త్రాగేందుకు కొంచెం నీళ్ళు ఇచ్చారు. తరువాత ఆమెను జీసస్ క్రైస్తు భక్తురాలు, మంచి శస్త్రచికిత్స చేసే డా. లోబో దగ్గరకు తీసుకు వెళ్ళారు. ఆమె ఆ స్త్రీని పరీక్షచేసి ఆస్తంభం మీద పడినప్పటికీ ఏవిధంగా గాయపడకపోవడం చూసి ఆశ్చర్యపోయింది. ఆస్తంభం అలామీద పడడానికి ప్రత్యేకత వేరేఉంది. శ్రీమహారాజు స్తంభం ఆమె మీద పడనిస్తూ ఆమె శరీరంలోనుండి క్షుద్రశక్తిని విముక్తిచేసారు. ఆవిధంగా క్షుద్రశక్తినుండి పూర్తిగా బయటపడ్డ ఆ స్త్రీ జైపూరు తిరిగి వెళ్ళిపోయింది. ఇదేవిధంగా శ్రీమహారాజు మందిరంలో ఒక పండుగ సందర్భంలో ఒక పెద్ద చెక్కదిమ్మ శ్రీనాయక్ నవారా తలమీద పడింది. కానీ అతను శ్రీగజానన్ మహారాజు కృపవల్ల చమత్కారంగా గాయపడకుండా తప్పించుకున్నాడు.

కృష్ణాజిపాటిల్ కుమారుడయిన రామచంద్ర శ్రీమహారాజు యొక్క నిజమయిన భక్తుడు. శ్రీమహారాజు ఒకరోజు మధ్యాహ్నం సమయంలో ఒక ఆస్తికుని వేషంలో అతని దగ్గరకు వెళ్ళి, రామచంద్రపాటిల్‌ను బయటకు పిలిచి, తినడానికి ఏదయినా ఆహారం ఇమ్మని అడిగారు. రామచంద్ర పవిత్రుడు అవడంతో శ్రీగజానన్ మహారాజులా కనిపిస్తున్న ఆ ఆస్తికుని పిలుపువిని గుమ్మం దగ్గరకు వచ్చాడు. ఆ ఆస్తికుని చేతిని అతను గౌరవ పూర్వకంగా పట్టుకుని, ఇంటిలోకి తీసుకువచ్చి కూర్చునేందుకు పీట ఇచ్చాడు. తరువాత ఆయన పాదాలకు పూజ అర్పించి చేతులు కట్టుకుని ఆయన ముందునిలబడ్డాడు. అటుపిమ్మట... ఓ కుర్రవాడా ఒకవిషయం చెప్పడానికి నేను ప్రత్యేకంగా ఈరోజు ఇక్కడకు వచ్చాను, జాగ్రత్తగావిను. నీ అప్పుల గురించి చింతించకు. త్వరలో అవి చెల్లించబడతాయి. గోదావరినది ఎండాకాలంలో కొద్దిగా ఎండుతుంది అని గుర్తుంచుకో. కానీ శ్రీహరి, వానలాటి దీవెనలవల్ల నీకు అభివృద్ధి వరదలాగా వస్తుంది. నేను ఎక్కడయితే భోజనం చేస్తానో ఆఇంటిలో దేనికీ కొరవ ఉండదు. నాకోసం తినడానికి స్వాధిష్టమయిన భోజనం పళ్ళెంనిండా తీసుకునిరా, నీకు ఇష్టమయితే కొన్నిబట్టలు నాకు ఇవ్వు. అడిగేవాళ్ళు పవిత్రులు అయి ఉంటే, వాళ్ళు అడిగిన పూజలు, ఆహారం, ధనం అర్పిస్తే కనుక అవి తప్పనిసరిగా భగవంతుని చేరతాయి అని ఆ ఆస్తికుడు అన్నారు. రామచంద్ర పళ్ళెంనిండా కమ్మని భోజనం తీసుకురాగా ఆ ఆస్తికుడు సంతోషంగా అది తిన్నారు. ఆతరువాత పాటిల్ 5/ రూపాయలు ఆయనకు దక్షిణ ఇవ్వబోయాడు. అప్పుడు నాకు దక్షిణ అవసరంలేదు, శ్రీగజానన్ మహారాజు మందిర యాజమాన్యం పని

నిన్ను స్వీకరించమని అడగడానికి వచ్చాను, నువ్వు శ్రీమహారాజుకు సేవచెయ్యడం అనే దక్షిణ నాకు ఇస్తే నేను సంతోషిస్తాను. ప్రస్తుతం ఈపనికి నీకంటే సామర్ధ్యంగల వాడు ఎవరూ నాకు కనబడటంలేదు, నాకు ఈదక్షిణ ఇస్తే అనారోగ్యంతో బాధపడుతున్న నీభార్య నయమవుతుంది, మీపిల్లవాడిని పిలువు, నేను అతని మెడలో ఒక తాయత్తు కడతాను దానివల్ల క్షుద్రశక్తులు అతని నుండి దూరంగా ఉంటాయి. ఈ అధికారిగా పనిచేయడం అనే ఉద్యోగం కష్టమయినది. ఎందుకంటే నీవాళ్ళే ఒక్కోసారి నీకు ఎదురు తిరగవచ్చు. ఇది పులిచర్మం వేసుకున్నటు వంటిది. జాగ్రత్తగా ఉపయోగించాలి. మనసులో ఈర్ష్య పెట్టుకోకు. నిజాయితీకి నిలబడు, ఎప్పుడూకూడా రాజశ్రేయస్సుకు భంగం కలిగే పనిచెయ్యవద్దు. మునులకు, యోగులకు సరి అయిన ఆదరంఇస్తూ, కపటి యోగులనుండి దూరంగా ఉండు. ఈ నియమాలు పాటిస్తే భగవంతుడు ఎప్పుడూ నిన్ను దీవిస్తాడు. నీఖర్చులు ఎప్పడూ నీఆదాయం పరిధిలో ఉండేలాగా చూసుకో, కానీ లేని ఆడంబరానికి పోకు. మునులు, యోగులను రిక్తహస్తాలతో ఇంటిదగ్గరనుండి వెళ్ళకుండా చూడు. నిజమయిన యోగులకు అవమానం అయితే భగవంతునికి కోపంవస్తుంది. కాబట్టి నిజమయిన యోగులను ఎప్పుడూ ప్రేమించు. నీరక్త సంబంధీకులకు ఎప్పుడూ హాని చెయ్యడానికి ఆలోచించకు. మిగిలిన బంధువులకుకూడా ఆనవాయితీ ప్రకారం ఆదరణచెయ్యి. ఒకవేళ కోపం అంటూవస్తే అది పైకేతప్ప లోపల (పనసపండులా) పూర్తిప్రేమతో నిండి ఉండాలి. నేను ఎప్పుడూ నీతో ఉంటానని గుర్తుంచుకో అని ఆ ఆస్తికుడు అన్నారు. మెడలో తాయత్తు కట్టిన తరువాత ఆ ఆస్తికుడు బయటకు వెళ్ళి అకస్మాత్తుగా అంతర్ధానం అయ్యారు. జరిగిన సంగతి గురించి పాటిల్ రోజంతా విచారించి, ఆ ఆస్తికుడు వేరేఎవరోకాదు స్వయంగా శ్రీగజానన్ మహారాజే తనకు సలహా ఇచ్చేందుకు ఆ ఆస్తికుని వేషంలో వచ్చారు అన్న నిర్ణయానికి వచ్చాడు. ఆరోజు రాత్రి శ్రీమహారాజు అతని కలలో కనబడి సందేహాలు అన్నీ తీసివేసారు. శ్రీగజానన్ మహారాజుకు తన భక్తుల ఎడల అపారమైన అనుబంధం ఉంది. శ్రీమహారాజు యొక్క జీవిత చరిత్ర చాలా పవిత్రమయినది మరియు మానవాళిని రక్షించేది. కానీ దీనిని అనుభూతి పొందడానికి అచంచలమైన విశ్వాసం అవసరం. ఇక సమయం వృధాచెయ్యకుండా, ఈ పుస్తకంలోని అన్ని అధ్యాయాల సంక్షిప్త సారాంశం నేను క్రింద ఇస్తున్నాను. దానిని లక్ష్యం చెయ్యండి:

1. **అధ్యాయము**: స్వామి శ్రీగణేశకు ప్రార్ధనలతో ప్రారంభంఅయి, దేవతలకు, గురువుకు కూడా అయినతరువాత, శ్రీగజానన్ జీవనసరళి గూర్చిచెప్పారు. ఈయన మాఘబహుళ పంచమి రోజున దేవిదాసు ఇంటి దగ్గర మొదటిసారి ప్రత్యక్షం అయ్యారు. ఇద్దరు విజ్ఞులు బనకటలాల్ మరియు దామోదర్ ఈయనలోని గొప్పతనాన్ని గుర్తించగలిగారు.
2. **అధ్యాయము**: శ్రీమహారాజు గోవందబువా కీర్తనకు వెళ్ళి పీతాంబరుషింపికి చమత్కారం చూపించి, చివరికి బనకటలాల్ ఇంటికి వెళ్ళరు.
3. **అధ్యాయము**: శ్రీమహారాజుకు గంజాయి ఇవ్వాలని ఒక ఆస్తికుడు మొక్కుకున్నాడు. అతని కోరిక నెరవేరింది, అప్పటినుండి శ్రీమహారాజు షేగాంలో గంజాయి తాగడం మొదలు పెట్టారు. శ్రీమహారాజు పాదస్పర్శ పొందిన పవిత్రజలం జానరావు

దేష్‌ముఖ్ జీవితం కాపాడింది. వివిధ రీతులయిన మృత్యువులను గూర్చి విశదీకరించారు. విఠోబా కపటి తనానికి దెబ్బలు కొట్టారు.

4. **అధ్యాయము**: శ్రీమహారాజు చిలిమికోసం జానకిరాం మండుతున్న బొగ్గు ఇవ్వలేదు, దానిఫలితంగా ప్రజలకు విందు చెయ్యడానికి అతని ఇంటిదగ్గర తయారుచేసిన కూర పురుగుల వల్ల పాడయి మొత్తం వంటకం అంతా వృధా అయింది. శ్రీమహారాజు అతనిని క్షమించారు, ఆకూరలో పురుగులన్నీ మాయం అయ్యాయి. అప్పటినుండి జానకిరాం శ్రీమహారాజు యొక్క నిజాయితీగల భక్తుడయ్యాడు.

   మాధవ్‌కు మృత్యువు తరువాత జీవితం ఎలా ఉంటుందో చూపించి అతనిని విముక్తుడుని చేసారు.

   భక్తుల చేతి మీదుగా వసంతపూజ జరిపించారు.

5. **అధ్యాయము**: శ్రీమహారాజు మహాదేవుని మందిరంలో సమాధిలో కూర్చున్నారు.

   **గొల్లవాళ్ళు ఆయనను పూజించారు.** ప్రజలు ఆయనని పింపళాగాం తీసుకు వెళ్ళారు. బనకటలాల్ వెళ్ళ ఆయనను వెనక్కి తెచ్చాడు.

   **కొంతకాలం తరువాత ఆయన భాస్కరును విముక్తుడిని చెయ్యడానికి అకోలి వెళ్ళారు. అకోలిలో శ్రీమహారాజు ఎండిపోయిన నూతిలో నీళ్ళు సృష్టించారు. భాస్కరును అన్ని సందేహాలనుండి** స్వతంత్రుడిని చేసి షేగాం తీసుకు వచ్చారు.

6. **అధ్యాయము**: బనకాటలాల్ శ్రీమహారాజును జొన్నపొత్తులు తినేందుకు తన పొలానికి తీసుకు వెళ్ళాడు. తేనెటీగలు వాళ్ళమీద దాడి చేసాయి, బనకటలాల్ తప్ప మిగిలినవారంతా పారిపోయారు. తేనెటీగలు కుట్టడంవల్ల శ్రీమహారాజుకు ఏమీకాలేదు. ఈఘటన శ్రీమహారాజు ఎడల బనకటలాల్‌కు ఉన్న భక్తి పరీక్షించబడింది.

   **శ్రీమహారాజు కోటాషాఆలీ శిష్యుడయిన నరసిహని కలిసేందుకు అకోట్ వెళ్ళారు. కొన్నాళ్ళు అక్కడఉండి శ్రీనరసింహునితో సోదరునిలా సంభాషించారు.**

   **చంద్రభాగ నదీతీరంలో ఉన్న షివార్ గ్రామం వెళ్ళి వ్రజభూషణ్‌ని ఆశీర్వదించారు.**

   **శ్రావణమాసం ఉత్సవాలకోసం శ్రీహనుమాన్ మందిరంలో బసచేసేందుకు శ్రీమహారాజు వెళ్ళారు.**

7. **అధ్యాయము**: పాటిల్ పిల్లవాళ్ళు దురుసుగా ప్రవర్తిస్తూ శ్రీమహారాజుతో నిర్లక్ష్యంగా మాట్లాడారు. హరిపాటిల్‌తో శ్రీమహారాజు మల్ల యుద్ధం చేసి తనబలం యొక్క గొప్పదనం నిరూపించారు. చెరుకు కర్రల చమత్కారంతో పాటిల్ పిల్లల గర్వం నాశనం చేసారు.

   **ఖాండుపాటిల్‌కు కుమారుడు కలిగేటట్టు ఆశీర్వదించి, ఆపిల్లవాడికి భికయా అనే నామకరణం చేసారు. అతనిని ప్రజలకు మామిడి పళ్ళ రసం ప్రతిఏటా తినిపించమని అడిగారు. పాటిల్ పిల్లలు అందరూ శ్రీమహారాజును గౌరవించడం మొదలు పెట్టారు.**

8. **అధ్యాయము**: పాటిల్, దేష్ముఖ్‌ల మధ్య తగాదాని అవకాశంగా తీసుకుని ఒక మహార్ కాపలావాడు ఖాండుపాటిల్ మీద ఆరోపణ పత్రం దాఖలు చేస్తాడు. నేరం దాఖలు చెయ్యబడుతుంది. కానీ శ్రీమహారాజు కృపవల్ల అది తోసిపుచ్చ బడుతుంది.
**తెలంగి బ్రాహ్మణుల ముందు వేదపఠనం చేసి తన ఆధిక్యత తెలియ పరిచారు.**
**శ్రీమహారాజు కృష్ణాపాటిల్ ఉద్యానవనానికి వెళ్ళి, శివాలయందగ్గర ఉన్న చిన్నగుడిశెలో బసచేసారు.**
**పవిత్ర గీత లోని శ్లోకం యొక్క అర్థం విశదీకరించి, బ్రహ్మగిరి అనే ఆస్తికుడి పొగరు పోగొట్టారు. మండుతున్న మంచంమీద శ్రీమహారాజు ఏమీ హానికలగ కుండా కూర్చుని, నిజమయిన యోగిని అగ్ని హానిపరచలేదు అని తెలియపరచారు.**

9. **అధ్యాయము**: ఒక పెంకి గుర్రాన్ని శాంతపరిచారు. ఒక వ్యక్తికి గంజాయి ఇస్తాననన్న మొక్కు గూర్చి గుర్తు చేస్తారు.
**శ్రీమహారాజు తన శిష్యులతో కలసి దాస్‌నవమి రోజున శ్రీబాలకృష్ణ ఇంటికి బాలాపూరు వెళ్ళారు.** బాలకృష్ణకు యోగి రామదాసు రూపు చూపించి అతని మనసును అన్ని శంకలనుండి విముక్తిచేసారు.

10. **అధ్యాయము**: అమరావతిలో జరిగిన విషయాలు మరియు బాలాభవ్ పొందిన పరిజ్ఞానం, గణేశప్ప, చంద్రాబాయి భక్తితో తమదగ్గర ఉన్న ప్రాపంచిక వస్తువులన్నీ శ్రీమహారాజు పాదాలకు స్వాధీనం చేసారు. గణేశ్ దాదాఖపారడేను దీవించారు.
**బాలాభవ్ ను గొడుగుతో కొట్టడం**ద్వారా పరీక్షించారు. శుకలాల్ యొక్క పెంకి ఆవును శాంత పరిచారు. ఘుడే యొక్క కపటితనం బహిరంగపరిచారు.

11. **అధ్యాయము**: భాస్కరు కుక్కకాటు పొందాడు. అతనిని త్రయంబకేశ్వర్ తీసుకు వెళ్ళారు. నాశిక్‌లో గోపాల్ దాసును కలిసారు.
**జాంసింగు అర్థింపుమీద శ్రీమహారాజు అడగాం వెళ్ళారు.** భాస్కరు నిర్వాణం పొందాడు. అతని శరీరాన్ని సతీబాయి సమాధి పక్కన ద్వారకేశ్వర్‌లో సమాధిచేసారు. కాకులను ఆ ప్రాంతంనుండి దూరంగా ఉండమని ఆదేశించారు. నూతిలోని విస్ఫోటకంనుండి గణుజావరేను రక్షించారు.

12. **అధ్యాయము**: శేఠ్ బచులాల్ కథ. శ్రీమహారాజు ఇచ్చిన బట్టలు పీతాంబరుషింపి వేసుకుంటాడు. అతను కొండొలికి వచ్చి ఎండిపోయిన మామిడి చెట్టుమీద ఆకులు సృష్టించారు. పీతాంబరు చివరకు కొండొలిలో బసచేసాడు. షేగాంలో క్రొత్తమందిరం నిర్మించబడింది.

13. **అధ్యాయము**: శ్రీమహారాజు ఒక ఇసుక మోసుకు వస్తున్న ఎడ్లబండిలో పాతమందిరం నుండి క్రొత్తమందిరానికి వచ్చారు. కుష్ఠు వ్యాధి నుండి గంగాభారతిని శ్రీమహారాజు నయపరిచారు. జాంసింగు శ్రీమహారాజును ముండగాం తీసుకు వెళ్ళాడు. వాన అతని భోజన సమారంభం కార్యక్రమాన్ని పాడుచేసింది.

14. **అధ్యాయము**: బండుతాత్యా అదృష్టం కలిసి వచ్చింది. శ్రీమహారాజు కృపతో భూమిలోనుండి సంపత్తి పొంది, అప్పులు నుండి విముక్తి పొందాడు. సోమావతి అమావాస్య రోజున నర్మదా స్నానాకి వెళ్ళారు, వాళ్ళను తీసుకు వెళ్ళుతున్న పడవక్రింద కన్నంపడింది. నర్మద తనచేతులతో దానిని మూసింది.

**తమలపాకులను యోగి మాధవనాథ్‌కు ఆయనశిష్యుల** ద్వారా పంపించారు.

15. **అధ్యాయము**: శివజీ జయంతికి తిలక్ అకోలా వచ్చారు. రొట్టెను ప్రసాదంగా తిలక్ కొరకు పంపించారు. శ్రీధరుకాళెను విదేశాలు వెళ్ళనివ్వలేదు.

16. **అధ్యాయము**: పుండలీకుని అంజనగాం వెళ్ళడనుండి ఆపుచేస్తారు. జాంసింగుతో పాదుకలు పుండలీకునికి పంపించారు. కావరు తెచ్చిన రొట్టె మరియు కూర ఆహారం తిని ఆనందించారు. ఒక దుర్ఘటనవల్ల తుకారాం తలలో దూరిన తుపాకీ గుండు వెలికితీసి అతని బాధను దూరం చేసారు.

17. **అధ్యాయము**: శ్రీమహారాజు, మల్కాపూరులోని విష్ణుసా దగ్గరకి వెళ్ళడానికి రైల్వేష్టేషను వెళ్ళారు. నగన్నంగా ఉన్నందుకు పోలీసు ఆయనను నిర్బంధిస్తారు. మెషతబ్‌షాను పంజాబు పంపించారు. హిందువులు, ముస్లింల మధ్యమంచి అవగాహన పుట్టించమని అతనికి సలహా ఇచ్చారు. బాపూరావు భార్యనుండి క్షుద్రశక్తులను తీసివేసారు. అకోట్‌లో నూతిలో గంగ, భగీరథి నదులనీరు రప్పించారు.

18. **అధ్యాయము**: భాయిజా కథ.

    డా. కావరు శగగడ్డ నయంచేసారు. శ్రీమహారాజు శిష్యులతో పంఢరపూరు వెళ్ళారు. కవాఢే బహుదే నుండి వచ్చిన ఒక భక్తుడు కలరాతో బాధపడ్డాడు, శ్రీమహారాజు అతనిని నిమిషాలలో నయంచేసారు, చచ్చిపోయిన కుక్కను బ్రతికించారు. దీనితో ఒక నిష్ఠ అయిన బ్రాహ్మణుడి పొగరు తొలగించారు.

19. **అధ్యాయము**: కాశీనాథ్ పంత్‌ను దీవించారు. శ్రీమహారాజును గోపాల్ బుటే నాగపూరు తీసుకు వెళ్ళారు. హరిపాటిల్ శ్రీమహారాజును షేగాం తీసుకు వచ్చాడు. శ్రీవాసుదేవానంద సరస్వతితో కలవడం, బాలాభవ్‌కు వారి కలవడం గూర్చిన అనుమానాలు ఉండగా వాటిని శ్రీమహారాజు తొలగించారు. ధాన్యం గుట్టను గాడిదలనుండి రక్షించారు.

    **బాలాపూరులో శ్రీమహారాజును కొట్టడంవల్ల నారాయణ చనిపోయాడు.** శ్రీమహారాజు ఆశీర్వాదంతో జఖాడ్యా వివాహం అయింది.

    **నిమోన్కరుకు కపిలధారలో** దర్శనం ఇచ్చారు.

    **తుకారాం తనకుమారుడు నారాయణను శ్రీమహారాజు సేవకొరకు బహూకరించాడు.**

    **శ్రీమహారాజు పంఢరపూరు వెళ్ళారు.** విఠ్ఠలభగవానుని నుండి అనుమతి తీసుకొని షేగాం తిరిగి వచ్చారు.

    **భాద్రపదమాసంలో ఋషిపంచమి రోజున ఈ నూతన యుగానికి చెందిన ఈ మహాయోగి సమాధి తీసుకున్నారు.**

20. **అధ్యాయము**: శ్రీమహారాజు సమాధి తీసుకున్న తరువాత జరిగిన చమత్కారాలు వర్ణించబడ్డాయి. విశ్వాసం ఉన్నవారందరికీ, ఇప్పటికి శ్రీమహారాజు దర్శనం కలుగుతోంది మరియు వారికోరికలు పూర్తి అవుతున్నాయి.

21. **అధ్యాయము**: 21వ **అధ్యాయము** ఈ పూర్తి జీవిత చరిత్ర యొక్క చరమాంకం మరియు సారాంశం కూడా. ఇది ఆయన జీవిత చరిత్ర యొక్క సారం.

నిజానికి శ్రీమహారాజును గుర్తు చేసుకోడానికి అనేక ఘటనలు జరిగాయి, అందుకే ఈ అధ్యాయాన్ని ఆయన జీవిత చరిత్ర యొక్క సారంగా పిలవ బడింది.

మందిరం నిర్మాణం విరాళాలు పోగుచేసి చెయ్యబడింది. ఇది ఒక అద్భుతమైన కట్టడం, ప్రపంచంలో ఎక్కడ దీనికి సమానమయినది లేదు. భక్తులకు విశ్రాంతి తీసుకుందుకు మందిరం చుట్టూ కట్టబడ్డాయి. చాలామంది ఈమందిర నిర్మాణానికి తమ సహాయంచేసారు. దాతల అందరి పేర్లూ వ్రాస్తే చాలా పెద్ద జాబితా అవుతుంది. అందుకే అందులో ప్రముఖమయిన వారిపేర్లు ఈ క్రింద ఇస్తున్నాను. హరికుకాజీపాటిల్, సాంగ్లికి చెందిన బానాజి, ఉమరైకి చెందిన గణాజి, వట్వాడికి చెందిన మెసాజి, లాడెగాంకు చెందిన గంగారాం, అకోలాకి చెందిన భవ్‌గంగు, గుజాబాయి బానాబాయి, శుఖదేవ్ పాటిల్ తల్లి, వీళ్ళంతా వేలలో విరాళాలు ఇచ్చారు. మిగిలిన దాతలు రామచంద్ర కృష్ణాజిపాటిల్, దత్తుభికాజి, పలాష్కుడ్‌కు చెందిన శుఖదేవ్‌జి, షేగాం వాసిఅయిన మార్తాండ గణపతి, పంచగవన్‌కు చెందిన రతన్‌లాల్ బాలచంద్, దత్తూలల్ మరియు బిషన్‌లాల్, టకిలికి చెందిన అంబర్ సింగు, హంసనాపూరుకి చెందిన కిషన్ బల్మాండలేకర్, విఠోబాపాటిల్ చావ్రేకర్ మరియు గంగారాం వీరంతా పెద్ద మొత్తాలు విరాళాలు ఇచ్చి శ్రీగాజనన్ మహారాజు మహాభవన నిర్మాణంలో సహాయపడ్డారు. సమాధి చుట్టూర కూర్చునేందుకు అందమైన గదులు, ఆఫీసు గదులు మరియు వంట గదులు కట్ట బడ్డాయి. విరాళాలనుండి సేకరించిన ధనం అంతా ఈ కట్టడాలకు ఖర్చు పెట్టబడింది. అయినా ఇంకా కొన్నిపనులు ధనంచాలక పోవడంవల్ల పూర్తికాలేదు. అందుకని ధనం సేకరించేందుకు ఒక సరళమయిన ఉపాయం అమలు చేయబడింది. భూస్వాములను తాము చెల్లించే ప్రతి రూపాయ శిస్తుమీద ఒకఅణా ధార్మిక శిస్తుగా కట్టవలసిందిగా అడగబడింది. అదేవిధంగా దూది లేదా ధాన్యం అమ్మడానికి షేగాం వచ్చే ప్రతి ఎడ్లబండిని ఒక అర అణా కట్టవలసిందిగా అడగబడింది. శ్రీమహారాజు ఎడల అత్యంత విశ్వాసం మరియు భక్తి ఉండడంవల్ల, ప్రజలు చాలా సంతోషంగా ఈ శిస్తు చెల్లించారు.

అనేకమయిన యజ్ఞాలు సమాధిముందు చెయ్యబడ్డాయి. ఇందులో నాలుగు మాత్రం చాలాపెద్దఎత్తున చెయ్యబడ్డాయి. కిషన్‌లాల్ శేఠ్‌జి చాలాభక్తితో బ్రాహ్మణుల ద్వారా షట్చండి యజ్ఞంచేసారు. ఈయజ్ఞం చెయ్యడం కొంచెంకష్టం ఎందుకంటే జగదంబ కాళిక విధులలో ఏమాత్రం క్రమంతప్పినా సహించలేదు. చిన్నతప్పుకూడా వెంటనే శిక్షని ఆహ్వానిస్తుంది, తప్పులేకుండా విధులు నిర్వహిస్తే ఆమె ఆశీర్వాదాలు ప్రాప్తిస్తాయి, కావున ఈయజ్ఞం ఎప్పుడూ చాలా గంభీరావస్థలో చేయ్యబడుతుంది. కిషన్‌లాల్ తండ్రి బనకటలాల్ శ్రీమహారాజు యొక్క భక్తుడు. యజ్ఞం చివరిరోజున ఒకరోగం వల్ల బనకటలాల్ చనిపోయే స్దితివచ్చింది. అందరూకూడా చాలాకలవర పడ్డారు. షట్చండియజ్ఞం అవుతూఉంటే ఇటువంటి పరిస్దితి ఎందుకు జరిగింది అనికూడా అందరూ ఆశ్చర్యపోయారు. అబ్బాయీ ఖంగారుపడకు, నారక్షకుడు ఇక్కడనే

సమాధిలో ఉన్నారు, ఆయన అన్ని పరిస్థితులు చక్కదిద్దుతారు. కాబట్టి విధిప్రకారం యజ్ఞం చెయ్యడంలో ముందుకు కొనసాగు. నా స్వామి శ్రీగజానన్ భక్తులను రక్షించడంకొరకు కూర్చుని ఉన్నారు, అంతేకాక అన్నివిఘ్నాలూ తొలిగిస్తారు అని బనకటలాల్ అన్నాడు. బనకటలాల్ త్వరగాకోలుకుని, అది నిజమని ఋజువయింది. ఈ యజ్ఞం అవుతున్న సమయంలో ఒక స్త్రీకి క్షుద్రశక్తుల బారినుండి విముక్తి కలిగింది.

**బానాజీ తిడికే సంగవికర్, కసురాకు చెందిన గుజాబయి మరియు ఛపడగాంకు చెందిన వామన్ కూడా సమాధిముందు యజ్ఞాలు చేసారు. ఈ విధంగా అనేక దైవిక కార్యక్రమాలు శ్రీమహారాజు ఎదుట జరిగాయి. ఈయన నిజంగా గొప్పయోగి. ప్రజలు పవిత్రులుగా ఉన్నంతవరకు బెరారు చాలా సంతోషంగా ఉంది.** విశ్వాసం తగ్గుముఖం పట్టగానే బెరారు పతనం ప్రారంభమయింది. భూమినుండి పంటరావడం తగ్గింది. శ్రీమహారాజు బెరారు యొక్క ఈ దౌర్భాగ్యంచూడలేక కాబోలు బహుశ నీళ్ళక్రింద తనని దాచు కున్నారు. నిజానికి సమాధి మందిరం 30 అడుగులలోతు పునాది నుండి కట్టబడింది, అందువల్ల నీళ్ళు ఊరి రావడానికి ఏకారణంలేదు. అందుకనే శ్రీమహారాజు బెరారు ప్రజల ప్రవర్తనమీద కోపంవచ్చి తన చుట్టూ నీరు సృష్టించుకున్నారు అని అనుకోబడింది. బెరారు ప్రజలు తమచేజారిన గౌరవం తిరిగి పొందాలంటే, పూర్తి విశ్వాసంతో శ్రీమహారాజును పూజించడం ప్రారంభించాలి, లేకపోతే ఇంకా ఎక్కువ దౌర్భాగ్యం ఎదురుకోవలసి వస్తుంది. ఈగజానన్ భూమిలో ఏమినాటినా, దానికి అనేక గుణాల సంఖ్యలో వెనక్కివస్తుంది. రాళ్ళమీద నాటిన విత్తనాలు వృధాఅవుతాయి అని గుర్తుంచుకోండి. కాబట్టి ఎప్పుడయితే యోగుల సేవ తిరస్కరించ బడుతుందో దానిఫలితం ఆప్రదేశంలో కరువే. ధర్మం ఎడల విశ్వాసం పులిలాంటిది, అది మనసు అనే గుహలోంచి బయటపడితే దుర్విచారాలనే తోడేళ్ళు అందులో ప్రవేశిస్తాయి. భక్తి అనేది శుభ్రతగల పవిత్ర స్త్రీ లాంటిది, భక్తిలేకపోవడం అనేది వేశ్యలాంటిది. ఆమెతో ఏమాత్రం సాన్నిహిత్యంకూడా అపకీర్తి తెస్తుంది. ధర్మమార్గాన్ని ఎప్పుడూ విడవకండి, ధర్మం ఎడల విశ్వాసం ఎప్పుడు వదలకండి. ఒకరికొకరు శత్రువులు కాకుండా ఉండండి అప్పుడే మీశక్తి పెరుగుతుంది. ఈవిధంగా ప్రవర్తిస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది. సంవత్సరంలో కనీసం ఒకసారయినా షేగాం శ్రీమహారాజు దర్శనానికి వెళ్ళండి. అంతేకాక శ్రీగజానన్ విజయను సంవత్సరంలో ఒకసారి అయినా చదవండి. గజానన్ విజయ గ్రంథంలోని 21 అధ్యాయాలు చదవడం అనేది శ్రీమహారాజుకు 21 మోదకులు సమర్పించడం వంటిది. ఆవిధంగా చెయ్యండి లేదా ఈ అధ్యాయాలను 21 దుర్వాంకురాలగా భావించి పదేపదే గజానన్ విజయను చదువుతూ శ్రీమహారాజుకు సమర్పిస్తూ ఉండండి. మనిషి పవిత్రమయిన ఆలోచన చతుర్థశి వంటిది దానినుండి ప్రేమ అనే చంద్రుడు ఉదయించాలి. అప్పుడు ఈపుస్తకంలోని ప్రతి అక్షరం ఒక దుర్వాంకురం అయి, దాని అర్థం మోదకులా పరిగణించి, ఈపుస్తకాన్ని పూర్తిగా చదవండం రూపంలో ఈ దుర్వాంకురాలనూ మోదకులనూ అర్పించాలి. ఇది శ్రీగజానన్ లీలను వర్ణించిన పవిత్ర గ్రంథం తప్ప ఒక కథలపుస్తకంకాదు. ఎవరయితే దీనిని విశ్వసించరో వారు చాలా నష్టపోతారు. ఎవరయితే ఈశ్రీగజానన్ మహారాజు జీవిత చరిత్రను విశ్వాసంతో క్రమంగా చదువుతారో వారి కోరికలన్నీ ఆయన కృపవల్ల పూర్తి అవుతాయి.

శ్రీగజానన్ మహారాజుగారి ఈ పవిత్రగ్రంథంలో కథలు నీళ్ళలా మరియు పంక్తులు కెరటాలలా పవిత్ర భగీరథివంటిది. ఈ జీవితచరిత్ర అధ్యాయాలు శాఖలుగా, పంక్తులు ఆకులుగా కల్పవృక్షంలాంటిది. ఎవరయితే ఈ పవిత్ర గ్రంథం మీద విశ్వాసంఉంచుతారో శ్రీగజానన్ మహారాజు ఆశీర్వాదాలు వాళ్ళకు ఎప్పుడూ ఉంటాయి మరియు కష్టసమయంలో ఆయనవల్ల ఎప్పుడూ రక్షించబడతారు. మీకు పూర్తి నమ్మకం ఉంటేకనుక ఈ గ్రంథం చింతామణిలాంటిది, మీరు కోరుకున్నవన్నీ ఇస్తుంది. ఈ పవిత్ర గజానన్ విజయ ఎవరి ఇళ్ళలో అయితే రోజూ చదవబడుతుందో వారందరి ఇళ్ళు ఎల్లప్పుడూ అభివృద్ధి పొందుతాయి. ఈ గ్రంథం చదవడం వల్ల పేదవారికి ఆస్థి తెస్తుంది, రోగికి ఆరోగ్యం చేకూరుతుంది, సంతానంలేని పవిత్ర స్త్రీలకు సంతానం కలుగుతుంది, కుమారుడులేని వారికి కుమారుడు కలుగుతాడు, స్వార్ధంలేని స్నేహితుడు మరియు అన్ని ఆదుర్దాలు తొలిగిస్తారు. ఎవరయితే గ్రంథాన్ని దశమి, ఏకాదశి, ద్వాదశి రోజులలో పూర్తిగా చదువుతారో వారికి శ్రీమహారాజు గొప్ప అభివృద్ధి కలుగచేస్తారు. మరియు ఎవరయితే పూర్తిగా దీనిని ఒకేసారి కూర్చుని గురుపుష్య యోగం సమయంలో చదువుతారో వారికోరికలన్నీ పూర్తిఅయి వారి అనారోగ్యాలన్నీ నయమవుతాయి.

ఈ గ్రంథం ఇంటిలో ఉన్నంత మాత్రాన్నే అన్ని విధములయిన క్షుద్రశక్తులను దూరంగా ఉంచుతుంది. ఈ గ్రంథం యొక్క గొప్పతనం అటువంటిది. కాని నమ్మకంఉన్న వాళ్ళు మటుకే దీని అనుభవం పొందగలరు. ప్రఖ్యాతమైన మానససరోవరం ఎలా అయితే రాజహంస పక్షులకోసమో, అదే విధంగా ఈ శ్రీగజానన్ మహారాజు జీవితచరిత్ర యోగులకొరకూ, పవిత్రమైన వారికే. గడచిన కాలంలోని గొప్ప యోగులయిన ధ్యానేశ్వరు, మీరా, మెహతా, కబీరు, నామా, సావత్, చొఖామహార్, గోరా, బోధాలా, దామోజీ, ఉమర్ఖేడుకు చెందిన అయినాథ్, అమళనేరుకు చెందిన శఖారాం, దివో మామ్లాదారు, హుంబనాబాదుకు చెందిన యశ్వంత్ అథవా మాణిక్ప్రభు లాగా షేగాంలో శ్రీగజానన్ మహారాజు. వీరిలో ఏవిధమయిన తేడాలేదు.

ఇక ఇప్పుడు భక్తులందరితో నాయొక్క ఒకేఒక్క నివేదన ఏమిటంటే, మీరు మీయొక్క ప్రేమనంతటినీ శ్రీగజానన్ మహారాజు పాదాల చెంతపోసి ఆయన మిమ్మల్ని ఈ జీవన్మరణ చక్రవ్యూహంనుండి విముక్తి చేసేలా చెయ్యమని.

ఇప్పుడు నేను శ్రీగజానన్ మహారాజును, ఈదాస్గణును అన్ని కష్టాలనుండి దూరం చెయ్యమని వేడుకుంటున్నాను. నేను మీయొక్క ప్రవక్తకుడను అయ్యాను, నాకు సరిఅయిన దారి చూపించండి. నేను ఏది చెడు అయినా అసహ్యించుకుంటాను. నేను మరణించేవరకూ మీమందిరానికి దర్శనానికి క్రమంగా రావడం అనే విధిని నేను కొనసాగించేలా నన్ను చెయ్యనియ్యండి. యోగులఎడల నాప్రేమను కొనసాగేటట్టు చేస్తూ, గోదావరీ నదీ తీరాన్న శాశ్వతంగా ఉండే ఆనందాన్ని నాకు ప్రసాదించండి. ఓ మాహారజ్ నావల్ల మీరు ఎప్పుడూ గర్వించేట్టుగానే చూడండి. నేను యోగులందరి పాదాల చెంత ధూళివంటి వాడిని మరియు మీనుండి రక్షణ కొరకు అర్థిస్తున్నాను.

ఓ స్వామి గజానననా నేను ఇక్కడ చెప్పినవన్నీ పూర్తిగా మీయొక్క ప్రేరణ వలనే. ఈ గ్రంథం వ్రాసేటప్పుడు షేగాంలో మఠంనుండి కొన్ని కాగితాలు నాకు రతన్‌సా చూపించారు, అవే ఈ నా వ్రాతకు ఆధారం. ఊహలకు చోటు ఇవ్వలేదు కావున ఏమయినా వదిలివేసినా, జమచేసినా నేను భాద్యుడను కాను. అయినప్పటికీ ఏదయినా తప్పు అయిఉంటే నన్ను క్షమించమని శ్రీగజానన్ మహారాజును అర్ధిస్తున్నాను.

ఈ గజానన్ విజయ గ్రంథం ఈ లౌకిక ప్రపంచంలో భక్తులకు రక్ష అగుగాక. పుండలీకునకు, హరివిఠ్ఠలకు నానమస్సులు.

సీతారాం, పార్వతి మరియు మహాదేవ

**"శుభం భవతు"**

**21. అధ్యాయము సంపూర్ణము.**